[illegible] నెల్లూరు:— 20 రు.

శ్రీరామచంద్రలీలాతరంగిణి

అను హరికథయందు

బాల, అయోధ్యాకాండములు

ఈ గ్రంథము

కనిగిరి డిస్ట్రిక్టు మునసబు కోర్టు ప్లీడరుగానుండిన

కీర్తిశేషులు

మన్నేపల్లి వేంకటాచలం పంతులు గారిచే

రచియింపబడి

నెల్లూరులో

రామకృష్ణ ముద్రాక్షరశాల యందు

ముద్రితమైనది.

రెండవ కూర్పు

1000 ప్రతులు.

1930

వెల రు. 1—0—0.

సుబోధినీ గ్రంథమాల, నెల్లూరు:— నెం. 20 రు.

శ్రీ రామచంద్ర లీలాతరంగిణి.

అను హరికథయందు

బాల, అయోధ్యా కాండములు.

ఈ గ్రంథము

కనిగిరి డిస్ట్రిక్టు మునసబు కోర్టు ప్లీడరుగా నుండిన
కీర్తిశేషులు
మన్నేపల్లి వేంకటాచలం పంతులు గారిచే
రచియింపబడి

నెల్లూరులో
రామకృష్ణ ముద్రాక్షరశాల యందు
ముద్రితమైనది.

రెండవ కూర్పు
1000 ప్రతులు.

1930

వెల రు. 1—0—0.

శ్రీ రామచంద్రలీలాతరంగిణి.

బాల, అయోధ్యాకాండములు.

రెండవ కూర్పు పీఠిక.

మా తండ్రిగారిచే విరచితమైన ఈ గ్రంథమును బునర్ముద్రణము గావింపఁ జిరకాలమునుండియు నభిలషించుచుండిన నా యభీప్సితము నేటికి ఈడేరినందుకు పరమేశ్వరునికి వందనశతంబు లర్పించు చున్నాడను. ప్రక్కపుటలలోఁ బ్రచురించియున్న మా తండ్రిగారిజీవితచరితమునం దీ గ్రంథమును గురించియు బాల,అయోధ్యాకాండముల ప్రథమ ముద్రణమును గురించియు, విపులముగా వ్రాయబడి యున్నందున, నే నీ పీఠికయం దెక్కువగ వ్రాయుట అనవసరము.

నే నిదివరలోఁ బ్రకటింపుచుండిన సుబోధినీ గ్రంథమాలను మఱలఁ బ్రారంభింపఁ దలంచి ఈ గ్రంథమును 20 వ గ్రంథముగ బ్రచురించుచున్నాను. ఈగ్రంథమాలలో యిదివరకు ముద్రించిన గ్రంథ విషయమగు ప్రకటన గ్రంథాంతమున గాననగును.

ఈ గ్రంథమునందలి లేఖక ప్రమాదాది దోషములను చదువరులు నాకు దయయుంచి తెలియఁబఱచినచో కృతజ్ఞతాపూర్వక వందనములతో గైకొని మఱియొక ముద్రణమునం దా తప్పుల సవరించుకొందును.

నెల్లూరు.
10—5—1930.

మన్నేపల్లి రామకృష్ణరావు,
సంపాదకుడు,
సుబోధినీ గ్రంథమాల, నెల్లూరు.

శ్రియైనమః.

శ్రీమతేనారాయణాయనమః

శ్రీరామచంద్రలీలాతరంగిణి

బాలకాండము.

ప్రథమ కూర్పు పీఠిక.

శ్రీమన్నారాయణుని యనంతావతారంబులలో నొకటి యగు శ్రీరామచంద్ర మహాత్మ్యంబును దెలుపు హరికథలనేకంబు లనేక కవిశ్రేష్ఠులచే రచియింపఁబడియున్నవి. శ్రీమద్వాల్మీకిమహర్షి ప్రణీతంబై యాదికావ్యంబగు శ్రీమద్రామాయణము ననుసరించి యుండు హరికథ నెవరుగాని రచించినవారు కారు. శ్రీమద్రామాయణమునఁ బాలకాండమునందుఁ జెప్పబడియుండు రామచరితమును వివరముగఁ బద్యగీతములతోఁటి సులభశైలిని భగవదనుగ్రహము వలనఁ గలిగిన వాక్కులనిందుఁ బొందుపరచియున్నాడను. దోషజ్ఞులగు సుధీజనులు గుణైకగ్రాహులగుదురని వేడుచున్నాఁడను. అయోధ్యాకాండమొదలు రామచరితము నిక నీతీరుననే రచించవలెనను కోరిక నాకు గలదు. ప్రమాదము కలుఁగుట మనుష్యమాత్రులకు సహజము గనుక నీ గ్రంథమును జదువు సుజనుల కిందెద్దియైనను లోపము కనుపడినయెడల మన్నించి నాకుఁ దెలిపియు నీగ్రంథమును బూర్తిఁజేయ నుత్సాహమును బుట్టింతురని ప్రార్థించుచున్నాఁడను.

కనిగిరి,
క్రోధి సంవత్సర
శ్రావణమాసము.

శ్రీమద్భగవద్భాగవతాచార్య
దాసానుదాసుండు
మన్నేపల్లి వేంకటాచలపతిదాసు.

పంతులవారింటిలో ఉత్సవసమయమున జేరు హరిదాసులు.



మధ్యకూర్చొనిన గురువుగారి యెడమప్రక్క నిల్చుకొనినవారు:— మన్నేపల్లి వేంకటాచలంపంతులుగారు.

శ్రీరామచంద్ర లీలాతరంగిణి.

బాల, అయోధ్యా కాండములు.

గ్రంథకర్తయగు

కీర్తిశేషులు

మన్నేపల్లి వేంకటాచలం పంతులు గారి జీవిత చరితము.

బ్రాహ్మణ కుటుంబమునం దుద్భవించి ప్రఖ్యాతి నొందిన న్యాయవాదిగను, హరిభక్తుడుగను, కవీశ్వరుడుగను, ప్రజాహితైక తత్పరుడుగను ప్రజల గౌరవమునకు పాత్రులైన కీర్తిశేషులగు మన్నేపల్లి వేంకటాచలం పంతులుగారి జీవిత మెంతయు స్మరణీయము.

వీరు ఆర్వేలనియోగి శాఖవారు; ఆంగీరస బార్హస్పత్య భారద్వాజ, త్రయాఋషేయ ప్రవరాన్విత భారద్వాజసగోత్రులు; ఆపస్తంబ సూత్రులు; యజుశ్శాఖవారు. వీరి జనక తండ్రి పేరు

సీతారామయ్యగారు ; జనక తల్లి వెంకమ్మగారు. సీతారామయ్య
గారికి ఇరువురు పుత్రులు; జ్యేష్ఠుడు వేంకటాచలం, కనిష్ఠుడు నర
సింహారావు. ఈ వేంకటాచలం పంతులుగారి జన్మదివసమును
నిర్ణయముగ తెలియుట కాధారములు లేవు; గాని వీరు గుడిపాడు
వాస్తవ్యురాలును జ్ఞాతియు మన్నేపల్లి రంగయ్యగారి భార్యయు
నగు మన్నేపల్లి సీతమ్మగారికి, ఆమెభర్త మరణానంతరము, జనక
తండ్రియగు మన్నేపల్లి సీతారామయ్యగారివలన విభవ సంవత్సర
మాఘ బహుళ ౧౦ లుకు సరియైన 1869-వ సం॥రం ఫిబ్రివరినెల
తే 6 దిన స్వీకారమొసగబడినటులును, అపుడు ఉపనయనాది
కార్యములు జరిగినటులును స్పష్టమగుచున్నది. వీరి కపుడు బహుశః
12 వత్సరములకు లోపుగనే యుండియుండును. దీనిని బట్టియు, వారు
చనిపోవునప్పటికి 48 వత్సరములని తెలియుటనుబట్టియు, వీరు
1857-58 సంవత్సరములలో జననమొంది యుండవచ్చును. జనక
కుటుంబమువారు కావలి తాలూకా కుడుములదిన్నెపాడులో నివసిం
చు చుండిరి. అచ్చట వీరు నివసించుచుండిన స్థల మిప్పటికిని ప్రజల
చే గుర్తింపఁబడు చున్నది. వేంకటాచలమయ్యగారు బాల్యముననే
విద్యనభ్యసింప మొదలిడి ఆంగ్లభాషయందును పరిచయము గలిగించు
కొనిరి. వీరు 1879-82 సంవత్సరముల మధ్య షుమారు $2\frac{1}{2}$ సం
వత్సరముల కాలము నెల్లూరులో నవాబుపేటలో నుండిన మునిసి
పల్ బాలికా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నుండిరి. ఆ పదవి
లో అధికారుల మెప్పువడసి, తెలివిగలవారని చక్కఁగ బోధచేయు
సామర్థ్యము గలవారని సద్గుణశీలురని వీరు అందరిచే సన్మానింపబడిరి.
ఈ పాఠశాలోపాధ్యాయ పదవిలోనుండగనే వీరు జిల్లా మునసబు

కోర్టు ప్లీడరు వృత్తి కర్హత గలిగించుటకై అక్కాలమున నియమింప బడిన ప్లీడరు టెస్టు అను పరీక్షకు చదువుచుండిరి. 1881 సం॥ ఆగష్టు నెలలో ఆ పరీక్షలు జరిగెను. అందు వీరు ఘనముగ జయమొందిరి.

ఈ కాలముననే అనగా బహుశః 1880-వ సంవత్సరమున, వీరుపాధ్యాయపదవిలో నుండగ, వీరికి కావలి తాలూకా ఆనెమడుగు వాస్తవ్యులగు ఆత్మకూరు పిచ్చయ్యపంతులుగారి జ్యేష్ఠ కుమారికయగు రుక్మిణమ్మగారిని కన్యనిచ్చి ఆనెమడుగు గ్రామములో పరిణయ మహోత్సవమును, కుడుములదిన్నె పాడులో గృహప్రవేశోత్సవమును జరుపబడెను. అంతట వీరు 1882 సం॥ననే కావలి గ్రామమున డిస్ట్రిక్టు మునసబుకోర్టులో ప్లీడరు వృత్తిని ప్రారంభించి అచ్చటసుమారు ఎనిమిది సంవత్సరములకాలము పనిచేసిరి.

వీరికి తారణ సంవత్సర మార్గశిర శుద ౧౧ లకు సరియగు 1884 సం॥ నవంబరు నెల తే 29 దిన ప్రథమ పుత్రికా జననము కలిగెను. ఆమె పేరు వేంకటలక్ష్మమ్మ. ఆమె సాధారణ సంవత్సర ఆశ్వయుజ బహుళ ౨ గురువారమునకు సరియగు తే 20-10-1910 దిన చనిపోయెను. వీరికి వ్యయ సంవత్సర పుష్య శుద్ధ ౧౧ లకు సరియగు తే 6-1-1887 దిన కృత్తికా నక్షత్రమున జ్యేష్ఠపుత్రుడగు రామకృష్ణరావు జననమొందెను. ఈయన బాల్యమునుండియు ప్రజాహితకార్యములలో పాల్గొన నుత్సాహము గలవాడై స్వతంత్ర జీవనాభిలాషియై ప్రభుత్వసేవా బంధమునుండి 1913 సం॥నకే విరమించుకొని, తన మనోభావముల కనుగుణమగు వ్యాపార వృత్తులలోనుండి, నెల్లూరులో రామకృష్ణ ముద్రాలయమును స్థాపించుకొని ప్రజల విశ్వాసమునకు పాత్రుడై మెలంగుచున్నాడు. పంతులువారి రెండవ కుమారుడు వేంకట రమణరావు

నందన సంవత్సర కార్తిక శుద్ధ ౮ లు శనివారమునకు సరి యగు తే 29-10-1892 దిన ధనిష్ఠా నక్షత్రమున జననమొందెను. ఈయన బోర్డు పాఠశాలోపాధ్యాయుడుగ సూళూరుపేటలో నున్నాడు. వీరి మూడవ కొమారుడు శ్రీరాములు హేవళంబి సంవత్సర జ్యేష్ఠ శు॥ ౮ లకు సరియగు తే 8-6-1897 దిన ఉత్తరా నక్షత్రమున జనన మొందెను. ఈయన గుంటూరుజిల్లా రేపల్లె డిస్ట్రిక్టు మునసబు కోర్టులో ప్లీడరు వృత్తియందున్నాడు. నాల్గవవాడు కనిష్ఠుడు అగు హనుమంతరావు వికారి సంవత్సర చైత్ర శు॥ ౮ లు జయవాసరమునకు సరియగు తే 18-4-1899 దిన పుష్యమి నక్షత్రమున జననమొందెను. ఈయన ఆయుర్వేద వైద్య వృత్తిలో నున్నాడు. పైన పేర్కొనిన ఐదుగురుగాక మరియొక కుమార్తెయు, ముగ్గురు పుత్రులును, వీరికి జనించి బాల్యముననే మరణించిరి. పంతులువారికి కలిగిన తొమ్మిది మంది సంతానములో నిపుడు నలుగురు పుత్రులు సజీవులై యున్నారు.

వేంకటాచలం పంతులుగారు కావలిలో పైన చెప్పిన ప్రకారము ఎనిమిది వత్సరములు ప్లీడరు వృత్తియందు పనిచేసి కనిగిరి గ్రామమున నూతనముగ తే 5—1—1890 దిన డిస్ట్రిక్టు మునసబు కోర్టు స్థాపింపబడగా ఆ సంవత్సరమే వీరు కనిగిరికి తమనివాసమును మార్చుకొనిరి. జీవితాంతము వఱకును వీరు అచ్చటనే ప్లీడరు వృత్తియందుండి కీర్తిప్రతిష్ఠల సంపాదించిరి. ప్రతి సంవత్సరము వేసవి సెలవులయందు మాత్రము కావలిలోని స్వగృహమున నివసించుచు బంధుమిత్రుల గలసికొనుచు కాలము గడపుచుండిరి. కనిగిరి గ్రామమునలో నీరు చేరినది మొదలు ప్రజాహితైక తత్పరులై

గ్రామసౌకర్యముల వృద్ధిపఱుప నెల్లవిధములఁ దోడ్పడుచుండిరి. వీరచ్చటికి వెళ్లగనే, చేదుడు బావులులేక అగాధముగనున్న దిగుడు బావులలోని జలమును తెచ్చుకొనజాలక ప్రజలిక్కట్టుల పాలగుచుండగా, వీరును మరియొక ప్లీడరుగారగు శ్రీమాన్ రామానుజాచార్యులవారును కలసి ద్రవ్యమును వెచ్చించి గ్రామ మధ్యంబున విశాలమగు చేదుడుబావిని త్రవ్వించి, వెంబడి అరుగును తులసి కోటయు వేయించి, గ్రామవాసుల కృతజ్ఞతకు పాత్రులైరి. నేటికిని ఈ బావి యెంతో ప్రయోజనకరముగ నుండి జలక్షామము సంభవించు దివసములలో గూడ కొద్దిగనో గొప్పగనో ప్రజల కుపయోగపడుచున్నది. వీరు కనిగిరి యూనియన్ చేర్మెన్‌గా అనేక సంవత్సరములు పనిచేసి గ్రామాభివృద్ధికి ఎంతయో తోడ్పడి స్థానిక స్వపరిపాలనమున శ్రద్ధాభక్తులతో కృషి చేయుచుండిరి. వీరు స్త్రీ విద్యాభివృద్ధియందెక్కువ శ్రద్ధగైకొని, సొంతధనముతో "యం. వేంకటాచలంపంతులుగారి బాలికా పాఠశాల, కనిగిరి" యను సంస్థను స్థాపించి తే 22—4—1893 దిన లోయర్ ప్రైమరి పాఠశాలగ విద్యాశాఖాధికారులచేత రికగ్నైజు చేయించిరి. ఆ పాఠశాల కొంతకాలము జరిగిన పిదప సర్కారు పాఠశాలలు ఏర్పడిన పిమ్మట నిలిపివేయుబడినది. కనిగిరి గ్రామమున నీటివసతి తక్కువగానున్నందున విక్టోరియా మహారాణిగారి జ్ఞాపకార్థమై యొకపెద్ద కోనేరును త్రవ్వింప వలయునని ప్రజలకు బోధించి తత్కార్య నిర్వహణమునకై మిత్రుల సహాయముతోఁ బూనుకొని వలసిన ద్రవ్యమును సంపాదించి తమ యభిలాషను జీవితాంతములోగా సఫలీకృతమొనర్చికొనిరి. వీరుకొంతకాలము దివ్యజ్ఞానసమాజమున సభ్యులుగ నుండి కనిగిరిలోని శాఖకు కార్యదర్శిగా పనిచేయుచుండిరి. గ్రామ

మునందలి ప్రతి ముఖ్యవిషయమునను శ్రద్ధవహించుచు తమ పలుకుబడిని సత్కార్యములకు వినియోగ పఱచుచు ప్రజల మన్ననకు పాత్రులై గౌరవింప బడుచుండిరి.

వీరికి దైవభక్తి మెండు. కనిగిరి కొండమీద వేంచేసియున్న శ్రీ మార్తాండేశ్వరాలయమునకు ట్రస్టీగా ఐదువత్సరముల కాలము పనిచేసి, ఆలయ పరిపాలనము నభివృద్ధికి దెచ్చిరి. వీరు జీవితాంతమునకు ముందు సుమారు పదివత్సరములుగా విశిష్టాద్వైత సంప్రదాయముల ననుసరించుచు శ్రీ లక్ష్మీనారాయణుల ననవరతము భజింపుచు కాలము గడపిరి. ప్రతి సంవత్సరము శ్రీ లక్ష్మీనారాయణుల మహోత్సవముల నత్యంత విభవముతో నవరాత్రదీక్షతో జరుపుచుండిరి. ప్రతిసంవత్సరమునను ఈ యుత్సవ దివసములలో పెక్కండ్రు హరిదాసులు, బంధుమిత్రాదులు, సమావేశమై భజనలతోను, హరికథలతోను, కాలక్షేపముల జేయుచు వందలకొలది గ్రామవాసుల నాకర్షించుచు వారిని భక్తిపరవశులం జేయుచు అత్యంత మనోహరముగను జ్ఞానబోధకముగను ఉత్సవముల జరుపుచుండిరి. వీరు ఏకాదశీవ్రతమును తప్పక అనుష్ఠించుచు, నాడు తులసీ తీర్థము తప్ప మరేమియు గైకొనక నిష్కర్షగా నుపవసించుచుండిరి; ధనుర్మాసోత్సవములు సంతోషముగ జరుపుచుండిరి. వీరు చేయుచుండిన యుత్సవములగూర్చియు వీరుచేసిన అన్నదాన సంతర్పణలం గూర్చియు, వీరు హరిదాసులను దైవభక్తులను సన్మానించిన యుదారతను గురించియు నేటికిని ఆ ప్రాంతపుప్రజలు అవకాశము కలిగినపుడెల్ల చెప్పుకొనుచుందురు. వీరి సత్కార్యము లన్నిటికిని వీరి సతీమణియు మిక్కిలి తోడ్పడి ప్రజలచే నుతింపబడుచుండెను.

వీరికి అద్దంకి వాస్తవ్యులును, భాగవత శిఖామణులును, ఆర్వేల నియోగి వంశోద్భవులును, విశిష్టాద్వైత మత ప్రచారకులు నగు శ్రీమాన్ పాలపర్తి నరసింహదాసుగారు మంత్రోపదేశము చేసిన గురువర్యులు. పంతులుగారి గురుభక్తి మిక్కిలి ప్రశంసనీయమై యుండెను. ప్రతిమాసమున మొదటివారములోపల గురువుగారికి కానుకగ పదిరూప్యములవంతున వీరి జీవితాంతమునఱకు తపాల్ ద్వారా పంపుచు, గురువుగారికి వలసిన సౌకర్యముల నొనగూర్చుచు ప్రతి ముఖ్యవిషయమునకు గురువాజ్ఞగైకొనుచు అత్యంత గురు భక్తితో ప్రవర్తించుచుండిరి. సంసార బాధలెన్ని సంప్రాప్తమైనను, ఎన్నికష్టము లెన్నియాపదలువచ్చినను, గురుభక్తియు దైవభక్తియు శరణ్యమని మనఃపూర్వకముగ నమ్మి శ్రీమన్నారాయణుని పాదారవిందముల యందే సదా మనమును నిలుపుకొనుచు సంసార తాపత్రయమును తొలగించుకొనుచుండిరి. ఏక పుత్రికయొక్క బాల్యవైధవ్యమొక ప్రక్కను, సోదరుని అకాలమరణము, పుత్రుల బాల్యమరణములు మరియొక ప్రక్కను, మనస్సును దహింపుచుండినను, వరకుగొనక, దైవభక్తిని మరింత గాఢమగు స్థితికి దెచ్చుకొనుచు దుఃఖబాధల మఱచుచుండిరి. కనిగిరి వాస్తవ్యులును మిక్కిలి ప్రఖ్యాతిగాంచిన వారునగు బ్రహ్మశ్రీ వేదమూర్తులగు శనగవరపు వరదేశశాస్త్రిలవారిని వీరు అనుదినము కలిసికొనుచు భగవద్విచారమందు కాలముగడపుచుండిరి.

సర్వకాలసర్వావస్థల యందును శ్రీమన్నారాయణుని స్మరించుచుండుటకు సాధనము శ్రీమద్రామాయణ పఠనమే యని వీరు దృఢసంకల్పులై, శ్రీమద్రామాయణమును అర్థసహితముగ పురాణముచెప్పుటకై వేతనమిచ్చి బ్రహ్మశ్రీ వేదమూర్తులగు పంచా

గ్నుల కన్నయ్య శాస్త్రులవారిని నియమించుకొని, సంపూర్ణముగా సంస్కృత శ్లోకముల అర్థమును విపులముగ గ్రహించుచు శ్రద్ధా భక్తులతో తత్పఠనము సంపూర్ణముచేసిరి. పిమ్మట శ్రీమర్కాతాళ్లూరి నారాయణదాసు గారిచే రచియింపబడిన శ్రీమద్రామాయణ హరి కథాకాలక్షేపము సంపూర్ణముగ నొకమాసమునకుపైన నింట జరిపించిరి. అంతట శ్రీమద్రామాయణమును హరికథారూపముగ యథావిధిగ ఆంధ్రీకరింపవలయునని సంకల్పించుకొనిరి. అప్పుడు వ్యాకరణము ఛందశ్శాస్త్రము మున్నగు కవిత్వసాధనములగు గ్రంథముల పఠింపనారంభించి దీక్షతో నెరవేర్చిరి. మఱియు సంగీత జ్ఞానములేనిదే కీర్తనలు మున్నగు వాని రచించుట కత్యవసరమగు సంపూర్ణ సాధన సంపత్తి అలవడదు గాన వీరు ముక్తినూతలపాడు వాస్తవ్యులును సంగీత విద్వాంసులునగు శ్రీయుత పానకాల రావుగారిని పిలిపించుకొని వేతన మిచ్చి స్వగృహముననే యుంచుకొని వారివద్ద సంగీతవిద్య నభ్యసించిరి. వీరు లేశమాత్రమైనను తీఱికలేక న్యాయవాది వృత్తియందు ప్రఖ్యాతి వహించి మిక్కుటముగు పనిగలవారైనందున, పైన పేర్కొనిన కార్యసాధనములకు పగటిపూట అవకాశము లేకుంటచే, రాత్రి కాలమున భోజనానంతరము మిక్కిలి ఓపికతో స్వగృహమునందలి భగవన్మందిరమున కభిముఖముగా పద్మాసనమున కూర్చుండి, పైన చెప్పిన కార్యములను ఈ గ్రంథ రచనను దీక్షతో నెఱవేర్చుచుండిరి. వీరీ హరికథా గ్రంథరచనకు 1902 వ సంవత్సరమున ప్రారంభించిరి. జీవితాంతమునకు అనగా తే 22-5-1905 దికి బాలకాండమును అయోధ్యా కాండమును అరణ్యాకాండమున కొంత భాగ

మును వీరు రచియింప గలిగిరి. వీ రసువులఁ బాయుటకు ముందు పలుమారు తమ గ్రంథము సంపూర్ణము కాకపోయినందుకు చింతి ల్లుచు తమకది యొక్కటియే మనసునకు గొప్పకొఱతగా నున్నదని చెప్పుచుండిరి.

1905 వ సంవత్సరము మే నెలలో వీరికి ఆరోగ్యము చెడి జ్వరము వచ్చెను. అట్టి బాధలోనుండినను దైవభక్తిని మఱవ కుండిరి. తుదకు స్వరచితమగు ఈ రామాయణములోని దైవ స్తోత్ర వాక్యపూరితములగు కీర్తనలం బఠింపుచు సుమారు 48 వత్స రముల వయస్సున విశ్వావసునామ సంవత్సర వైశాఖ బ ౮ లు సోమవారమునకు సరియగు తే 22-5-1905 దిన ఉదయము 10 ఘంటలకు పంతులువారు పరమపదమున కరిగిరి.

ఈ గ్రంథములోని బాలకాండమును వీరు సజీవులై యుండ గనే ముద్రింపించి ప్రచురించిరి. వీరి జీవితానంతరము అయో ధ్యాకాండ 1909 సంవత్సరములో వీరి కుమారులచే ముద్రింప బడినది. అరణ్యకాండము సంపూర్ణముగా రచియింపబడని కారణ మున ముద్రితము కాలేదు. ముద్రింపబడిన ప్రతులు ఒంగోలు, కనిగిరి తాలూకాలలో అతిశీఘ్రముగ వైకొనబడినవి. నాటినుం డియు తద్గ్రంథప్రతులకై దైవభక్తిపరులు పలుమారు కోరు చుండగా, శ్రీ పంతులువారి పుత్రులు బాల అయోధ్యాకాండముల మరల ముద్రించి దైవభక్తిపరాయణుల ఆదరణమునకై ఆంధ్ర దేశమునకు అర్పించుచున్నారు. ఈ గ్రంథము నందలి కీర్తనల మనోహరతను, పదగుంభనను, భావగాంభీర్యమును, ఈ గ్రంథమును చదివిన వారును, హరికథగ సమర్థులగు హరిదాసులు సభలలో కాల క్షేపము చేయగా విన్నటువంటి భక్తులును, అనేక పర్యాయములు

నుతించియున్నారు. కనిగిరిలో శ్రీరామమందిరమున వీరి కీర్తనలు నేటికిని అనుదినము భజింపబడుచున్నవి. తద్గ్రామవాసులు పై పేర్కొనిన నటుల శ్రీ పంతులవారి నామధేయము స్మరించుచు వారి సత్కార్యములఁ గొనియాడుచుందురు. ఈ విధముగ శ్రీ పంతులువారు తమ జీవితమును సార్థకపఱచుకొని మృతజీవులై శాశ్వత కీర్తితో మనుచున్నారు.

"శ్లో॥ మనసి వచసి కాయే పుణ్యపీయూషపూర్ణాః।
త్రిభువన ముపకార శ్రేణిభిః ప్రీణయంతః।
పరగుణపరమాణూన్ పర్వతీ కృత్య నిత్యం।
నిజహృది వికసంతః సంతి సంతః కియంతః॥"

నెల్లూరు,
5—5—1930.

యనమండ్రి భవానయ్య.

శ్రియై నమః

శ్రీమతే నారాయణాయ నమః

శ్రీ సద్గురుభ్యోన్నమః

శ్రీరామచంద్ర లీలా తరంగిణీ

ప్రథమస్తరంగము.

శ్రీయున్స్వామియు నీళయున్నిజమహాశృంగారలీలారస
స్ఫూర్తియుక్తంబగు భావముల్సలుపుచు న్సేవింపగా మోడ్పుకే
ల్దోయి న్నిత్యులుముక్తులున్గొలువ సంతోషించు శ్రీశున్సమా
మ్నాయస్తవ్యుని శేషశాయియగు శ్రీనారాయణున్వేడెదన్ ॥

నాట్టరాగము-ఆటతాళము.

జయసరసిజనేత్ర-జయాశ్రిత జనమిత్ర
జయసజ్జనస్తోత్ర - జయశ్యామగాత్ర॥జయజయ॥
జయసురార్చితచరణ - జయకౌస్తుభాభరణ
జయమహానిసంత్రాణ - జయరమారమణ ॥జయ॥ ౧.
జయ మేరునగధీర - జయధృతకేయూర
జయ దనుజసంహార - జయరత్నహార॥జయ॥ ౨.
జయతుమీనశరీర - జయకచ్ఛపాకార
జయసూకరాకార - జయమహాశూర ॥జయ॥ ౩.
జయజలధరశ్యామ - జయనరహరినామ
జయశ్రీత్రివిక్రమ - జయపరశురామ ॥జయ॥ ౪.
జయరఘుకులభూప - జయహలధరరూప
జయశ్రీ కృష్ణరూప - జయబుద్ధరూప॥జయ॥ ౫.
జయతుకల్క్యవతార - జయభక్తమందార
జయయనంతాకార - జయనిగమసార ॥జయ॥ ౬.
జయతు శ్రీవేంకటా - చలదాసపరిపాల॥
జయమహానిజనపాల - జయరమాలోల ॥జయజయ॥ ౭.

శ్రీ భూ నీ ళా స్తు తి.

శా॥ శ్రీమద్దివ్య తనూవిలాససురుచుల్ - జెన్నొందఁగా మాధవుం
డామోదంబున నర్మగర్భసరసే - ష్టాలాపముల్బల్కఁగాఁ
బ్రేమన్స్నిహారికోరతుల్సలుపుచు - న్ప్రీతాత్మలైయొప్ప శ్రీ
భూముల్నీళయునా కొసంగుదురు సం - పూర్ణంబుగా
నిష్టముల్॥

శ్రీ స్తుతి.

కం॥ వనసీధియందు జనించియు
వనజాక్షుని వక్షమునను వసియించినయా
వనజాలయ శ్రీదేవిని
వనమాలిప్రియను మదిని వదలక దలతున్

సీ॥ రక్షించనేదేవి రమ్యమహాసంపద - లిచ్చిభక్తులనెల్ల - నింపు
మీరా।
వీక్షించనేదేవి - వేడ్కతో సేవకు - బ్రతుకునట్లుగఁగృపా -
పాంగదృష్టి।
లక్షించనేదేవి - లలితమహావిష్ణుని - వక్షస్థలమె నిజా - వాస
మౌను।
శిక్షించనేదేవి - చెలగిదుష్టులసంప - దలఁబాపి బహుకష్ట
దశలనొంద।

తే॥ అట్టి శ్రీదేవి భజియింతు నమితభక్తి।
సర్వశృంగార భావనా సదృశయమృత।
ప్రాయవాగ్జాలముల స్పృహ - ప్రోదిగలుగ।
జేసి మత్కావ్య సంపూర్తిఁ జేయు కొరకు।

హిందుస్తాని కాపిరాగము - రూపకతాళం.

(వరములొసగి బ్రోవగనీ కరుదాయగదా) వలె
సిరులనొసగికావఁగనీ - సరిలేరుగదా దేవి॥సిరుల। (పల్లవి)।
వరకరుణాకలికమలా - వరణనిన్నే - గోరి వేడెద ॥సిరుల॥ అనుపల్లవి.
మనసునారసింహునిపై - నునిచి తలఁచఁ గరుణలేదే।
వనజనాభునితోడనునా - మనవోపాయంబుఁదెలిపి।

ననుదయర-క్షించవేగ - మనవిఁజేయు - భువనసుందరి ॥సిరుల॥ ౧.
కమలసంభవినీకు నాపైఁ - గరుణమిగులఁ గలుఁగదమ్మో ।
బ్రముదముత్రోసేదుపాద - కమలంబులనుఁదలఁతు ।
విమలసుతటిదాభగాత్రి-విజయలక్ష్మి దయను జూడుము ॥సిరుల॥ ౨.
వరములిచ్చిబ్రోచుటకై - వదలకనిను- వేడెదనే
పరమభక్తుఁడు వేంకటాచల - పతిదాసుని - బాధఁబాపి
పరమపురుషుఁజేర్చి వేగఁ - బతితపావని - కరుణనేలుము ॥సిరుల॥

హిందూస్తాని రాగము-ఏకతాళము.

మంగళము.

మంగళంహారి - జయ - మంగళంహారి ।
సంగరశూర - సాధుమందార - శృంగారహార - శ్రీరఘువీర ॥
మంగళం॥ పల్లవి.
నారదార్చిత -జం-భారిసేవిత ।
నీరజనేత్ర - నిరుపమగాత్ర-గౌరీశమిత్ర-కౌసల్యపుత్ర ॥మంగళం॥ ౧.
గావఁజాలవా - నను - బ్రోవనేరవా
భావజజనక - భక్తతారక - రావణాంతక-రక్షింపుమింక ॥మంగ॥ ౨,
వేంకటాచల - నుత - వేణుగోపాల -
పొంకముగాను-బ్రోవవేనను-సంకటములను-సమసిపోగాను॥మంగ॥ ౩.

శ్రీగురుస్తుతి.

కం॥ సిరియురమునఁగల శ్రీసిం
గరగిరి నరహరిని హృదయకమలమునందున్ ।
నిరతంబుఁగలచు నన్మ-
ద్గురుఁడగు నరసింహదాసుఁగొలిచెద భక్తిన్ ।

మత్తే॥ సురసేవ్యుండగు సింగరాద్రినృహరిన్ - శుద్ధాంతరంగంబునన్
నిరతంబున్భజియింపుచు న్హరిగుణా - నీకంబుల న్నెన్నుచున్
బరమానందమునొందు యోగివరుని - న్భక్తాభిలాభీష్టదున్
హరిదాసాగ్రణిఁ బాలవర్తి నరసింహార్యున్మది న్వేడెదన్॥

కళ్యాణిరాగము - ఆటతాళము.

గురునిందలఁ జేగరాదా - ఓమనస స-ద్గురునిందలఁ జేగరాద।
గురునిందలఁ జేగరాద - కూరిమితోడ శ్రీ - గురుచర - ణములపై - నిరతము
గురినిల్పి॥ పల్లవి॥

బుద్ధిఁ గుదుర జేసి - పూజలుసలుపుచు - శ్రద్ధచేఁ
బదము లే - ప్రొద్దును మదినిలిపి ॥ గురుని ॥ ౧
కామక్రోధములచేఁ - గలిగెడు కష్టములు -
ప్రేమతోఁ గురుని సే-వించఁ దొలఁగునుగదే ॥గురుని॥ ౨.
ఈషణత్రయములు - దోషములెడఁ బాపి -
శేషశాయియైన - శ్రీశుపదముఁ జూపు ॥గురు॥ ౩.
ననుఁడనితలఁచక - నామస్మరణఁ జేసి।
దరిఁ జేర్చ వేడవే - దాసమందారుని ॥గురు॥ ౪.
వర వేంకటాచల - పతిదాసుఁ బ్రోవనీ -
ధరనవతరించిన - నరసింహదాస స॥ద్గురునిందలఁ జేగరాద॥ ౫.

విష్వక్సేనస్తుతి.

మేఘవిస్ఫూర్జితవృత్తము.

సదావిష్వక్సేనున్ సుగుణజలధి - న్సజ్జనాభీష్టకాముం।
విధీంద్రాదిస్తవ్యు న్విబుధవరదు - న్విఘ్నవిచ్ఛేద దక్షుం।

గదాహస్తు స్సామస్య స్సుధజననుతు - స్వామితార్థప్రదాతక౯ ।
ముదామత్కార్యంబు స్సరమకృపసం - పూర్తిసేయుస్సభజింతుక౯ ॥

సౌరాష్ట్రరాగము-ఆదితాళము-

(మూషక వాహన మునిజన వంద్య).

జయజయసురగణ-సేవితచరణా♦జయజయ జయవిఘ్న-క్లేసభయ
హరణా♦జయజయ॥స్వామిక౯♦జయజయ॥ పల్లవి॥
శ్రీగణనాయక - శ్రితజనవంద్య ♦ వాగీశసన్నుత ♦ వరమునివంద్య।
యాగరక్షకవిన ♦ యాదిగుణసాంద్ర ♦ ఆగమసంవేద్య ♦ అనిమిష
వంద్యా ॥ జయజయ-స్వామిక౯-జయజయ ॥ ౧.
పారిషదగణ - పాలనచతుర ♦ పార్వతీసుతవంద్య - పాదశుభకర।
సూరిజనావన-సురుచిరహార♦సారసదళనయన-సద్గుణసికరా।జయ ౨
దీనజన రక్షక - దివిజవినుత♦దానవ విదళన - దాసవందిత।
మానిత సేనేశ - మాయావిరహిత♦మానిజనావన - మంజుల చరితా।
జయ॥ ౩.
పంకజాక్షదాస - సంకటహరణ♦శంకరనుతధృత - సకలాభరణ।
పంకజాసననుత-ప్రణతార్తిహరణ♦వేంకటచలదాస-వినుతగుణగణా॥
జయ॥ ౪.

హయగ్రీవ స్తుతి.

చం॥ వరదుని నిర్మలస్ఫటిక - వర్ణుని విద్యల కెల్లమూలమై
పరమదయాళుఁడైయఖిల - భక్తులఁబ్రోచెడిజ్ఞానరూపునిక౯
సరసభవాబ్ధితారకుని సజ్జనపోషణుఁ దుష్టశిక్షకుక౯।
హరివదనుందలంతుహ్లాద - యంబున నెప్పుడు నిష్టసిద్ధికిక౯।

అనంత స్తుతి.

తే-గీ॥ హరికిశయనంబుగానొప్పి - యనుదినంబు
వినయసంభ్రమములబలు - విధములుగను

సిరిధరుని సేవఁజేసెను - శ్రీయనంతు
దలఁతు మదిలోన వాంఛితా - ర్థంబు లొసఁగ ।

వైనతేయ స్తుతి.

ఉ॥ గారవమొప్పమ్రొక్కెదుదుఁగంజగళాక్షుని తేజకిస్వభా
కారికి వైనతేయునకుఁగంతసితాంకిత దివ్యదేహికిఁ
సూరిజనానుమోదికిని - సూర్యశశాంక సుగీతకీర్తివి
స్తారునకు స్సుపర్ణునకుఁదార్క్ష్యునకు న్విహగేంద్రమూర్తికిఁ ।

వసంతరాగము - ఆదితాళము.

వినతాసుత - వేగబ్రోవుననను ♦ వేదవేద్యుని - న్వేట్క వేడెద ♦
వినతా॥ పల్లవి.

పన్నగారినీ - పదయుగంబుఁదలఁతు ♦ బంతంబులే - లానామీద ॥వి॥ ౧.

తల్లిదాస్యంబు - దప్పించయమృ ♦ తంబుఁదెచ్చిర - క్షించఁగలేదా ॥వి॥ ౨.

మును నేను జే - సిన దురితములు ♦ మునితోషకా - మన్నించవయ్యా ॥వి॥ ౩.

నిగమాంగనే - నినుఁనమ్మినాఁడ ♦ నిజదాసున - న్నేమరకయ్యా ॥వి॥ ౪.

గజరాజర - క్షకవాహనా ♦ కరుణించు వేంక - టాచలనుత ॥వి॥ ౫.

ద్వారపాలక స్తుతి.

తే-గీ॥ జయవిజయచండ కుముదప్రి - చండప్రబల
భద్రకుముదాక్షసుముఖసా - భద్రప్రభవ
నందబలయతిబలులను - నందపుష్ప -
కులను హరి ద్వారపాలురఁగొలుతు నెపుడు॥

పంచాయుధస్తవము.

కం॥ హరిముఖ సంపూరితరవ
మరిభీకరమగుచు నొప్ప ♦ నఖిలసుజన సం
తరణమగు పాంచజన్యము
శరదిందు సహస్రనిభము ♦ శంఖముదలతున్ ॥

కం॥ కమలాపతి ♦ దక్షిణహ
స్తమునందున వెలుఁగుచుండు తరుణార్క సహ
స్రములంబోలిన ♦ దుర్జన -
శమనంబగునట్టి విష్ణు ♦ చక్రముఁ ♦ దలతున్

కం॥ హరివామాగ్ర కరంబున
నిరతము వసియించి యసుర నిరసనమున భీ
కరమగు కౌమోదకియను
కరివరదునకింపుఁజూపు గదను దలంతున్

కం॥ నరహరి రెండవదక్షిణ -
కరమున వెలుగుచును దైత్య - గణభీకరమై
సురసంతాప నివారణ -
కరమగు శ్రీనందకాఖ్య - ఖడ్గముఁదలఁతున్ ।

కం॥ కమలాక్షు వామబాహుయు
గము మూలను నిలచి భయద -కరమగుశర వ
ర్షముచే రాక్షసగణనిధ
నము జేసెడు శార్ఙ్గమును మ- నంబునఁదలఁతున్ ।

తిరువాభరణ స్తుతి.

కం॥ వనజాక్షుని వక్షస్థల
మున సూర్య సహస్రసదృశ - ముగ వెలిఁగెడి పా
వనమైన వైజయంతీ
వనమాలికఁ దలఁతు మదిని వదలక నెపుడున్॥

కం॥ సిరికిరవగు నరహరి సుం
దర వక్షస్థలము నందుఁ దగ భాసిలు శ్రీ
కరమగుఁ గౌస్తుభమణి యన
వరతంబును నాకొసంగు - వాగ్విభవంబుల్॥

కం॥ కమలేక్షణు దక్షిణపా
ర్శ్వమునందున నొప్పు సుజన - సంరక్షణ చి
హ్నమనందగు శ్రీవత్సాం
కముఁ దలఁతును నాదుహృదయ - కమలమునందున్॥

కం॥ కరివరదునిచే నెప్పుడు
ధరియింపంబడుచు సుజన - ధన్యంబగు శ్రీ
కరమైన పసిఁడి చేలము
వరపీతాంబరముఁ దలఁతు - వదలక నెపుడున్॥

కం॥ మురసంహారు దేహంబున
కరమరుదుగ వెలుఁగు మకుట - కాంచీగుణనూ
పుర కటక మకరకుండల
వరమౌక్తిక ధామములను వదలకఁ దలఁతున్॥

బ్రహ్మ స్తుతి.

చం॥ శిరములు మోడ్చి వేడెద న - కల్మష వృత్తిని భారతీధవుఁ
సరసిజసంభవున్నిఖిల - సజ్జన సేవ్యు హిరణ్యగర్భునిఁ -
బరమపవిత్రుభక్తజన - భావితపాదు నజున్విరించినిఁ -
వరచతురాననున్విబుధ-వందితు విశ్వసృజున్వి ధాత్రునిఁ।

సరస్వతీ స్తుతి.

ఉ॥ శారదకున్వి నూత్నఘున ♦ సారమరాళఫణీశ కుందమం
దారసుధాపయోధిసిత♦తామరసామర వాహినీశుభా ♦
కారతనొప్పు కంజభవు♦కాంతకు విద్యల నిచ్చుతల్లికిఁ♦
వారిజపత్రనేత్రయగు♦వాణికి మ్రొక్కెద నిష్టసిద్ధికిఁ ॥

శంకరస్తుతి.

ఉ॥ సుందరమై సురాగసుమ♦శోభితమౌ రజతాద్రిపై సదా।
నందముతోడ నొప్పిసుజ♦నంబులఁబ్రోచెడు పార్వతీధవు।
న్నిందుధరు న్మహేశ్వరుము♦నీంద్రనుతుండగు నాగభూషణుఁ
వందనముల్మహావినయ♦భావముతోడ నొనర్చి వేడెదఁ॥

పార్వతీస్తుతి.

చం॥ తలఁచెద నామనంబునస♦దానిజభక్తులఁబ్రోచు శాంకరిఁ♦
వలపున నర్మగర్భయుత♦వాక్కుల శంభునితోడఁ గ్రీడలఁ♦
సలిపెడు పార్వతీ సతిని♦సజ్జనపోషిణి మేనకాత్మజఁ♦
గులగిరిరాజపుత్రికను♦గుంజరయానను సర్వమంగళఁ।

పరమభాగవత స్తుతి.

కం॥ నరనారద భీష్మపరా♦
శరదాల్భ్య వసిష్ఠ వ్యాస♦శౌనక బలి తుం
బురు శుక ప్రహ్లాదులఁ
బరమైకాంతులగు భాగ♦వతులదలంతున్॥

శ్రీ యాంజనేయ స్తుతి.

సీ॥ పవనుని వరమున♦బరమపావనియంజ♦నీదేవికిజనించి♦నియతి
క్రోడ|ఫల మోహరుచులచే భానునిఁ గబళించి♦వనజాసనాదుల
వరములంది| రఘువరుపనుపున♦రయమున లంకను♦జేరిసీతను
గాంచి♦క్షేమమరసి|వనము. భగ్నము జేసి♦వదలకఁ గ్రూరాసు♦
రావళిఁజంపియు♦నక్షుఁద్రుంచి॥

తే-గీ॥ రావణునిఁగని వేగశ్రీ♦రాముమహిమఁ♦
జెప్పిలంకను గాల్చియుఁజెలఁగి రాముఁ|
జేరి జానకి చరితంబుఁజెప్పినట్టి
మారుతాత్మజు హనుమంతు♦మదిఁదలంతు॥

గురుపరంపరా స్తుతి.

కం॥ సిరివల్లభుఁ డాదిగ నీ
ధర యామున నాథమునులు♦దగమధ్యములై|
పరమకృపాలుండస్మ
ద్గురుపర్యంతంబుఁ గలుగు♦గురులఁదలంతున్॥

కం॥ హరిసుందరతర పదముల -
నిరతము భజియింపుచుండు - నియతిఁగలిఁగి యా -

ధరనితరము మఱచినయతి -
వరు శ్రీరామానుజార్యు - వదలకందలతుఁ ।

మత్తే॥ పరమైకాంతుల భక్తిసారగురుని - న్భక్తాంఘ్రి రేణ్వాఖ్యునిన్
బరకాలున్మహదాఖ్యభూతవిబుధు-న్భట్టార్య యోగీంద్రునిన్
వరకాసారయతీంద్ర సత్తమునిశ్రీ-వత్సాంక యోగీంద్ర శే
ఖరుని న్సైకుల శేఖరు న్మగుల వే-ట్కన్గొల్చెద న్నిత్యమున్

తే-గీ॥ మదినిఁదలఁచెద మణవాళ - మానివర్యుఁ -
బ్రస్తుతింతుఁబరాంకుశు - పదములెపుడుఁ
బూజఁజేసెద శ్రీశైల-పూర్ణగురుని
వినుతిఁజేసెద వేదాంత - విబుధవరుని -

తే-గీ॥ నరహరిని భక్తితోడ మ - నంబునందు -
దలఁచుచును గుమతములను - దఱిఁగివేసి -
యవని ద్విజులకుఁ గులగురు - వైనయట్టి -
సజ్జనావను శంకరా - చార్యుదలతు ॥

సంస్కృతకవి స్తుతి.

సీ॥ వల్మీకభవుపాద-వనజంబులకు మ్రొక్కి - బాదరాయణుమదిఁ
బ్రస్తుతించి। కాళిదాసునిపద - కమలంబుఁబూజించి - భవ
భూతికినిమదిఁ బ్రణుతిఁజేసి। జయదేవు పదసరో - జాతంబు
సేవించి-బిల్హణుమదిలోనఁ వినుతిఁజేసి। బాణునకునుబహు ॥
వందనంబులొనర్చి - దండికనంతదం - డములుబెట్టి।

తే-గీ॥ మాఘు వేడి మయూరుని - మదిఁదలంచి -
భారవినిఁజాలఁబూజించి - ప్రస్తుతించి -
ఇతర సంస్కృతభాషా క - వీంద్రులకును -
వందనంబులుచేసి స - ద్భక్తితోడ ॥

ఆంధ్రకవి స్తుతి.

సీ॥ శబ్దశాసనుఁడన - శ్లాఘింపఁబడిన న - న్నయసూరికినిబహు -
నతులొనర్చి । భారతనిర్మాణ ప్రఖ్యాతిఁగాంచిన - మహా
నీయుఁడిక్కన - న్మదిఁదలంచి । భాగవతోద్ధార - ప్రావీణ్య
బొమ్మెన - పోతరాజునుమదిఁ - బొగడిమిగుల । రాముని
చరితని - ర్మాణదక్షుండగు - భాస్కరకవినెదఁ బ్రణుతిఁజేసి ।

తే-గీ॥ ఆంధ్రకవితాపితామహుం - డైనయల్ల -
సాని పెద్దనకవివరుఁ జాలఁబొగడి -
రామరాజవిభూషణు - రామలింగ -
ప్రభృతి కవివరులను మదిఁబ్రస్తుతించి ॥

కర్తృవంశము.

సీ॥ సకలేతిహాసశా-స్త్రపురాణ నిగమాంత-వేద్యులు శ్రీమదా-
ర్వేలవార । వ్యవహారకార్యని - ర్వాహకులై న్యాయ-విధిని
వర్తింతు రార్వేలవారు । కర్ణబలిధనేశ - కల్పవృక్షముఁ
బోలు - వితరణశీలురా ర్వేలవారు । నిరతంబుసజ్జనా - నీక
రక్షకులన - విశ్రుతకీర్తు లా - ర్వేలవారు ॥

తే-గీ॥ అట్టియార్వేలవారిలో - నమితకీర్తిఁ
గొన్నయట్టి భారద్వాజ - గోత్రజుండు ।
వసుధలోన మన్నెపల్లి - వంశమునను ।
వినుతిఁగాంచె సీతారామ - విబుధవరుఁడు ॥

కం॥ హరి మును లక్ష్మీదేవినిఁ
బరిణయమైనట్లుఁ బరమ - పావనియగు సుం-

దరగాత్రి వేంకమాంబను
ధర సీతారామవిభుఁడు - దగఁ బెండ్లాడెఁ ॥

తే-గీ॥ ధన్యులన ఖ్యాతిఁగనిన నా - దంపతులకు
నిందిరేశుని కృపజని - యించినాఁడ ।
ధరను వేంకటాచలపతి - దాసుఁడనఁగఁ ।
బిలువఁబడు వాఁడసజ్జన- ప్రీతికరుఁడ ॥

చం॥ ధరననుఁగన్నయట్టితలి - దండ్రుల దివ్యపదారవింద సుం - ।
దరమును మానసంబున స - దాసుదృఢంబుగ నిల్పిభక్తితోఁ ।
గరములు మోడ్చి మ్రొక్కెదన-కల్మషవృత్తి నిరంతరంబు సుఁ
స్వరములతోడనొప్పఘన-వాగ్విభవంబులునాకొసంగగన్ ॥

తే-గీ॥ ధరణిలోనను స్వీకార - తనయుగాను ।
స్వీకరించిన సాధ్వియై - సీతమాంబ ।
పేరఁబ్రఖ్యాతి గాంచిన - ప్రియుజననినిఁ ।
బ్రస్తుతించెదఁ బ్రీతితోఁ - బ్రతిదినంబు ।

వచనము - ఇట్లుల శ్రీమద్భగవద్భాతాచార్యులాదిగాఁ గలపెద్దల వినుతిసేసి॥

కృతినాయక స్తుతి.

సీ॥ శ్రీదేవికీల్జడ - శృంగారమగుపారి - జాతపుష్పంబుల - సరు
లఁజుట్టి । భూదేవికినిసుర-పొన్నపువ్వులుచుట్టి - మురిపెంబు
తోడను - ముద్దుఁగొనుచు। మణిభూషణంబులు - మదికింపు
గానునీ - ళాదేవిమాళిక - లంకరించి । కమలాలయను
దన - కౌఁగిటనిడుకొని - సరససల్లాపముల్సలుపు చుండ ॥

తే-గీ॥ కటక కేయూర శ్రీవత్స కౌస్తుభాది -
భూషణంబులు మెరయఁగ - భుజగశయన -
మందు వైకుంఠధామంబు - నందు వెలుఁగు |
చుండు నారాయణుని భక్త - సులభుఁ గొలుతు ॥

షష్ఠ్యంతములు.

కం॥ శ్రీవల్లభునకు బుధజన -
భావితపాదునకు పరమ - పదవాసునకున్ -
శ్రీవత్సచిహ్నధరునకు
భావజజనకునకు భక్త - భయహరణునకున్ ॥

కం॥ కరిరాజ వరదునకు ముని
వరదునకుఁ బతత్రిరాజ - వాహనునకు మం
దరగిరివరధరునకు సుర |
వర సేవితునకు భుజంగ - వర శయనునకున్ |

కం॥ హరికి న్సురగణ సేవిత
చరణకమలయుగళునకును శరణాగతభూ |
సురభయహరణునకును నర
హరికి న్విజ్ఞాననిధికి హయవదనునకున్ |

కం॥ ధీరునకును వననిధిగం |
భీరునకును సామగాన - ప్రియునకు మునిమం |
దారునకును బుధజనవం
దారునకు రమేశునకుర - థాంగధరునకున్ |

కం॥ శ్రీ భూ నీళాపతికిని
సౌభాగ్యం బొప్పనాడు - సన్మందిరమం

దాభరణావళితేజ -
శ్రీభాసిలనొప్పు శ్రీశు శ్రీపదములకును |

తే-గీ-అంకితంబుగ భువిముద - మందరామ -
చంద్రలీలాతరంగిణీ - సచ్చరిత్ర
మేను హరికథగా రచి - యింతు భక్తి
తోడ శృంగార రసములు - దోచుచుండ ॥

చం॥ జపతపసిద్ధిఁగాననురు - శాస్త్రము లేమిఁ బఠించనో పరం |
తప రఘురామ శిష్టజన - తారకపావన నామ నిన్ను నే -
నెపుడు మదిన్దలంచి కృతి - నేర్పడఁజెప్పఁగఁబూని నాఁడనీ
కృపనిరతంబుఁజూపిబుధ- గేయములౌమృదువాక్కులివ్వుమా॥

కీర్తన-హిందుస్తానిరాగం, ఆదితాళము.

శ్రీహరి శ్రీహరి - శ్రీశ నమో - పాహి హరీపర - మేశ నమో ॥
గ్రాహవిదారణ- కంబుకంఠ ఖగ- వాహభవామర- వంద్యనమో॥
శ్రీహరి-॥ పల్లవి॥

మందరధరముచు- కుందవరదగో- విందమురాంతక- విపులగుణా |
నందసునందవి- నందితపదయుగ- నందతనయ దా- నవహరణా॥
శ్రీహరి॥ ౧

మారజనకసుకు- మారశరీరసు- రారివిదారణ- మారమణా |
సారసనేత్రయు- మారమణీనుత- నారదసన్నుత - నతశరణా ॥
శ్రీహరి॥ ౨

నళిననాభ సద- మలగాత్ర వి- గళితమోహ రవి- కులవీరా |
సలలిత వేంకట- చలదాసావన- వలరిపునుత శ్రీ- లలనవరా |
శ్రీహరి శ్రీహరి శ్రీశ నమో ॥ 3

కన్నడరాగము- ఏక తాళము.

(కమలాంబనా - చింతదీర్చవమ్మా.)

కమలాలయే- కరుణఁజూపు వేగఁ | గామితార్థసం- కల్పదాయకీ |
నీమహాత్మ్యమెన్న- నేసమర్థుఁడనె- శ్రీమన్మ-హాలక్ష్మి- శ్రీలక్ష్మి-
జయలక్ష్మి ॥ కమలాలయె॥ పల్లవి।

వరదాయకీ-వరములిచ్చి బ్రో-వువారిజ-పాణి బృం-దారక-వందితే।
నేరమెంచవలదు-నిను నమ్మినాఁడ | వారిజా-క్షురాణి-కారుణి-
కాగ్రణి॥ కమలాల ॥ ౧

వరలక్ష్మినన-స్మరసి బ్రోవరాదె-నారదా-ది మౌని-నందితే శ్రీరమ
కోరి సేవఁజేతుఁ-గోమలాంగివిను-భారతీ - సన్ను తే- పాకారి-
వందితే ॥ కమలాల ॥ ౨

పంకజోద్భవే-పద్మనాభప్రియే | వేంకటాచల-విను తేశ్రీ-యిందిరే |
కంకణాం-గదతా-టంకవి-భూషి తే | శంకరాబ్జ భవ- సన్నుతే-
శ్రీదేవి ॥ కమలాల ॥ ౩

సురటరాగము-ఆది తాళము (మునీంద్రవీ.)

గణాధిపతిమీాఁడె-శ్రీహరి-గణాధిపతిమీాఁడె |
మనంబునందతి-ఘనంబుగను శ్రీ-గణాధిపతిమీాఁడె ॥గ॥ పల్లవి॥

ధరిత్రిలోబుధ-వరుల్గొలుచుస-చ్చరిత్రుఁసజ్జన | పవిత్రుని-
గరంబువిఘ్నసి-కరంబుఁబాపఁగ ॥గణా॥ ౧

హారామ రేశులు-నరాధిపులుమది-నిరంతరముగొ-ల్వగసర్వ
వరంబులొసఁగెడి-మురాంతకుని ప్రియ-గణా॥ ౨

ఘనంబుగను వేం-కటాచలాఖ్యుని-ఘృణాభరంబున-రక్షించు

మునీంద్రనుత తులసీ-మనోహరుని ప్రియ ॥గణాధి॥

జంఝూటిరాగం-ఆదితాళం (ఇభరాజవదనా పార్వతీ.)

ఇభరాజగమనా-భారతీ శర-దింధువదనా-శరదిందు-వదనా-
నరకుందరదనా ॥ఇభ॥ పల్లవి॥

సరసీజ సంభవు-రాణి నీపద-సరసిజములఁదలఁతు-పదసరసిజములఁ
దలఁతు-సద్భక్తితోఁ గొలుతు ॥ఇభ॥

శుభదాయకీవి-ద్యలనొసంగగ-నభయమియ్యవే-నాకభయమి
య్యవే । భవభయముఁబాపవే ॥ఇభ॥

వర వేంకటాచల-దాసనుత శ్రీ-వల్లభునిసుతుని-శ్రీవల్లభునిసుతుని-
ప్రియవల్లభవు భువిని ॥ఇభ॥

హంసధ్వనిరాగం-ఆదితాళం (ననుదయగనవె.)

వనచరప్రవరు-హనుమంతుఁగొల్తు ।
మనమం-దున నె-మ్మదితోఁడను నే ॥వనచర॥ పల్లవి॥

జానకిన్-గానకన్-వానరులు-దీనతన్-
నీ నేర్పుఁజూపింపఁ-గా నిన్నుమున్వేడఁ-బూనిక వననిధి-
పై నెగసినఘను ॥వనచర॥ ౧

శ్రీరామసుతన్-వీక్షించియున్-యక్షాదులకు-శిక్షించియున్
దీక్షను దనుజనుల-కుక్షులవియగను । గక్షిసిలంకను-గాల్చిన వీరుని॥
వనచర॥

వేంకటాచలావను రఘురాము సేవించి । పొంకముతో వందనమిడి
ముద్రికనిచ్చి ।
శంకవిడచి-సంకటముల్-పొంకమణఁచువా-తాత్మజు ॥వనచర॥ 3

కీర్తన ఆటతాళము-హిందుస్థానిరాగం ఒక. దివ్యపూరుషు.)

వినుతింతువాల్మీకి-మునివర్యు నెపుడు ।
మనమునందున రాముఁ-బ్రణుతింపుచుండు ॥విను॥ పల్లవి।

ప్రమనమున రామాయ-ణముఁజేసి భువిని-
విమలుఁడై వెలసిన-విజ్ఞాననిధిని ॥విను॥ ౧

ఘనరామనామమే-కడునమ్మి మదిని-
అనయంబుఁదపముల-నొనరించు ఘనుని ॥విను॥ ౨

ధర వేంక-టాచల-వాసవరదుండు
సిరివల్లభునిమదిని-సేవింపుచుండు ॥వి॥ 3

హంసధ్వనిరాగం-ఆదితాళము (వాతాపిగణపతిం.)

ఆ-చార్యపద-మహంభజామి-ఆ-ముష్మిక సు-ఫలప్రదం-
ఆస్మ-దాచార్యపద ॥ పల్లవి॥
శృం-గార రే-ఖాంకితచరణం-సింగరాద్రివర-హరిపద శరణం ।
మంగళాననం-మంజుభాషణం-సంగవారణం-సత్ప్రవర్తనం ॥
ఆచార్య॥ ౧
కా-రుణ్యశీ-లం భవతరణం-నారసింహ దే-శికగురుశశినం-
సూరిసేవనం-సుద్ధ్యఢ యోగినం-భూరిజ్ఞానినం-బుధజనావనం.॥
ఆచార్య॥
పం-కేజసం-భవకులజాతం శంకరార్చితం-శ్రీహరిభక్తం ॥ ౨
సంకటరహితం-సాధుసేవితం-వేంకటచలపతి-వినుతసుగీతం ॥
ఆచార్య ॥ 3

మంగళం-ఏకతాళం (జయ మంగళ మిభపాలా.)

జయ-మంగళమురి భీమ-జయ-ఘన తారకనామ ।

జయ-భక్తకుముదసోమ-జన్మ-భవమోహవిరామ ।
శృంగా-రాంగా-శరణాటి-బ్రోవ-వేర-రఘురామా ॥పల్లవి॥
ఖర-దూషణసంహారా-కమ-లాప్తసు-తోద్ధారా-దురి-తా
రణ్యకుఠార-వర-కౌసల్యకుమారా ।
మారా-కారా-సిరులిచ్చి-గావ-వేర-రణశూరా ॥జయ॥ ౧

ముని-మానససంచారా-యిన-కులజ మ-హోదారా
ఘన-కౌస్తుభమణిహారా-కరు-ణాకర యఘుదూరా-
సారా-చారా-నిను వేడ-గావ-వేర-రఘువీర ॥జయ॥ ౨
వర-వేంకటచలదాస-వర-దాశ్రితజనపోష-
సిరి-వల్లభమునితోష-పర-మవ్యోమనివాస ।
ధీరో-దారా-కరుణాస-ముద్ర-రార-పరమేశ ॥జయ॥ ౩

మంగళం-ఆదితాళం (ఏరా ప్రాణవరా.)

శ్రీ-కాం-తా-మణిరో-నీ-కిదె మం-గళమబ్జోద్భవి !
శ్రీ-కరంబుగఁ-జే-రఁదీయవె-నీ-కనేక-దండములిప్పుడు ।
శ్రీకాంతా॥ పల్లవి।
నీ-రజోద్భవ-నే-ర్పుతోఁ దయ-మీరఁ-గారవించవె శ్రీరమ॥
శ్రీకాంతా॥
అంగనామణి-రంగుమీరని-నుంగనుంగొ-నంగను వేడెద॥
శ్రీకాం॥
శంకలేకను-వేంకటాదలు-నింక-సంక-టంబులఁ బాపవె॥
శ్రీకాం॥

రామాయణ మాహాత్మ్యము.

హిందుస్తానిరాగం-ఏకతాళం (రామమంత్రము.)

రామచరితము-పరం-ధాముచరితము-

కామితార్థ-ములనొసంగ-గల్గుచరితము| ॥రామ॥ పల్లవి॥

సూరివేద్యము-మద-నారిసేవ్యము-
వారిజాసనాదిదేవ-వర్యవంద్యము ॥రామ॥ ౧

లోకవిదితము-వా-ల్మీకరచితము
ప్రాకట-ముగసకల-సుజన-శోకహరణము ॥రామ॥ ౨

వేంకటాచల-దాస-వినుతగీతము
శంక-రీమ-నఃకు-ముదశ-శాంక-సదృశము ॥రామ॥ ౩

వ॥ ఇటులఁబరమ-పావనంబైన శ్రీవాల్మీకిమహర్షి ప్రణీతంబగు శ్రీమద్రామాయణము గానరూపముగ రచియించుచున్నాను గాన శ్రీమద్రామాయణ నిర్మాణ కథాక్రమంబెట్టిదనిన॥

కీర్తన-త్రిశ్రజాతి-ఏకతాళము-(వనమూను-జూపురమణి.)

కమాజురాగం.

వినరయ్య-రామ-చరితం | జనులార-సద్భక్తితోడ ॥విన॥ పల్లవి॥

క్షణమాత్రమునను-ఘనమైన-తాపంబులారు॥వినరయ్య॥ అనుపల్లవి।

సుర సేవ్య-మై-జగతి | దురితంబు-లన్నాయుఁజేసి | సుర॥
నరులకు పరమ | పురుషార్థ-ములనెల్లనిచ్చు ॥వినర॥ ౧

మునువా-ల్మీకమౌని | ఘనగాయ-త్రిమంత్రి వరము | ము|
నొసగూర్చిరామా | యణకావ్య-మొనరించెఁదీని ॥విన॥ ౨

ధర వేంక-టాచ-లపతి | సురు వేడ్క-నిరతంబుఁ బ్రోచు ॥ధ॥
సిరివల్లభుని | దరిఁజేరు-మార్గంబుఁజూపు॥ వినరయ్యరామచరితం॥ ౩

కథాప్రారంభము-తోహరా-నాధనామక్రియ.

శ్రీరామాజయ-సీతారామా-శ్రీరఘురామా యనరే
శ్రీరాముని శుభ-చారిత్రంబిది-శ్రితజనులారా వినరే॥ పల్లవి॥
శ్రీకరుఁడును ఋషి-శేఖరుండువా-ల్మీకియనెడు మునివరుఁడు।
ప్రకటయశుఁడును-భవ్యగుణుఁడు కరు-ణాకరుండు భువిగలఁడు॥
శ్రీరామా॥

కళ్యాణిరాగం-ఆటతాళం (నన్ను విడచి నీవా-వన్నెలాడిని గూడు.)
పరమాద్భుతమైన-వాల్మీకిచారిత్ర-మరుదందగను బుధ-
వరులు వినరయ్యా. పల్లవి।
ధరను బ్రాహ్మణుఁడుగను జనియించె। గురుతరముగను భృగు!
గోమరుఁడై బహు-ముదమునను మిరిచె।
నరయంగ ఋక్షుం-డనెడు పేరును జనకుచేఁగాంచె-విద్యలఁబఠించె॥
సురుచిరంబుగ హరినిఁ దనహృ। త్సరసిజంబున నిలిపియును నే।
మరకఁదపమును జేసె నదిగని। సురగణంబులు సంతసించె॥
పరమా॥
అనుపల్లవి॥
ఘనము-లైనవల్మీ-కంబులామౌనిచు-ట్టును వింత-గఁబెరుఁగఁ
గనుపడఁడయ్యె-
మునివరేణ్యుని చుట్టుఁబుట్టలును। మొలువంగ నాఘన-
గనిపచేతసుఁ-డలరివర్షమును। గురియించెననయం।
బును మునీంద్రునిపైన సంతతము। నేకధారగను।
మునివరేణ్యుని చుట్టుఁబెరిగిన-ఘనములగు వాల్మీకములు కర-
గిననుముని కను-లకును గనుపడె-జనులు బహుసం-తసముగ నగను।
పరమా॥

మునివరుఁడు వల్మీక-ములనుండి వెడలినం-దున నతఁడు వా-
ల్మీకుఁ-డను బేరుఁగాంచె-

మునివరేణ్యుని పైఁ బ్రచేతసుఁడు । ఘనవర్షమునఁగురి । సినను గను
పడెగాన మునివరుడు-దన పేరు బ్రాచే-తసుఁడనంగను బిల్వఁబ
డెనతడు । కారుణ్యఘనుఁడు ।

ఫణిశయనభక్తుండు మన్నే-పల్లివేంకట చలపతిని బహు ।
కనికరంబునఁ బ్రోచునా శ్రీ-కాంతునారా-యణుఁదలంచుచు ।
పరమా॥

(వాల్మీక మహర్షి భృగు పుత్రుండనుటకు దృష్టాంతములు.)

శ్రీవిష్ణుపురాణే॥ "ఋక్షోభూద్భార్గవ స్తస్మాత్ ద్వాల్మీకిర్యోభిధీయతః"
ఉత్తరకాండె " భార్గవేనేతి సంస్కృతౌ "

బ్రహ్మకైవర్తే॥ " అథాబ్రవీన్మహాతేజా । బ్రహ్మలోకపితామహః।
వల్మీకప్రభవోయస్మా । త్తస్మాద్వాల్మీకిరిత్యసౌ।"

" వేదః ప్రాచేతసాదాసి। త్తస్మాద్రామాయణాత్మనా।"
అను వచనంబులవలన వాల్మీకి భృగు మహర్షి యొక్క పుత్రుండని
గాని లేక భృగు వంశమునందుఁబుట్టిన వాడగాని తెలియునది.

వచనము॥ ఇటుల వాల్మీకముని భగవధ్యాన పరాయణుండై
యుండు సమయంబున॥

తోహరా.

ఆమునికడ కతి ప్రేమ నారదమహాముని వరుఁడరుదెంచె ।
కామజనకుశ్రీ కాంతుఁదలచుచు త పోమహిమను భువిమించె॥ శ్రీ

వచనము॥ నారదుం డెటుల నేతెంచెననిన॥

సురటరాగము-ఆదితాళం (మునీంద్రపీరెవరో) వలె.

నమామి శ్రీరామం । సతతం । నమామి రఘురామం॥
నమామి రామం । నతజనకామం ॥నమా॥ పల్లవి।

కమలాకుచకుం-కుమస్ఫురితాంగం-సుమనసపూజిత శుభపాదం॥
అమరేంద్రార్చిత-మఘవినాశనం ॥నమా॥ ౧

వరపీతాంబర-ధరమబ్జాక్షం-వనజభవార్చిత పదకమలం।
పరమోదారం-పాపవిదారం ॥నమా॥ ౨

భావుకచరణం-భవసంతరణం-భవ్యసుజనగణ-భయహారణం।
భానజజనకం । భక్తతారకం ॥నమా॥ ౩

శంకరవినుతం । శ్యామలగాత్రం । వేంకటచలపతి వినుతాఢ్యం।
పంకజనాభం । పద్మాకాంతం ॥నమా॥ ౪

ఆదితాళం-హంసధ్వని (సదావేడెదర భారతి) వలె.

సదా ప్రమొక్కెదర । శ్రీహరి । నీ । పదకమలమునకు । సదా॥ పల్లవి.
నీదయగోరినా-నోదయాకరన । న్నాదుకోర నేడు॥
సదమలసుచరిత ॥సదా॥ ౧

అండజవాహ వే-దండపాలకనీ; యండ జేరినాను।
కడుదయ ననుగను ॥సదా॥ ౨

వేంకటచలపతి । వినుతాశ్రీధర । పంకజాక్షరార ।
శంకరనుతపద ॥సదా॥ ౩

వచనము॥ నారదుండేతెంచిన॥

కందము॥ ఘనుఁడా వాల్మీకియు ముద |
మున నారదమౌని కర్ఘ్య-మును బాద్యంబుల్ ॥
మనమలర నిచ్చి యుచితా |
సనమిడి యొక ప్రశ్నతనిఁ జయ్యన నడిగెన్ ॥

వచనము॥ నారదుని వాల్మీకి యేమి యడిగె ననిన॥

హిందుస్తానిరాగం-కీర్తన-ఆదితాళం (రామరామ లెమ్మికా).

మునివరేణ్య యిప్పుడు | జనవరేణ్యుఁ డెవ్వఁడు |
అనఘుఁ డును గుణాఢ్యుఁడు | అసదృశ బలాఢ్యుఁడు॥
అనిశము సకలాభూ-తా మోదుఁడు | అనసూయకుండీ-
యవనిగలఁడు ॥ముని॥ పల్లవి|

సకలశాస్త్ర వేదజ్ఞుఁడు | సకలగుణ సమర్థుఁడు |
సకలధర్మ రూపుఁడు | స్వకులనియమశీలుఁడు |
ప్రకటసత్యవ్రత | పరిపాలుఁడు | అకళంకచారిత్రుఁ-
డవనిగలఁడు ॥ముని॥ ౧

నిరవధికప్రకాశుఁడు | నిఖిలవిగుణశూన్యుఁడు |
నిరతిశయదయాళుఁడు |నిరుపమ కృతజ్ఞుఁడు |
ధర వేంకటాచల | దాసనుతుఁడు | సరసిజాక్ష-ప్రియుఁడు |
జగతిగలఁడు ॥ముని॥ ౨

శ్లోకము॥ కోన్వస్మిన్ సాంప్రతంలోకే-గుణవాన్ కశ్చవీర్యవాన్ |
ధర్మజ్ఞశ్చ | కృతజ్ఞశ్చ | సత్యవాక్యో దృఢవ్రతః |
చారిత్రేణ చకోయుక్త స్సర్వభూతేషు కోహితః |
విద్వాన్ కఃకస్సమర్థశ్చ | కశ్చైక ప్రియదర్శనః !

ఆత్మవాన్కో జిత క్రోధో। ద్యుతిమాన్కోనసూయకః।
కస్యబిభ్యతి దేవాశ్చ జాత రోషస్య సంయుగే॥
ఏతదిచ్ఛామ్యహంశ్రోతుం। పరంకౌతూహలంహిమే॥
మహర్షేత్వం సమర్థోసి। జ్ఞాతుమేవంవిధంనరం॥

వ॥ పైనఁజెప్పిన సుగుణములు గలవాఁడెవడని నారదమహర్షి నివాల్మీకముని ప్రశ్నచేసిన విని నారదమహాముని వాల్మీకమానితోఁ జెప్పుచున్నాడు॥

(ఇప్పు డీఘనుఁడు పైనఁ జెప్పినసుగుణములుగలవాఁడని యడిగెను గాన రామాయణమును శ్రీరామచంద్రుండు రావణాదులను సంహరించి రాజ్యముసేయు సమయమున వాల్మీకమానీంద్రుండు రచించెనని యెఱుంగునది).

కందము॥ మునివరుఁడా వాల్మీకియు।
మనమున మోదంబుతోడ-మానివరేణ్యున్।
ఘను నారదు నిట్లడుగఁగ।
నినకులుఁడగు రాముచరిత-మేర్పడఁదెల్పెన్॥

వచనము॥ ఇటుల వాల్మీకమునివరుండడిగిన కల్యాణగుణ గణంబులు గలపురుషుండు శ్రీరాములుదప్ప యితరులెవరును లేనందున శ్రీరామునియొక్క చారిత్రంబును వాల్మీకిమహర్షికి నారద మహాఋషి యుపదేశింపఁబూని - శ్రీరాముని చరిత్రమును జెప్పుటకు పూర్వము శ్రీరాముండెవరని నిరూపించుటకై పరబ్రహ్మతత్వం బుపదేశించె నది యెటులనిన॥

(ఆటతాళం-రేగుప్తి రాగం (యీసంశయమువారింపవె) వలె

శ్రీవల్లభుని మాహాత్మ్యము-మఱిని-సేవింపు మిదె పరతత్వము॥

భావమందున దృఢ । భక్తితోఁగనుముపర । వాసుదేవతత్త్వము ॥
మహోత్తమము ॥

ఠీవిగను బరవ్యూహవిభవస్వ । భావమంతర్యామి యర్చా-సేవ
లనుమనమునను వదలకఁ-జేయుచును ఫలకాంక్ష లేకను ॥
శ్రీవల్లభుని ॥ పల్లవి ॥

శ్రీరమణీమణి । భూనీళలును శృం-
గారాతిశయ కళ-లూరగను వేద-
సూరిజనము పొగడ-గనుముక్తు-లునుప ।
దారవిందములజూడ-నిరతముజూడ-

కూరిమిని శేషాహిపై వై-కుంఠధామమునందు వెలిఁగెడి-
నారాయణ పరస్వరూపము-నకును వందనములను జేయుచు । శ్రీ ॥ ౧

సారసాక్షుఁడు క్షీర-నీరధిలో భక్తా-
ధారుఁడై శ్రీవాసు-దేవవ్యూహమున-
ధీరుండై వటపత్రమున-దివ్యమంగళ శ-
రీరకాంతులెల్లను-రంజిల్లఁగాను-

శౌరిప్రద్యుమ్నానిరుద్ధ-సంకర్షణ వ్యూహములన-
జేరి సృష్టి స్థితిలయంబులఁ-జేయుచుండును సంతతంబును ॥
శ్రీవల్లభుని ॥ ౨

శ్రీమత్స్య కూర్మనర । సింహ శ్రీవరాహ
వామన-కృష్ణ రఘు-రామ బలరామ-
శ్రీమత్పరశురామ-శ్రీబుద్ధ కలికి-
నామముల భువిని ధర్మ-ములునిలుపఁ బ్రేమ-

నీమహిని దుష్టులను దునుమఁగ-వేమారు భువినవతరించుచు ।
ప్రేమఁబరవిభవంబులను నిష్కాములకుఁబ్రకటించుచుండును ॥శ్రీ॥

దేవతమానుష-తిర్యక్ స్థావర
జీవులహృత్సర-సిజములలోన
నీవారశూకపరిమాణ-మగుజీవకోటిని
గావ నంతర్యామి యను-వునఁబరమాను ।

వై వనజభవాండములలో-నీవలనునావలను దేజ-శ్రీవెలయ
వసియించు దేవ-దేవుశ్రీనరహరికి మ్రొక్కుచు ॥శ్రీవల్లభుని॥ ౪

శ్రీరంగమును యదు-శైల వేంకటాద్రి
నారూషిదంతిశై-లాది క్షేత్రముల
మీరి భక్త-మందిరముల-సర్చామూర్తి-
యైరాజిల్లుచు నరులఁ-గాచుచుండెడి

శౌరిశ్రీపద సరసిజములను-గోరిభజియింపుచునుబరమో ।
దారతను శ్రీవేంకటాచల-దాసుఁబ్రోచెడిహరినిదలఁచుచు॥శ్రీ॥ ౫

వ॥ ఇటులఁ బరబ్రహ్మంబు - పర - వ్యూహ-విభవ-అంతర్యామి-అర్చావతారంబులను - నైదురూపంబులనుండు నందు బరమవ్యోమమని చెప్పఁబడు శ్రీవైకుంఠంబునందుండు శ్రీమన్నారాయణుండు పరస్వరూపంబని చెప్పఁబడు నా పరస్వరూపంబువలన-వాసుదేవ-ప్రద్యుమ్నానిరుద్ధ-సంకర్షణమనెడి నాలుగువ్యూహములు గలిగినవి. అందు క్షీరాబ్ధియందు వటపత్రంబున శేషశయ్యపై నివసించియుండు భగవత్స్వరూపము వాసుదేవవ్యూహమనబడి జ్ఞానబలైశ్వర్య వీర్యశక్తి తేజస్సు లనెడు షడ్గుణ సంపూర్తిఁగలిఁగి సృష్టి-స్థితి-లయంబులఁబ్రద్యుమ్న నిరుద్ధసంకర్షణ వ్యూహాధిపతులద్వారా

చేయుచుండును. అనగా ప్రద్యుమ్నవ్యూహాధిపతి సృష్టిన్ని - అనిరుద్ధ వ్యూహాధిపతి స్థితిన్ని సంకర్షణ వ్యూహాధిపతి లయమునున్ను జరిపించుచుందురు. ప్రద్యుమ్న సంకర్షణ వ్యూహాధిపతు లండ సృష్టిన్ని - లయమునున్ను జేయుచుండురు. ప్రద్యుమ్నవ్యూహాంశము చతుర్ముఖ బ్రహ్మయందును, సంకర్షణవ్యూహాంశము రుద్రునియందును అంతర్యామి త్వేనా జేరి యాయాయండములలోని జీవుల సృష్టిలయములను చేయుచుండును. అనిరుద్ధవ్యూహాధిపతి స్థితిని అనగా రక్షణ జేయుచుండును. ఈయనిరుద్ధ వ్యూహంబునుండి శ్రీకాంతుని యవతారంబులు భూ మండలంబునఁ గలుఁగుచుండును. ఈ యవతారంబులకే విభవంబులని పేరు.

యదాయదాహిధర్మస్య । గ్లానిర్భవతిభారత ॥
అభ్యుద్ధానమధర్మస్య । తదాత్మానం సృజామ్యహం॥

అను గీతావచనరీత్యా శ్రీమన్నారాయణుండు ధర్మసంస్థాపనము కొఱకనంతావతారంబుల నెత్తియున్నాఁడు. గాన నిప్పుడు శ్రీరామావతారంబున భగవంతుండవతరించి దుష్టులగు రావణ కుంభకర్ణాదుల సంహరించి ధర్మసంస్థాపనను జేయుచుఁ బ్రజాపాలనంబు సేయు. శ్రీరామచన్ద్రునకు మీవలన నడుగఁబడిన కల్యాణగుణగణంబులు గల వాభూకాంతుని చరితంబును వక్కాణించెద వినుమని వాల్మీకమునివరునకు నారదమునీంద్రుఁడు రామచరితం బుపదేశించె నది యెటులనిన॥

హిందూస్తానిరాగం - ఆటతాళం
(శకటమునదన్నిన శ్రీకృష్ణునిమది) వలె

శ్రీకరమగు నిక్ష్వాకునికులమున - శ్రీరాముఁడు భువిఁజనియించె -
బ్రాకటముగనియతాత్ముండై భుజ-బలశౌర్యంబులచే మించె॥పల్లవి

సీతియుసర్వజ్ఞత్వము ధృతియును - నిర్మలజ్ఞాన శుచిత్వంబు
భూతదయయును ధర్మాచరణములచే-బాగడొందెను భువినిరతంబు॥ ౧
కంబుగ్రీవుఁడు పీనవక్షుఁడును। గాలాంబుదనిభ దేహుఁడు -
అంబుజనేత్రుఁడు సుందరహాసుం - డర్ధచంద్రసమవదనుండు॥శ్రీ॥ ౨
వేదవిదుండును విశ్వాసముండును। విష్ణుసదృశ బలవీర్యుఁడు।
ఆపరమున సత్పురుషులఁబ్రోచెడి। యరినిషూదనుం డాఢ్యుండు॥శ్రీ॥ ౩
జ్యేష్ఠుండగు శ్రీరాముని రాజును - జేయ దశరథుఁడు యత్నించె।
ఇష్టపడకఁ గై-కయు దన-సుతు బృథివీశునిఁ జేయ నిరూపించె॥శ్రీ॥ ౪
రాముని నడవికిఁబంపగ దశరథ - రాజును గ్రూరముగా నడిగె।
ఆమహీపతి రాముని గానమున - కనుపగ దుఃఖంబులుగలిగె॥శ్రీ॥ ౫
రాముఁడు లక్ష్మణసీతలతోడను - రంజిల్లగ నడవికి నరిగె -
ఆమరుదినమున శృంగిబేరపురి - కానందముఁదోపగ నేగె॥శ్రీ॥ ౬
సూతుని-బురికంపియు గుహునివీడ్కొని-సురుచిరముగ గంగనుమీరె-
సీతాలక్ష్మణయుతముగ వాసము - జేయఁ జిత్రకూటము జేరె॥శ్రీ॥ ౭
రాముం డడవికి జనె దుఃఖంబున - రాజు దశరథుఁడు మృతిఁబొందె।
ఆమహీపతిఁగన భరతుఁడు వచ్చియు - నమితముగను దుఃఖముఁ జెందె ౮
॥శ్రీ॥
భరతుఁడు తండ్రికి - నుత్తరక్రియలను - భక్తితోడ నపుడొనరించె।
అరుదందగ జనులందఱుఁగూడుక - నడవికి భరతుం డరుదెంచె॥శ్రీ॥ ౯
రాముని భరతుఁడు వేడెను దయతో। రాజ్యము జేయగ రమ్మనుచు।
రాముఁడు పాదుకలిచ్చె భరతునికి। రాజ్యమునకు దా రాననుచు॥శ్రీ॥ ౧౦
నందిగ్రామము జేరి భరతుఁడా నందముతోడను వసియించె -
అందముగను రాముని మరలను నే - నెందుగందునని దుఃఖించె॥శ్రీ॥ ౧౧
సీతయు లక్ష్మణుడును రాముండును - జిత్రకూటమును విడిపించి।
ఖ్యాతిగఁ దండక - వనమును వేగమె-గాంచిరి శూరత చేమించి॥శ్రీ॥ ౧౨

క్రూరుండైన విరాధునిఁ జంపియు - గీర్తిఁగనెను రఘువీరుండు ।
ధీరతతో శరభంగాశ్రమమున - జేరఁగ గని మునివర్యుండు ॥శ్రీ॥ ౧౩
శరభంగుఁడు రాముని సేవించియు - జనె దివమునకతిముదమంది ।
ధరణీసుతయును దశరథసుతులును - దపసిదివికేఁజన వెరగంది ॥శ్రీ॥ ౧౪
చనిరి సుతీక్ష్ణు నాశ్రమమునకును - జాలఁగ సంతోషము తోడ ।
మునివరుఁడును రాముని సేవించియు - ముదమందెను వారలఁ జూడ ॥శ్రీ॥ ౧౫
అంతట రాముఁ డగస్త్యుని సోదరుఁ - డైన సుదర్శను సేవించి.
యింతనగస్త్యుని - యాశ్రమమును బహు - సంతసమునను బ్రవేశించి ౧౬
॥శ్రీకర॥

మునివరుఁడైన యగస్త్యుని యానతి - ముదమున రాముఁడు చేకొనెను ।
ఘనతూణీరంబక్షయసాయక - ఖడ్గంబుల వేగంబునను ॥శ్రీ॥ ౧౭
మునుల ప్రార్థనను దనుజులఁ దునుమఁగ - ఘనశపథముఁ జేసెను వింత -
వనచరులచ్చెరు వందగ ముగ్వురు - వచ్చిరి పంచవటీ చెంత ॥శ్రీ॥ ౧౮
పంచవటిని రాముండ్రు ముదమునఁ - బర్ణశాలలో నుండంగ ।
వంచనతో శూర్పణకయు వచ్చెను - వారలు వింతగఁ జూడంగ ॥శ్రీ॥ ౧౯
మక్కువతో రాముని లక్ష్మణు నా - మానిని కోరెను గామించి -
ముక్కుచెవులు గోసెను లక్ష్మణుఁడుత - టుక్కున ఖడ్గము చేమించి ॥శ్రీ॥ ౨౦
ఆరక్కసియా - వార్తను జెప్పగ - నసురులు బహుక్రోధమునించ ।
క్రూరులు ఖరదూషణ త్రిశిరాదులు - ఘోరముగానటఁ జనుదెంచ ॥శ్రీ॥ ౨౧
వారలఁ బదునాలుగు వేలను బహు - శూరత రాముఁడు వధియించె ।
ధీరతఁ జెడి శూర్పణకయు రావణు - జేరియుఁ దనగతి వినుపించె ॥శ్రీ॥ ౨౨
రావణుఁడంతట మృగము నెపమునను - రాముని లక్ష్మణుఁ దొలగించి -
కావరమున సీతను దెచ్చెను లం - కాపురికిని ధైర్యమునించి ॥శ్రీ॥ ౨౩

రాముఁడు సీతను గానక వెదకుచు - రాగ జటాయువుగనుపించె -
నేమముతో సీతావృత్తాంతము-రామున కేర్పడవినుపించె ॥శ్రీ॥ ౨౪
అంతజటాయువు మృతిబొందగబహు - చింతనుజెందెను రాముండు।
సంతసమున నుదకక్రియలతనికి - జరిగించెను రఘువీరుండు ॥శ్రీ॥ ౨౫
వనమునసీతను వెదకుచురాఁగఁగ - బంధుఁడడ్డపడ ఖండించి।
ఘనముగశబరినిఁ గనిఫలములుదిని - కారుణ్యంబునఁదీవించి॥శ్రీ॥ ౨౬
సీతను వెదకుచుఁబంపా తీరము - జేరిరి రాముఁడు లక్ష్మణుఁడు।
ఖ్యాతిగసుగ్రీవునితో సఖ్యము - గావించెను శ్రీరాముండు ॥శ్రీ॥ ౨౭
వాలినిరాముం డొకకోలచెదర - గూలిచిశౌర్యముచే మించె -
శీలముమీరఁగ సుగ్రీవుని కిష్కింధకు రాజుగ నేమించె ॥శ్రీ॥ ౨౮
తరుచరులను బంపెనురాముఁడు సీ - తను నలుదిక్కుల వెదకంగ।
సరగను శ్రీహనుమంతుఁడులంకకుఁ-జనెభూజాతను వెదకంగ॥శ్రీ॥ ౨౯
లంకకుఁజనియును - సీతనుగనియుక - లంకముగా నుంగరమిచ్చి।
పొంకముగారామునిక్షేమంబులు-భూతనయకు దెల్పియుమించి॥శ్రీ॥ ౩౦
జానకివలన శిఖామణిఁగరమును - సరవినిగైకొని ధీరుండు
ప్రాణికనక్షుని ద్రుంచియసురులను - బొంకమణఁచె హనుమంతుండు॥
శ్రీకర॥ ౩౧
రావణుఁగని ధైర్యంబున శ్రీరఘు - రాముని చరితంబును చెప్పె।
బావనిరామునిగని సీతామణి - భవ్యచరిత్రంబును జెప్పె ॥శ్రీ॥ ౩౨
రాముఁడువానర సేనలతోడను - రయమున సాగరమును జేరె
నేమముతో వననిధిపై సేతువు - నేర్పునఁగట్టించియుమీరె ॥శ్రీ॥ ౩౩
రావణుపుత్రుల మిత్రులతోడను - రాముఁడు శౌర్యముచేఁదుంచె।
రావణానుజుండైన విభీషణు -రాజున జేసి ముదముమించె ॥శ్రీ॥ ౩౪

అంతట రాముఁడు సీతను గైకొనె - నమరవరుల చే నుతినొందె -
సంతసమున లక్ష్మణసీతలతోఁ - జనెన యోధ్యకును ముదమంది ||శ్రీ|| ౩౫
నందిగ్రామము జేరె భరతుఁడా - నందంబున నెదురుగ రాగ |
అందముగను దీక్షను వదలి మునా - నందంబును బొందెను వేగ ||శ్రీ|| ౩౬
రంజిలుచును సురవరులు వేడగను - రాజ్యము గైకొనె రాముండు |
కంజనయనసీతను గూడుక బహు - కాలము గడపెను ధీరుండు ||శ్రీ|| ౩౭
శ్రీరాముఁడు భువి శతయజ్ఞంబులు - సీతను గూడుక నొనరించు -
నారీమణి సీతాసతివలనను - నందను లిరువురనిఁ గాంచు ||శ్రీ|| ౩౮
ధరణిజనులు బహుసుఖములఁ గాంచఁగ - బరమముదంబునఁ బాలించు |
పరిజనసహితముగను శ్రీరాములు - పరమపదంబున కేతెంచు ||శ్రీ|| ౩౯
వేంకటచలపతి దాసునిఁ బ్రోచెడి - విష్ణుని దయ జనులనిశంబు
పొంకముగా నీకథవిని చదివినఁ - బొందగలరు సౌభాగ్యంబు ||శ్రీ|| ౪౦

కంద్వార్థము || ఈరీతిని వాల్మీకికి

నారదుఁడా రాముగుణాగ - ణంబులు బహువి
స్తారముగను దెలిపి యుజనె -
తారకనామమును మిగుల - దలఁచుచు మదిలోఁ -
నీరజనయనా - నీవే గతియనుచుఁ -
ఘోరసంసార - పారావా - రము దరి | జేరిచి బ్రో
చరా - రామా రామాయని - దలఁచుచు మదిలోఁ |
నీరజనయనా - నీవే గతియనుచుఁ |

కం|| మునిపతి చన వాల్మీకియు
ఘనతమసానదికి శిష్యగణములతోడన్ -
జనె స్నానము చేయుటకై
మనమున శ్రీరామనామ మహిమం దలచుచున్ -

తోహరా.

మునివాల్మీకియు - మోదముతోడను-గనెనానది యొడ్డునను ।
గనులపండువుగ-క్రౌంచమిథునము-కామవృత్తినుండగను ॥తో॥ ౧
ఆతరుణమున గి-రాతుఁడొక్క-రుం-డాతావుకుఁజనుదెంచె ।
ఘాతుకముననా-క్రౌంచిని బాణము-చేతనప్పుడువధియించె ॥తో॥ ౨

వ॥ వాల్మీకుండది వీక్షించి॥

మాలిని వృత్తము.

ఓరినిషాదుఁడ కామవశంబున-నుండినకొంగనుగూర్చిరతి ని ।
ష్కారణమేలను జంపితివీవును-శాశ్వతమై భువినుండవనర్గా ।
ధీరతతో ముని చెప్పినమాటలు- దివ్యతరంబగు శ్లోకముగా
వారికిదోచగ శిష్యులతో ముని-హర్షుఁడువింతను జెందె ధరణ్ ॥

శ్లోకము.

మానిషాదప్రతి ష్ఠాంత్వ-మగమశ్శాశ్వతీస్సమాః
యత్ క్రౌంచమిథునాదేక - మవధీః కామమోహితః॥

మన్మథసంబంధమగు రతియందుండిన రెండుకొంగలలో నొక దానినిజంపిన కారణముచే నీవుచిరకాలముండఁబోవని కిరాతునిగూర్చి వాల్మీకమహర్షి శాపంబుఁబెట్టుతలంపునఁ జెప్పినవాక్యంబులు శ్లోకరూపమైనది. ఆ శ్లోకమే భగవంతునికి మంగళముచెప్పినటుల నన్వయింపఁబడియె నదియెటులననిన :—

మాః-లక్ష్మీ-తస్యా-నిషాదః,నివాసః-శ్రీనివాసః.
హేశ్రీనివాస-త్వం-శాశ్వతీస్సమాః-సర్వకాలం-మాహాత్మ్యః —

అగమః-గచ్ఛ-యద్యస్మాత్-క్రౌంచమిధునాత్-
రాక్షసమిధునాత్-రావణమండోదరీ రూపాత్
కామేన-మన్మథేన-మోహితం-సీతాపహర్తార మేకం
రావణం-అవధీః-రావణంహత్వా కృతత్రైలోక్య-
పాలన స్త్వం-యావత్కాలం-విజయీభవేదిత్యర్థః।
ఏవమనేన శ్లోకేన-ఇష్టదేవతా స్మరణ రూపం।
మంగళ మాచరితం॥

ఇటుల శాపమిచ్చు తలంపునఁ జెప్పినవాక్యంబులు మంగళ రూపమగు శ్లోకమాయెనని యంతరార్థము.

పద్మనాభ వృత్తము.

మౌనీంద్ర చంద్రుండు వాల్మీకియాశ్లోక-మార్గంబును జూచి మోదం
బుఁ జెందెఁ।
స్నానంబు వేగంబు గానేటిలోఁ జేసి-సంధ్యన్దగన్వార్చి సత్కృత్యుఁ
డయ్యె-
స్నానందమునొందియున్మాటికిన్మాటి-కాశ్లోకమున్శిష్యవర్గంబు పాడఁగ
మానించియాశ్చర్యమునొందియున్వేగ-మౌనీంద్రుఁ డున్జేరెమున్నా
శ్రమంబుఁగ।

వ-ఇటుల వాల్మీకిమౌనీంద్రుండు తనయాశ్రమంబుఁ జేరి సుఖాసీనుండై యుండిన సమయంబున.

భైరవిరాగం-ఆదితాళము (రామమహీజావరా)వలె
ధాతా చతు-రాస్యుఁడు-జగ-న్నేతామర సేవ్యుఁడు।
ధాతా-త్రిలోక ప్ర-సూతా-వాణీశ-మేతా-మునిజనను -
గీతా-యభయప్ర-దాతా చతు రాస్యుఁడు ।జగ॥

పూనికను-వాల్మీకి-మానిశుఁగాంచంగ।మానితం-బుగవచ్చె-
వాణీవి నోదుంచు ॥ధాతా॥ ౧
వేంకటా-చలదాసు-నంకింపఁ_జేసెడి శు-భంకరుని-భుజగప-
ర్యంకుని-దలఁచుచు ।ధాతా॥ ౨

వ॥ చతురాననుండవుడు వాల్మీకాశ్రిమంబునకుఁ జనుదెంచిన వాల్మీకిమహర్షి తనయాసనమునుండి లేచినవాఁడై.

తోహరా.

కంజభవుని పద - కమలములకు ముని-కాంతుఁడు మ్రొక్కెను వేగ।
అంజలిబద్ధుం - డై నిలఁబడెవిన - యావనతుండై బాగ॥శ్రీ॥ ౧
వనజసంభవున - కునుసుర చిరయా - సనమిడిముని పూజించె।
ఘనువాల్మీకిని - గనిసంతుస్యాసుఁడు - మనమున రంజిలనచించె ॥శ్రీ॥ ౨
అనయమునీవా - క్కునను సరస్వతి - నునిచెదనే నందముగ।
మనమలరఁగ రా - మునికథ రామా - యణముర చింపుము వేగ॥శ్రీ॥ ౩
ధర శ్రీరాముని - చరితమునీకును - సరహస్యముగనుపడును।
ఉరయఁబవిత్రం-బగు రామాయణ మనఘుండై వర్ధిలును ॥శ్రీ॥

కం॥ వనజభవుం డీ కీలని -
మునివరు వాల్మీకి తోడ ముద మున రామా
యణము రచించు మనుటం చని
ఘను డంతర్ధానమయ్యెఁ గరమునుగ మునర్ల ॥ 2

కం॥ అంతట వాల్మీకియు బహు
సంతసమున రామకథను సరహస్యముగా -
సంతయు రామాయణమును
వింతగను రచించెనిగమ - వేద్యుఁడు జగతిన్ ॥ 4

ప్రథమస్తరంగము.

తోహరా.

రామాయణమును రంజిల జేసియు - ప్రేమను వాల్మీకుండు ।
నేమముతోడను - నేర్పరమ్యముగ - నేర్చిరి కుశలవుండు ॥శ్రీ॥ ౧
కుశుండును లవుండును - గూడిచనిరియా - దశరథ రాముని జూడ ॥
విశదముగనుజది - విరి రాముని కథ - వీనులకింపుగనుండ ॥శ్రీ॥ ౨
మునివరులును జను - లును నరపతులును - విని మోదము గాంచఁగను -
ఘనమగు రామాయణమును గుశలవు - లనువొందగఁ బాడఁగను ॥శ్రీ॥ 3

శ్లోకము॥ "ప్రాప్తరాజ్యస్య రామస్య - వాల్మీకిర్భగవానృషిః ।
చకార చరితం కృత్స్నం - విచిత్రపదమాత్మవాన్ ॥"

అను రామాయణ శ్లోకములో - ప్రాప్త రాజ్యస్యేత్యనేన - రామరాజ్యకరణకాలే రామాయణకరణ మిత్యవగమ్యతే - అనగా రావణాదిదుష్టరాక్షసులఁద్రుంచి శ్రీరాముఁడు రాజ్యముఁగైకొని రాజ్యము జేయుచుండు కాలమున వాల్మీకముని రామాయణమును రచించెను. పిమ్మట సీతాదేవి యరణ్యంబునకుఁ బంపఁబడి కుశలవుల నెడు కొడుకుల నిరువుర వాల్మీకాశ్రమంబునఁ గాంచె - నా కుశలవులకు వాల్మీకుండు రామాయణమును నేర్పింప వార లయోధ్యకేతెంచి శ్రీరాముండొనరించు యజ్ఞశాలం బ్రవేశించి యచట రామాయణమును తంత్రీలయసమన్వితంబుగా గానముచేసిన విని యా సభయందుండెడు మునులును నరపతులును జనులును బరమానందమును బొందిరి. ఋషులాగానమునకు సంతసించి యారాజపుత్రులకుఁ దమవద్దనుండిన కృష్ణాజినము మొదలుగాగల వస్తువులనిచ్చి బహుమానించిరి. అంత నా బాలకులచ్చట రామచరితంబును బాడుచుండ విని శ్రీరాముం డా బాలకులను దనగృహమునకుం బిలుపించి సత్కరించి - భరతాదిసోదరులును మునిగణంబులును నరపతులును బురజనులును బరివేష్టింపఁ గాంచనసింహాసనాసీనుండై యుండ, నా

కుశలవులు రామాయణమును తంత్రీలయసమన్వితముగా శృంగారాది నవరసములొలుక గానమొనర్చిన శ్రీరామచంద్రుండాకర్ణించి లక్ష్మణభరతశత్రుఘ్నులతో నిట్లనియె.

బేగడరాగము - అటతాళము (సొగసుగంటిరే) వలె

కథనువింటిరే - సుధృతిఁ-దమ్ములార ॥కథను॥ పల్లవి॥
పృథివి ని - వాల్మీక - ఋషియొన - రించిన ॥కథ॥ అనుపల్లవి॥
వినమనోజ్ఞము వీనుల - కింపుజూపు ॥విన॥
ఘనమైన - కావ్యము - గానమొ - నర్పంగ ॥కథను॥ ౧
దేవరూపులు - దివ్యసుం - దరులు ॥దేవ॥
భావించఁబ్రాజ్ఞిన - భవ్యుల - క్షణులగు ॥కథను॥ ౨
తాళయుతముగ - తంత్రీల - యలఁబాడ ॥తా॥
మేలైన - సత్కథ - మెప్పుగ - మదిఁదోచు ॥కథను॥ ౩
వేంకటాచల - వినుతుఁడ - నగునాదు ॥వెం॥
శంకర - మీాచరిత - మింకను - ధరఁజెల్లు ॥కథను॥ ౪

శ్లోకము॥ తతుస్తుతా రామవచః ప్రచోదితా
వగాయతాంమార్గ నిధానసంపదా
సచాపిరామః పరిషద్గతశ్శనై
ర్బుభూషయాసక్త మనాబభూవహ।

వ॥ రామచంద్రుండు తమ్ములతో నాగానమాధుర్యమును బ్రశంసించుచుండు సమయమునఁగుశలవులు విశేషముగా గానమొనర్ప సభాసదులగు సకలజనులు దేహములను మఱచి పరమానందానుభవులైయుండిరి. రాముండు సింహాసనంబునంగూర్చొని యాగానమునువినుచు, దానొక్కరుండు సింహాసనమున కూర్చొని గానబ్రహ్మానందము ననుభవించుట "ఏకస్స్వాదు నభుంజీత" యనున్యాయమునకు విరోధమని.

బాలకాండ.

తోహరా.

ఘనుడగు రాముడు - తనసింహాసన - మునుదామెల్లనందిగెను -
జనులంగూడుకొని - వినోదానందము - ననుభవించె ముదమునను ॥శ్రీ॥

వ॥ ఇటుల శ్రీరామచంద్రునిచే గౌరవింపబడిన యీకావ్యము
౨౪౦౦౦ శ్లోకంబులుగలిగి ౭ కాండలును - ౬౪౭ సర్గలుగలిగి
ఆదికావ్యంబనంబడు.

కం॥ మానవు లీకథఁ జదివిన -
మానని సిరిసంపదలును మహదైశ్వర్యం -
బానరహరి కృపఁగలుఁగును -
బూనిన వైకుంఠ పదవిఁ బొందెదరు తుదన్॥

కం॥ శ్రీరామా నీచరితం
బే రచియించితిని మోదమేపారంగాఁ
గూరిమిఁ జేకొని పరమో -
దారతఁ దప్పులను గాచి - దయనేలఁ దగన్।

ఇతి శ్రీమద్భగవద్భాగవతాచార్య దాసాను దాస మన్నేపల్లి
వేంకటాచలపతి దాస విరచితంబగు శ్రీరామ చంద్ర
లీలాతరంగిణియను హరికథయందు ఇష్టదేవ
తాప్రార్థనంబును గురుపరంపరాస్తుతియు
కర్తృవంశక్రమంబును శ్రీరామా
యణ ప్రబంధోపోద్ఘాతం
బునుగల ప్రథమస్తరం
గముసంపూ
ర్ణము
శ్రీ

శ్రీ గౌనమః.

శ్రీమతే నారాయణాయనమః.

శ్రీరస్తు.

శ్రీరామచంద్రలీలాతరంగిణి.

బాలకాండము.

ద్వితీయస్తరంగము.

ఉ॥ శ్రీరమణీమనోహరుని సేవకసేవితపాదపద్ము శృం -
గారవిలాసమూర్తియగు కంజదళాక్షుని వాసుదేవునిన్ -
నారదమౌనివంద్యు ఖగ నాథుని నెక్కెడిమేటి వీరునిన్
సూరిజనావనున్ హరిని - స్తోత్రమొనర్చెద నిష్టసిద్ధికిన్ ॥

ముఖారిరాగము - ఆటతాళం (రామా శేషాహిశయన.)

శ్రీశాభూనీళారమణ - శ్రీశేషశయన - కేశవబుధశరణ్య ॥పల్లవి॥

దాశరథీజగ-దీశా |శ్రీరామపర-మేశా|రక్షించు భవ-నాశా
కరుణాకర ॥శ్రీశా॥ అనుపల్లవి |

సేవకసుజనపక్షా-శ్రీవత్సవక్షా-పావనవనజాక్షా॥
కావరమున | నిను-సేవించనైతి | మును-భావజజనకననుం-
గావ్రదయుణ్ణోడను ॥శ్రీశాభూ॥

కారుణ్యగుణసాగర-కమలావిహార-నీరదనిభశరీర -
వీరరాక్షసమదవి-దారణ!రఘువర-నేరములెంచక-శౌరీదయంజూడు
॥శ్రీశా॥ ౨

దాసవేంకటాచల-తారకశ్రీని-వాస|శ్రీగోపాల-
వాసవనుత|నేనీ-దాసుడ|ననుంగరుణం-జేసి | బ్రోవుము
మహోలా-ల్లాసనారాయణ ॥శ్రీశా॥ 3

మంగళము-ఆదితాళము (ఏరాప్రాణవరా,)

శ్రీ-కాం-తా-రమణా-నీ-కిదెమం-గళ | మఘహరణా |

లోకవందిత-లోకనాయక-శ్రీక-రాశ-రీంద్రవదార్చిత ॥శ్రీ॥ప॥
భూమిజాపతి-బ్రోవునన్నతి-రామశ్యామ-సుందరధీవర॥
శ్రీకాంతా॥ ౧
పలుకోరసు-శీలయోకరు-ణాల-వాల-శ్రీలలనావర ॥శ్రీకాంతా॥ ౨
శంకరార్చిత-వేంకటాచలు-నింక-శంకలేకనుబ్రోవర॥
శ్రీకాంతా॥ 3

మంగళం॥సురటరాగం-ఆటతాళం (మాకులమునకిహ)

మంగళమిదె|రమా-మణి|పరమకళ్యాణి-మంగళం-జయ| 1
మగంళం॥మంగళదాయిని-హంగతురగురాణి-మంగళం॥
జయ-మంగళం॥ పల్లవి-
నారదముఖముని-నందితేజయలక్ష్మీ-మం॥జ॥మం॥
వారిజసంభవ-వందితే శ్రీలక్ష్మీ-మం॥జ॥మం॥ ౧
శోభనచారిత్రే-సురచిర మృదుహాసే-మం॥జ॥మం॥
ఆభరణశోభితే-హరివక్షస్థలవాసే-మం॥జయ॥మం॥ ౨
సారససంభవే-సరసిజదళనయనే-మం॥జయ॥మం॥
దారిద్రనాశినీ-తాటంకధారిణీ-మం॥జ॥మం॥ 3
నారాయణప్రియే-నవమోహనగాత్రే-మం॥జ॥మం॥
సూరిజనావనే-సూనృతచారిత్రే॥మం|జ|మం॥ ౪
వేంకటాచలదాస-వినుతే శ్రీయిందిరే-మం॥జ॥మం॥
పంకజాలయె|పరమ-పావనే|మణిహారే-మం॥జ॥మం॥ ౫

—♦ కథా ప్రారంభము ♦—

తోహరా - నాదనామక్రియ రాగం - ఆటతాళం.

శ్రీరామా జయ-సీతారామా-శ్రీరఘురామా యనరే।
శ్రీరామునిశుభ-చారిత్రం బిది-శ్రితజనులారా వినరే ॥పల్లవి॥
ధరనార్యావ-ర్తంబులో పలను-వరకోసలదేశమున।

అరిభయంకరం-బైనయయోధ్యా-పురముగలదు భువిలోన ॥శ్రీ॥ ౧
ఆనగరంబును-మానితముగమను-వానగరానిముదమున
శ్రీనలువొందర-చించెనుసరయువు-చెంగటబహురమ్యమున ॥శ్రీ॥ ౨
మూఁడుయోజన-మ్ములువెడలుపుఁ। బదిరెండామడలును నిడివి -
చూడఁజూడబహు-సొంపుగఁదోచును - వేడుకనాపురి పృథివి ॥శ్రీ॥ ౩

వ-మఱియు నాపురవరంబెట్టిదనిన.

మధురగతిరగడ - మధ్యమావతిరాగము - ఏకతాళము.

ఎంతసుందరంబు - అయోధ్య - ఎంతవిశాలంబు ॥పల్లవి॥
శ్రీనిలయములగు-చిత్తరుమేడలు -
మాణిక్యములన-మర్చిన గృహములు -
బంగరుఁబూసినఁ - బ్రాసాదంబులు -
రంగులుఁదీర్చిన - రతనపుటరుగులు
నానాకరములగు - నాట్యభవనములు -
బాణములుంచెడు - ధర్మగృహంబులు
అతిరమణీయం-బై । భువివిలసిలె -
సతులితమగు నా-యమరావతివలె ॥ఎంత॥ ౧
చందనచంపక - సంతానంబులు
అందములగు । పిచు - మందనగంబులు
మందారంబులు-మామిడినిమ్మలు -
కుందపనసవట - కురువకతరువులు
మల్లెవిరులు చా - మంతిపుష్పములు
మొల్లలు । జాజులు -నల్లనికలువలు -
గన్నేరులుఘన - కల్హారములతో
పొన్నలఁబొగడలఁ - బూఁదోటలతో ॥ఎంత॥ ౨
శుకహంసోత్తమ-సురచిరపలుకులు

బకగమనములు సువర్ణమృదూక్తులు -
అకలంకత | శా - రికమృదురవములు
పికప్రముఖవిహంగ - నికరనినదములు
పరిమళసీరము - దొరకెడిబావులు -
సరసులు | సూతులు - శెలయేటి | జలలు -
సరసిజములపైఁ - జల్లనితావులు -
నిరవధికసు ఖా - కరవరశాలలు ||ఎంత|| ౨౪

రమణీయములగు - రథ | నిచయంబులు
సమదములగు వర - సామజపఙ్క్తులు
అందకరములగు - హయనిచయంబులు
సుందరతనువుల-సురచిరగోవులు
కన్నులపండువు - కాంతలయందము
సన్నుతిఁగనఁదగు - సజ్జనబృందము
మందగమనములు - మగువలచందము
పొందికఁజూచిన - బొడమానందము ||ఎంత|| ౩౨

కదిసి | నిగమములఁ - జదివెడు విప్రులు
కదననిపుణులగు - క్షత్రియవర్యులు
వర్తకకృషులను - వదలని వైశ్యులు
ఆర్తిసేవకు - లౌ ఘనశూద్రులు
సదయను వేంకట-చలపతిదాసుని
వదలకబ్రోచెడి - వరదునిశ్రీశుని
నారాయణుమది - నమ్మితపములను
మీరినవరజడ - దాసులతోడను ||ఎంత|| ౪౦

వ- మఱియు సకలవిధ శృంగారంబులనొప్పు నాపట్టణాలలా
మంబును బాలించుప్రభు వెవరనిన.

తోహరా.

తరణివంశశే - ఖరుఁడగుదశరథ - ధరణీపతిగలఁడతఁడు -
ధరణినిజనులం - గరు | సుఖముల!బొం-దగఁబాలింపుచునుండు॥శ్రీ॥ ౧
కమలనయనలగు - కైక సుమిత్రా-కౌసల్యలుముగ్వురును
క్రమముగనా-భూకాంతునకును ప్రియ-కరులగు భార్యలుధరను॥
శ్రీరా॥ ౨
అరువదివే లేం-డ్లవనినేలె | నా- యవనీపతి తిలకుండు-
గరుడోరగకిం-పురుషయక్షసుర-వరులుపొగడ ధరనెగడు ॥శ్రీ॥ 3

వ॥ మఱియు నారాజన్యచంద్రుండెట్టుల పృథివీమండలంబేలెననిన

కమాజు రాగం - రూపకం (పుత్రోదయమా.)

ధాత్రినిఁబా-లించెనప్పుడు-మిత్రకుల పవిత్రుండగు-ధాత్రీపతి-
దశరథుండు ॥ధాత్రిని॥ పల్లవి॥
ఆమహిజను - లీ | మహారా - జే | మనకెల్లప్పటికిని -
నేమముతో | రాజైనను - క్షేమములం | దేమనియా -
భూమిశునిఁ-బొగడుచుండ ॥ధాత్రి॥ ౧
వాసిగను వ - సిష్ఠప్రముఖ-భూసురులనుఁ బ్రోచుచుభువిఁ-
గాసిఁజెందకయజ్ఞ శతముఁ - జేసెనుఁ బుడ - మిసురులకుఁ -
భాసిలధన-రాసులిడుచు ॥ధాత్రి॥ ౨
ధారుణి వేం-కటచలపతి | దాసపోషకుండైన లక్ష్మి
నారాయణుఁ బూజించుచు - ధీరజనో - ద్ధారుఁడమిత -
శూరుఁడనఁగ - శోభిల్లుచు ॥ధాత్రి॥ 3

వ- దశరథుండీరీతినిఁ బ్రజలను-రక్షించుచు దేవతలకసాధ్యంబైన
రాక్షసులఁ దునుమాడఁదొడఁగుచు రాజ్యంబుఁ జేయుచుండె.

తోహరా.

పుత్రులు లేకనుఁ - బుణ్యలోకములఁ - బొందరాలనని యెంచి
మిత్రులఁ గురువుల - మంత్రివరులఁ। గురు - పుత్రుల నటఁ బిలుపించి
శ్రీరామా॥ ౧

మునులు వసిష్ఠప్ర-ముఖులకు వందన-ములఁ జేసియు భూవిభుఁడు।
ఘనులగు పుత్రులఁ గనుసదుపాయముఁ - గరుణింపుండనె ఘనుఁడు॥
శ్రీరా॥ ౨

కం॥ తనయులు లేకను దశరథ
జనపతి బహు చింతనొంది - జడదారులఁ జ
య్యనఁ బిలువనంపి పుత్రులఁ -
గన హయమేధంబు సేయుఁగను సెలవడిగెన్।

వ. అప్పుడు దశరథుండు మునులతో నిట్లనియె.

జంఝూటి రాగము - రూపకం (నీకుదగిన మగఁడుఁగదవె.)

విన్నపంబు మానులార - వినుఁడి వేగ మే-నా॥విన్న॥
చిన్నారి తనూజులనేఁ-గన్నారఁ గఁ-గాంచెద నే॥విన్న॥పల్లవి॥
సుతులు లేని-నాకును స-ద్గతులు లేవుగా ॥సు॥
సతతముఁ గుణ-వతులనఁ దగు - సుతుల కొరకుఁ జింతించెద ॥వి॥ ౧
అశ్వమేధ-మఖముఁ జేతు-నయ్య। సుతులకై ॥నేన॥
ఈశ్వరుదయఁ- బుత్రులఁ గని-శాశ్వతమగు-సుఖమొందఁగ॥వి॥ ౨
ధారుణి శ్రీ-వేంకటాచల - దాస సేవ్యుఁడౌ-యీ ధా॥
నారాయణు-కృపచే। సుకు-మారులఁ। దన-యులఁ గాంచఁగ ॥వి॥ ౩

తోహరా.

అని యిటులనురా-జడిగినమీఁదట-ననిరివసిష్ఠాదులును-
జననాయక | మఖ-మునుఁజేసిన | సుతు-లనుఁగాంతువు నలుగురను॥
శ్రీరామా॥

దేవగాంధారిరాగము-ఆదితాళం (రారానాకుమార.)

రాజాపు - త్రులఁజగ - త్పూజితులను -ఁగాంచెదవు॥
వాజిమేధ - మును జేసిన - వాంఛి - తము- లీడేరును ॥రా॥ పల్లవి॥
హయమునింక - విడిపింపు - నయముగను - ధనధాన్య
చయములను - సేకరింపు - జాగు - సేయకను నీవు ॥రా॥ ౧
మానులనుఁ - బిలువనంపు - మానవేంద్రు - ల | రప్పింపు |
శ్రీనిలయ - మైనపురము-శృంగా-రింపను బంపు ॥రా॥
ధరలో-న| వేం-కటాచల| దాసపోష-కుఁడై నట్టి |
పరమపురుషుఁ - డైనలక్ష్మీ-పతిని | వేఁ - డుము|మిగుల ॥రా॥ ౩

కం॥ మునులిటులానతి నొసఁగిన -
ఘనమగు | హయమేధమునకుఁ-గావలసిన యిం -
ధన-వస్తు|చయముఁ జేర్పఁగఁ |
దన | మంత్రుల | కానతిచ్చి - ధరణీపతియున్॥

కం॥ సరయూనది కుత్తరమున
సురుచిరమగు యజ్ఞభూమిఁ| జూపించి మనో
హరమగు సవనాశ్వంబును -
గురునానతి విడువుడనియెఁ | గోసలపతియున్ |

తోహరా.

అనియిటుమంత్రుల-కనుమతినొసఁగియు-నవనీశుఁడు మానులను।
వినయముతోడుత-వీట్కొ-నితనగృహ-మునకుఁజని యెనంతటను ॥
శ్రీరా॥ ౧

అపుడు సుమంత్రుం-డంతఃపురమున-కరిగి।రాజుతో ననియె।
నృప। నీకును బు-త్రులుఁగలిఁగెడు వి-న్నపమున్నది వినుమనియె
శ్రీరామా॥ ౨

కం॥ అపుడు సుమంత్రుఁడు దశరథ -
నృపతినిఁగని ఋష్యశృంగు-నిటఁదెచ్చిన వం-
శ పవిత్రులఁ బుత్రుల ముని
కృపఁ గాంచెదవనుచు వింటిఁ - గ్రిందటననియెఁ।

హిందుస్తానిరాగం-ఏకతాళం-జుల్వతాళం (రామరామవినుమిది.)

ధారుణీశ-వినుమిది-తాపసోది-తంబిది॥
ఈరహస్యమును జడ-దారులకు సనత్కు-మారుఁడు దెలు పవి -
న్నారము ముదమంది ।ధారుణీ॥ పల్లవి॥

పుత్రకామేష్టినిఁ-బూని చేయఁభక్తిని।
బుత్రులనుగాంచును-బొందుగఁదశరథు।డత్రిలోకంబుల-
కింపుగన నెముని ॥ధారుణీ॥ ౧

ఇలను-ఋష్య-శృంగుఁడు గలఁడు తాపసేంద్రుఁడు -
సలలిత-ముగవానిఁ-బిలచియజ్ఞము సేయ।
నలుగురు పుత్రులు-గలిగెదర నెనపుడు ॥ధారుణీ॥ ౨

ధరను వేంకటాచల-దాసపోషకుండగు -
పరమాత్ముఁడగు లక్ష్మీ-పతిదయా-చేనిపుడు-ధరణీశనీకోర్కె -
లరయసఫలంబగు ॥ధారుణీ॥ ౩

తోహారా.

అనినదశరథుం-డడిగెసుమంత్రుని-మనమున మోదముఁగనుచు।
ఘనుఁడుఋష్యశృం-గునివృత్తాంతము- వినిపింపుమునాకనుచు ॥శ్రీ॥ ౧
జనపతియిటులడి-గిననుసుమంత్రుఁడు-వినయంబున నిట్లనియె-
జననాధా నే-వినినదంతయును-వినుపింతున్నవిను మనిరహో॥శ్రీ॥ ౨
ఘనుఁడువిభండకుఁ-డనుమునిపుత్రుఁడు-కలఁడు ఋష్యశృంగుండు।
వినయముఁబిత్రు సే-వను జేయుచుఁదప-మాచరించుమునివరుఁడు ॥శ్రీ॥
అంగదేశవిభుఁ-డగునీమిత్రుం-డైనరోమపాదుండు -
సంగరశూరుఁడు -సాధువర్తనను-జాలించెను మున్నతఁడు ॥శ్రీ॥ ౪

కం॥ వినురోమపాదుఁడు నసీ
తినిదప్పి యధర్మవృత్తిఁదిరుఁగఁగ వర్షం
బునుగురువదయ్యెధరఁ బ్రజ
లనయము మున్నంగదేశ-మందార్తిఁగనెా॥

తే-గీ॥ నరపతినిఁజేరి జనులెల్ల-నతులొనర్చి।బ్రతుకఁజాలముమమ్ము క్షుద్బాధఁబాపి।కావుమనరోమ పాదుఁడు-కరుణఁదోప। భూసు రుల బిల్చిభక్తితోఁ బూజచేసి॥

ఆ॥ వె॥ విప్రవర్యులార।వినుఁడొక ప్రార్థన।వాన లేకజనులు।బాధఁబడెద
రెట్లుగల్గువానలేర్పడఁదెల్పుఁడం।చనిన రాజుతోడ-ననిరివారు।

కంకణములును-గమ్మలును జా-కట్లుముత్తెపుదండలు ।
పొంకముగ నలుగడల వెలుగఁగ-భూషణాంబర కాంతులు ॥వే॥ ౧
పొన్నలును సంపెంగ పువ్వులు-పొగడలును జామంతులు
సన్నజాజుల సరులుచూపఁగ-సకలశృంగారంబులు ॥వే॥ ౨
రంగుబంగరు వస్త్రములఁగణి-కాంగనలు ధరియించుక ।
అంగజులవిరిశరములన ఋష్య-శృంగుఁజూచెడు వేడుక ॥వే॥ ౩
వీణెగానముఁ జేయుచును వన-వీధులను జరియించుచు -
నాణెమగు నృత్యములఁ జూపుచు-నవ్వు తేటలఁజూపుచు ॥వే॥ ౪
ధారుణిలో శ్రీవేంకటాచల-దాసు నెపుడును బ్రోచెడు ।
నారదార్చిత పాదులక్ష్మీ-నాథుఁదలచుచు నప్పుడు ॥వే॥ ౫

తోహరా.

అంగనలిటు బహు-భంగులను ఋష్య-శృంగునడవి వెదకఁగను।
పొంగుచునా ముని-పుంగవుఁడొచ్చెవి-టాంగనలనుజూచుచును ॥శ్రీ॥ ౧
వచ్చిననావిట।వనితలునమ్ముని-వర్యునిరూపముఁజూచి -
ఇచ్చటికీఘనుఁ-డేతెంచెనుమన-కెంతభాగ్యమనితలఁచి ॥శ్రీ॥
వీణెగానముల-వీనులకింపుగ-వినుపింపుచు వేడుకను॥
నాణెములగు బహు-నాట్యములను ముని-నాథునకును జూపుచును
॥శ్రీ॥ ౩

ద్విపద.

వనితలంతట ముని-తనయునిజూచి-వినయసంభ్రమములు-
పెనగొనఁజేరి-మునివరమీనామ-మునువివరముగ- మనమునఁదయ
జూపి-మాకెఱుగింపు-డనిన ఋష్యశృంగుఁ-డావనితలకు-ఘనమగుసం
తోష-మున నిట్టులనియె-ఘనుఁడు విభండకుఁ-డనుమునితనయుఁ-డ
నుఋష్యశృంగుఁడ - నను మునివరుఁడ - ననిజెప్పి మునివరుఁ - డా

వారకాంత-లనుదనయాశ్రమ-మునకునుబిల్చు-కొనిపోయియా వేశ్య
వనితలకమిత-వినయముతోఁబూజ-లనువొందఁజేసి-తనవనమునగల
ఘనఫలములను-వనితలకిచ్చె నా-మునివరుఁడపుడు॥

తోహరా.

అంతవిటాంగన-లామునికిభ-క్ష్యాన్న మోదకము లిచ్చి -
వింతలఁజూపియు-వేగజనిరిముని-కాంతునితండ్రికి వెరచి ॥శ్రీ॥
వనితలువెళ్లిన మునిసుతుఁడప్పుడు-ఘనమగు దుఃఖముఁగనెను -
మునిసుతుఁడును మఱు-దినముననావిట-వనితల వెదకుచుఁజనెను॥శ్రీ॥

వ- అంత వేశ్యాంగనలా ఋష్యశృంగునిఁగౌరవించి.

హిందుస్తానిరాగము-ఆదితాళం (రామరామలెమ్మిక.)

మౌనివర్యుఁదెచ్చిరి-మౌనవేంద్రుకిచ్చిరి-
గానరసముఁజూపిరి-ఘనముగనటించిరి।
వీణెగానములను-వినుపించిరి
జాణతనముఁజూపి - సాధించిరి - మౌ॥ పల్లవి॥
ఘనములైనవింతలు-గలమహాశ్రమంబులు
మునివరేణ్యుఁజూడఁగ-ముదముతోనురాదగ
ననుచుఋష్య-శృం-గు-నాశ్రయించి
మనమురంజిలవింత-లనుఁజూపించి ॥మౌని॥ ౧
ధరను వేంకటాచల-దాసపోషకుండల
పరమపురుషశ్రీనర - హరినిదలచమునివర
కరముముదముఁగనఁ-గలమనుచునుఁ
ఋరముచెంతకును - బొంకముగను ॥మౌని॥ ౨

కవిరాజవిరాజితము.

మునిసుతుఁడప్పుడు-మోదముతోఁబుర-మున్గనరాగన-మోఘముగన్।
ఘనమగుమబ్బులు-గ్రమ్మనభంబునఁ-గమ్మనిచల్లని-గాడ్పులు బై।

కోనఁగను వానలు-కొల్లలుగాదివిఁ-గ్రొమ్మెరుగుల్బహు-గుంపులుదోఁ
చనుగురిసెన్భువి-చల్లనయైప్రజ-సౌఖ్యముగాంచెను-గమ్మతితోఁ

ప॥ అపుడు రోమపాదుండు.

కం॥ మునిసుతుని కెదురుగను నా
జనపతిచనిమ్రొక్కియతనిఁ - జాలదయనుమ
న్ననఁజేసి తెచ్చియుచి తా
సనమిడి పూజించెవినయ - సంభ్రమములతోఁ ।

తరళ॥ మనుజనాథుఁడు రోమపాదుఁడు - మానివర్యుని ఋష్యశృం ।
గునిఘనంబుగఁ గారవించియుఁ - గూతుశాంతనొసంగియా ।
మునికిఁబెండ్లినొనర్చియున్బహు - మోదమందియు వారలక్ ।
దనపురంబుననుంచి చాలఁగఁ - ధన్యుఁడయ్యెను భూవరా ॥

వ॥ ఇపుడా ఋష్యశృంగ మునీంద్రుండు రోమపాదునింటనున్న
వాఁడతనిఁబిలుపించిన నీకుఁబుత్రులు కలిగెదరని సుమంత్రుఁ
డు విన్నవించిన.

కం॥ అనుచుసుమంత్రుఁడె ఉకేఁజే ।
సినదశరథ నృపుఁడుఋష్య - శృంగునిఁబిలువక్ ।
జనెరోమపాదుపట్టణ ।
మునకును బరి జనసమేత - ముగ వేడుకతోన్ ॥

తోహరా

అంతదశరథుం - డంగదేశభూ - కాంతునిఁగని ప్రార్థించి -
శాంతతోడమునిని - కాంతునయోధ్యకు-సంతసమునఁదాఁదెచ్చి ॥ శ్రీ॥

వ॥ ఇటుల మిత్రకుల పవిత్రుండగు నాదశరథ ధాత్రీపతి-పు
త్రులఁగను కోరికతోనత్రిభరద్వాజాది మునిగణంబులను । నానాదేశం
బుల నేలుక్షత్రియవర్యులను । బుత్రి - మిత్రి - కళత్రి - సహితంబు
గా రావించి - యశ్వమేధంబు జేసె నెటులనిన॥

హిందుస్తానిరాగం - ఆటతాళము (ఇందిరామనోహరా.)

అశ్వమేధమాధర - ణీశ్వరుఁడు మ - హాత్వర ।
విశ్వమెల్లమెచ్చము - నీశ్వరులుజ - నేశ్వరులును - రేశ్వరుఁడును.
వేడఁజేసె ॥సశ్వమేధ॥
మానివర్యులెల్లను - మంత్రములను - జెపుచును ।
బూనియజ్ఞకృత్యము - లానరపతి - యానతిఁబర - మానందము -
తోనొనర్ప ॥నశ్వ॥ ౧
సారవంతమైనబల్ - కూరలన్న మాజ్యముల్ - భూరిదక్షిణలుమహో
దారతతో - సూరిజనుల - కోరికలను - దీరనిచ్చి ॥అశ్వ॥ ౨
ధరను వేంకటాచల - దాసపోషకుండల -
హరినిడలచియానర - వరుఁడుగురుని - కరుణనుసుర - వరులునుముని -
వరులుఁబొగడ ॥నశ్వ॥ 3

వచనము - దశరథుండీరీతి నశ్వమేధంబును బూర్తిచేసి.

చం॥ తనయులఁగోరి భూవిభుఁడు-దండము బెట్టి మునీంద్రుఋష్యశృం
గుని వినయంబుతోడఁదన-కోర్కె ఫలింపగఁజేయుమంచుఁబ్రా
ర్థననొనరించి వేగజడ - దారియనుజ్ఞను జేసెనిష్టినా।
జనపతి వేదమంత్రముల-సన్మునిచెప్పుచునుండభక్తితోఁ ॥

తోడిరాగము - ఆటతాళం (ఏహిసమాహిత.)

పుత్రికామేష్టినిజేసె-భూవి-భుండుపూర్ణాహుతివేసె।
మిత్రవంశమునఁబ-విత్రుండుదశరథ-ధాత్రీపతిముని-
పుత్రుననుజ్ఞను ॥పుత్రికా॥ పల్లవి।

పరమాద్భుతమనిరి|జనులు-సుర-గరుడకింపురుషకిన్నెరులు|
వెరగందిచూచిరిమునులు-గుహ-తరముదమందిరి బుధులు|
పరమానందమునముని-వరుఁడుఋష్యశృంగుఁ-డరమర లేక హోమా-
మాగ్ని-వేల్చుచుండ॥పుత్రి॥ ౧
పంకజాప్తకులజుండు-ధరణీ-పాలకుఁడగు దశరథుండు|
శంకవిడిచి హోమమపుడు-చేసె-శాస్త్రవిధినినరవరుడు|
వేంకటాచలపతిని - బొంకముగనుబ్రోచు - శంకరార్చితు శేష -
శాయిశ్రీశునిఁదలఁచి ॥పుత్ర॥ ౨

తోహరా.

అంతకుముందా-యనఘుఁడు చేసిన - హయ మేధముజూడఁగను |
సంతసముసవిధి - శక్రముఖసురలు - చనియుండిరి యందఱును
శ్రీరామా॥ ౧
దశరథుఁడావిధా - దటవిష్టినిసం - తతికై చేయుటఁజూచి |
దశకంఠవధా - ర్థము సురవరులువి - ధాతనుఁజేరినుతించి ॥శ్రీ॥ ౨

కందార్థము - ఆసమయంబున దేవత -
లాసరసిజగర్భుఁగాంచి - యారావణుచేఁ
గాసినిఁబొందితి మబ్జజ -
వాసిగనారక్కసునికి - వధయెటుకలుగుర్ |
ఈసునవాని - నెటుగెలువఁగలుగుర్ |
వాసవముఖసుర - వర్యులమమునాజి -
వేసటఁబెట్టవే - వేగనాయసుసుని-వధ
యెటుఁగలుఁగుర్ - నీసున-వాని-నెటుఁ
గెలువఁగలుఁగుర్ |

తోహరా.

దేవవరులు ప్రార్థించిన వారల - దీనాలాపంబులను .
అవనజాసనుఁ - డాలకించి యామ - రావళితో నిట్లనెను ॥శ్రీ॥
సురదానవకి - న్నరగరుడోరగ - వరులకీతఁడ జేయుండు ।
మరమున నాతని - త్రోడఁబోరఁజయ - కరముగాదు మీకిపుడు ।
శ్రీరామా॥ ౨
మనుజుల చేఁజా - వనిపరములురా - వణుఁడుకోరనందునను।
ఘనుఁడగుమనుజే - శునిచే నాతం - డనిఁగూలును నిజముగను ॥శ్రీ॥ ౩
అనివనజాసనుఁ - డునుసురలును యో - చనలఁ జేయుచుండఁగను ।
వనజేక్షణుఁడటఁ - జనుదెంచెను శ్రిత - జనుల బాధఁ బాపఁగను ॥
శ్రీరామా॥ ౪

చూర్ణిక.

అథపరమకారుణికో భగవాన్ । "పరిత్రాణాయ సాధూనాం - వినాశాయచదుష్కృతాం - ధర్మసంస్థాపనార్థాయ - సంభవామియుగేయుగే" ఇత్యుక్తరీత్యా - స్వారాధక దశరథమనోరథ పూరణాయ బ్రహ్మేశానాది సురగణరక్షాపేక్షాసమయే -- భగవాన్ - శ్రీమన్నారాయణః - ఆజగామ.

జంఝూటిరాగము - ఆటతాళం (ఒకదివ్యపూరుషుఁడుద.)

పురుషోత్తముండట । కరుదెంచెనంతఁ ।
బరమవ్యోమంబులో । పలినుండివింత ॥పు॥ పల్లవి॥
జలజాతనాభుండు । జలదవర్ణుండు
జలజేక్షణుండు స । జ్జనరక్షకుండు ॥పు॥ ౧

ఖగరాట్తురంగుండు । కనకచేలుండు
నిగమాంతవేది సూ । నృతచారిత్రుండు ॥పు॥ ౨
పరవాసుదేవుండు । ప్రణతరక్షకుఁడు
కరచక్రధారి శ్రీ । కరముక్తిప్రదుఁడు ॥పు॥ ౩
పతితజనపావనుఁడు । ప్రణవవేద్యుండు
సితికంఠసేవ్యుఁడా । శ్రితపోషకుండు ॥పు॥ ౪
వరవేంకటాచల । పతిదాసనుతుఁడు
వరలక్ష్మీధవుఁడు శ్రీ । వత్సవక్షుండు ॥పు॥ ౫

చూర్ణిక:

ఏవంభగవతి ప్రసన్నే ప్రణిపాతపూర్వకం । మహావిష్ణుం ప్రతిబ్రహ్మేశాన ప్రముఖసురగణమువాచ॥

తోహరా.

వారిజభవశ-ర్వాదులుహరికిని-వందనములుదగఁ జేసి-
కారుణ్యాకర-కమలేక్షణముముఁ-గావుమనుచుస్తుతిఁ జేసి ॥శ్రీ॥

శా॥ గోవిందా-కమలేక్షణానరసఖా-గోపాలచూడామణీ -
శ్రీవాసాపురుషోత్తమా బుధనుతా-శృంగార రత్నాకరా -
రావేరానిజ భక్తమానసములన్ - రంజిల్లగాఁ జేసి నీ
లావణ్యంబునుఁజూప మ్రొక్కెదము రా । లక్ష్మీశ నారాయణా॥

హిందుస్తాని కాపీరాగము-ఆదితాళం (వందనమిదిగో.)

దండములివిగో మా-యండనురారవే
దండపరిపాలకా-యండజవాహా ॥దం॥ పల్లవి॥

ఇందిరారమణా నీ-సుందరచరణార
విందయుగముల మా-కిందుఁజూపరా ॥దం॥ ౧
వారణదుఃఖ ని-వారణరణధీర
శ్రీరమణీలోలా-శ్రితజనపాలా ॥దం॥ ౨
కారుణ్యసాగర-కమలనయనమముఁ
గరుణించికావరా-కలుషవిదూరా ॥దం॥ ౩
అంగజజనక శ్రీ-రంగామోహనరంగ
సంగరశూరవి-హంగతురంగా ॥దం॥ ౪
చక్రశంఖఖడ్గ-శార్ఙ్గగదాధర
నక్రవిదళనశ్రీ-విక్రమరూప ॥దం॥ ౫
వేంకటాచలవాస-సంకటహరణ శ్రీ
పంకజాక్ష పరమ-పావనన్నృహరీ ॥దం॥ ౬

తోహరా.

అంతసురలున-త్యంతభక్తి శ్రీ-కాంతునిమదిలోనుంచి।
చింతదీర్చిదివి-జాంతకు దనుమము-శాంతకువేడిరిమించి ॥శ్రీ॥

శా॥ గోవత్సాను చరాముగాసురహరా గోగోపికాపాలనా
శ్రీవత్సాంకితవక్ష కౌస్తుభధరా శ్రీరుక్మిణీవల్లభా
దేవేశాశిశుపాల మస్తకహరాదీనావనాస్వర్ణ చే
లావేమారునుతింతుమేలుముదయన్ లక్ష్మీశనారాయణా॥

సౌరాష్ట్రిరాగము-త్రిపుటతాళం (సుభద్రాభలభద్ర.)

శ్రీకాంతామణికాంత - శ్రితజనవందిత
పాకశాసననుత - పాహిమామచ్యుతఁ శ్రీకాం॥ పల్లవి.

వాసుదేవముకుంద - వామనగోవింద
వాసవార్చిత బుధ-వంద్యముక్తిప్రద ॥శ్రీకాం॥ ౧

నారదమునినుత - నారసింహాచ్యుత
నారాయణానిన్ను - నమ్మితిబుధవినుత ॥శ్రీకాం॥ ౨

కమలామనోహర - కరిరాజవరద
కమలాసనార్చిత-కామితపరసుఖద ॥శ్రీకాం॥ ౩

ప్రకటితజగదండ - పాలనవితరణ
సకలాగమమూల - సాధుసేవితచరణ ॥శ్రీకాం॥ ౪

ధరవేంకటాచల - దాసకల్పితస్సవ -
లరసిబ్రోచెడి లక్ష్మీ-వరదరాగదెకావ ॥శ్రీకాం॥ ౫

శా॥ రారామాధవ శ్రీధరానరహరీ రక్షించరా కేశవా -
కారుణ్యాభయదానహస్తవరదా - కళ్యాణ సంధాయకా -
నీరేజాక్షనిరంజనా నగధరా - నీభక్తులన్నీ వదే -
లారక్షించవువేగ భక్తవరదా - లక్ష్మీశనారాయణా -

నాటరాగము - జంపెతాళం (నిగమగోచర.)

కమలలోచన శ్రీశ - కాలమేఘాభమిము -
విమలమగు భక్తిచే - వినుతిచేసెదము -
సుముఖప్రేమవీక్షించి-మాదురితముల నెల్ల
క్షమియించిబ్రోవు మో-కమలేశమమ్ము ॥కమల॥ ౧

జయజయరమాలోల-జయజయక్షమాలోల
జయతుకాంచనచేల-జయతుగోపాల ॥జయజయ॥ పల్లవి॥

శరణాగతత్రాణా-శౌర్యసాహసనిపుణా
పరమకళ్యాణగుణ-ప్రణుతార్తిహరణా-
సురమునిజన స్తోత్ర-సుజనావన చరిత్ర
పరమపురుషాచ్యుత - భవ్యచారిత్ర ॥జయజయ॥ ౨

పరమపదవాసపర - వాసుదేవానంత
పరమాత్మసలుకర - పరాకుబుధవినుత
వర వేంకటాచల-పతిదాసపరిపాల
కరుణించరారమా - కాంతచలమేల ॥జయజయ॥ ౩

శా॥ అన్నా భక్తులఁబ్రోవ మత్స్యకిటి కూ-ర్మాకారముల్దాల్చవే
యన్నారమ్మన నారసింహామహా దుగ్రాకారముజ్జూపవే।
విన్నామో మునివంద్యవామనుఁడవై-విశ్వంబువ్యాపింప వే
లన్నాపన్నుల మమ్ముఁబ్రోవవిభుఁడో-లక్ష్మీశనారాయణా॥

సౌరాష్ట్రిరాగము-త్రిపుటతాళము (మత్స్యకూర్మవరాహ.)

మిమ్ము వేఁడెద మోజనార్దన-మీపదంబులఁగాంచఁగ।
మమ్ముప్రేమనుఁజూడరాపర-మాత్మయిటురా కావఁగ।మిమ్ము॥పల్లవి॥
శ్రీశ యోజగదీశమాధవ - కేశవామధుసూదనా
ఈశచేమిము వేఁడెదము పర - మేశబుధజనసేవనా ॥మిమ్ము॥ ౧
మత్తుఁడగు సోమకునిఁజంపఁగ - మత్స్యరూపుఁడవైతివి
ఎత్తితివిమందరనగంబుర-మేశకూర్మంబై భువి ॥మిమ్ము॥ ౨
కనకనేత్రునిఁద్రుంచి కుంభినిఁ - గావఁగనుఁగిటివైతివి
కనకకశిపునిఁద్రుంచి భక్తునిఁ-గావనరహరి వైతివి ॥మిమ్ము॥ ౩

వామనుండవుగను జనించియుఁ - బలినిఁద్రొక్కితి వరుదుగ
భూమిపతులనుఁ బొడిచిభార్గవ - రాముఁడనఁబరగితివిగ । ౪
వేంకటాచలదాసుఁ బ్రోచెడి-విబుధజనసంతారణ -
పంకజాక్షాబ్రోవుమముని-శ్శౌనక శ్రీనారాయణా ॥మిమ్ము॥ ౫

శా॥ గేవావామనరూపమెత్తి బలియు - న్దేవారిచే తన్త్రిపా
దావాసంబగుభూమిఁగ్రైకొనియు దే-వారి న్బడ న్ద్రొక్కియు
న్నీ వీరేడుజగంబుల న్త్రిపదము-ల్నిండింపవే భక్తపా
లా వేల్పన్నమ్ముఁగావుమీ దయనోహెబాలక్ష్మీశనారాయణా॥

తంగంమట్టు - ఆదితాళం.

వైకుంఠవాస - వైకుంఠవాస - వందనము శ్రీశ -వందనము - శ్రీశ
మాకభయామివ్వరా - దేవా - మమ్ముఁగరుణఁజూడరా॥ పల్లవి॥
మీనావతారా-మీ-మీరిసోమకుని-మీ-ప్రాణంబులఁబాపి -
శృతుల - మానించితేలేదా ॥వైకుం॥ ౧
కూర్మావతార-కూ-కుధరమునెత్తి-కుధ-కూర్మిత్రోఁదివిజులకు -
అమృతముఁ - గోరికఁదీరనియవే ॥వైకుం॥ ౨
వరహావతారా - వ - వసుధనుద్ధరించి-వ-సురలబాధమాన్పవే -
దేవా-హిరణ్యాక్షునిఁద్రుంచియు ॥వైకుం॥ ౩
నరసింహరూప-న-నమ్మిన ప్రహ్లాదు-న-గరుణించికాపాడవే -
దేవా-కనకకశిపుఁద్రుంచియు ॥వైకుం॥ ౪
వామనరూప-వా-వంచనచేబలిని-వం-నామముణగఁద్రొక్కవే -
త్రిభువన - స్తోమము నాక్రమించి ॥వైకుం॥ ౫

భార్గవరామ-భా-పార్థివేంద్రులన-పా॥ నర్గళశౌర్యంబునఁ -
దుంచియు-స్వర్గస్థులను జేయవే ॥వైకుం॥ ౬
వేంకటాచల-వేం వినుతాశ్రీలోల-వి-పంకజాక్ష శ్రీధర।
కామిత-ఫలదా శ్రీనారాయణా ॥వైకుం॥ ౭

శా॥ శూరా ఘోరనృసింహరూపసుజన-స్తోత్రార్హపాదాంబుజా।
పారావారసుతామనోవిహరణా-ప్రహ్లాదసంరక్షణా -
ధీరోదారహిరణ్యకశ్యపవధో-ద్దేశోగ్రదంష్ట్రాకరా
ళా రావే మముఁబ్రోవభక్తవరదా-లక్ష్మీశనారాయణా ॥

వ- ఇటులఁ బ్రహ్మేశాన దేవేంద్రప్రముఖులు శ్రీమన్నారాయణునిస్తుతించి.

నాదనామక్రియ రాగము - జంపెతాళము.

పరమపురుషుండిట్లు - ప్రత్యక్షమైనసుర
వరులువిరించియును - వందన మొనర్చి॥ ౧
రావణుండనియెడు - రాక్షసాధిపుఁడొకఁడు
కావరంబున సురల - గడుబాధపరచెఁ॥ ౨
దేవేశశ్రీశయా - దివ్యమంగళరూప
దేవతలనేడు కడ - తేర్చవే కరుణఁ॥ ౩
గరుడకిన్నరయక్ష - గంధర్వదేవతా
వరులచేఁజావ ని - వరములతడందెఁ॥ ౪
పరకాంతలనుఁబట్టె - బరమమునులనుఁదిట్టె
సురగరుడకిన్నరే - శుల నెత్తికొట్టెఁ॥ ౫

యజ్ఞంబుల జ్జెరచె - యతులనుదూషించెఁ-
బ్రిజ్ఞచేనరపతులఁ - బరిభవమొనర్చెఁ ౬
దేవయూరావణునిఁ - దుర్గించిఖ్యాతినిఁగాంచి
దేవతలనువేగఁ - బ్రోవవేకరుణఁ ౭
నరునిచేఁజచ్చునా - నక్తంచరుఁడు దేవ
నరుఁడవైపుట్టుమో - నగధరరమేశా॥ ౮
దశరథనృపతికిని - దనయుఁడవైపుట్టి।
దశకంఠుఁడునుమవే - తాపసోద్ధారా॥ ౯
వరవేంకటాచల - పతిదాస పరిపాల
పరమాత్మమాధవా - పాలింపుమమ్మ॥ ౧౦

కందార్థము-వనజాసనుఁడును సురలును।వినయవిధేయముల మ్రొక్కి-
వేడిననారియుఁ-దనుజాధిపుఁడగు రావణుఁ।ముని మెద
నేననుచువారి-తోడను జెప్పెఁ । మనమునభీతి-మానుఁ
డంచనియెఁ।ఘనుఁడగు దశరథ-జనపతికి నిబ్రియు।తన
యుఁడనై వాని - ననిమ్రింతుననివారి తోడన జెప్పెఁ॥
మనమునభీతి - మానుఁడంచనియెఁ॥

తోహరా.

నారాయణుఁడా - నందంబునసుద - యారస మొలుకఁగఁజూచి
కోరినవరములు - గొబ్బుననిచ్చిన-వారలుసంతోషించి ॥శ్రీ॥
శ్రీశాశ్రీజగ - దీశాయోపర - మేశాయనిపలుమారు
ఆశదీరపర - మానందమునర- మేశుని వేడిరివారు ॥శ్రీ॥

శా॥ క్షీరాంభోనిధిలో సురాసురవరు-ల్కైసాహిత్యో బర్వతం
బారూఢిన్బిగదీసి ద్రిచ్చుసమయం-బాకొండ కేల్దప్పఁగాఁ-
గారుణ్యంబున నద్రినెత్తఁగమఠా కారుండ వౌస్వర్ణచే
లారక్షింపఁగమిమ్ము వేడెదము శ్రీలక్ష్మీశ నారాయణా॥

వ- మఱియు బ్రహ్మేశానాది సురవరులు శ్రీమన్నారాయణుని, బ్రార్థించి రెటులననిన.

శా॥ వేదాభ్యాసమరణ్య రోదనములౌ - వేదవ్రతంబు-ల్వ్రథా
మేదచ్ఛేదఫలాని యజ్ఞములు చూ - మిన్వ్యర్థముల్గా వేసీ
పాదాంభోరుహ సేవలేనియడనో - పద్మాక్షయోమంజుశీ
లాదాసావన శంఖచక్రధర శ్రీ - లక్ష్మీశనారాయణా॥

జంఝూటిరాగము - ఆటతాళము.

నారాయణ శ్రీశ - నమోస్తు కేశవ - నతజనభయవారణా -
నారదసన్నుత - నరసఖనరహరి - వారణ సంతారణా ॥నా॥పల్లవి॥
దామోదర కృష్ణ - దానవాంతక శౌరి-దాసజనోద్ధారా -
సామాదినిగమాంత - సంచారవామనా - సాగరకన్యావరా ॥నా॥ ౧
ధారాధర దేహ - ధర్మసంచారాపర - తత్వాబ్ధిచంద్రోదయా॥
సూరిజనావన - సురమునిపాలన - శుభసందోహనికలయా ॥నా॥ ౨
వేంకటచలదాస - వినుతాజనార్దన - విమలాత్మ శ్రీనివాసా -
పంకజాక్షపరమ - పావన శ్రీవత్స - వక్షముహోల్లాసా ॥నా॥ 3

శా॥ మీనంబై జలరాశిఁ జొచ్చియును బ - ల్మిన్సోమకున్జంపి వే
దానీకంబుఁ దెచ్చి యబ్జభవశ - క్రాదుల్గు ఖంబాంది బ్రి

హర్మ్యనందంబును బొందనిచ్చినసరో - జాక్షాముదాగావవే
లాసీబాసుల నీ పదాశ్రియుల నో - లక్ష్మీశనారాయణా॥

శా॥ వైకుంఠాధిప మున్ను మేముమదిని - న్ప్రార్థింపఁగా శ్రీవరా
హాకారంబున వార్ధిఁజొచ్చియు హిరణ్యాక్షున్నర న్గూల్చియు
న్లోకాధారుఁడవై ధరాసతికి మే - లున్జేయవే గానలో
లా కాపాడుము వేగవేడెదము ని - న్లక్ష్మీశనారాయణా॥

జంఝూటిరాగము రూపకతాళము (నేనుధాన్య!)

ఈశశ్రీర-మేశయంచు- కేశవ-సేవింతుఁమురనిరతము । నీశుభాంఘ్రిఁ
జూపికా-పాదఁము-లేశంబుఁ-గ్లేశంబులు-రాకుండఁగ ॥ఈశ॥పల్లవి॥
వాసుదేవ-భక్తపాల-శ్రీసఖ-శ్రీకృష్ణ-భుజగశయన । గాసిఁ
దీర్చిబ్రోచునీ-పదమూల-నాసించు-నీసేవకు-లముబ్రోవర ॥ఈశ॥ ౧
నీలనీర - దాభగో - పాలక - గోవింద - గరుడగమన-
యేలనిన్నుభక్తితో-సేవించ-లాలించి-పాలించవు-రావేగమె ॥ఈ॥ ౨
శంకరాబ్జ - జాదివంద్య - శ్రీకర - శృంగార - కనకవసన - ।
వేంకటాచలదాసునిఁ-బ్రేమను-వీక్షించి-రక్షించుము-నారాయణా॥
ఈశశ్రీర॥ ౩

తోహరా.

అజరుద్రసురేం - ద్రాదులిట్లునా - రాయణుఁగొనియాడఁగను
భుజగశయనుఁడ - ప్పుకురక్కసులను - బొలియించెద నికనేను ॥
శ్రీరామా॥

వలనుభయము సుర - వరులార శుభ - ములుగాంతురుమీరికను -
ఇలలోదశరథు - నింటబుట్టి జం - పెదనేరావణుననేను ॥శ్రీ॥
అనియావన జా - సనపద్మము ఖులకపు - డభయంబిచ్చితిననియె ।
అనిమిషులచ్చెరు-వందఁగశ్రీహరి-యంతర్ధానంబాయె॥శ్రీరామా॥ 3

కం॥ అపుడినకులుఁడగు దశరథ । నృపుఁడిష్టినిఁ జేయుచుండి నియ
తాత్ముండై ।తపసియగు ఋష్యశృంగుని । కృపనే కాహుతిని వే
సెఁగృతకృత్యుండై॥

వ॥ అపుడా హోమగుండంబునుండి.

జంఝూటిరాగము - ఆదితాళము (మాటిమాటికి రాకుంటె
మాటలాడ వేలరా.)

శృంగారాంగు - డొకపూరుష । పుంగవుఁడుద - యించెను -
అంగుగ హోమా - గ్నిలోఁజె । లంగుచు వె - లింగెను ॥శృం॥ప॥
దివ్యాభరణ - భూషణుండు । దీప్తానలశి - ఖోపముఁడు ।
భవ్యారుణాం - బరధరుండు । బాలార్కోపమ - తేజుండు ॥శృం॥
బంగారు ప - ళ్లెరములోన । బాయసాన్నం - బిడుకొని -
మంగళదా - యకుఁడై దశరథు - చెంగటను - నిలుచుకొని ॥శృం॥
ప్రాజాపత్య - పురుషుండను భూ - పాలకయిట వచ్చితిననుచు ।
రాజవరేణ్యుని - తోడఁబలికెను - రంజిల్లఁగ నిది-వినుమనుచు॥శృం॥
ధారుణి లో శ్రీ - వేంకటాచల - వాసునిఁదయతోఁ - గాపాడు ।
సారసనేత్రుం - డగు శ్రీలక్ష్మి - నారాయణు ప్రీ - తిగనపుడు॥
శృంగారాంగు॥ ౪

కం॥ మనుజేశుఁడా మహాత్ముని।గని మ్రొక్కి కృతాంజలుండు-గా
నిలబడియె - యనఘా తెలుపుము దయతో । ఘనముగ నే
జేయఁగలుగు - కార్యముల ననే॥

బ్యాగ్ రాగము - ఆటతాళము (ఎవరేనారీ ఎవరేమితారి).

ఇదుగోరాజ - ఇదేకల్పభూజ ॥ఇదుగోరాజ॥
పృథివిపాలక పాయసంబిది - సదయనీకొసగంగవచ్చితి॥ పల్లవి.
నిదిగోరాజ॥
దివ్యతరము - దేవనిర్మితము ॥దివ్యతరము॥
దేవతలఁబ్రార్థించి యిష్టిని - నీవొనర్చినఁ - దీనినంపిరి ॥ఇదు॥ ౧
దీనినిమ్ము - మానక నీదు । దీనినిమ్ము॥
మానినీమణులకును వారలు-దీనిఁదినినను-సుతులఁగాంతురు ॥ఇదు॥ ౨
పొంకముగను - భూమిలోపలను । పొం॥
వేంకటాచలదాసుబ్రోచెడి - పంకజాక్షుని - సుప్రసాదం ॥బిది॥ ౩

వ. అంత నాపుత్రకామేష్టియందుదయించిన యజ్ఞపురుషుండు

పరమహర్షమునఁ - బాయసాన్న ప - ళ్ళెరమును రాజునకొసగ -
సరవరుఁడా ప - ళ్ళెరమును గరములు - శిరసునఁదాల్చెను వేగ॥
శ్రీరామా॥ ౧
జనపతియాపురు - షునకుఁబ్రదక్షిణ - మును జేసియు ముదమునను -
వినయముతో వం - దన మొనరించెను - జనులచ్చెరువందగను ॥శ్రీ॥ ౨
అంతయజ్ఞపురు-షాగ్రగణ్యుఁడపు-డంతర్థానముగాగ ।
సంతసపడియా-సభికులుదశరథు-డెంతసుభాగ్యుండనఁగ ॥శ్రీరా॥ ౩

ఝంఝూటిరాగము-ఆదితాళము (పరమపురుషహరి పాహిజనార్దన).

దశరథుఁడంతట-దరలెనయోధ్యకు ।భృశము మోదపర-వశుఁడగుచు।
నుశములోనఁగు బా-యసమును జేకొని-శిశువులనిఁకఁగాంచెదననుచు
దశరథు॥ పల్లవి।
పాయసమున సగ-భాగమొసఁగెనుతీ- శాయఁజనులుకౌ-సల్యకును-
ఆయవనీపతి-యంతసుమిత్రకు- నాయరలోసగ-మపుడిడెను॥ ౧
దశర॥

తక్కినసగములో-వగనొకసగమును-గ్రక్కునని చ్చెను-గైకకును।
మిక్కిలిదయనుసు-మిత్రకునిచ్చెను-తక్కికినసగమం-దముగాను|దశ॥ ౨
ఇనకులజనపతి-యింతులుమువ్వురు । ఘనమగుపాయస-మునుదినఁగ।
వనితలుగర్భము - లనుదాల్చిరియా - జనపతిసంతస - మునుగనఁగ॥ 3
దశర॥
వర వేంకటచల - పతిదాసునిఁగని-కరఃమునఁజూచియుఁగాపాడు ।
వరలక్ష్మీసుఖ|కరునారాయణు-సురుచిరముగఁదల-చునపుడు|గశ॥ ౪

వ- అపుడు దశరథుండు పాయసాన్నమును దనభార్యలకొసంగి యశ్వమేధంబునకు వచ్చినరాజులను -మునులను బూజించి వారివారి నెలవులకుఁబంపి యటమీఁదట.

తోహరా.

అంగసలును దా-నర్చించెను ముని-పుంగవులను దశరథుఁడు
అంగ-దేశమున - కంపెను ఋష్య-శృంగునిశాంతను నృపుఁడు ॥శ్రీ॥

వ॥ ఆసమయంబున జతురాస్యుండు దేవతలంగని యిట్లనియె.

తోహరా.

హరియదృశ్యమై - నంతటబ్రహ్మయు-సురవర్యులఁగనుగొనియె।
ధరలోపలవా-నరతనువుల సురచిరముగఁగై కొనుఁడనియె ॥శ్రీ॥

జంఝూటిరాగము-ఆటతాళము (ఇభరాజగమనా.)

కమ-లాసనుఁడు|సుర-వరులతోడ వి-లాసముగననియె-విలాస
ముగననియె-బర-మేశు కృపఁగనియె ॥కమ॥ పల్లవి॥
కమ-లేక్షణుఁడు జని-యించునరుఁడై-రాక్షసులఁదునుమ।
ఘనరాక్షసులఁదునుమ-గను-గీక్షితినిఁబ్రేమ ॥కమ॥ ౧
జని-యించినపుడని-దోడుపడగ జ-నించు డీధరను-
జనియించుడీధరను-వధి-యించుడసురులను ॥కమ॥ ౨

ధర-మించి జాంబ-వంతుమును బు-ట్టించియున్నాఁడ -

బుట్టించియున్నాఁడ-దనుజుల-ద్రుంచిచెండాడ ॥కమ॥ ౩

బహు-వింతవానర-రూపములమీా-రంతగైకొనఁడు।

మీారంతగైకొనుఁడు-యిక-చింతమానుండు ॥కమ॥ ౪

వర-వేంకటాచల-దాసునేలు శి-వంకరుని భుజగ।

శివంకరుని భుజగ, ప-ర్యంకుదయవేగ ॥కమ॥ ౫

వ- ఇట్టులఁ గమలాసనుండానతిచ్చి-తనలోకంబునకుంజనిన.

మలయమారుతము లేక పూరి కళ్యాణి-ఏకతాళము

(అమితోగ్రదండి)

సురవర్యులంత-ధరఁబుట్టిరంత- సురరిపులసంత-

బరిమార్చి-చెండాడవింత ॥సుర॥ పల్లవి।

వనచరరూప-మునను బ్రతాప-మనయంబుదోప।

దనుజేంద్రు-గర్వంబునాప ॥సుర॥ ౧

దనుజులదరంగ-జనులుబెదరంగ।మునులుగలగంగ।

ఘనమాన-సంబులుప్పొంగ ॥సుర॥ ౨

వేంకటాచల-సంకటంబుల-నింకబోఁదోల।

నీపృథ్వి-లోపలఁజాల ॥సుర॥ ౩

సీసార్థము॥ వనజాసనుని యాజ్ఞ-ననిమిషులందరు-కోతులైపుట్టిరి-

కోట్లకోలది-పురుహూతునకుఁబ్రియ-పుత్రుఁడయ్యెను వాలి-

సుగ్రీవుఁడుదయించె-సూర్యునకును-

బవనునంశంబునఁ-బావనాకారుఁడై -హనుమంతుడుదయించె-నసు

రులదర ।

శరభనళాంగద-శతబలివినతులు-సూరులై -జనియించిరి।సురలెల్లవా-

నరులై ధారుణిలోపల । తారపనసమైం ।

దద్వివిధ - నీలకే | సరిసుషేణ నృ - షభగవాక్షాదులు | శూ
రు లైజనియించిర - సురులెల్లవా - నరులైధారుణిలోపల ॥

తో హ రా

వనచరులును డె-బ్బదియురెండు వే-ల్వాలుధారుణిజనియించి |
ఘనవనగిరిగుహ-కాననసీమల-గాపురముండిరిమించి ॥శ్రీ॥
వనచర సేనకు-బ్రభు వైపరిబలెను-వాలిమహోన్నతితోడ |
ఘనమగుగిష్కిం-ధనుదనవగరుగ-గైకొనెదివిజులుపొగడ ॥శ్రీ॥

వ॥ మఱియు నయోధ్యయందు.

తో హ రా

దశరధుకాంతలు-దాల్చిరిగర్భము-యశముజగతిలోనిండ|
శశివదనులు బహు - సంతసపడదా - దశమాసంబులునిండ ॥శ్రీ॥

జంఝూటి రాగము-రూపకము (సుందరశరదిందువదన).

నందనులను-గాంచిరి యర-విందనయనలు-
సుందరాంగులఁజూచియు నరు-దందగఁజనులు ॥నందను॥ పల్లవి.
నాణెముగను-జైత్రశుద్ధ-నవమిపగలున-
బూనికటక-లగ్నమునను-బునర్వసుపున-

కోరి-మీారి.

కౌసల్యా-దేవిసుతునిఁగనెముదంబున ॥నందను॥
పొంకముగను-బుష్యతార-పూనియుండఁగ-
శంకరముగు-మీానరాసి-జరుగుచుండగ-

సంత-వింత.

కైక గనెను-బుత్రునొకనిఁ-గడుముదంబున ॥నందను॥ ౧
వాసిగనా-శ్లేషతార-వఱలుచుండను-
భాసురముగ-గటక రాశి-ప్రబలియుండను।

యెంచి-మించి,

అందముగ సు-మిత్రసుతుల-వమడల గనెను ॥నందను॥ ౨
ధారుణి శ్రీ-వేంకటాచల-దాసవరదుని
నారదనుతుఁ-డైనలక్ష్మీ-నారాయణుని-

వేడి-పాడి.

దశరథుండు గనె నలువురఁ-దనయుల భువిని ॥నందను॥ ౩

వ॥ ఇటులఁ గౌసల్యకుఁ జైత్రశుద్ధ నవమిని, బునర్వసువు నక్షత్రంబునఁ గటకలగ్నంబున నొకపుత్రుండుకలిగెను. పిమ్మట దశమి రోజునఁ బుష్యమీ నక్షత్రంబున మీనలగ్నమందుఁ గైక కొక తనయుండు జనించె-నారోజుననే యాశ్లేషానక్షత్రంబునఁ గర్కాటక లగ్నమందు సుమిత్ర కిద్దఱుపుత్రులు కలిగిరి. దశరథుడు మొదటఁబాయస మిచ్చునపుడు పాయసములో సగమును గౌసల్యకిచ్చి - శేషించిన సగములో సగమును సుమిత్రకొసంగి - మిగత సగములో సగమును కైకకొసంగె-బిమ్మట దనచేతిలో నిలచిన పాయసమును మరల సుమిత్ర కొసంగెను. గాన సుమిత్రకిద్దఱు తనయులు కలిగిరి. సుమిత్రకు ముందుగాఁ బాయసమిచ్చినను కైకకుఁబాయసమిచ్చిన పిదప రెండవసారి పాయసమిచ్చువరకు సుమిత్ర

సంత-వింత.

కైక గనెను-బుత్రునొకనిఁ-గడుముదంబున ॥నందను॥ ౧
వాసిగనా-శ్లేషతార-వఱలుచుండను-
భాసురముగ-గటకరాశి-ప్రబలియుండను ।

యెంచి-మించి.

అందముగ సు-మిత్రిసుతుల-వమడల గనెను ॥నందను॥ ౨
ధారుణి శ్రీ-వేంకటాచల-దాసవరదుని
నారదనుతుఁ-డైనలక్ష్మీ-నారాయణుని-

వేడి-పాడి.

దశరథుండు గనె నలువురఁ-దనయుల భువిని ॥నందను॥ ౩

వ॥ ఇటులఁ గౌసల్యకుఁ జైత్రశుద్ధ నవమిని, బునర్వసువు నక్షత్రంబునఁ గటకలగ్నంబున నొకపుత్రుండుకలిగెను. పిమ్మట దశమి రోజునఁ బుష్యమీ నక్షత్రంబున మీనలగ్నమందుఁ గైక కొక తనయుండు జనించె-నారోజుననే యాశ్లేషానక్షత్రింబునఁ గర్కాటక లగ్నమందు సుమిత్రి కిద్దఱుపుత్రులు కలిగిరి. దశరథుడు మొదటఁబాయస మిచ్చునపుడు పాయసములో సగమును గౌసల్యకిచ్చి - శేషించిన సగములో సగమును సుమిత్రకొసంగి - మిగత సగములో సగమును గైకకొసంగె-బిమ్మట దన చేతిలో నిలచిన పాయసమును మరల సుమిత్రి కొసంగెను. గాన సుమిత్రికిద్దఱు తనయులు కలిగిరి. సుమిత్రికు ముందుగాఁ బాయసమిచ్చినను గైకకుఁబాయసమిచ్చిన పిదప రెండవసారి పాయసమిచ్చువరకు సుమిత్ర

పాయసమును దినకఁగాచియున్నందునను, కైకకుఁబాయస మివ్వడముతోనే భుజించినందునను, కైకకుఁ బుత్త్రుఁడుకలిగిన వెనుక సుమిత్త్రిపుత్త్రులను గాంచెను.

హిందుస్తాని భైరవి-ఆటతాళము (సమిళాంశ్రీగణ.)

పరమానందము-పౌరులుగాంచిరి-సరుగై శ్రీహరిపుట్టఁగ - ధారుణి
లోన ॥పరమానందము॥ పల్లవి॥
కలనాదంబులఁ - గంధర్వులందఱు - గానములను జేసిరి - సంతో
షించి ॥పరమా॥ ౧
సరసీరుహాక్షుల-ప్సరసలు నృత్యము-లరుదందఁగఁ జేసిరి-
సంతోషించి ॥పరమా॥ ౨
దివిలోనుండియు-దేవదుందుభులను - దివ్యముగ మ్రోయించిరి ।
దేవతలంత ॥పరమా॥ ౩
ధరిణిపైఁబువ్వులఁ-బరమముదంబున । సురవరులుగురిపించిరి ।
అంతముగాను ॥పరమా॥ ౪
జయతు శ్రీవేంకట-చలదాసవరదుఁడు-జలజాక్షుఁడు ధాత్రిని-
జనియింపగ ॥పరమా॥ ౫

తో హ రా

దశరథుఁడప్పుడు-తనయులగని సం-తసముఁగాంచియుప్పొంగె ।
దశదిశలనుదన-యశము నిండఁగను-దానంబులఁదానొసఁగె ॥శ్రీ॥ ౧
పాయసాన్నముల-భక్ష్యభోజ్యముల-బ్రాహ్మణులకు నర్పించె ।
నాయవనీపతి-యమితధనంబుల-నలరుచుద్విజులకునిచ్చె ॥శ్రీరా॥ ౨
ప్రమదముతోడను బదమూడవదివ-సమునఁబాలకుల కపుడు ।
సుముహూర్తంబులఁ-జూచినామకర-ణము జేయించెను నృపుఁడు॥
శ్రీరామా॥ ౩

దేవగాంధారిరాగము-ఆదితాళము (రా రా నా కుమార.)

రాజ-పర్యుడుమని| రాజును -వసిష్ఠువేగ |
పూజలొన-ర్చియు వేడెఁ | బుత్రులకుఁ బేరులిడఁగ ॥రా॥ పల్లవి॥
నామకర - ణంబులను - నేమముతోఁ జేసెముని -
రాముఁడని- పేరుబెట్టెఁ | ప్రేమఁగా - సత్యసుతుని ॥రా॥ ౧
ప్రమదమునఁ గైకసుతుని | భరతుఁడనుచే - రిడెనపుడు |
కోమరులను-గనియుఁజాలఁ-గుతుకమును - బొందనృపుడు ॥రా॥ ౨
లక్షించి సు|మిత్రాసుతుల-లక్ష్మణ శ-త్రుఘ్నులనఁ|
నక్షీణమ-హిమచేముని | తత్క్షణమునఁ | బేరులిడగ ॥రా॥ ౩
వేంకటా-చలపతిని|విడువకెపుడు-బ్రోచుచుండు |
పంకజాక్షుని శ్రీశుఁ | బ్రార్థింపుచు-దశరథుండు ॥రా॥ ౪

వ॥ వసిష్ఠుండీలాగు నామకరణంబులొనర్చిన మీఁదట దశరథుని కాంతలు పరమానందంబున.

కం॥ అంగనలా బిడ్డలకును
మంగళస్నానములొనర్చి మమతలుదీరన్
బంగారు తొట్లనిడిబహు -
భంగుల బాలులకుజోలఁ - బాడిరి వేడ్కన్॥

జోలపాట - (రారారా - రక్షించురక్షించుమన్న).

జోజో రామచంద్ర - జోజోసుగుణసాంద్ర -
జోజో దశరథ - రాజ | ముద్దులపుత్ర ॥జో॥ పల్లవి॥
జల కము - లనుబోసి - తిలకంబుఁ - బెట్టిరి॥
నళినాప్త - కులజుని - నారీమ - ణులుచేరి ॥జో॥ ౧

ప్రొ-ద్దాయ-దశరథ-భూపాల-వరతనయ।
ముద్దులు-చూపఁగ-నిద్దురఁ-గనుదయ ॥జో॥ ౨
బం-గారు-తొట్లలో-పలనుంచియూచేము -
పొంగుచు - నిద్దురఁ - బోవుము - వేగము ॥జో॥ ౩
వేంకటా-చలదాస-వినుతా-సుగుణాకర-
పొంకము-గనునిదుర-బొమ్ము-కరుణాకర ॥జో॥ ౪

జోలపాట- (జో అచ్యుతానంత.)

జో భానుకులచంద్ర-జో రామచంద్ర-
జో కరుణాసాంద్ర-జోజోయుపేంద్ర ॥జోజో॥ పల్లవి
లోకంబులెల్లనా-లోకపాలురను। నాకవాసులునర-
త్నాకరంబులును। నీకనుసైగల-చేకలుగుఁజెడును।
శ్రీకరానిదురబో-లోకేశదయను ॥జోజో॥జోభానుకుల॥ ౧
ముంగురులుదువ్వి-భర్మాంగదప్రముఖ। మంగళాభరణంబు-
లంగుగఁధరించి। బంగారు తొట్లలోఁ-బవళింపు చేసి-
అంగనలు జోలబా-డంగసిరిమించి ॥జో॥ జోజోభాను॥ ౨
జలకంబులనుబోసితిలకంబుదిద్ది-తళుకుముత్యపుహార-ములను
ధరియించి। జలజాప్తకులజునకుఁ-జయకరంబుగను-
జలజనోచనులు జో-లలుసమర్పింప ॥జోజో॥ జో॥ ౩
నీలనీరద దేహ-నిగమసంచారా-మాలలనామణి-మానసవిహారా।
పాలకడలిశయాన-భక్తమందారా॥ జోలఁబాడెదనిదుర-
సుఖముగనుబోరా ॥జోజో॥జోభాను॥ ౪
పలుమారు వేంకటా-చలదాసుఁడెపుడు-సలలితముగఁజేయు-
సన్నుతులువినరా। నళినాప్తకుల జకరు। ణనుగావగదరా-
జలజాక్షనిదురనిక-సరగఁబోగదరా ॥జోజో॥జోభాను॥ ౫

యాల-ఆదితాళము (ఆయాహిమాధవ.)

శ్రీరా-మాప్రి-తితో-నినుబం। గారు-తొట్ల-తోన-నుంచి।
మారజనకా-జోలబాడేరా।శ్రీరామారామ। పోరుబెట్ట-కనునిద్రిం
బోరా॥ శ్రీరా॥ పల్లవి-

ప్రొద్దు-గ్రుంకె-సద్దు-లణంగె। ముద్దు-లబా-లక-యింక।
రద్దిసేయ-కుర ర-ఘువీరా। శ్రీరామారామ। నిద్దురను-బోరా
శ్రీకరా॥ శ్రీరా॥ ౧

భక్తు-లెల్ల-నీపా-దములా-సక్తి-తోడ--ధ్యానించేరు।
ముక్తులను-జేసి-కావుమా।శ్రీరామారామ।
నక్తంచర-భీమా నతకామా॥ శ్రీరా॥ ౨

పరమభక్తుం-డైన మన్నే। పల్లి వేంక-టాచలపతి।
నిరతము సే-వించు-చున్నాండు। శ్రీరామారామ।
వరమాలిచ్చి వేగంగాపాడు॥ శ్రీరా॥ ౩

లాలిపాట. జంఝూటిరాగం-ఏకతాళం.

(ఈబాలుడెవ్వడోకో-.)

శ్రీరామచంద్రలాలి-చిన్నారితనయలాలి-కారుణ్యవార్ధిలాలి-
కౌసల్యతనయులాలి।లాలీ।ప్రణతార్తిహరలాలి॥శ్రీరా॥ పల్లవి॥

అంగజజనకలాలి-అంబుజ-నయనలాలి-శృంగారమూర్తిలాలి-
శ్రితజనసేవ్యలాలి। లాలీ। కలుషాపహరలాలి॥ శ్రీరా॥ ౧

కారుణ్యశీలలాలి-కమలాప్తకులజలాలి-నీరదగాత్రలాలి-
నిరుపమచరితలాలి। లాలీ। సురరాజనుతలాలి॥ శ్రీరా॥ ౨

వేంకటాచలదాస-సంకటహరణలాలి శంకరవినుతలాలి-
జయరఘురామలాలి। లాలీ। సుగుణాభరణలాలి ॥శ్రీరా॥ ౩

లాలిపాట. ఆనందభైరవి. ఆదితాళం. (లాలి కేశవుడలాలి.)

లాలిశ్రీరామలాలి-కారుణ్య-శీలరఘురామలాలి
లాలిదాశరథిలాలి-కరుణాలవాలజయరామలాలి॥ పల్లవి॥
మీనమైమునుజలధిని జొచ్చియును-మించిసోమకుఁజంపవే-
పూనికను వేదములను-దెచ్చియును-బొందుగానజుకివ్వవే॥ లాలి॥ ౧
కూర్మమైవారాశిలో మందర-కుధరమునుధరియించవే।
పేర్మితోనమృతంబును-సురలక-ర్పితము చేసియుఁబ్రోవవే॥ లాలి ౨
వరహావతారమెత్తి కనకాక్షు-వనధిలోపలద్రుంచవే।
ధరనుద్ధరించియెత్తి-నీటిపై-గరమరుదుగనిల్పవే॥ లాలి॥ ౩
నరసింహరూపంబును-గైకొనియు-హిరణ్యకశిపుద్రుంచవే॥
పరమభాగవతుఁడైన-బ్రహ్లాదు-బాలించికాపాడవే॥ లాలి॥ ౪
వామనుఁడవైధాత్రిని-మూడడుగు-లేమరకఁబలినడుగవే
ఈమూడుభువనములను-నీవాక్ర-మించిబలితలఁద్రొక్కవే॥ లాలి॥ ౫
వేంకటాచలదాసుని-మొరలువిని-వేగఁబ్రోవంగఁగరుణ।
పొంకముగరఘురాముఁడై-పుట్టిన-భూశ్రీశనారాయణ॥ లాలి॥ ౬

కం॥ అనియిటులావనితలురా।మునకింపుగలాలిఁబాడిముచ్చటదీరఁగ।
ఘనుఁడా రాముఁడునిదురను।గనినంతటజనసిరిముదము గనుచును వేగఁ॥

వ॥ మరియు నాసుందరీమణులు ప్రభాతంబున మేల్కాంచి జగన్మోహనాకారులగు శ్రీరామలక్ష్మణ భరతశత్రుఘ్నులకు మేలుకొలుపులఁ బాడిరెటులననిన.

భూపాళరాగము-ఆదితాళము.

మేలుకో శ్రీరామ-మిత్రకులోత్తమ-నీలమేఘశ్యామ-మేలుకో।
చాలించుమిఁకనిద్ర-జలజాప్తుఁడుదయించెఁ-
జలజాయతేక్షణ। మేలుకో॥ రామా। మేలుకొనవే। పల్లవి॥

తారలుగ్రుంకెను-త్వరముగఁదామ్రచూ-డారావములుమించె।
మేలుకో॥

శారికాదివిహగ-చయముపలుకసాగె-
చంద్రుడస్తమించె। మేలుకో। రామా। మేలుకొనవే॥ మేలుకో॥ ౧
తిమిరజాలంబులు-తెఱలిపోయెను వేగ-కమలామనోహరా-మేలుకో॥
ప్రముదముతోడను-భక్తులెల్లనిను-
ప్రణుతింపుచున్నారు-మేలుకో। రామా। మేలుకొనవే॥ మేలుకో॥ ౨
మగువలుదధిఁదరు-వగఁదీవ్రఘోషంబు.లగణితముగదోచె-మేలుకో
జగతిని వేంకట-చలదాసుఁబ్రోచేటి-
జలజాప్తకులతిలక-మేలుకో। రామా, మేలుకొనవే॥ మేలుకో॥శ్రీ॥ ౩

వ॥ పరమానందంబున దశరథ భూకాంతుని కాంతామణులు నవమోహనకారులగు శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నుల నిట్లు మేలుకొలిపి స్నానంబులు చేయించి యలంకరించిరెట్లనిన.

జంఝూటిరాగము-ఆదితాళము.

(వాయూజానీవుపోయినకార్యము)

రా-మలక్ష్మణ।భరతశ-త్రుఘ్నుల-
నామగువలుగై-సేసిరివేడుక ॥రామ॥ పల్లవి.
ప్రేమనుసం-పెదతైల-మేమరకనలదిస్నాన।
మింపుగను జేయించిరి ॥రామ॥ అనుపల్లవి.
గ-జ్జ-లం-దెలు-గ్రైవేయకములు।
ఘననూపురము-కాదామాములు ॥గజ్జ॥
బుజ్జగించి-పొందుగను-అజ్జనపాలునిసుతుల।
కప్పుడలం-కరించిరి ॥రామ॥
కాం,తా,మ,ణులు,కనకాంబరముల।

వింతగ, బాలుర, కంతధరించిరి ॥కాంతా॥
సంతసము, చాలగని, కాంతిఁగలిగినట్టిబం।
గారుకుచ్చు, లనుగట్టిరి ॥రామ॥ ౨
కరు, ణ, తో, వేం, కటచలదాసునిఁ।
గాపాడెడు శ్రీ, కాంతుండగురఘు ॥కరుణ॥
వరునకును, తమ్ములకు, సురచిరభోజనములిడి।
సుదతులు మోదముగనిరి ॥రామ॥ ౩

తోహరా.

సుతులకిటులబహు, సొంపుగసొమ్ముల, నతివలుధరియించగను।
అతిముదమునవా, రాటలకునుజని, రతికాంతులుమీరఁగను ॥శ్రీ॥
సరవిరామల, క్ష్మణులొకజట్టగ, భరతుఁడుశత్రుఘ్నుడును।
సరసంబుగనొక, జట్టిగనాటల, నురువడినాడిరిధరను ॥శ్రీ॥

వ॥ ఇటుల శ్రీశానంతసుదర్శన పాంచజన్యాంశంబుల భూతలం
బున నుద్భవించిన రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు జననము మొదలు
రెండువిధములుగ రామలక్ష్మణులేక శయ్యాసన మజ్జనభోజనాదులను
భరతశత్రుఘ్నులేక శయ్యాసనమజ్జన భోజనాదులనుగలిగి యన్యోన్య
ప్రేమాతిశయంబునఁ వర్తిలుచుండి రాత్రిరుననే వారలాటలాడుచుఁ
దమ సౌందర్యాతిశయంబునఁ జనులనందఱ సంతసింపజేయుచు మా
యా మానుష విగ్రహులై నటించిరెటులననిన.

హిందుస్తానిరాగం-ఏకతాళం- (రామమంత్రము.)

ఆటలాడెను-రాముఁ-డాటలాడెను।
సూటి గాఁదమ్ములతో-ను జెం-డ్లాటలాడెను ॥ఆట॥ పల్లవి.
రాముఁడొడ్డిన-చెండు-రాగలక్ష్మణుఁ।
డేమ రకను-వేగఁ-బరుఁగు-లెత్తిపట్టెను ॥ఆట॥ ౧

ఊటికిభరతుఁడు - చెండు - నోడిసి వేయుఁగ।
పఱుగు-చున్న శ-త్రుఘ్నుఁ-డెగిరిపట్టెనూటిగ ॥ఆట॥ ౨
గజ్జలం దెలు-ఘల్లు-ఘల్లనంగను।
మొజ్జ-గంబు-లును శ్రీ-రాము-బొజ్జఁగదలను॥ఆట॥ ౩
ధరను వేంకట-చల-దాస సేవ్యుఁడు।
పరమ-పావనుండు-రామ-ధరణిపాలుఁడు॥ఆట॥ ౪

నవలోజు-లేక, సురటరాగం-ఆది (మెగంబులను రే)

సరోజా_ప్తవం-శజుండు రాముఁడు-బిరానబరుగులిడెగా।
కౌస। ల్యరాగ వెను వెంటగా ॥సరో॥ పల్లవి.
పదాబ్జములయం-దుఁదాల్చుగజ్జలు-సదా[ఘో]యుచుండగా।
సుజనులు।ముదాత్ములై చూడగా ॥సరో॥ ౧
అశేషభూతాం-తరాత్ముఁడౌహరి-కిశోరమైధరను।
దనదుసు।యశంబునిండఁగను ॥సరో॥ ౨
కరంబుదయ వేం-కటాచలాఖ్యుని ధరగా బ్రోచునృహరి।
పసిబా।లుర న్గూడిమీరి ॥సరో॥ ౩

తోహరా.

అంతట రాముని, నాకౌసల్యయు, సంతసమునబిలువంగ।
మంతనమునసా, మాయాపూరుషుఁ, డెంతయువడితో నేగ ॥శ్రీ॥

జంఝూటిరాగం-ఆటతాళం.

కౌసల్యా రాముల సంవాదము.

కౌ॥ అన్నా రామన్న నా-చిన్నితనయుఁ డారారో।
రన్నా-రామన్న నా।చిన్నితనయుఁడ రారో ॥పల్లవి.

రా॥ కన్నతల్లిరా నేనన్నీ - వెన్ని భంగులఁ - బిలచినా ॥క॥
కన్నతల్లి రా నేనన్నీ - వెన్ని భంగులఁబిలచినా॥ పల్లవి.
కౌ॥ పప్పులు బెల్లము బెడుదు - నొప్పులకు - ప్పనీకో ॥రన్నా॥
రా॥ ఇప్పుడు నేఁగోర నేనీ - పప్పులుబెల్లములనో ॥కన్న॥
కౌ॥ వెన్నఁబెట్టెదన నీకు - గన్నతండ్రి వేగనో ॥రన్నా॥
రా॥ సన్నతాంగికాబట్టదే - వెన్నబువ్వనాకిపుడో ॥కన్న॥
కౌ॥ లాలబోసిబువ్వబెట్టి - డోలికనిన్నూఁతునో ॥రన్నా॥
రా॥ లాలలుజోలలతోటి - జోలి నేఁగాంక్షించనో ॥కన్న॥
కౌ॥ ముద్దులయ్యసద్దిబెడుదు - ముద్దులుబెట్టకునో ॥రన్నా॥
రా॥ వద్దైనాకుసద్దినేనీ - యొద్దనుండఁజాలనో ॥కన్న॥
కౌ॥ వేంకటాచలపతి - వినుతలక్ష్మీవల్లభో ॥రన్నా॥
రా॥ పంకజాక్షి భక్తులనే - నింకఁబోనివ వ్వైదా ॥కన్న॥

వ॥ ఈప్రకారము పిలచినను శ్రీరాముఁడు రానందున కౌసల్యా దేవి శ్రీరామునిఁ బెదరించుచున్న దెటులనిన.

ఆటతాళం. (బాళబంగాళ వే - దేశోరాజ.)

బూచివాఁడదుగో - రామా చూడు ॥బూ॥ పల్లవి.
నీచాయ నే వాఁడు - చూచుచున్నాఁడు ॥బూ॥ ౧
ఈపూరిబాలుర - నెల్లఁబట్టుకపోయె ॥బూ॥ ౨
వేడుకతో నిన్న - నేడుపట్టుకపోవు ॥బూ॥ 3
నీవు రాకున్నను - నేవానిఁబిలుతును ॥బూ॥ ౪
వేంకటచలదాస - వినుతానారాయణ ॥బూ॥ ౫

వ॥ ఇటులఁదల్లియగు కౌసల్య పిలువ సకలచరాచర భూత సృష్టి స్థితి లయంబుల నొనర్చువాడును నిత్యనిరవద్య నిరతిశయ కల్యాణ

గుణ గణ పరిపూర్ణుండును హేయగుణరహితుండునునైన మాయా మానుష శరీరంబున నవతరించిన శ్రీరాముండు బూచివానికి భయము పడినటుల నటించి తల్లిచేరువకు వెళ్లినవాడాయెను.

సీ॥ సకలచరాచరసంఘంబులను సృష్టి, స్థితిలయంబుల జేయు శ్రీధరుండు
పద్మభవేశాన ప్రముఖసర్వామర, శ్రేణికి నేతయౌ శ్రీకరుండు
అఖిలభూతాంతరంగావాసుడై కర్మ, ఫలములనంటని పావనుండు
జంగమస్థావర జాలంబులనుదన, కుక్షిలోపలనుంచుకొనెడి ప్రోడ।

తే॥గీ॥ దేవదేవుండు శ్రీహరి దేవతలను।
గావ భువిలోన జనియించి కరుణతోడ
దశరథునియింట సుకుమార తనువుఁ దాల్చి।
బాలకునికేళి నటియించె భవ్యముగను।

వ॥ అంత శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నులు దినదిన ప్రవర్ధమానులగుచుఁ దమయీడు బాలురతో నాటలాడుచు జనులకును దల్లిదండ్రులకును బరమానందంబును గలుగఁజేయుచుండిన సమయంబున.

మయూరధ్వని, ఏకతాళము.
(స్వాంత సుఖ నిరంతరము వసంతసమయము)

అంత-దశర-థుండుఁ తనయు-లాటలాడగ।తన।
స్వాంతమందుఁ జదువు నేర్పఁ జింతిలి పరగ ॥అం॥ పల్లవి.
కులగు-రుని వ-సిషు-నంతఁ-బిలువనంపెన।
మన-మలర మ్రొక్కి-మునికిఁ బీఠ-మప్పుడొసంగెను ॥అం॥ ౧
స్వామి-నాదు-తనయు-లకును।జదువులెల్లను।
నిండు।ప్రేమతోడ-నేర్పుడనుచు।వేగవేడెను।అంత॥ ౨
ధరను-వేంక-టాచ-లాఖ్య-దాసవినుతుఁడు।
సిరి।వరదుఁడే శ్రీ-రాముడనుచు-నెరుక నొందడు ॥అంత॥ 3

తోహరా.

దశరథుఁడిటులన, తపసినివ్వడగ, ధరణీశునిపుత్రులను।
విశదముగనఁగొని, వెళ్ళివసిష్ఠుఁడు, విద్యల నేర్పెనుదయను॥ శ్రీరామా॥

వ॥ అపుడు వసిష్ఠుఁడా శ్రీరామలక్ష్మణ భరతశత్రుఘ్నులను శ్రీమన్నారాయణానంత సుదర్శనపాంచజన్యాంశంబులఁ జనించినవారని యెఱింగియుండియు దశరథావనీశునికోరిక మేర కాబాలకులకు సకల విద్యలను నేర్పి రెటులననిన.

మలయమారుతము లేక పూర్వికల్యాణిరాగము. ఆదితాళము.

(అమితోగ్రదండి.)

చదువంగవారు-సమకట్టినారు-సదసద్వివేక-
శాస్త్రంబు-లన్నంక లేక॥ చదువంగ॥ అనుపల్లవి.
నిగమంబులెల్లఁ-దగ నేర్చికొల్ల-లుగ నస్త్రవిద్య।
లో నేర్పు-నుంగాంచి రెల్ల॥ చదువంగ॥ ౧
అధ్యాత్మవిద్య-లందెల్లగద్య-పద్యంబులందుఁ।
బరిపూర్ణ-జ్ఞానంబు-నొంద॥ చదువంగ॥ ౨
జగతి వేంకట-చల దాసువాట-ముగ నేలు శ్రీశుఁ॥
డగు రాముఁ-డును దమ్ములంత॥ చదువంగ॥ ౩

తోహరా.

సకలవిద్యలా, జనపతితనయులు, సుకరముగా నేర్చగను।
ప్రకటముగను భూ, పాలుడు సంతస, మకలంకముగాఁగ నెను॥ శ్రీ॥ ౧
అనయము లక్ష్మణుఁడును రాముని విడు-వను జాలక వర్తిలెను।
ఘనుఁడగు రాముం, డనఘుని లక్ష్మణు, ననుసరించి మెలఁగెడును॥ శ్రీ॥ ౨

నిరతము రాముఁడు, నిదురనుగాంచఁడు, సరసలక్ష్మణుఁడు లేక॥
పరమాన్నాదులభక్షింపఁడుతన, భ్రాతపొత్తువను లేక ॥శ్రీ॥ ౩
సకలజనులు మెచ్చఁగ రాముఁడు వేఁటకు నేగినలక్ష్మణుఁడు।
అకలంకముగా, హయము వెంటజను, నంబులపొదిఁగొని యెపుడు ॥శ్రీ॥ ౪
ఘనులగు భరతుం, డును శత్రుఘ్నుఁడు, కలసియుండి రెప్పుడును।
అనయము రాముం, డును లక్ష్మణుఁడును, జనరీతిని నిరతమును ॥శ్రీ॥ ౫

వ॥ ఆ కాలంబున దశరథుండు.

సీ॥ నలుగురుతనయులు నవమోహనాంగులై, నటియింపఁ దశరథ
నరవరుండు। బాలురకును బెండ్లి భవ్యంబుగను జేయఁదగుబ్రాయమ్మ
మొనర్చ తలపుగలిగి। మంత్రివర్యులను సుమంత్రిలోనగువారి,
బంధుమిత్రులయొక్క- బలగములను। ఘనవిశిష్ఠునిఁ గశ్యపజా
బాలి, మునులమార్కండేయ ముఖులనెల్ల॥

తే-గీ॥ పిలువగా నంపి మునులకుఁ బ్రియకరముగ।
మ్రొక్కి యుచితాసనములిడి మోదముగను।
బంధుమిత్రులు కొలువంగఁ ధాత్రిమీర।
నిండుకొలువుండె దశరథనృపవరుండు॥

మేఘవిస్ఫూర్జితవృత్తము.

రమానాథా రామాయణమునమనో రమ్యమౌ బాలకాండన్ ।
విమర్శన్ రామావిర్భవకథనుమహా-వేడుకన్ జెప్పినాడన్।
బ్రియముదంబుద్ధినన్గలిగినక్షమిం-పంగనిన్వేఁడువాడన్।
క్షమానాథా వేగైకొనుముకరుణా-స్సజ్జనుల్మెచ్చుచుండన్॥

తోహరా.

పరమాత్మునిక-ర్పణముగ మన్నేపల్లి-వేంకటాచలుఁడు।
విరచించెను బుధ-వరులు తప్పులను గరుణను క్షమియింపుండు ॥శ్రీ॥

ఇతి శ్రీమద్భగవద్భాగవతాచార్య దాసానుదాస మన్నేపల్లి వేంకటా
చలపతిదాస విరచితంబగు శ్రీరామచంద్రలీలాతరంగిణి యను హరికథయందు బాలకాండమున దశరథరాజు పుత్రి
కామేష్టి నొనరించుటయు దేవతలకు శ్రీహరి
ప్రసన్నుఁడగుటయు యజ్ఞపురుషుండు దశ
రథునకు బాయిసంబొసంగుటయు శ్రీ
రామచంద్ర లక్ష్మణభరతశత్రు
ఘ్నుల జననంబును వారిబాల
క్రీడలును గలది ద్వితీయ
స్తరంగము సమా
ప్తము.

శ్రీ

శ్రీమైనమః

శ్రీ మ తే నా రా య ణా య న మః

శ్రీ రామచంద్ర లీలాతరంగిణి.

తృతీయ స్తరంగము.

కం॥ శ్రీరామాబుధజనమం|దా రాఖేశాగ్రగణ్యా దానవవైరీ|
నీరేజాప్తకులోద్భవ|కారుణ్యముతోడమమ్ముగావుమునృహరీ॥

జంఝూటిరాగము-రూపకతాళం-

(దాశీ బిలువనొచ్చితి నేసదాశ్రితమతినై.)

మంగళమఘహారిణునకు-రమామణిపతికి-జయమంగళ॥
అంగజశత తేజునకు-శృంగారముగన హరి-కింగరుణను-ననుగావ॥జ॥

పల్లవి

రామునకరిభీమునకు-పరంధామునకెవుడు-శ్రీరాము॥
కామితములుకరుణించు-భూ-మీశనయకుదగ|ప్రేమను సుజనుల
గావ ॥జ॥౧

నారదమునివరదునకు-లక్ష్మీరమణునకు॥శ్రీనా॥
ధారుణివేంకటచలుని-గా-రుణ్యముననదిగో-రికలిడిరక్షించ॥జ॥౨

మయూరధ్వని రాగము-ఆట. (కాంతుడుపూసజాదార్చివలె)

మంగళము శ్రీ-దేవికినిబర-మాత్మునిఁడగుహరిరాణికి।
అంగజునితల్లికినిగరుడతు-రంగుపక్షనివాసికి॥మం॥ ॥పల్లవి॥

కామితములొసఁగుచునుభక్తుల-గరుణచేఁగాపాడెడు।
శ్రీమహాలక్ష్మికినిగమలకు-శిష్టజనపరిపాలికి॥మం॥ ౧

సంపదలనిచ్చేటితల్లికి-సకలతాపనివారికి।
సొంపుగులెక్కడిపద్మజకునుసి,లింపగణసంసేవికి॥మం॥ ౨

వేంకటాచలదాసుబ్రోచెడి-విమలగుణసంధాయకి।
శంకరాబ్జభవాదులెప్పుడు-సన్నుతించెడుదేవికి॥మం॥ ౩

తోహర.

శ్రీరామాజయ-సీతారామా-శ్రీరఘురామాయనరే।
శ్రీరామునిశుభ-చారిత్రంబిది-శ్రితజనులారావినరే పల్లవి॥
దశరథుండుతన తనయులపెండ్లిని-దలచుకొనెడిసమయమున।
విశదయశుండగు-విశ్వామిత్రుండు-వేంచేసెను మోదమున॥శ్రీ॥

వ॥ ఇంతవరకుభగవదావిర్భవకథచెప్పబడినది,ఇకభగవదవ. తారప్రయోజనములగు-సాధుసంత్రాణ-దుష్టధ్వినాశధర్మసంస్థాపనములు-విశ్వామిత్రాగమనవృత్తాంతముచేనారంభింపబడుచున్నవి.

హిందూస్తానిరాగము. ఆదితాళము. (రామచంద్రరమ్మికవలె.)

కోసలేంద్రుసభకును-గుశికసూనుఁడొచ్చెను-వాసుదేవశ్రీధరా-వారిజాక్షభవహరా వాసవార్చిత మునివంద్య శ్రీని-వాసబ్రోవరభక్తవరదాయని ॥కోస॥

జడలదలనుదాల్చుక-మెడనుతులసిమాలిక-లడరనూర్ధ్వపుండ్రము-గడనదీర్చివల్కలము - నొడలనుదాల్చియునొప్పగను-గనువడిజనుదెంచెఁగాంక్షతోను ॥కోస॥

ధరను వేంకటాచల-దాస సేవ్యమంగళ - కరుని రామచంద్రుని-గాంక్షమీరదోడ్కొని-సురచరముగజన-సొంపుగను - బిరబిరజనుదెంచె బెంపుగను. ॥కో॥

వ॥ ఇటుల జనుదెంచి.

తోహర.

ద్వారాధ్యక్షుల-దాపసిగనిన్నృపు-దర్శనమును జేయగను।
గోరివచ్చితిని-గుదురుగ దెల్పుడు-కువలయ పతికిపుడనెను ॥శ్రీ॥

వచనం. అప్పుడు విశ్వామిత్రు మునీంద్రుని పలుకులనువిని ద్వారపాలకులు దశరథ మహారాజుసభ కేగి॥

కం॥ నరవరవిశ్వామిత్రుండు।కరమనురాగమునమిమ్ముగనఁగొనఁటకు నేనరుదెంచినానటంచును । బరమముదంబునను దెలుపబంపెనఁ మముఁ ॥

వచనం॥ అని ద్వారపాలులా దశరథ భూపాలునకు విన్నవించిన దశరథుండు మునిగణంబులతోడ నెదురేగి విశ్వామిత్రునిగాంచి.

హిందూస్తాని డోరా-ఆదితాళం.

(భువినేదాత్రి-వినచాలు-బోలునఁసప్త సముద్రాలువలె.)
మునివరవం-దనమిదుగో-ఘనమగునర్ఘ్యము-గొనుమిదుగో ॥ముని॥

పల్ల.

ఇదేపాద్యం. బిడుదును నేఁ - గొదువ లేక గ్రై, కొనుముమునే ॥ముని॥
తవపదసం - దర్శనమే-భువిమాకెల్లను భవహార ॥మునేని॥ ౨
భవనములో-పలికికతా-పసవర రాహరి-భక్తిరతా ॥ముని॥ ౩
కొనుమిదెయా-సనముమునే-నిను బ్రార్థన జేతునఁనికనే ॥ముని॥ ౪
ఘనముగ వేం-కటచలదా-సునిబ్రోచెదుస, న్మునివరదా ॥ముని॥ ౫

వ॥ ఇటుల విశ్వామిత్రుస కానకేంద్రుండర్ఘ్య పాద్యంబు లర్పించి వినయవిధేయంబుల గుశల ప్రశ్నలడిగి సభామండపంబునకుఁ బిలుచు

కొనివచ్చి, నవరత్నఖచితంబగు కనకాసనంబిడిన సుఖాసీనుండై విశ్వామిత్రుం డిట్లనియె॥

జంఝూటిరాగము ఆదితాళము, (భజియించవే)

కుశలుండవే-దశరథ-కుశలుండవే-విశదముగను దెల్పు కుశలుండవె ॥పల్లి॥

సుఖమున్నదే-శుభదా-యకమున్నదే । నిఖిలజనులకును-సుఖమున్నదే ॥కు ౧

కలిగింతురే - ముద్దు-లాలికింతురే । పలుముదములసుతులు-కలిగింతురే ॥కు॥ ౨

జయమున్నదే-రిపుల - క్షయమున్నదే । హయగజముఖధన-చయమున్నదే॥ ౩

సరసంబుగ-వేంకట-చలదాసువే । గిరమునరక్షించు హరిదలతువే ॥కు॥ ౪

తోహర.

అనిన్నపతికుశల - మడిగికౌశికుండు - ఘనులవశిష్టాదులను
మానమలరగ క్షే-మంబులడిగిముద-మునకూర్చునియుండగను ॥శ్రీ॥ ౧
అంత దశరథుం - డాకౌశికుగని - యంతరంగమునజాల
సంతసపడెముని-కాంతుతోడభూ-కాంతుండుపలికెనుమరల ॥శ్రీ॥ ౨

శ్రీరాగము-రూపకము. (జగదీశ్వరకరుణాకర)వలె

ఓకౌశిక-మాకునుమీ-రాకను శుభ-మేకలిగెను-నాకులమును-నాజన్మము-మీకరుణను-ఘనతగనెను ॥ఓ॥ పల్లవి

చనిపోయిన మనుజునిందిరు-గ నమిత్రులుగని నయట్లు-తనయునకై జింతించెడు-జనుండుసుతుని-గనినయట్లు ॥ఓ॥ ౧

కర్షకునకుఁ గరువునబహు-వర్షంబులువచ్చినట్లు హర్షంబును
జెందబీద-కమితధనము లబ్బినట్లు ॥ఓ॥ ౨

మీకోరికనాకిపుడుశు-భాకరముగ బలుకరాద-మీకార్యము
లేవైనను-సాకల్యముగను జేసెద ॥ఓ॥ ౩

దివ్యంబుగదీవ్రతపము-దేరినఋషి । తిలకుండవు- భవ్యంబుగ
బహ్మఋషివి-పాత్రభూతుడగు ఘనుఁడవు ॥ఓ॥ ౪

ఘనముగ వేం-కటచలదా-సునిబ్రోచెడు-సుముఖుహరిని-అన
యముమన-మునదలచుచు-బనిజేసెద భద్రముగని ॥ఓ॥ ౫

కల్యాణి రాగము-ఆట తాళము.

(నన్ను విడచినీవా-వన్నెలాడినిగూడు)

వినిరాజువాక్యముల- విశ్వామిత్రమౌని-ఘనసంభ్రమా మోద-
కలితుఁడై యపుడు॥

జనవరేణ్యునిగాంచి మోదమున-మునివరుడుపలికెను-ఘనుఁడ
వోనర-పాలకులమునను-జనపతులలోనీ - సాటిగానను వెదకిచూచి
నను-భూమండలమున - అనయమును మునివరువసిష్ఠుని-యనుమతం
బున సకలధర్మము - లనుసదాజరిపించు ఘనుఁడవు-నినుబోగడ నెవ్వ
రికి దరమగు ॥వినిరాజు॥ పల్లవి.

నరనాథయజ్ఞమును - జరిపించుచునునే । నురుసమాధినుంతు-
తరిదుష్టులైన॥

సురరిపులుసు-బాహుమారీచు-లను రాక్షసాధము । లురువడిసి
రక్తమును మాంసమును - గురిపించిజన్నము - జెరిచివేయుదు రేపు
మారగను । గనికరములేకను॥

ధరణివరనవనూతనైనే - బరమనియమంబునజరించెదు । తరి
యగుటచే దిట్టనోపక-బరిభవము నొందుచున్నాఁడను॥ విన॥ ౧

జననాయకసీదు - తనయుని రాముని ఘనకాకపక్షధా - రుని నాదువెంట॥

మనమునందున సంతసముగనుచు - బనుపుమాతండు - తనదు సత్యపరాక్రమముచేత-దురమునను బట్టి-యనిమిషులు వెరగంద రాక్షసుల - మడియింపగలడు॥

తనయునిగ నెంచకుము రాముని - వనజనాభుండగు పరాత్పరు-డని యెఱుంగుము మీవసిష్ఠుని-కిని దెలుసు శ్రీశుండు రాముడు ॥విని॥ ౨

ధరణీశ రాముని - పరమమహాత్మ్యము- ధర నెఱుంగుదు రీ-ఘనులెల్ల బాగా॥

దురమునను రక్కసుల జంపంగ, గలడాతడిక నే, మరకునిజమిది నుత్రాసిబంపంగ, బూనుమిక సత్యము, పరమధర్మము మాట దప్పంగ - సరిగానిపనిగా॥

ధరణిలో శ్రీవేంకటాచల- దాసవరసుండైన శ్రీనర-హరియె రాముండతని బంపుము- సురగణంబులు సంతసిల్లగ ॥విని రా॥ 3

తోహరా.

అనికౌశికుడడి-గినమాటలువిని-జనపతిమూర్ఛనుగ నెను।
మనమెరియఁగమూ-ర్ఛను బాసియుఁబలి- కెనుమునివరుతోడుతను॥శ్రీ

కాంబోధిరాగము-ఆది. (ఈ మోహనాంగుని)

బాలకుండగు రాము-నేలాగు బంపుదు- నాలంబు జేయుమనుచు చాలగ కష్టముల - సైచికాంచితినే నీ-కాలమున బేదకు గనక మచ్చినట్లు ॥బాలకుండగు॥

మునినాథయుద్ధనై -పుణి నెఱుంగని రాము।ననికి బొమ్మనగలనా ఘనయత్ర్రకౌశల-మునుగానని పది - యారు రెండువత్సరము-లనుగల నాచిన్ని ॥బాలకుండగు॥

ఘనముగ నేనక్షో - హిణిబలముతో వచ్చి - దనుజులద్రుంతు
నమ్ము। మునివర రాముని నే-గొనిపోవనుత్సహిం- చెనన్ను సహితమూ-
తని వెంటగొనిపొమ్ము ॥బాలకుండగు॥

ఆరక్కసులవీర్య - మాకారమెట్టిదో - వారి పుట్టుకెట్టిదో।
యేరీతిశ్రీరాముఁ - డారాక్షసులతోడ - బోరుసల్పఁగవలెనో - పొం
దుగ దెల్పుము ॥బాలకుండగు॥

అరువదివేలేండ్ల - కేరామునిగంటి - దురమునకుఁబంపజాల।
ధరణి వేంకటచల దాసవరదుండగు- హరికరుణనాదు కొ- మరునిపై
నుండఁగ ॥బాలకుండగు॥

వ॥ ఇటుల దశరథుండడిగిన విశ్వామిత్రుండు మారీచ సుబా
హుల వృత్తాంతంబు జెప్పం దొడంగె.

మత్తకోకిల॥ రావణుండను దుష్టుఁడౌ నొక రాక్షసేశ్వరుఁడీధర
న్నావిరించిని వేడియుగ్రములౌ వరంబులఁగాంచిబల్।
కావరంబున శిష్టులన్బహు కష్టపెట్టుచునున్నవాఁ।
డీవిధంబున నాతడంపెడు నీమదాంధుల నందఱన్॥

వ॥ అని విశ్వామిత్రుండు చెప్పిన దశరథుండా మునివరు
నితో నిట్లనియె॥

తరళ.

సురలగెల్చిన వారలున్బహు- శూరులా దనుజాధముల్।
దురమునన్ నిలువంగశక్యమె దుష్టరాక్షసకోటి ముం।
దరను రాముఁడు పోరలేఁడిది తథ్యమో మునివర్యనన్।
గరుణజూడుము రాముసంపను గార్యముంచకు కౌశికా॥

తోహర.

తనయునంపనని-జనపతిపలికిన - మునిపతిబహుకోపించి।
జనులు బెదర బలికెను దశరథుతో-మనమున గ్రోధము బెంచి ॥శ్రీ॥ ౧

కన్నడరాగము-ఆదితాళం (ఇదిగో ధనవునరపాలా)

రవికులుడవు మహరాజా। బలె, రవికులుడవు।మహరాజా॥
భువిబొంకితివిగ-రవితేజా। బలె ॥ రవి ॥ అడిగినపని జరిపింతు- నని-
మీఁదుకుట సరిగాదనిపింతు। బలె।రవి॥ ౧

ఇనకులనృపులనృతంబు- భువి-మునుజెప్పరుగదసురతంబు।బ॥ర॥ ౨
సుఖముగనుమునరపాలా।నీ ముఖముజూడనికదుశ్శీలా॥బలె॥ర॥ 3
షటుబలుడగు రాముండు - వేంకటచలదాసునివరదుండు॥బ॥ర॥ ౪

మానినీవృత్తము - యేకతాళము.

కౌశికుకోపము గాంచియుబౌరులు- గంపము నొందిరితత్క్షణమం।
దాశశిసూర్యులు కాంతులుదప్పిరియంబుధులెల్లను ఘూర్ణిలెనా।
కేశుడుభీతిని జెందెను భూతలమెపునగంపము నొందెను భూ।
మీశనితోడను వేగవసిష్ఠ మునీంద్రుఁడు పల్కెను మోదముతోన్॥

శ్యామకల్యాణిరాగము ఆటతాళము.

(పాలించరా పాండురంగా)వలె

రామునంపుము భూమిపాలా- నీమనంబునజింత నిలుపంగనేలా॥రా॥
యేమికోరినగాని యిచ్చెదనంటివే । యీమాట దప్పుటయకట
బహుమేలా ॥రాము॥ ॥పల్లవి॥
సూర్యవంశపురాజవీవు- వీర్యపౌరుషముల। వినుతిగనినావు॥సూర్య॥
ఆర్యులబద్ధము - లాడుదురేమీ - ధైర్యము విడనాడ - దగునా
యోచించు ॥రా॥
పూర్వముతపమాచరించె శర్వుచేనితడస్త్ర। శస్త్రములగాంచె। పూ॥
సర్వాస్త్రములను శ-స్త్రముల రామునకిచ్చు-నుర్వీశశుభముల-నొన
గూర్చవచ్చు ॥రా॥
శంకనొందకు మహరాజా - సంకటములురావు - సరసరతేజా ।శం॥

వేంకటాచలదాస। వినుతుండౌ శ్రీహరి- పొంకముగ రాముండై - పుట్టె శ్రీమీరారి॥ రాము॥

తోహర.

మునివరుడీ-లాగున దెలపిన యో-చనలను సన్మానించి।
జనపతి మోదము-గనుచు రాముల-క్ష్మణుల సభకు బిలుపించి॥ శ్రీ॥ ౧
కౌసల్యయు భూ-కాంతుండు గురువును-ఘనముగ బాలుల బిలచి।
వాసిగానా-శీర్వాదములనుదగ జేసిరి ముదమున మించి॥ శ్రీ॥ ౨

వ॥ అపుడు దశరథుండు శ్రీరామునితో నిట్లనియె॥

జంఝూటిరాగము, అదితాళము (పొమ్మిక - కేకయపురికిని)

శ్రీ-రా-మా-క్షేమముగను గా-శికు వెంటనుజను। శీఘ్రమె యిప్పుడు। శ్రీరా॥ గారవము గనుపడగ-మీరారి-వేడు-క తో-డ సౌ - మిత్రిని దీసుక పేగ ॥శ్రీరా॥ పల్లవి.

కూ-రి-మి-మీరగనీముని-వీరునిపనులను దారత జేయుము ॥కూ॥
ధీరతను-ఘోరముగ-సార-మైన-బాణ-ములచే-జంపుము చయ్యన రిపుల ॥శ్రీరా॥
వేడు-కతో-వేంకటచలపతి-వినుతుండగు శ్రీ-విష్ణునిదలచుచు। వే॥
చూడగను - సొంపుగను - మూడులోకములను - కీర్తి-మునమున గాంచుము వేగ ॥ శ్రీరా ॥ ౨

తోహరా.

అనిచెప్పుచునా - యవనీపతి రా - మునిలక్ష్మణుబంపగను।
మునివరు వెంటను-జనిరి వారుముద-మునమిక్కిలిగాంచుచును॥ శ్రీరా॥

మలయమారుతరాగము - ఏకతాళము.

(అమ్మయ్యయీరీతి - సజ్జశరుని చేతజిక్కి)వలె,

మౌనీశు- వెనువెంట- మునికులులు- కదలంగ
మానిత- ముగమలయ- మారుతము- విసరంగ॥ మౌనీ॥ ౧ ॥పల్లవి॥

కన్నడరాగము-ఆదితాళం (ఇదిగోధనవునరపాలా)

రవికులుడవు మహారాజా। బలె, రవికులుడవు।మహారాజా॥
భువిబొంకితివిగ-రవితేజా। బలె॥ రవి॥ అడిగినపని జరిపింతు- నని-
విడుకుట సరిగాదనిపింతు। బలె।రవి॥ ౧

ఇనకులనృపులనృతంబు- భువి-మును జెప్పరుగదసురతంబు।బ॥ర॥ ౨
సుఖముగనుమునరపాలా।నీ ముఖముజూడనికదుశ్శీలా॥బలె॥ర॥ 3
షటుబలుడగురాముండు · వేంకటచలదాసునివరదుండు॥బ॥ర॥ ౪

మానినీవృత్తము - యేకతాళము.

కౌశికుకోపము గాంచియుబౌరులు- గంపము నొందిరితత్క్షణమం।
దాశశిసూర్యులు కాంతులుడప్పిరియంబుధులెల్లను ఘూర్ణిలెనా।
శేషుడుభీతినిజెందెను భూతలమెపునగంపమునొందెను భూ।
మీశునితోడను వేగవసిష్ఠ మునీంద్రుడు పల్కెను మోదముతోన్॥

శ్యామకల్యాణిరాగము ఆటతాళము.

(పాలించరా పాండురంగా)వలె

రామునంపుము భూమిపాలా- నీమనంబునజింత నిలుపంగనేలా॥రా॥
యేమికోరినగాని యిచ్చెదనంటివే । యామాట దప్పుటయొకట
బహుమేలా ॥రాము॥ ॥పల్లవి॥

సూర్యవంశపురాజవీవు- వీర్యపౌరుషముల। వినుతిగనినావు॥సూర్య॥
ఆర్యులబద్ధము - లాడుదురేమీ - ధైర్యము విడనాడ - దగునా
యోచించు ॥రా॥

పూర్వముతపమాచరించె శర్వుచేనితడస్త్ర।శస్త్రములగాంచె। పూ॥
సర్వాస్త్రములనుశ-స్త్రముల రామునకిచ్చు-నుర్వీశశుభముల-నొన
గూర్చవచ్చు ॥రా॥

శంకనొందకు మహారాజా - సంకటములురావు - సరసరతేజా ॥శం॥

వేంకటాచలదాస। వినుతుఁడౌశ్రీహరి- పోంకముగ రాముఁడై- పుట్టె శ్రీమీరి॥రాము॥

తోహర.

మునివరుడీ-లాగున దెలపిన యో-చనలను సన్మానించి।
జనపతిమోదము-గనుచురాముల-క్ష్మణుల సభకుబిలుపించి॥ శ్రీ॥ ౧
కౌసల్యయుభూ-కాంతుఁడుగురువును-ఘనముగ బాలులబిలచి।
వాసిగానా-శీర్వాదములనుదగ జేసిరిముదమునమించి॥ శ్రీ॥ ౨

వ॥ అపుడు దశరథుండు శ్రీరామునితో నిట్లనియె॥

జంఝూటిరాగము, ఆదితాళము (పోమ్మిక-కేకయపురికిని)

శ్రీ-రా-మా-క్షేమముగను గా-శికు వెంటనుజను। శీఘ్రమె యిప్పుడు। శ్రీరా॥ గారవము గనుపడగ-మీరి-వేడు-క తో-డ సౌ - మిత్రిని దీసుక పేగ ॥శ్రీరా॥ పల్లవి.

కూరి-మి-మీరగనీముని-పీడనిపనులను దారతఁ జేయుము ॥కూ॥
నీరతను-ఘోరముగ-సార-మైన-బాణ-ములచే-జంపుము చయ్యన రిపుల ॥శ్రీరా॥
వేడు-కతో-వేంకటచలపతి- వినుతుండగు శ్రీ-విష్ణునిదలచుచు। వే॥
చూడగను - సొంపుగను - మూడులోకములను - గీర్తి-మునమున గాంచుము వేగ ॥ శ్రీరా ॥ ౨

తోహరా.

అనిచెప్పుచునా - యవనీపతి రా - మునిలక్ష్మణుబంపగను।
మునివరు వెంటను-జనిరి వారుముద-మునుమిక్కిలిగాంచుచును ॥ శ్రీరా॥

మలయమారుతరాగము - ఏకతాళము.

(అమ్మయ్యయీరీతి - సజ్జశరుని చేతజిక్కి)వలె,

కౌశికు- వెనువెంట- మునుకులులు- కదలంగ
కానిత- ముగమలయ- మారుతము- విసరంగ ॥మౌని॥ ౧ ॥పల్లవి॥

వేవేగ - సురలంత - వేడుకనగనిరంత।
దేవదుందుభులును - దివిమ్రోసె - బహువింత ॥మాని॥ ౧
దివినుండి - పుష్పములు - దివ్యముగ - గురిపించ।
దివిజులంతరవి - తిలకుల - ప్రేమించ॥మాని॥ ౨
వేంకటా - చలదాస - వినుతుఁడౌ - శ్రీరాము।
డింకదనుజులద్రుంచు - నిదిలోక - సమ్మతము॥మా॥ ౩

వచనం॥ ఇటుల సర్వలోకాభిరాముండగు శ్రీరాముండును - సకల సుగుణలక్షణ లక్షితుండగు లక్ష్మణుండును - సర్వజనమిత్రుండగు విశ్వామిత్రుని వెంట బయలుదేరడము శ్రీరామావతార ప్రయోజనో పక్రమణంబగుటచే - దేవతలు దేవదుందుభులను మ్రోయించి - పుష్ప వృష్టినిగురిసిరి॥

కవిరాజవిరాజవృత్తము -

మునివరుఁడప్పుడు - ముందరఁబోవఁగ - మోదముతో బహుముచ్చట గా। ఘనుఁడగు రాముఁడు - కాంతులుమీరగ - గార్ముకధారుఁడు - గాగ దలె। న్ననువుగలక్ష్మణుఁ - డగ్రజు వెంటఘ - నాశుగపాణిగ - నందికరా। జనిరికుమారుఁడు - శంభుని వెంటను - జయ్యననేగెడి - చాడుపునన్॥

తోహరా.

ఆముప్పొరుఁజని - రపుడొకటిన్నర - యగు యోజనదూరమును।
క్షేమముగను నిలచిరిసరయువుద - క్షిణతీరముఁజేరియును ॥శ్రీరా॥

కం॥ మునివరుడు రామలక్ష్మణు। లనుగని ఘనులార యికజ - లంబులు ద్రావుం । డని ప్రేమను జెప్పిన ముద । మున నీరును ద్రావిరపుడు ముచ్చటగోరన్॥

వ॥ అంతగౌశికుండు.

చం॥ ఘనులగు రామలక్ష్మణులఁ గౌశికుఁడాదర మొప్పబిల్చియు।
న్మనమలరంగ నేర్పెబహు - మానముతోడను రెండువిద్యల।

న్నసయమున్సాఖ్యమిచ్చెడి-బలాతిబలంబులనంగనొప్పువా।
నినినిరతంబునాకలియునిద్రయుఁదప్పియులేకయుండగ౯॥

తోహరా.

ఇనకులులునుముని-యనుసరయుపు చెం-తనునారాత్రిరినిలచి,
తృణశయ్యనుముద-మునబవళించిరి-ఘనమగు నిద్రనుమించి ॥శ్రీ॥

మయూరధ్వనిరాగము, ఏకతాళము.

(స్వాంతసుఖని-రంతరము వ,సంతసమయము.)

అందముగను, శేషశాయి, యైనశ్రీశుడు।
ఆ-నందముగనుదృణశయనము-ననుబరుండెను ॥అంద॥ పల్లవి.

వైనతేయగమనుఁడై న-వనజనాభుఁడు।
ఆ-కాననమునబాదచారి-గామెలంగెడు ॥అంద॥ ౧

సేవకులనుప్రేమనురక్షించుతలపున।
ఘను,డీవసుధను-దుష్టులదం,డించుతలపున ॥అంద॥ ౨

ధారుణిశ్రీవేంకటాచల-దాససేవ్యుడు।
ల,క్ష్మీరమణుడురాముఁడైజ-న్మించెదెలియుఁడు ॥అంద॥ ౩

ఉ॥ కౌశికుఁడంత వేకువస కాలమునందున నిద్రలేచి లో॥
కేశునిబ్రహ్మరుద్రశమనేంద్రముఖామరవంద్యునిన్హరి
న్శ్రీశుని రాముదివ్యసుశరీరవిలాసముగాంచి సంభ్రమా।
వేశతతోడ నిట్లనియె వీనులకింపుగ రామచంద్రుతో౯॥

కం॥ కౌసల్యాశుభతనయా। వాసవముఖసకలదివిజవందితరామా
పూషణుఁడుదయించెనుసం। ధ్యాసమయమునిద్రలెమ్మధరణీనాథా॥

కౌంచపదవృత్తము.

కౌశికుఁడాసా-మిత్రిసి రాము-స్గరుణను బిలచిను-కరముగలేప౯।
లేశమునాలశ్యంబునులేక-న్లివగనునిదురని-లిపిరఘువీరుల్।

వేశుభవారిన్ స్నానమొనర్చి-విధియుతముగ జది-విరిజపసంధ్యల్।
ఆశుభులామహాసేంద్రుని జేర న్నతిశయముదమున నరిగిరి త్రోవన్॥

వ॥ శ్రీరామచంద్రుం డనుజుని గూడి, ప్రాతఃకాలంబున స్నానంబు చేసి సంధ్యావందనాది కృత్యంబులొనర్చి విశ్వామిత్రుని జేరి నమస్కరించె బిమ్మట ముగ్వురును జేరి బయలుదేరి వెళ్ళిరి.॥

శ్రీరామచంద్రుండు భగవంతుండైనను పైప్రకారము వర్ణాశ్రమోచిత కర్మంబుల నేల నాచరించెననగా-దననుజూచి జను లాచరింతురను దలపుగాని వేరు కాదు, గాన ముముక్షువులు వర్ణాశ్రమోచిత ధర్మంబులను విడువఁగూడదనియు శాస్త్ర పరిశోధనఁ జేసి జ్ఞానమును సంపాదించియు తదాచరణ లేకపోయిన యెడల బ్రయోజనము లేదనియు నెరుంగునది.

తోహరా.

కౌశికుఁడును ల-క్ష్మణుడును రాముఁడు - కదలిరుదయమునసరగ।
లేశముకష్టము-లేకనుజనిరవి-లింపులుముదమునుగనగ ॥శ్రీ॥
గంగాసరయూ-సంగమమునగల-కామాశ్రమమును జేరి।
మంగళకరులా-మాపునిలచిసుఖ-ముంగని రేపునమీరి ॥శ్రీ॥

కం॥ కందర్పాశ్రమమును ముగు-రందముగను జేర నప్పుడడిగెను
రాముండిం దేతాపసులుందురు-ముందే వడిగలదో యార్యముదమున జెపుమా॥

తోహరా.

అనినగౌశికుఁడు, మనమలరఁగబ, ల్కెనురామునితోదయను।
అనఘా తెల్పెద, వినుమీయాశ్రమ, మునగలవృత్తాంతమును ॥శ్రీ॥

శహాన, లేక, భైరవి రాగము ఆటతాళం. (రవికులాంబుధిసోమ.)

ఇదియెకామాశ్రమ, మినవంశరత్నమా, సదమలసుఖదనామ,
రామారామ, బుధజన, భవవిరామా॥ పల్లవి.

రామవిశ్వామిత్రులసంవాదం. హిందుస్తానిరాగం. జుల్వతాళము.॥

(మేలైనచూపుల మిరిమిట్లు గొలుపునా.)

రా॥ ఘోరంబుగనుగుభు-ల్గుభులంచుగూసెడి। యారావమేమిమునే॥
వి॥ ఆరవమేగంగలో - ననువొందసరయువు - జేరుటశ్రీరఘువరా॥
రా॥ ఏచోటబుట్టును, యిచటెట్లుప్రవహించు। నేచందముగనుమునే॥
వి॥ సాచుమానససరసులోజనియించి। భూచాయగనురఘువరా॥
రా॥ సంకటహరణమీ - సంగమమునసరులు, స్నానంబుజేయమునే॥
వి॥ వేంకటచలవరద, వేగమెమ్రొక్కుశి - వంకరమిదిరఘువరా॥

కం॥ అనికౌశికమునిచెప్పిన। వినిరాముఁడు లక్ష్మణుండు విన
యముతో వందనమిడిరినమః సంగమ మునకునుగరములు
మొగిడ్చి - మోదము గనుచున్॥

తోహా.

మనుజులులునుముని - యునునదిదాటియు, ఘననావనుదిగిచనిరి।
చనుచునుమార్గము-ననుసుందరవన-మునుగనిమోదముగనిరి॥శ్రీరా॥

వ॥ అప్పుడు కౌసల్యాగర్భ పయఃపారావార సంపూర్ణచంద్రుం
డగు శ్రీరామచంద్రుండు కౌశికముని చక్కనంగాంచి యిట్లనియె.

కాంభోది-ఆదితాళము. (నినునమ్మినాడ నీరజనయన)॥

ఎఱిగింపుమయ్య, యీవనమెట్టిదో। దూఱవీలులేని, కాఱడవి
గనుదోచు॥ఎ॥

ఒరసియుండురేగు, నారింజనేరేడు। నారికేళచూత, మారేడు
పొదలతో॥నెరు॥

వారాహభల్లూక, వ్యాఘ్రఖడ్గమృగ। వారణసింహాది-క్రూరారా
రా, వములతో॥నె॥

కంకగృధ్రఘూక - సంకీర్ణంబైయుండు, వేంకటాచలదాస, సను తుశ్రీ, హరికృప ॥ నె॥

తోహరా.

అనియడిగిన రామునితో కౌశిక-ముని చెప్పెను ముదమునను,
ఘనముగ నా కాననమును గూర్చిన, కథలను వివరముగాను ॥శ్రీ॥రా
జంఝూటిరాగము, ఆటతాళం, (జలజాక్షీ యిది పారిజాతప్రసూనము.)

విను రామ మునుపు దేవేంద్రుడు వృత్రుని, ఘనవజ్రాయుధమున ఖండించివేయ। అనయము బ్రహ్మహత్య, నాథునిజెందగ, సంగమలినంబును నాకలియుగలిగె॥విను॥

సురవర్యులును మునులు, సురరాజునిట దెచ్చి, వరమంత్రస్నానము, సరగ జేయించి। పరికించిమల మొక, పాత్రలోనికి దీసి, సురనాయకుని పరిశుద్ధుని జేసిరి ॥విను॥ ౧

సకలదేవమునులు, స్నానమలత్తుత్తుల, ప్రకటించి యీస్థలము, న కునో సగంగ। సకుటిలమలకరూశములను పేరనీ, స్థలములు గాంచెనా, సమయమునండి ॥వి॥ ౨

సురనాథు, డీస్థల, మురుసంపదల గాంచి, సురుచిరముగనుండ-వరమంతినిచ్చె। ధరణి వేంకటచల, దాసవరదుని శ్రీశు, కరుణ చేనీస్థల, మురుఖ్యాతిగాంచె ॥విను॥ ౩

వ॥ మఱియును విశ్వామిత్రుండు చెప్పుచున్నాడు.

మత్తె॥ విను మో రాఘవ కొంతకాలమునకు ద్వన్నాటకానామయ
క్షిణి యునానికి బుత్రుడైన కఠుదుశ్శీలుండు మారీచుడు
న్ననయంబీవని జేరి మానవుల ఘోరాకారులై జంపిన౯,
జనులెల్లన్విడ నాడిరీస్థలము దుస్సాధ్యంబు బోనేరకె॥

వ॥ ఇటుల దెలిపిన రఘువంశపద్మినీ మార్తాండుండగు రాముండు మునిమండలాఖండలుండగు రామునకిట్లనియె.

రామ విశ్వామిత్రుల సంవాదము.

(యేడు,పుతో,భిక్షమివ్వ) యాలగా పాడవచ్చును.

రా॥ నరమాంస, భక్షిణియక్క, నాతితాటకెవ్వరెట్లు, కరుణలేక
నరులజంపును, ఓమౌనిచంద్ర, సురుచిరముగ దెల్పుకరుణను॥

విశ్వా॥ అరయగ సుకేతుడనెడు యక్షవరుడు మునుపుబ్రహ్మ, వర
ముచే దా,టకినిగాంచెను। ఓ రామచంద్ర । కరిసహస్ర, బలము
తోడను॥

రా॥ ఘనముగ తాటకియెవని, కాంతమారీ, చుండెవ్వడు।మును పు
వారి,చర్య యెట్టిది । ఓ రామచంద్ర । మనములరగ దెల్పునాకిది

వి॥ ఘనముగ సుందునిభార్య। మణియేనుదాటకిదాని। తనయుడుమా
రీచుడండురు,ఓరామచంద్ర । జనకంటకులుదుష్టులందును॥

రా॥ జగతిలోన వారికెవరుశాపముల బెట్టినారు । పగలెవ్వరితోగలిగె
పూర్వము ఓరామచంద్ర, ప్రణుతిజేతుసరగంజెప్పుము॥

వి॥ ఆగస్త్యునిచే,సుందుడీల్గ, నలగిమారీచతాటక । లగస్త్యునిజేరిబెద
రించ ఓరామచంద్ర । అలుకదనుజులు,గాగశపించె॥

రా॥ ఆడదానితోడనెటుల, ననిసేయుదు। దానిజంపనమితపాతకంబు।
మానునా,ఓమౌనిచంద్ర । ఆడదానినంటవచ్చునా॥

వి॥ చూడదుష్టురాలుదాని, స్రుక్కడంచసుకృతమేను । చుట్టిపట్టికొట్టి
చంపుము। ఓరామచంద్ర శూరనృపుల,కిదియెధర్మము॥

రా॥ మున్నెవ్వరైనన్స్త్రీల-మొత్తిచంపువారుగలరా । ముదముతో
నాకెరుకజేయుము। ఓమౌనిచంద్ర।మ్రొక్కెదను కరుణజూడుము

వి॥ మున్నుశక్రు,జంపభృగుని। ముదితదనుజులకు,దోడ్పడగ। పన్నగ
జక్రమునజంపెను। ఓరామచంద్ర। పద్మాక్షుండుభృగునిభార్యను

రా॥ శంకలేకదండ్రియాజ్ఞ, సరణినిమీ, యాజ్ఞచేత, జంపెదతాటకిని

వేగమె । ఓమానిచంద్ర । సద్వి, జగో, హితార్థముగను॥

వి॥ పొంకముగదానిజంపి। ఋషుల, బాధ, లనుదీర్పుము॥ వేంకటచలపతి
నేలుము । ఓరామచంద్ర. విఖ్యాతిని, ధరణిగాంచుము॥

వ॥ ఇటుల కౌశికమునిచంద్రుండు చెప్పిన, ముదంబున రవికుల చం
ద్రుండగు రామచంద్రుండు శరాసనంబుగైకొని॥

మంగళమహాశ్రీయనువృత్తము.

శూరతనుభాసకుల, శోభితుండు రాఘవుండు, చక్కనగగార్ము
కముచేనొ। య్యారముగ గైకొనియు హస్తమున నీడ్చెనవి, య
చ్చరులుమెచ్చగను నార్తి। ఘోరమగుజ్యాగుణాసు, ఘోషమున
దుష్ములకు, గుండెలవియంగ దిశలెల్లన్, ఘోరమగుశబ్దములు, దుర్ఘట
ములై మిగుల, దోచెజనులెల్లభయమందన్॥

నచనము॥ అంత.

కల్యాణిరాగం రూపకం.

(అంతవాడవా-నాయంతవానితోడ-ననిసల్పెదు)

తాటకొచ్చెగా, బహు, సూటియైనకోర, లనుజూపుచు।తాట।
వాటమైనరామువింటి, మేటిశబ్దముల్వినెన్। ధాటిమీరగోప
మొంది।నోటభీకరంబు,గనుపించుచు॥తాట॥ ౧

ఆగ్రహమునబొబ్బలిడుచు-నుగ్రఖడ్గకాంతినిన్। నిగ్రహించు-
దంష్ట్రిలతోడ।హుంకాగ్రదేహసౌష్ఠవముజూపుచు॥తా॥ ౨

బాదహతినిభూమిదన్ని - బ్రద్దవాయజేయుచున్।ఆదరమున
వేంకటాచ, లాఖ్యుబ్రోచు, రాము, । బెదరించుచు॥తా॥ ౩

వ॥ అప్పుడురాముండు లక్ష్మణునితో నిటనియె.

బేహాగ్ రాగము, ఆది (బోరామియావగలేలరా)

చూడుడు, దాని లక్ష్మణా।బల్వెడుకగుసుంలక్షణా॥చూడు॥

చూడు, బల్వేగమునను, నేడు, తాటకినిమిగుల వేడు, కను లేదుదీనికీడు దీనికిచావు॥ చూడుదానిలక్ష్మణా॥

నేను, దీనినిజంపలేను, చెవిముక్కు-గోసిదీను, రాలిని జేతు మాను, దుష్టత్వమికను॥చూడుదాని॥

భూమి-వేంకటచలకామి-తములిచ్చు(శీఘ డేమి-దేవతముఖ్యులేమి ముదమొంద వేగ। చూడు॥

మత్తకోకిల

రామలక్ష్మణులిట్లు తాటక రాకగోరుచునుండగా
భీమసంబునవచ్చె దాటక - దీర్ఘ బాహువులెత్తుచున్
భీమ వేగముతోడ రాముని - బిల్చి కేకలు వేయుచున్
బామర్వతము చేత రామునిపైకిదూకెను(గూరతన్॥

తోహరా.

మునిపతికౌశికు- డును తాటకగని- కనలుచుహుంకృతి సేసె।
ఘనమగుజయమును-గలుగు రాఘవుల - కనుచుమంగళము సేసె॥శ్రీ॥

తరళ.

పరమకోపముతోడ దాటక। పార్థివేంద్రునిపైనగా
వరము చేశిలలున్ రజంబును వర్షముల్గురియించిపే।
ధరణిగప్పగరాముఁడాక్షణదాచరిన్బహు బాణముల్।
చురుకుబుట్టగ వైచిశౌర్యముజూపితా కెనుశూరతన్॥

* రామతాటక సంవాదము *

జంఝూటిరాగము. ఆది- (పోపొమ్మ- పోపొమ్మ- కీచకా)

రా॥ రారమ్మ- రారమ్మ - తాటక। చంపెద వేగ ॥రారమ్మ॥
పో॥ లేవ్ర నాతో నీప్ర- క్రూరబుద్ధినిఁక విడువు ॥రా॥

తా॥ ఔరౌర-ఔరౌర-యేమిరా। రామరామ॥ఔరౌరా॥
కోరికదీ-రంగశిరము-కొరికిమింగి- వేతుగనుము॥ఔ॥

రా॥ చూడుమింక - నాబాణముల-వేడిసైచ - లేవుజాల ॥రా॥

తా॥ వాడిగోళ్ల - చేతనిన్ను - వ్రయ్యజేతు - జూడునన్ను ॥ఔ॥

రా॥ ఇదుగోవచ్చె-నాదుశరీరము-లింకద్రుంచు-నీదుశిరము ॥రా॥

తా॥ సదమలవేంకటాచల - శర్మనుతుండ - వైనపదల ॥ఔ॥

వ॥ అంతనా శ్రీరామచంద్రుండు,

ఆటతాళము. హిందూస్తానికాఫి రాగము.

(కలియుగకర్ణుడై మహారాజాన్వయ భూపాలుడు) వలె.

రఘువంశతిల-కుండుశ్రీ-రాముడార్త-రక్షకుండు ॥ర॥
అఘవినాశనుండుదాసి-నంబకములముంచెనపుడు॥ ర॥
ఒకదివ్యబాణమునదా-టకబాహుద్వయముందుౢంచె।
సకలామ-రులుదివి-సన్నుతించ-నసురనొంచె॥ర॥
వీక్షించిసౌమిత్రియా-యక్షిణితాటకిదాకె
లక్షించిముక్కు-జెవులా-క్షణంబెజదియనటికె॥ర॥
వేంకటాచలపతిదాస-వినుతుండైన శ్రీరాముడు।
కంకపత్రిములదాని-గారించెను వేగనపుడు ॥ర॥

వ॥ ఇట్టుల నా రామ లక్ష్మణులా రక్కసిని ముక్కు జెవులును భుజంబులును నరికి భంగపరిచిన నాతాటికి యదృశ్యంబై,

ఏకతాళం. (కోరియుంటివా,)

మాయబన్నెగా-లాటకి॥ మాయబన్నెగా॥

మాయ-మైభూమిబట్టు-వాయ-నరచుచుశిలల-నేయ-బహు రూపములు - వేయ - గననాయ-నరుదాయ - శరమేయ-భయ మాయ ॥మా॥

మించు-మేఘమైదిపఘో-పించు, శిలలనుగురి-పించు-వ్యాఘ్రి మైగను-పించు-కుప్పించు-ఘట్టించు-ఝుళిపించు-దూషించు ॥మాయ॥

భూమి-వేంకట-చలపతి-కామి-తములిచ్చుశ్రీశు-నేమి-లక్ష్య పెట్టక-కమ్మి॥
బాణమ్ము-లంగ్రుమ్మి నీరమ్ము-లంజిమ్మి ॥మాయ॥

వ॥ అప్పుడు విశ్వామిత్రుండు దశరథ రాజ పుత్రుండగు రామునింగని యిట్లనియె॥

తోహరా.

మునివరుఁడా రా-మునిగనిపలికెను -మొత్తముదీనినిసరగ ।
ఘనముగసంధ్యా - కాలంబికవ - చ్చినబలమెచ్చునుదిరుగ ॥ శ్రీ॥

వచనము. అంతనారామచంద్రుండు।

కమాజు, లేక, మయూరధ్వనిరాగం రూపకం.

(ప్రథనోగ్రజాగ్రమహా)

భర-తాగ్రజుఁడు- మహోగ్ర పెూగ్ర- విగ్రహుడగుచు।
కర-ముగ్రమగుశ-శరంబునత్యు-దగ్రతగొనుచు॥ భ॥

తన-వింటవంటనీడ్చి తాటక-నంటగనేయ।
ఘన-మంటలెగయఁదానిమాయ-మంటెని, గలయ॥ భ॥

ఘన-బొబ్బ-లుబ్బటిల్ల-నిడిత-బిబ్బులుబ్బగ ।
అది-గొబ్బునఁబడి-జచ్చెశరము-దెబ్బఁదగలగ ॥ భ॥

పటు-వీర్య - స్థైర్యశౌర్యులు-రాజవర్యులు హెచ్చ।
సురవర్యులుపు- ష్పాలనుఁజల్లి- రార్యులు మెచ్చ ॥భ॥
ధర-వేంకటాచ-లాఖ్యబ్రోచెడి-పంకజాక్షుని।
ముని-యంకమునను జేర్చి పొగడె-నసురపడగని॥భ॥

వ॥ అంత దేవేంద్రుడా కౌశికమునివరునొద్దకు జనుదెంచి,

తోహరా.

సురవిభుండు ముని-వరునిఁగాంచి యీ-సరికి రాఘవుండు రాగా।
నరభక్షిణితోం-దరతీరెను మీ-కరుణను సుఖములుఁ గలుఁగ॥శ్రీ॥
మునివరయస్త్రము-లను శ్రీరఘురా-మున కొసగుము- ముదమునను।
ఘనదివ్యాస్త్రము- లనుఁదాల్చుటకీ యనఘుడు పాత్రుడు ధరను ॥శ్రీ॥

వ॥ అనిచెప్పి దేవేంద్రుండు చనిన నావనంబునం దారాత్రి శ్రీశానంతాంశసంభూతులగు రామ లక్ష్మణులును విశ్వామిత్రుడును నివసించిరి. మరునాడు నిద్రలేచి యాహ్నికక్రియలు దీర్చిన వెనుక ప్రజాపతియొక్క కుమారుడు భృశాశ్వుని పుత్రులగు- ధర్మచక్రము కాలచక్రము-బ్రహ్మాస్త్రము-మొదలైన సకల దివ్యాస్త్రములను ప్రయోగోపసంహార మంత్రములతోడ విశ్వామిత్రుండు శ్రీరామున కిచ్చిన గ్రహించి తాము కోరినపుడు జనుదెంచునటుల నాయస్త్రంబుల కనుజ్ఞ యిచ్చెను. పిమ్మట నాయస్త్రంబుల నన్నిటిని శ్రీరాముండు లక్ష్మణునకుపదేశించెను॥

తే.గీ॥ మునియు రాముఁడు లక్ష్మణుడును బ్రయాణ।
మైకదలి పోవుచుండంగ నచటనొక్క।
యాశ్రమంబును గని రాముఁడడిగె మునిని।
యెవరి నెలవిది యో దెల్పుమింక ననుచు॥

వ॥ అనియడిగిన శ్రీరామునితో విశ్వామిత్రుండిట్లనియె,

శుద్ధసావేరి-ఆట (రామనామసంగ్రహము)

రామశ్రీసిద్ధా-శ్రమమందు రీవనము| రమ్యమైవిలసిల్లును| ధర లోనబహు రమ్యమై విలసిల్లును ||పల్లవి||

ఈ మహాశ్రమకథ- నింపుగ- వినుపింతు- నినకుల తిలక చెవి యిచ్చిదయ-వినవయ్య | కామితములనొ-సంగు సుజనని | కాయ ములుతపములనొ-నర్చియు| యీమహాశ్రమమునసిద్ధులు| నామహా సుఖములను గాంచిరి ||రామ|| అనుపల్లవి.

మును వైరో- చనుప్రియ- తనయుడై బలిశక్ర- ననిదోలిసుర రాజ్య- మునుగొనెనంత-ననిమిషపతిహిత-వునుఁగోరికాశ్యపు-డొనరించెఘన తప-మును నారాయణుగూర్చి-మనమలర శ్రీవిష్ణుకాశ్యప-మునికిప్రత్య క్షంబుగాహరి-కినిప్రియంబున ప్రమొక్కి వేడెను - తనసతికితనయుడై పుట్ట ||రామ|| ౧

హరియంతకాశ్యపు-గరుణించికోరిన, వరమిచ్చియదితికివామన డైపుట్టి|సుర వైరియగుబలిని|జూచిమూడడుగుల-ధరణియాచించగ- గరుణచేనొసగంగ||

హరియుమూడడు - గుల చెద్రిభువన-మాక్రమించియుబలినిద్రొ క్కెను| సరసముగ బాతాళమునకును| సురపతికి రాజ్యంబొసంగెను|| రామ|| ౨

జగతిలోనీయా- శ్రమమునదపముల- సలిపిసిద్ధులైరి - సంయమి వరులు | అగణితసుఖదా - యకమగుట చేతనీ - యాశ్రిమమున నందు-ననఘా యిపుడేను||

విగళితాఘునమూ హధరశ్రీ - వేంకటాచలదాసు బ్రోచెడి | ని గమగోచరుఁడైనవిష్ణువు - నీవేసుజనమనోభిరామా || రామా ||

వ|| అంత-

మానినివృత్తము.

రాముఁడు లక్ష్మణకౌశికులున్ బహురమ్యకరంబుగ నాశ్రమమున్।
క్షేమముతోడుత జేరగ సన్మునిశేఖరులందఱెదుర్కొనియు।
న్నా మునివర్యున కర్ఘ్యము పాద్యములందముగా నిడి రంతట శ్రీ!
రాముని లక్ష్మణుఁ బూజలు సేసిరి రంజిలి మౌనులు మోదముతోన్॥

వ॥ ఇటుల విశ్వామిత్రి రామ లక్ష్మణులు సిద్ధాశ్రమంబుఁ జేరిన వెనుక,

సుగంధివృత్తము.

కౌశికుండు యజ్ఞదీక్షఁ గైకొనెన్ముదంబునన్।
లేశమైన నిద్రమబ్బు లేక రామలక్ష్మణుల్।
క్లేశమొందకుండ విల్లు గేలఁబూని యజ్ఞమున్।
గాశిలేక రేవగళ్ళుగాచి రారు రోజులన్॥

వ॥ అంతనా కౌశికుండును మునులును యజ్ఞమొనరించి రెటులననిన,

కీర్తన-ఏకతాళము. (వారలాటలాడిరీడు వారిగూడుకన్)
వారు యజ్ఞమంతఁ జేసి-నారు వేడుకన్ ॥పల్లవి॥
జేరిమీరి-శూరతన్-సారెకున్-శృతులు జెప్పుచున్।
కూరిమితోడన్-గోరికదీరన్ ॥వారు॥ అనుపల్లవి.

ప్రేమన్-శ్రీమన్-స్వాములై మహామునుల్-ధీమసంబునన్।
హోమము జేయన్-ధూమము లెగయన్ వారు॥ ౧

మింటన్-అంటన్-కంటికిన్-కంటుగన్-మంటలెగయగన్
తుంటరియసురుల్-వెంటనె రాగన్ ॥వారు॥ ౨

వీకన్-జోకన్-నాకమున్-సోకగన్-ప్రాకటంబుగన్।
శ్రీకమలాక్షున్ డాకను బోగడన్ ॥వారు॥ ౩

తోహరా.

మునులిటుయజ్ఞం-బున హోమంబున-ఘనపూర్ణాహుతి వేయ।
మనమలరగఘన-మంటలు లేచెను-దనుజులహృదయములవియ ॥శ్రీ॥

మధ్యమావతి. ఆది. (ఇతడేనాబలిచక్రవర్తి)

అరుదెంచే-మారీచుడపుడు ॥అరుదెంచే॥ పల్లవి.

పరుగున వెంట-సుబాహుఁడు రాగను।
సరసమహాసుర-సంఘముతోడను।
కరకరియజ్ఞవి-ఘాతము జేయను॥
పరమకోపముతోడ॥అరుదెంచే॥ అనుపల్లవి.

ఘనమగుమాయలు-గైకొనియసురులు।
అనుశయమునరుధి-రాఘమాంసములు।
మునుకువగురిసిరి-మొప్పెతనంబులు।
గనుపడంగను వేగ ॥నరుదెంచె॥౧
గగనభాగమున-ఘన మేఘంబులు।
తెగగల్పించిరి-ధానవవీరులు।
పగగొనికురిసిరి-భస్మపురాసులు।
తెగువతోడనప్పుడు॥అరుదెంచె॥ ౨

కరుణతోడ వేం-కటచలదాసుని।
మరువకబ్రోచెడు-మాధవు రాముని।
ఉరుబలశౌర్యము-లెరుగక మానిని।
పరిభవింపగబూని ॥అరుదెంచే॥ ౩

హిందుస్తానిరాగము-ఆది. (భూపతిమాపరితా)

మారీచుడీరీతి-[క్రూరత వేరాగ | శూరుఁడు-రాముఁడు-చూ

చె వేగ । యారాక్షసు-శ్రీరాముఁడు। క్రూరాస్త్రముల చె-గ్రుమ్మనడి
గ॥మారీచు॥ పల్లవి.

మాయావి-మాయల-మాయించి వేగమే। మానవాస్త్రంబున
మడియ నేయ। మాయావియౌ-మారీచుని-నా యస్త్రమును దాకె-నతి
దురుసుగ॥మారీ॥ ౧

గ్రుక్కించి-రక్కసు-గ్రక్కించి రక్తము। దిక్కు దెలియకుండ-
చిక్కుపరచు॥అక్కసున - నా రక్కసు- గ్రక్కున ద్రోసెను - కడలి
లోన॥మారీ॥ ౨

మారీచుడార్తి-వారాశిలోబడి। సారెకు వేంకట-చలవరసుడు।
శ్రీరాముని-శూరతకు। భీష్కైచ నెవాడు- భీతిల్లుచు॥మారీ॥ ౩

వ॥ అప్పుడు శ్రీరాముండు లక్ష్మణునితో నిట్లనియె.

శా॥ అన్నా లక్ష్మణ మానవాస్త్రమసుర న్నాయంబుధిన్ద్రోసెగా ।
కున్నన్నే విడిపింతు నేగను మికన్ క్రోధంబు చేతన్ను బా ।
హున్నే జంపెదనస్త్ర సంక్షుభిత దేహున్ జేసి బోకార్తువే।
గన్నే నిప్పుడె క్రూర బాణములచే గారింతు దేవారులన్॥

సురటరాగం - చాపుతాళము. (భీకరకగతి నేనీలోకములేల) వలె.

అంతట రఘురాము-డెంతయు గోప-మంతకుగతి దోప। వింతగ
విల్లాక-ర్ణాంతము దీయన-త్యంతాతురులై। ఖే-దాంతర్యులై - దే-వాంత
కులు-భీ-తాంతరంగులు గాగ ॥అంత॥ పల్లవి.

క్షుద్రుసుబాహుని-రౌద్రమాగ్నేయ - ముద్రేకమున నేయ।
భద్రము భువి-శైద్రెల్లెనంత వా-డద్రివలె। బహు-ఛిద్రాంగుడై-దీర్ఘ-
నిద్రబోయె-జనో-ప్రదవములుబోవ ॥అంత॥

శూరతబవనాస్త్ర-మారూఢిబంపె। నారక్కసులజంపె।సా
కేకువేంకట-చలపతివరదుఁడు॥ శ్రీరాముఁడు-సుమ - నోరాముఁడు-
లో-కారాముఁడు-సీ-తారామచంద్రుండు॥అంత॥ ౨

తోహర.

రాముడిటులనా-రక్కసులనుఘో-రముగనుజంపెనువేగ।
క్షేమముగనుగా-శికుయజ్ఞముచెల-గెనుసంపూర్ణముగాఁగ॥శ్రీ॥ ౧
కౌశికుడంతట-కౌసల్యాసుతు-కౌగిటజేర్చెనువేగ।
ఓశుభదాయక-నీశౌర్యముచే-నేశుభమందితిననగ॥శ్రీ॥ ౨
ధన్యుడ నైతిని-దశరథసుతనీ-దయచేతను నేటికిని।
మాన్యుడవీవిక-మంగళములనే-మముతోఁ గాంతుప్రభువిని॥శ్రీ॥ ౩

వ॥అని విశ్వామిత్రుండు శ్రీరామచంద్రుని గారవించి కృతార్థుండ నైతినని సంతసించె నంత మునులును శ్రీరామ లక్ష్మణులు నా దివస మక్కడ సుఖముగా గడిపిరి.

కల్పితకల్పవల్లిభాస్కరవిలసిత వృత్తము.

భానుకులజభవ-బంధకృపాణా-బాణకరనిధన-ప్రణతప్రసన్నా।
దానవకుదళన-దాననిదానా-దాననిపుణవర-ధనదసమానా।
మానుతఖగవర-మంజువిమానా-మానినినుతసద-మలధృతబాణా।
అననవినుతమ-హాహిశయానా-ఆగతసురగణ-యనయవిధానా॥

మాలినీవృత్తము.

ఇనకులమణిరామా-యింపుమీరంగరామా।
యణమునిసుజనధ్యేయంబుగా ధేయుయాగం।
బనయముపరిపూర్ణం-బైనచారిత్రిమున్నే।
ననఘముదముచేసే-కర్ణణన్జేసినాడ॥

తోహరా.

పలుకిదిమన్నే-పల్లి వేంకటా-చలపతివాక్కు-నగలిగె।
సలలితముగ శ్రీ-నిలయుండగుహరి-కిలనర్పణముగ జెలగె॥శ్రీ॥

ఇతి శ్రీమద్భగవద్భాగవతాచార్య దాసానుదాసమన్నేపల్లి
వేంకటాచలపతిదాస విరచితంబగు శ్రీరామచంద్రలీలాత
రంగిణియనుహరికథయందు తాటక తాటకేయ
వధయును విశ్వామిత్ర యాగసంరక్షణం
బునుగలతృతీయస్తరంగము
సమాప్తము.

శ్రీ

శ్రీమైనమః

శ్రీమతేనారాయణాయనమః

శ్రీగురుభ్యోన్నమః

శ్రీరామచంద్రలీలాతరంగిణి.

చతుర్థ తరంగము.

కం॥ శ్రీరమణా భవహరణా
సూరిజనావన మనోజ్ఞసుందరచరణా।
ఘోరమహాసురదమనా।
కారుణ్యాదయాసముద్రఖగపతిగమనా॥

కీర్తన-ఆదితాళము. (రామచంద్ర, రాజకులచంద్ర)

శ్రీర-మేశ-శ్రీదశర మేశ-శ్రీకరజగదీశ। ॥శ్రీ॥ పల్లవి.

మారి-జనకసు-ధీరభవభయ-మారనిగమవి-హార-లోకా। ధారనిగ
మసారచక్రధరసం-సారఘోరపాతకవి-దార పరాత్పర॥శ్రీ॥అనుపల్లవి

రామజగదభి-రామశ్రితజన-కామతారక-నామభక్తా। రామ
జనకజామనోహరపరం। ధామ హేమచేల మేఘ_శ్యామనిరంజన॥శ్రీ॥౧

పంకజాక్షశి-వంకరనిష్క-శంక భుజగప-ర్యంకశయనా। వేంక
టాచల-సంకటాఘహరశ్రీ-శంకరార్చితామరప్ర-సన్నజనార్దన॥శ్రీ॥౨

శంకరాభరణం. ఆదితాళం, (కరవరదాకామితఫలదా)

శశివదనె-సరసిజసదనె।జయలక్ష్మి॥శశి॥ పల్లవి.

విశదముగనుమది-వేడెదనినుదు_ర్దశలుబాపినను-ధన్యునిజేయవె ॥శ్రీ॥

అనుపల్లవి.

మంగళాకరవి-హంగతు,రగురాణి.శృంగారాంగిసర -సిజదళనయనె ॥శ్రీ॥ ౧

కమలదళోద్భవి-కామితఫలదే-విమలేందుశీతవే-విబుధోద్ధారిణి॥శ్రీ ౨॥

పంకజమాలిని-పద్మనాభప్రియె-వేంకటాచలదాస,వినుతే శ్రీరమ ॥శ్రీ॥

తోహరా.

శ్రీరామాజయ-శీతారామా-శ్రీరఘురామాయనరే।
శ్రీరామునిశుభ-చారిత్రింబిది-శ్రితజనులాశావినరే పల్లవి.
రాముడుయజ్ఞము-సేమరకనుసం-రక్షణజేసియుజెలగె।
నేమికార్యముల-నికజేతునునా-కెరిగింపుండనియడిగె ॥శ్రీ॥
విశ్వామిత్రుడు-వీనులకింపుగ-వినిరామునిపల్కులను।
విశ్వాసమునను-నీశ్వరులునుదా, వేడుకరామునకనెను॥శ్రీ॥

కీర్తన. ఆదితాళము. (ఓరామరామనన్ను)

రారమ్ము-రామచంద్ర-రమ్ముమిథిలకో ॥రా॥
కారణంబు-గలదు-శుభము-గలుగ,తమకికో ॥రా॥ పల్లవి
అక్కడయ-జ్ఞమును-జనకు। డనఘా,చేయు,చున్నవాడు।
మక్కువను,జూడవచ్చు। మనము, రఘువరా ॥రా॥ ౧
శివుని,విల్లు, గలదా-చోట-జేత,నెత్తి, యెక్కు-బెట్ట।
నవనిసుతెను, సీతనిచ్చు-ననఘ,జనకుడు, ॥రా॥ ౨
దేవ,దానవగం,ధర్వా-దిత్యులెత్త,లేరా.విల్లు।
నీవుదాని,నెత్తగలవు, నిజము,ధీవరా॥రా॥ ౩
ధారు, ణివేం,కటా, చల-దాస, వరదు,డైన, నీవె।
నారాయణు, డవునిజము-నరవరాత్మజా ॥రా॥ ౪

ద్విపద.

శ్రీరాముడామునిశేఖరులపుడు, కోరినమేరకు, గొబ్బునబోవ।
సమ్మతించినవాని,సంఘంబులలరి,యమ్మహదాశ్రమ,మంతటవిడచి।
సరసముగను హిమ, శైలముచెంత, వరజాహ్నవీతీర,వాసంబుజేయు।
తలపుతోనపుడుసి,ద్ధాశ్రమంబునకు,సలలితముగనమ,స్కారముల్జేసి॥

కళిక.

మునివరేణ్యులుగాశికుండును- మోదమందుచురామలక్ష్మణు।
లనుప్రయాణముజేసుకొనిమిధి, లాపురమునకుబోవవేగను।
బయనమైతమవెంటదమతమ- బాలురునుబత్నులునురాగను।
నియతితోవెడలంగవిడువగ, నేరకచ్చటపక్షిగణమును.
మృగములునువెనువెంటరాగన, మేయకరుణనువీడుకొలిపియు।
మిగులవేడుకరామునసుజన, మేతముగదీసుకొనికదలియు।
శకటశతకమునెక్కిమిధిలకు, సాగిబహువేగమునబోయిరి।
సుకరముగసాయంత్రమునకును, శోణనదితీరమునుజేరిరి॥

కం॥ శోణాకూలముజేరియు!
మౌనీశులుమనుజులునుమానితముగసం
ధ్యానియమములను దీర్చియు।
నానదియొడ్డునను నిలచి రా నిసి వారల్॥

వ॥ అంతశ్రీరామచంద్రుండుసుఖాసీనుడగువిశ్వామిత్రునింగని
యిట్లనియె॥

కీర్తన. ఆది-హిందూస్తానికాఫి. (యేమానెనె:కోమలి, దెల్పవె) వలె.

ఏరాజిపు, డీభువి, నేలునో, దెల్పు॥ మౌ॥
కారుణ్యముమన, సారదెల్పునా। కోరికలరముని, కులవర్యా, వేగ॥ నే॥
పూగపనససుర,పొన్నపొగడపు,న్నాగమల్లెలతో,నాణ్యమగు॥ మౌని॥
॥ఏ॥౧

మందారముపిచు, మందకమలవట| చందనచంపక, సంకులము॥మాని॥
ఏ॥ ౨

వేంకటచలపతి,వినుతుండు భుజకప,ర్యంకునిదయచే, నందమగుమాని
॥ఏ॥ ౩

వ॥ అనియడిగిన మునీంద్ర చంద్రుండగు విశ్వామిత్రుండు కౌసల్యా గర్భపయః పారావారా పరిపూర్ణచంద్రుండగు శ్రీరామచంద్రునితో నిట్లనియె,

హిందూస్థానిరాగం, ఏకతాళం.

(మీరుకంటిరె-వింటిరె చెలులార.)

రామ| చెప్పెద, మెప్పుగ, నాలకింపు|సీ|విప్పు, డడిగి, నదిమదికింపు| మీర|నిప్పుర మేలెడు రాజు, పెంపు|నా.యొప్పుల, కుప్ప, చిత్తగింపు॥
రా॥ ప॥

కమ|లాసను,పుత్రుండు,కుశుండ నెడు|ధర|వాసి, కెక్కి,నట్టి,తపసిగలడు దక్షు|లౌను, తుల-గ నెన-ల్వుర-నతడు | భువి | నాసక్తి-నేల-బంచె ఘనుండు॥ రామ॥

కుశుని| రెండవ-పుత్రుడు కుశనా. భుండు|గలడ|తండు-గాధి; నిగాంచె వినుండు|ఆభూ|మండ-లేంద్రు-నకు నే-సుతుండ-నిండు|సదియై|యుండు కౌశి-కినాసోదరుండు॥రామ॥

కుశుని|నాలవ-పుత్రుడు-వసువ,నంగ|దీని|నేలె,నిదిగి-రివ్ర-జము,నంగ| నొప్పు|మేలు, గ వేం-కటచలప-తింగా|పాడి|యేలుము-శ్రీలోల-ఖగ తు, రంగా॥రామ॥

తోహరా.

ఘనవిశ్వామి-త్రునివంశక్రమ-మునువినిసంతోషించి|
వనజజువంశజు-డని యాశ్చర్యం-బునుగనిముదమునమించి॥శ్రీ॥

వ॥ అంత

కం॥ మానులును రామలక్ష్మణులు । లానదియొడ్డుననుమనములలరగ
సుఖని।। ద్రానిరతులై పరుండిరి। పూనికతో బ్రహ్మశయ్య బొందుపరముకర॥

వ॥ అంత విశ్వామిత్రుండు ప్రభాతంబున మేల్కాంచి శ్రీరామునింగని,

శ్లో॥ సుప్రభాతానిశా రామ । పూర్వాసంధ్యాప్రవర్తతే । ఉత్తిష్ఠ
త్తిష్ఠభద్రం తే । గమనాయాభిరోచయ॥

తోహరా.

రామలక్ష్మణులు । రమ్యంబుగని। ద్రనువదలియుముదమునను।
నేమంబునయా-హ్నికముదీర్చివి-శ్వామిత్రుని జేరగను॥ శ్రీ॥
అంతటవారుప్ర-యాణంబై జగ-లంతనడచివిడువకను।
సంతసమునశ్రీ-జాహ్నవితీరము-సాయంత్రికి జేరగను॥ శ్రీ॥

తే-గీ॥ గంగదరిజేరి రామల-క్ష్మణులుమునులు॥
ముదమునను నాసద్విశేష-మునకు మ్రొక్కి ।
స్నానసంధ్యాది కృత్యము-ల్సరగదీర్చి।
రమ్యమగు చోటని లచిరి-రమణముగను॥

వ॥ అప్పుడు త్రిలోకపావని యగు గంగాతీరంబున రమణీయ
మగు ప్రదేశంబున సుఖాసీనుండై యున్న విశ్వామిత్రుని శ్రీరామచం
ద్రుం డడుగు చున్నాడు.

కీర్తన-ఆట. (ఆనందమానందముగాసవిలాసమానందమానందము.)

గంగానది-పుట్టుక- చెరుగింపుము ॥ గంగానదిపుట్టుక ॥ అంగుగ
నేచోట - నీనదిపుట్టును । మంగళప్రదమంత్రదు - మానీశయీగంగ॥
గంగా॥ పల్లవి.

పావనమీజలము - పాపనివారణము-భూవలయమునబహు-
పుణ్యావర్ధనము॥ గంగా॥

వినవేడుకయ్యనీ-వృత్తాంత మెల్లను-వివరముగను దెల్పు -వీను
లంకింపుగ॥గంగా॥ ౨

వెంకటచలదాస, వినుతుడై నట్టిశ్రీ, పంకజనాభుని - పాదసం
భవియగు॥గంగా॥ ౩

వ॥అని శ్రీరామచంద్రుండడిగిన మునిగణంబులు ప్రియంబున
వినుచుండ విశ్వామిత్రుండు చెప్పుచున్నాడు.

కళ్యాణిరాగం, అట,

(నన్నువిడచినీవా,వన్నెలాడినిగూడు,కొన్నటికినిమాన,
విదియెరస్వామి)

శ్రీరామహిమశైల, శిఖరమందునను, నారాయణునిపాద,
నళిన మందునను।

కూరిమిని శ్రీగంగ, జనియించె, హిమవంతుడా మేను। గూతు
రుగ మన, మునను భావించె। జేరి కోరి శ్రీ-విహారతపసతి. నైనయుట్టిము।
నోరమయుదా, నెత్తిపెంచె॥శ్రీ॥ పల్లవి.

హిమవంతు. జ్యేష్టదు, హితయును, సచ్ఛంద, గమనయౌ,
శ్రీగంగ, కైసర్వ, సురులు।

ప్రమదమునహిమ, వంతు వేడియును, గైకొనియుస్వర్లోకము
నకునుగం, గాప్రవాహమును।నింపు, వెంపు, సొంపమరగను దీసు
కొని పోయిరి। యమరవర్యులు సుఖముగాంచిరి॥శ్రీ॥ ౧

జననుత, యీగంగ । స్వర్లోకభూలోక । ఘనపాతాళలో।
కములలోపలను।

మనమలర బ్రవహించు, శ్రీమించు।ముల్లోకులను బా।పనుల జేసి
ముఘ నత చేమించు।ముంచు,గాంచు, పావనము వేంకట, చలనుతుండ
ను । వనజనాభుని, పాదజలమగు॥శ్రీ॥ ౨

వ॥ మఱియు విశ్వామిత్రుండు శ్రీరామునింగని హిమవంతుని రెండవ కుమార్తెయగు పార్వతీదేవియొక్క వృత్తాంతంబు జెప్పందొడంగె.

శ్రీరాగము, రూపకము. (రఘునందన రఘునందన) వలె

హిమవంతుని, తనయయైన | యుమసచ్చరితము వినుమిది॥
రమణీయము సకలసుజన, రంజనమఘ, హరణంబిది॥హిమ॥పల్లవి.

దక్షాధ్వర, మును శాంకరి। వీక్షింపగ వెళ్ళియచట।
దక్షునిచే బరిభవపడి, తత్క్షణమున, దగ్ధంబై, దక్షతగిరితనయయయ్యె॥హి॥౧

గౌరీసతి, శర్వునిపతి, గాగోరియు నుగ్రతపము।
గూరిమినొనరింపగ పెం | పారగబెం, డ్లాడెను శివు, డారమణిని | నతి ముదమున॥హిమ॥

గౌరినిబరిణయమైశివుం, డారమణినిగూడి రతిని
నూరుదివ్యవత్సరములు | మీరగ బ్రా, ర్థించిరిసుర, లారతినిలు, పంగ శివుని॥హిమ॥

రతిని నిలుపకిను కను బా, ర్వతి శాపంబొసగెను సం।
తతిలేకుండగ సురలకు।గతియై వేం,కటచలరక్షణుడగు శ్రీ,పతియునీవె॥ హి॥౨

కం॥ సురవరులు రతిని నిలుపగ। హరు వేడిన నాదు వీర్య మరయ నెవరికౌ!
భరియించెదరనగను భువి | భరియించును విడువుమనగ భవుడటు జేసెం॥

తోహరా.

శర్వుడు వీర్యము, నుర్విని విడుపగ-బర్వినకోపముతోను।
పార్వతియును శా, పంబిడె భువికిని-పతుల నేకులై మనను॥శ్రీ॥
అంతట రుద్రుడు, హైమవతియు హిమ- వంతశృంగమందునను।
సంతసంబునను, సలిపిరి తపమును-గంతుజనకు గొల్చుచును॥శ్రీ॥

॥వ ఇట్టుల దేవతలకు సేనాధిపతియగు శివుండు తపంబుసేయ నారంభించిన, దేవతలు సేనాపతిలేక, రాక్షసులబాధల సహింప జాలక కమలాసనుని పాలికిజని,

సీ॥ అనిమిషులంతసే, నాధిపతినిగోరి, యబ్జజు వేడంగ, నమరవరుల!
గనివనజాసనుం-డనియెగాత్యాయని, శాపంబుచేమీకు, సంత
తింక! గలుగంగ నేరదు, గంగయందుననగ్ని- రూపమా శివు
వీర్య, మేపుమీర। బావకుండుంచిన, బ్రభవించునొక పుత్రు
డన సురలామెను వినుతిసేయ।

తే-గీ॥ దివ్యరూపంబుధరియించి-దివినిగంగ।
యగ్ని తేజంబుతనగర్భ-మందుదాల్చె।
నగ్ని రేతస్సుతన దేహ-మంటగాల్చ।
దేవధరియింపజాలనీ, తేజమనిన॥

వ॥ అంతహుతాశనుండు గంగనుగని,

తోహరా.

హిమవద్గిరిపా-దమునసాదన తే-జమునువిడువుమనికోర।
హిమగిరిపై వీ-ర్యమునుగంగప్రము-దమునవిడిచె ధృతిమీర ॥శ్రీ॥ ౧
స్కన్నమైన తే-జమునను బుట్టెను-స్కంధుడద్భుతంబుగను।
చన్నుగుడుపసుర-సంఘముకృత్తిక-కన్నెలనార్గురదయను శ్రీ। ౨
పనుపగ బాలకు-డును క్షీరముద్రా-వెనువడి నారుముఖములు।
ననిమిషవరులా-తని సేనలకధి-పుని జేసిరిసంతసిల॥ శ్రీ। ౩

వ॥ ఇట్టుల బాలకుండారుముఖంబుల ధరియించి కృత్తికలవద్ద బాలుద్రావెగాన, షణ్ముఖుండనియు, గార్తికేయుండనియు, బిలువంబడియె, నీయనఘునే, కుమారస్వామి యనియు, స్కంధుడనియు జెప్పుదురు.

ఉ॥ రామ,కుమారసంభవము, రంజిలుచున్మనుజుండుభక్తితో।
నీమహిలోపలన్వినిన, నింపుగగాంచునుస్కంధలోకముఁ।
బ్రేమను బార్వతిన్నివుడు, పెండిలియైనమహత్కథామృతం।
బేమనుజుండు గ్రోలునత,డింపును, బెంపును, గాంచుధారుణిఁ॥

వ॥ అపుడు శ్రీరామచంద్రుండు పరమానందంబున, విశ్వామిత్ర మునిచంద్రునకిట్లనియె,

కీర్తన-ఆది (రామా రామా రామా రే-భజ-రామా రామా రామా రే) వలె.

గంగానదివృ-త్తాంతంబు-నెఱు-గంగ దెల్పువి-స్తారంబు॥గం॥
మంగళకర-మఘ-హరణంబగు శ్రీ ॥గంగా॥ పల్లవి.
ఏతీరుననది-యీలోకంబున-కేతెంచెనునా-కేర్పడ దెల్పుము ॥గంగా॥ ౧
సాగరమునకది-చయ్యన నేతీ-రేగెనునామది-కింపుగ చెప్పుము॥గం॥ ౨
వెంకటచలపతి-వినుతుండగు శ్రీ-సంకర్షణుపద-సలిలంబగునీ॥గం॥ ౩

తోహరా-

అనిఁయడిగిననా-మునివరుడాకథ-ననువొందగ జెప్పగను।
ఇనకులతిలకుఁడు-వినెనింపుగ బుషి-గణములతోముదమునను॥ శ్రీ॥

కీర్తన-హిందుస్తానిరాగం. ఏకతాళం. (రామముద్రిక) వలె

రామభూవరా। విను। మోమనోహరా॥
రామ,ణీయ,మైన. గంగ। రాక, ధీవరా॥రామ॥ పల్లవి.
జగతిలోపల,జల।జాప్తకులజుడు।
సగర, చక్రి-వర్తి-గలడు। సత్యసంధుఁడు॥ రామ॥ ౧
అశ్వమేధము।ము।న్నతిఁడు సేయగ।
నశ్వ-మునుహ-రించె-నింద్రు। డమిత-మగుపగ॥రామ॥ ౨
ధరను వేంకట।చల। దాసవినుతుఁడు।
హరికి-బ్రీతి-లేక-యజ్ఞ।మణగె-నప్పుడు॥ రామ॥ ౩

వ॥ అంతసగరుండు,

కం॥ వినతాసుతుసోదరియా।
తన రెండవభార్యసుమతి-తనయుల బ్రియవ।
ర్తనులౌయరువది వేలను।
గనికరమున బిలచి ముదము-గన నిట్లనియెఁ॥

కీ॥ర్తన. కళ్యాణిరాగం. రూపకము. (వనముజేరామృగము)

పుత్రులారా-హయమునరయ-బొండుపొండిక॥
శత్రుడెవఁడో-వెదకిజంపి-సవనాశ్వం-బును దెండిక।పుత్రు॥ పల్లవి.
భూమినంత వెదకి-హయము పోగడగనిపురికి।
నేమముతో-రండుయజ్ఞ-నియతినుండు నంతవరకు॥పుత్ర॥ ౧
యోజనమొక్కొకఁడు-త్రవ్వ-డోజమీరసిపుడు।
యీజగతికి-చుట్టుతిరిగి-వాజినివ-ర్ణించి తెండు ॥పుత్ర॥ ౨
వేంకటచల-వినుతుఁడైన-పంకజాక్షుగొలుతు।
పొంకముగను-హయముచనిన-పోకడమీ కనుఁజూపగ ॥పు॥ ౩

తోహరా.

అనిసగరుఁడుసుతు-లనుబనుపగవా-రనుపమబలయుతముగను।
ఘనశస్త్రాస్త్రము-లనుగొనిచనిరా-యినకులులతిముదమునను॥శ్రీ॥
హయమును వెదకుచు-నమితశౌర్యమున- నీవనినంతదిరిగియును।
నయవర్తనులా-హయమునుభువిగా-నకకోపముదోపగను ॥శ్రీ॥

వ॥ సగరునిపుత్రులు హయమును గానక దండ్రియాజ్ఞమేరకు భూమినిద్రవ్వ రెటులననిన॥

హిందూస్తానిరాగం. ఏకతాళం. (ఓరోరిరార)

ఆరాకుమారు-లారీతిశూరు-లైరోసిహయి వోరు। ధారుణినంతయు -దారాడిగనరైరి।ధారుణిచుట్టు-దవ్విరిమట్టు-మీరిబల్పట్టు-మిక్కుటముగురట్టు॥ఆరా॥ పల్లవి.

ఒక్కొక్కటొక్క-చక్కగ మక్కు-వెక్కువతో నిక్కి-యొ
క్కొక యోజన-మక్కను దవ్వంగ। దిక్కులదరంగ- చిక్కగలు
గంగ-నిక్కువలయ మెల్ల-మిక్కిలి స్రుక్కంగ॥ ఆరా॥ ౧

అరయుచు నేల-నరువది వేల-గ్రామడ ద్రవ్విచాల। దురుసును
జేయగ। సురలంత భయపడగ। నరయగ వేంక-టాచలపతి-వరదు శ్రీపతి
నిరుపధిక ప్రీతి॥ఆరా॥ ౨

తోహరా.

ధరణిచుట్టు భువి-ద్రవ్వి త్రవ్వివే-సరిహయమును గానకను।
వరుసను జనియా-వార్తను సగరుని-కిరవొందగ దెలుపగను॥ శ్రీ॥ ౧

తనయులగని పలి-కెను సగరుడు మన-మున గోపము దోపగను।
మనసవనాశ్వము_గనుమంతకు భూ-మిని ద్రవ్వంగను పొండనెను॥ శ్రీ॥ ౨

జనకుని యాజ్ఞను-సగరుని పుత్రులు-మును ద్రవ్విన స్థలమునకు।
జనిధర ద్రవ్వి రి-శౌర్యసాహసము-లన హయము గుపడువరకు॥ శ్రీ॥ ౩

సీ॥ అవనిని మోసెడి-యష్టదిగ్గజముల-దనుకను ఘనరసా-తలము
ద్రవ్వి। ప్రాచిని ఘనవిరూ-పాక్ష దిగ్గజమును జూచి మ్రొక్కియు బహు
సొంపు మీర। ఘనమహాపద్మ దిగ్గజమును దక్షిణమున గని భక్తి గేల్మోడ్చి
మ్రొక్కి। సౌమనసంబను-సామజమును బశ్చి-మంబున గనియు నమస్క-
రించి।

తే-గీ॥ ఉత్తరంబున భద్రాఖ్య-నొప్పు కుంజ।
రమును గని మ్రొక్కి ప్రాగుత్త-రమును జేరి।
ఘనతపంబును జేసెడి-కపిలు వెనుక।
గపవుమేసెడి హయమును గాంచిరపుడు॥

వ॥ ఇటుల సగర పుత్రులకు గనుపడిన కపిలుండెవరనిన,

కమాజు-ఏకతాళము. (బాలరావె-పోలనీభూ)వలె.

రామమేఘ-శ్యామసత్య-కామ శ్రీపురుషోత్తమా।
నేమమున వినుము-కపిలు చరితము-నిఖిల సుజననిధానమా॥ రామ॥ పల్లవి.

దేవహూతియు-గర్భమున ఘనను-దివిరి శ్రీశుని-వేడగా।
దేవదేవుం-డైన శ్రీహరి-దేవహూతికి బుట్టెగా॥ రామ॥ ౧

కపిలుడని పే-రొందితల్లికి-కృపను సాంఖ్య-యోగము।
ఉపదేశము-జేయగ నుగనె। నపరిమితసం-తోషము॥ రామ॥ ౨

కపిలుడంతర-పాతలంబున-దపము జేయుచు-నుండగా।
గపటమునియని-సగరసుతులా-ఘనుని గొట్టను-బోవగా॥ రామ॥ ౩

కపిలుడా సగ-రాత్మజుల హుం-కారంబున నద-లించగా।
నపుడె భస్మం-బైరి ఘనకో-పాగ్ని చే భువి, మెచ్చగా॥ రామ॥ ౪

ధనను వేంకట,చలపతిని ఘన-దయను బ్రోచెడి, శ్రీశుడు।
కరివరదుండె, కపిలుడాతని-గానకన జెడి, రప్పుడు॥ రామ॥ ౫

వ॥ అంతనిక్కడ సగరుండు,

కం॥ తనయుల జాడను గానక। ఘనుడుతన జ్యేష్ఠతనయుండసమంజసు।
పుత్రుని నంశుమంతు బిలచియు। ఘనసవనాశ్వమును వెదుక-గనుబంపె
దయన్॥

తోహరా,

అంశుమంతుడమి-తానందంబున-నస్త్రశస్త్రములు గొనుచు।
సంశయింపక నను-జనె భువిసవనా-శ్వంబును వెదకెద ననుచు॥ శ్రీ॥ ౧
తన పినతండ్రులు-జనిన మార్గమున జని దిగ్గజముల గాంచి।
పినతండ్రుల వా-ర్తను విని చని వె-ళ్లి వేగంబున మించి॥ శ్రీ॥ ౨
పినతండ్రులు కపి-లునికోపాగ్నిని దినువుల బాయుట గనెను।
ఘనముగు దుఃఖము-గడలుకొ[illegible]హాయ-మునుగ నెనికటంబునను॥ శ్రీ॥ ౩

తే॥గీ॥ అంశుమంతుండు ఘనదుఃఖమందు మునుగ।
జూచి గిరిదుండు జనుదెంచి సుమతిసుతుల।
భస్మరాసుల గంగాప్రవాహమునను।
ముంచినను స్వర్గమును గాంతురంచు బలికె॥

వ॥ మఱియు వైనతేయుం డంశుమంతునింగని యిట్లనియె.

ఉ॥ వేజను మంశుమంత దృఢ-విక్రమశాలి విదుఃఖమేలయా।
వాజిని మెల్లగన్నవనవాటికఁ జేర్పుము యజ్ఞమైనమా।
రాజు కృతార్థుఁడౌనను చురంజిల జెప్పి సుపర్ణుఁడేగినన్।
నాజనపాలసూను డపుడశ్వముతో బురిఁజేరె వేడుకన్॥

తోహరా.

అశ్వముఁదెచ్చిన నంశుమంతుగని-యువనిరేడు సగరుండు।
విశ్వము మెచ్చగ-విధియుతముగ నెర-వేర్చెను యజ్ఞమునపుడు॥శ్రీ॥
పుడమిరేడు సగరుడు పుత్రులకై కడుదుఃఖంబున మునిగె।
గడిపెను కాలము గంగను దేలే-కను స్వర్గంబునకరిగె॥శ్రీ॥
అతనికి బిమ్మట-నంశుమంతుడతి-కుతుకంబున భువినేలె।
సుతుని దిలీపుని-పతిని జేసి వని-కతి మోదంబున గదలె॥శ్రీ॥

క॥ జననుతుఁడైన దిలీపుడు। తనసుతుని భగీరథాఖ్యు ధరణికిఁబతిగా।
నొనరించి జనెనుఁడవికిని। ఘనదుర్భగీరథుని విమలకథ వినుమనఘా॥

ఆదితాళము. మలయమారుతరాగము, (అమితోగ్రదండి) వలె.

రణరంగశూర-వినరఘువీర। ఘనభగీరథచారిత్ర మును మేరుధీర॥ర॥

పల్లవి.

భ-గీ-రథుండు-భవ్యయశుండు-సగరాత్మజులను-స్వర్గస్థులను జేయు
టకును॥రణ॥ ౧

…సమంత్రివరుల| ధారుణీ-నేల|గనునిల్చి-శీల | మునవన | మునకేగె
చాల॥రణ॥ ౨

…సజాసనుని| వినుతించ-బూని| యనుగోకర్ణమున| ఘనతప-మొనరిం
చెనెగాన॥రణ॥ ౩

అనలంబు-దిక్కు-లనునిల్పి-మక్కు-వను పేయి-యేండ్లు| ఘనతప-
మును జేసెముందు॥రణ॥ ౪

వేంకటాచలవినుత|శ్రీలోల-సంక-టంబులసమసిపోవగ జేయ-వే॥ర॥౫

తోహరా.

ఈ కీర్తినితప-మేమరకుండభ-గీరథుండుచేయంగ |
వారిజాసనుడు-వరములొసగ-హూ-వల్లభునొద్దకురాగ॥శ్రీ॥

వ॥ తనకు ప్రత్యక్షంబైన స్వయంభువుంగని భగీరథుండు చెప్పు చున్నాడు.

హిం-కాపి-ఆదితాళం. (నెమ్మదిగ వినుభార్గవా)

మ్రొక్కు-దర్-జతురాననా-మక్కు-వర్ సుజనావనా|
దిక్కు-నీవేనిక్కముగను-చక్కనిదయనేలుము॥మొక్కె॥ పల్లవి.

నారదాదిమౌనిగణ -నందితపావనచరణ- భారతీమనోరమణ
భక్తజనపాలన ॥మ్రొక్కె॥ ౧

హైరణ్యగర్భలోకేశ- యఖిలపాపౌఘవినాశ- సారహీనభవ
నిర్వాస-సత్యలోకాదివాస॥మ్రొక్కె॥ ౨

వేంకటచలపతిదాస - వినుత|శ్రీనివాసనాభి - పంకజసంభవ
హంస-వాహనమహోల్లాస॥మ్రొక్కె॥ ౩

వ॥ వెండియు భగీరథుండు చతురాననుఁగని, దేవా, సగరసుతుల భస్మరాసుల గంగా ప్రవాహముచే ముంచునటుల జేయుమని ప్రార్థించిన,

మత్తకోకిల. హారిజాసనుఁడాభగీరథు। వాంఛితంబులనిచ్చిశ్రీ
మీరగంగనుఁగాంచినీవిక। మేదినీశునికోరిక।
ధీరభూతలమందుఁజొచ్చియు। దివ్యముగసగరాత్మజు।
ల్యారివిన్న శుద్ధులైదివి। గూర్చిరాగనుఁజేయుమా॥

తోహరా.

కమలాసనుఁడిటు-గంగనుభూలో-కమునకురా శెలవిచ్చి।
ప్రముదముతో భూ-పాలకుగనిదయ-జలికె మోదమును హెచ్చి॥శ్రీ॥

తరళ. నరవరేశ్వర భూమిపైనను। నాకవాహినిగంగభీ।
కరముగాపుముకంగవారిని। కాయభారముబూనసీ।
ధరణినిల్వగ లేదుభక్తిని। దానశంకర వేడుమా।
కరుణతో భరియించునాతడు। గంగపైబడధీరతన్॥

తోహరా.

అనిశెలవొసగియు-నబ్జసంభవుం-డంతర్థానంబైన।
జనపతిఘనతపమును జేసెనుశ-ర్వునిగూర్చియు మోదమున॥శ్రీ॥

వ॥ అప్పుడు భగీరథుం డుమాపతినిఁగూర్చి, బొటనవ్రేలిని నేల మోపి, యూర్ధ్వబాహుండును, నిరాలంబుండును, నిరాశ్రయుండు నై, వాయుభక్షణంబుఁ జేయుచు నొక సంవత్సరము తపంబొనర్చిన, శంకరుండు ప్రత్యక్షుండైన, వినతింపుచున్నాడు.

హిందుస్తానిరాగం ఆదితాళము (శ్రీహరిశ్రీహరిశ్రీహరిభో)

శివశివశివసుర-సేవ్యనమో।భవభయహారణక-పర్దినమో॥పల్లి॥
ప్రవిమలహృదయక-పాలధరాహార।ప్రమథాధిపశ్రిత పాలన మో॥శివ॥

స్మరహరపశుపతి-శశిధరమృత్యుంజయశితికంఠే-శానన మో॥
గౌరీపతిశ్రీ-కంఠరుద్రమృడ-కామారిమహా-కాయనమో॥ శివ ౧
శంకరధూర్జటి-శంభుపినాకీ-స్థాణుమహేశ్వర - శర్వనమో॥
వేంకటచలపతి-వినుతశ్రీశపద-పంకజసేవా-ప్రసితనమో॥శివ॥ ౨

తోహరా.

జనపతియారీ-తినిశివుఁబ్రార్థిం, చినమెచ్చితినంచసియె।
మనుజాధిపకో-రినకోరికని-త్తునుగోరుమునీకనియె ॥శ్రీ॥
కరుణతోడగం-గాపతనంబును-శిరమునధరియింపగను।
ధరణీశుఁడుప్రార్థన జేయగశం కరుఁడదిజేసెదననెను ॥శ్రీ॥

వ॥ ఇటులనానీల లోహితుండు గంగాపతనంబును శిరస్సున ధరియింప సమ్మతించినమీదట,

కళిక. ఏకతాళం.

అమరవాహిని, యైనగంగము-హాకృతిన్నివు, నెత్తిపైసను।
బ్రముదమునదుమి, కియునుస్థాణుని-బలిమిగానక, బలవదొణగెను।
దానియవలే, పనమెఱింగియు త్ర్యంబకుడుతన, జటాజూటము,
బూనికనుబెం, చిననుగంగయు-భువికిరాగల, దగినమార్గము।
సరసముగగా, సకనుశిరముస-దిరిగెబహువ, త్సరములక్కట।
నరపతియుశం, కరునిదనదుమ-నంబునందున, నిల్పివేసట।
లేకమరలద, పంబొనర్పని- లింపముఖ్యుడు, హరుడుకరుణను।
నాకవాహిని, నపుడువిడచెను-సరవరేణ్యుని నెంట,జనగను॥

వచనం. ఇట్లు హిమవన్నందనయైన గంగపినాకధరుని జటాజూటంబునుండి నిర్గమించి భూమిమీదికి లంఘించి భూమిమీందబడు చోటు బిందుసరోవనం బనంబడి, సప్తప్రవాహంబులై, హ్లాదిని-పావని, నళిని, యను మూడు ప్రవాహంబులు తూర్పుగా జనియె,

సుచక్షువు-సీత-సింధువను మూడు ప్రవాహంబులు, పశ్చిమంబుగా జనియె- సప్తమంబైన గంగా ప్రవాహ, మఘునినహంబులం బాప భగీరథు వెంటం జనియె నెటులనిన,

హిందుస్తానిరాగం-ఏకతాళము. (కాంతామూంజహి)

వేంచే-సేగంగ-వేంచేసె॥ సంచితముగ భువికి॥ వేంచేసె॥

మించి, దివినుండియే-తెంచి, శంకరుశిరము-నుంచి, ధారుణికిలం, ఘించి, మెప్పుగాంచి॥ వేంచేసె॥
పల్లవి.

కచ్ఛప, మత్స్యమ - కరవుల, గుంపులు-గంగానది వెంట-గరిం చుచును బలు। స్వచ్ఛమా వారితో-సమరసమున రాగ సంతో-షము నొందె సకలభూతంబులు॥ వేంచేసె॥ ౧

సరసభ, గీరథు - స్యందనంబు వెంట- జనుదెంచెదివిజులు-సంత సింపగను॥ నరులచ్చ, టనుస్నా-నము జేసినిర్గాలి-దురితులైయులరగ-ద్వరితంబుతోడను॥ వేంచేసె॥ ౨

ఒకచోట వేగంబు- నొకచోట. సుడియంబు - లొకచోట, నిమ్నంబు నొకటకుటిలంబు॥ అకలంకముగ వేంక-టాచలపతి నేలుహరి పాదాంబుస-ర్వాఘౌఘ, హరణంబు॥ వేంచేసె॥ ౩

వ॥ మరియును, సరిత్ శ్రేష్టంబగు గంగ, శ్రీమన్నారాయణుని దివ్య పాదారవిందంబున హిమవన్నగంబున జనియించి స్వర్గంబున బ్రవహించి యచ్చటనుండి శివునిశిరస్సున దుమికి యచ్చటినుండి భూవలయంబున కేతెంచి తన పావనంబగు నుదకంబుల స్నానమొనర్చినవారికలుషంబుల నివారింపందలంచి యుత్తుంగరంగత్తురంగ బు౦ ఘుమఘుమారావంబు భవద్వ్యయ కృతాపచార దోష విశేషంబున నిరయగతికిం జనిన సగరనరవర కుమార వర్గంబున

పవిత్రులంజేయ, నుపక్రమించ ననుజ్ఞవడయుటకు మదుత్పత్తి స్థానం దగు భవదీయదివ్య పాదారవిందంబుల సేవింపవచ్చు చున్నదాన నాకోకరి నెరవేర్పుమని కపిలుని బ్రార్థించు చున్నదోయని యుపమింపందగి-సగర మహీమండలాఖండలుని కుమారుల కలుషతండంబుల ఖండించి సుడిబెట్టెదనని సూచింప జేయుచున్నదో యనునటుల సుడులుగాదిరుగుచు మదీయ పావన జలంబులం ద్రావినజనంబులు కలుషంబులన్బాసి పావనులగుదురింక మీ యుద్రేకమును నిలుపుడని పాపసంఘంబులఁబరిహసించు చున్నదోయని యుపమింపందగిన తెల్లని నురుగులతో నమిత వేగంబున జనచు, జహ్నువను మహాముని యొనరించుయజ్ఞవాటి కనుఁదస పావనజలంబులముంచిన,

కం॥ తనయజ్ఞవాటికనుముం। చినకోపంబుతోడ మౌనిశేఖరుడాగం।
గనునోరుదెరచిమ్రింగెను। మనమెరియగజోద్యమందెమనుజా
ధిపుడా॥

సీ॥ జనపతియంతనా। జహ్నుమునీంద్రునిఁ, బ్రార్థింపనాముని, పరమ
దయను।దనదుశ్రోత్రేంద్రియ ద్వారంబులందుండి విడిపించెగంగ
నువేడ్కతోడ।నదికారణంబుగ నాగంగజాహ్నవియనమౌని తన
యగానవనిజెల్లె। మునిశ్రోత్రములనుండి మోదంబుతోగంగ వెడలి
భగీరథువెంటజనియె॥

తే-గీ॥ సగరతనయులున్నరసాతలంబు।
దనుకఖననంబొనర్చిన స్థలములెల్ల।
భస్మరాసులనెల్లను బావనోద।
కములచేముంచిముదమును గాంచెనపుడు॥

తోహరా.

సగరునితనయుల-శవరాసులపై-జాహ్నవిప్రవహించగను।
విగతదోషులై-వేగస్వర్గమును-సగరసుతులుగాంచగను॥ శ్రీ॥
చతురాననుడ-చ్చటికేతెంచియు-జనవరేణ్యుతోననెను।
క్షితినాయకనీ-వతిపుణ్యుండవు-వితతయశుండవుధరను॥ శ్రీ॥
నేరుపుతోడను-నీచే నీ నది-ధారుణికేగెనుగాన।
ధారుణీశభా-గీరధియనని-పేరుగాంచు భువిలోన॥ శ్రీ॥
నీపితామహులు-నేర్పునద్రవ్విన-నీరధియిక మీదటను॥
భూపాలకనీ-భువిసాగరమన-బొలుపారును స్థిరముగను॥ శ్రీ॥

ఉత్కళిక-ఏకతాళము.

మనజనాయకగంగభువనం-బునఁజరించెడునంతకాలము
ఘనముగనుసాగరమునీజగ-తినిఁజెలంగెడునంతకాలము
జనులునీనామమును స్థిరముగ-వినుతిఁజేయుచు-నుందురనుచును
వనజసంభవు డానతిచ్చియు-దననివాసస్థలికిఁబోయెను॥

లయగ్రాహి-ఏక.

అంబుజభవుండు ప్రము-దంబున జనంగరుచి రంబుగ భగీర
థు-డెదంబరమప్రీతిగ్రన్నంబరనదీ సువిమ-లాంబులను సాగరుల-కంబు
లిడి స్వర్గమున కుంబరమ సౌహార్దంబునను బంపె సుర-లంబరమునంద
నయ-శంబుబాగ డంగగద-లెంబుడమి రేడంగనంబుగన యోధ్యకుజ-
నంబులుముదందగఁబు రంబునకు జేరియుసు-ఖంబులనుగాంచెన్।

లయవిభాతి-అటతాళం

అనఘరఘు వీరమును, ఘనుడగుభగీరథుఁడు-మనమలరగంగ
నుఘు, వనమునకు వేదొచ్చినకథను నీకుముద-మునను వినుపించితిని-

జనులెవరుగానిభువి-వినిననిహసౌఖ్యం| బున గలిగి పాపముల-ననయ
మును బాసియును-ఘనమగు శుభంబులను-దనయులను బౌత్రా|ద్యన
వధికసంపదల-గనిపరమ పావనులు-గనుసురచి, రంబుగను-మన
గలరు ధాత్రిన్॥

తోహరా.

కౌశికుసేసా-గరపూరణమును-గంగావతరణ కథను
ఆశతోడవిని-యమితానందము-నప్పుడు రాఘవుడుగ నెను॥శ్రీ॥
మునులు రామల-క్ష్మణులును సంభా, షణలనిలిపిరంతటను
మనములలరని ద్రనుదగ గాంచిరి-ఘనగంగాతటమునను॥శ్రీ॥

కం॥ వేకువను నిద్రవిడచియు| సౌకర్యముతోడ స్నానసంధ్యాదులనా
లోకపవిత్రులుదీర్చి| ప్రాకటముగ గంగ దాటిబయనముగాగన్॥

వ॥ అంత వారు నావనెక్కి గంగను దాటి యుత్తరముగా నడచి విశాలాపురంబును జేరినమీదట శ్రీరామచంద్రుండు విశ్వామిత్రు నడుగుచున్నాడు.

క॥ మునివర యీపుర మెవరిది| ఘనులెవరీపురిని క్షేమకరముగ బరిపా
లన మొనరించెద రిప్పుడు| వినగోరెద దెల్పుమనఘ వేడుక
తోడన్॥

వ॥ అని యడిగిన విశ్వామిత్రుం డిట్లనియె.

హంసధ్వని-ఆది. (మది నెరనమ్మితి భారతి.) వలె.

వినుపించెదవిను రాఘవా-నీకు-వినుపించెద॥
మును కృతయుగమున-దనుజులు దేవత-లును దామమరులుగాగ॥
ఘనులప్పుడు పాల-కడలి మథించిరి-మనముల బ్రీతి జెలగ॥విను॥

పల్లవి.

గిరివరమగు మం-దరమును గవ్వము-సరుసుగ జేసియు వేగ॥
సురుచిరముగ వా-సుకిని త్రాడుగను-జుట్టిరిగిరికిని బాగా॥విను॥ ౧
విడువక నారలు-వేయియబ్దములు-కడలిని దరచిరి హెచ్చి।
కడుభక్తిని వేం-కటచలవరగుడు, గంజాక్షుని మది జేర్చి॥విను॥ ౨

కం॥ దనుజులు శిరమునఁ బట్టిరి। అనిమిషులును దోకఁ బట్టి రబ్ధిని దరువన్।
మని మొరియఘసికి వాసుకి। ఘనమగు హాలాహలములను గ్రక్కెను వేగన్॥

తోహరా.

ఆ విషమపుడా-యసురులసురసిచ-యములను బహు బాధింప।
భానజనైరని-ప్రార్థన జేసిరి-యావిషమును భరియింప॥శ్రీ॥
శ్రీహరి వేంచే-సియు వేగంబున-శితికంఠునితోననియె।
నీహాలాహల-మింపుగ జేకొను-మీశ్వర వేగంబనియె॥శ్రీ॥
అమర జ్యేష్ఠుడవు- హాలాహల మిపు-డగ్ర పూజ గొనుమనియె।
సమరుల కోరిక-లలర జేయుమని-యంతర్ధానంబయ్యె॥శ్రీ॥

తే గీ॥ జలజలోచనునాజ్ఞనఁ జంద్రమౌళి
విషమునంతయు భక్షించె వేడ్క మీర
గంఠమందునిల్పినకారణమున
గరళకంఠుడు నాఁ బేరుఁ గాంచె ధరను॥

వ॥ ఇట్టుల శంకరుండు హాలాహలమును నివారించిన,
జేగడ లేక హిందూస్తాని రాగం-ఆట(కాంతుమూపూసదాజాచ్చి)
దేవదానవులపుడు కోరిక-దీరఁగడలిమథించిరి।
చాపుఁబుట్టుక లేకయుండగ-సంభ్రమంబుల మీరిరి॥దేవ॥ పల్లవి.

క్షీరవననిధిలోనడగనివ-సించుజలచరసంఘము।
ధీరతనువిడనాడియునః నలు-దెసలకేగెను వేగము॥ దేవ॥ ౧

ఒకరినొకరును బిలుచుకొనినా-రోర్పునేర్పులుమీరను!
ప్రకటముగ వననిధిని దరువగ-బర్వతముబరువయ్యెను॥ దేవ॥ ౨

కట్టువదలగఁగట్టువేగ మె-కడలిలోపలమునుఁగగ।
బట్టుగా శ్రీవేంకటాచల-వరదు శ్రీశుని వేడగ॥ దేవ॥ ౩

వ॥ మందరపర్వతము పట్టువదలి పాలకడలియందు పాతాళము నంటిన దేవతలు శ్రీమన్నారాయణుని ప్రార్థించిరెటులనిన

తోడిరాగము-రూపకము-ఏజాతి-(రామని నె.)

వాసుదేవ, భక్తపాల-వారిజాక్ష గోపాల
దాసపోష, పాహిమాం శ్రీ-వాస-భూస-తీస-ఖాస-శ్వేశ॥ వాసు॥

మానిజనని, కామ, ఖగ-యాన మేఘశ్యామ, దుష్ట।
దానవగణభీమ, సురని-ధానపరంధామ-సత్యకాను-లోకకామ॥

శ్రీనారాయణసకలసు-జనతారక, బుధతోషక।
దానవదళనా-సామ-గాన-లోల-హేమ-చేల॥ వాసు॥ ౧

సూరిజనోద్ధారా, భవ-దూరా, ఘవిదారా, బుధ।
తారకరణశూరా-వర-క్షీరోదవిహారా, ఘన-నీరదసుశరీర।

కరుణాకర వేంకటచలవర-దార మేశ-వారణదుఃఖవి।
దారణసుజనా-ధార-తార-హార-మేరు-ధీర॥ వాసు॥ ౨

తోహరా.

అనిమిషులును బ్రార్థన సేయగ శ్రీ, హరియచ్చటికరుదెంచె।
ఘనమగుకూర్మా, కారముగైకొని, గట్టునవీపుననుంచె॥ శ్రీ॥
తనహస్తము చే, తనుమందరగిరి, కొననుబట్టివేగమున।
వననిధినిమధిం, చెనుసురదానవ, వరులగూడి మోదమున॥ శ్రీ॥

వ॥ వననిధినిటులమథించగ।ఘనదండ కమండలములు గైకొనిజ
నియిం। చెనఁధన్వంతరిముదమున।ననిమిషవరులకును వైద్యుఁడ
య్యెనతండు॥

వ॥ అంత క్షీరసముద్రంబున,

సీ॥ అప్సరసలుపుట్ట నమరులు దనుజులు-పరిగ్రహించిరి దమ పరి
చరులుగ। సురకధిదేవతవరుణకన్నియపుట్ట-ననిమిషులంది దా మైరి
సురలు।ఉచ్చైశ్రవముపుట్టనురువడిజేకొనె-శక్రుఁడు దానినిసంతసమున।
కౌస్తుభమణిపుట్ట గమలేశుడు గ్రహించ-గళమున ధరియించెఁగౌర
వమున॥

తే గీ॥ అమృతమంతటబుట్టెనా-యబ్ధిలోన।
దేవదానవులందఱు-దీవ్రముగను।
మాకుమాకనిబహువిగ్ర-హంబుతోడ।
శీఘ్రముగద్వంద్వయుద్ధంబు-జేసిరపుడు॥

హిం-కాపిరాగము-ఏకతాళము.

(నీతోటిమాటలునాకేలరాసామి, నాతోటిమాటలునీకేలరా)

శ్రీపతి-మోహిని-రూపంబు-ధరియించి నాపాల-వెల్లిస-మీపమున॥
చూపుల కాముని-తూపుల మఱపింప।నింపును సొంపును-దోపగ
జూపగ॥శ్రీ॥

ఆరామరూపంబు-నారాక్షసులుజూచి-కోరికలూరనిచ్చేష్టులైన
నారాయణుఁడుధృతి-మీరనమృతమను।రారులకొసగెను గోరిక
దీరగ॥శ్రీప॥

నిగ్రహమున దనుజు-లు గ్రతరాగ మ-హోగ్రాస్త్రముల
నత్యుదగ్రతగానుగ్రుడై హర్యసు-రాగ్రణులపై బంపి-యాగ్రహమున
వారి ననిద్రెళ్ళ జేసెను॥శ్రీప॥౨

జగతిని వేంకట-చలవరదుడు శ్రీశు, నగణితదయనమృతము నుదార్చిగి। మగటిమితో సురలు పగగొనియును ఘోర, ముగన సురులబహు తెగువను జంపిరి॥ శ్రీప॥ 3

తోహరా.

ఈరీతినినమ-రాదులెల్లబహు-ధీరతజంపగబడిన।
వారితల్లిదితి-వగచికాశ్యపుని-జేరియుబహుదుఃఖమున॥ శ్రీ॥
అనిమిషనాథుని-ననిలోననుజం-పనుబలమునుగలవాని।
తనయునినాకతి-దయచేనిమ్మని-వినుతిజేసెగాశ్యపుని॥ శ్రీ॥

వ॥ అంతగాశ్యపుండు దితిం గని కరుణించి యిట్లనియె,

కం॥ ఒక వేయబ్దంబులునీ।
విక శుచివై తపముజేయు, మింద్రగనీ కో।
రిక దీర్చెడు పుత్రుం డొక।
డకలంకముగా జనించు, నంబుజనయనా॥

వ॥ మఱియు వ్రత కాలంబున నీ వశుచివైన నీ కోరిక ఫలింప నేరదని జెప్పిన,

సీ॥ ఈకుశప్లవనమున-కేతెంచిదితితప-మొనరించె బుత్రుకై యోర్పుతోడ, శక్రుఁడదియెఱింగి చను దెంచిదితికిని సకలోపచారముల్సలుపుచుండె। నశుచియౌ కాలము-నాసించియుండగఁబదితక్కువగ వేయి-వత్సరములు। కడచిన పిమ్మటఁగాలవశంబున-శిరమువ్రాల్చిన గాళ్ళ-జేర్చిదితియు;

తే॥ గీ॥ నిద్రబోయిన శక్రుఁడు-నేర్పునదితి।
గర్భమునుజొచ్చి సప్తశ-కలములుగను।
వజ్రమునఁబిండమునఁగోయ-వగచెదితియు।
మారుదోమారుదశ్చేతి-మాన్యచరిత॥

వ॥ అంతట శక్రుండు తన పెద్దతల్లియగు దితి యెదుటనిలచి, యమ్మా, నీవశుచివైన కారణంబున నేనీ పని నొనర్చితి ననిన దితి తన పొరబాటు నెఱింగి కాలవశంబని శక్రునేమనజాలక నీవు పిండము నేడుశకలములుగా ఖండించిన కతంబున నేడుగురుపుత్త్రులుగలుగుదురు వారు సప్తమరుత్తులనబడుదు రందొకడు బ్రహ్మలోకంబున నొక డింద్రలోకంబున నొకడాకాశంబునందక్కిన నలుగురు నాలుగుదిక్కులను జరింతు రందు కంగీకరింపుమనిన దేవేంద్రుండు సమ్మతించి వారి నేడుగురినిం దన వెంటదీసుకొని దివంబునకరిగె. పిండమేడుభాగములుగ ఖండింపబడిన కారణముచే బలముతగ్గి శక్రసమానబలంబు వారలకు గలుగదయ్యె నీయేడుగురే సప్తవాయువులని జెప్పబడుదురు. ఇదియే దితి తపంబొనర్చిన స్థలంబు. మఱియును.

తోహరా.

విన మిక్ష్వాకుని తనయుడలంబుసు-డను నృపవరసుతుండైన।
ఘనుండు విశాలుం-డను రాజ్పుర-మున నిర్మించెముదమున ॥శ్రీ॥
అనఘవిశాలం-బనిపిలువగబడు-ననయంబీపురధరను।
మును విశాలుచే-తను నిర్మింపబ-డినదను కారణమునను॥శ్రీ॥

వ॥ ఆ విశాలనృపవరుని వంశక్రమంబున దెలిపెద నాకర్ణింపుము,

సీ॥ హేమచంద్రుండు పుత్త్రుండు హేమవిశాలున - కతనికి సుచంద్రు,
డగున సుతుడు।ధూమ్రాశ్వుండతనిసు-తుండు సృంజయుడా నృ,
పాలుని తనయుండు పావనుండు।ధరసహదేవుండా-తనిపుత్త్రుండు
కుశాశ్వుండా నృపవరుపుత్త్రుండరయ సోమ।దత్తుడాతని ప్రియ,
తనయుండు కాకుస్థు-డతనినందనుండా ధూమ్రుండవనిలోన।

తే॥గీ॥ ఆమహాబాహుసకుసుతు-డైనసుమతి।
యను నెడునృపవరుండీపురి-నందముగను।

రాజ్య మొనరించుచున్నాతు-రఘుకులాబ్ధి।
సోమ ఘననామ శ్రితజన-కామ రామ॥

తోహరా.

అని యీరీతిని-మునివరుఁడా రా-మునికి జెప్పుచుండగను।
ఘనుఁడగు సుమతి యు-గౌశికునొద్దకు-జనుదెంచెను ముదమునను॥ శ్రీ॥
పూజించెను నా-రాజవరుఁడు ముని-రాజుల నందర వేగ।
రాజకుమారుల-రామలక్ష్మణుల-దేజముఁగని మునినడుగ॥ శ్రీ॥

కమాజు-ఆదిలాళము. (ఈకథవిను)

ఈఘను లెవరిల-న_ మోఘ తపోబల॥ ఈఘ॥
ఈఘనులు-శ్లాఘనులు-అఘహరులు। మేఘ-స్వన గంభీర మృదూక్తులు।
॥ఈఘ॥
యావనులు-దేవసముత్రాపీరల్ । ధీవరు-లేవహి-మీవశు-లైరిపు।
॥ఈఘ॥ ౧
రూపరులు-చూపరులు-భూపతులు। ఏపగి-దీపుర-మేపున-జేరిరి
॥యీఘ॥ ౨
చంద్రార్క-సామ్యులును-చంద్రవంశ-లింగో-పేంద్రుల-యందము
దోచెడి॥ యీఘ॥ ౩
ఘనులక్ష్వీ-నులబోలి మణివర భూ।షణులై శుభలక్షణులై-యొప్పెడి
॥యీ॥ ౪
శంకర సే-వితుశ్రీ వ-త్సాంకువలె । వేంకటాచల-పతి- వినుతులు-
సుందరు॥ ఈ॥ ౫

వ॥ అని యడిగిన విశ్వామిత్రుం డిట్లనియె,

తోహరా,

రామలక్ష్మణుల-రాక సవిస్తర-మామునిపతి వినుపించె।
భూమీశుండా-రామలక్ష్మణుల-ప్రేమతోడ బూజించె॥ శ్రీ॥

ఆరాతిరివా-రచ్చటనిలచియు-నరుణోదయమున లేచి।
కూరిమిసంధ్యలు దీరిచియుబయ-ల్దేరిరిమిథులనుజూచ్చి॥శ్రీ॥

కం॥ మునివరుఁలు రామ లక్ష్మణు ।
లనఘుంబగు మిథిలజూఁచి యానందమునన్ ।
మనమలర మెచ్చుకొనుచును ।
ఒనిగనికొక వనముపురము, సామీప్యమునన్ ॥

వ॥ మిథిలానగర సమీపంబున నొక యుపవనంబును గాంచి
శ్రీరామచంద్రుండు విశ్వామిత్రముని చంద్రమునడుగుచున్నాడు.

హిం॥ కాపి. ఆట. (రమ్మనిపిలచితె, రాడేవో చెలియరో) వలె.

ఈవన మెవరిదో - యెఱిగింపుదయతోడ॥
భూవలయమునసొం । పుగగనుపడుఁజూడ ॥ఈ॥ పల్లవి.

చందనసంతాన - చంపక - వట - వకుళ - మందార-
చూతపిచు - మందపన, సలుగల ॥ఈవ॥ ౧

మల్లెలు-జాజి చే-మంతిసుర-పొన్నలు-మొల్లలు-సంపెంగలు-
మొగలిపు, పువ్వులుగల ।ఈవన॥ ౨

శుక కోకిలక్రౌంచి-శోభన-హంసశా - రికబర్హి - శాకుంత-
బకగరుడ-ములుగల ॥ఈవ॥ ౩

వేంకట, చలదాసవినుతుడు- శేషప-ర్యంకుప్రియంబులౌ,
పంకజం- బులుగల॥ఈవ॥ ౪

వ॥ అనినగౌశికుండు శ్రీరామచంద్రునికిట్లనియె॥

కాంబోధి ఆట-(అత్తవారింటికి అంపేరుమావారు.)

శ్రీరామగౌతము-డీరమ్యాశ్రమమున-దారనహల్యగూడి॥
కూరిమితోను సం-సారము జేయుచు-నారూఢిగను దప-
మాచరించెనుమును॥శ్రీరామ॥

ఆమునిస్నానార్థ-మైజనిన తరుణమున-నాముని పర్ణశాల।
గామపీడితుండై సు-త్రాముండు జేరియు-నా మోహనాంగియ
హల్యను గలసెను॥ శ్రీరా॥ ౧

గౌతముండరుదెంచి-కనెమునివేషుబురు-హూతుని గోపమున॥
నీతికాదని బలా-రాతి వృషణములను-భూతలముప బడ-
నాతపసి శపియించె॥ శ్రీరా॥ ౨

అతికోపమున నాయ-హల్యను దిట్టని-రాలంబవైమెతరించ॥
సతతము వాయు భ-క్షణ జేయుచును భస్మ-శాయినివైయదృ
శ్యముగనుండుమనుచు॥ శ్రీరా॥ ౩

రాముని పాదప-రాగము సోకగ-నీవెను పావనవై॥
నేమముతోడను-నీరూపమును గలుగు-క్షేమముగను నన్ను-
జేరుదువని బలికె॥ శ్రీరా॥ ౪

వేంకటాచలదాస-వినుతా శ్రీరఘురామ-గనహల్యగావు॥
పంకజాక్షిని నీ-పాదపరాగమున-బావని జేసియు-బాలించు
దయతోడ॥ శ్రీరామ॥ ౫

సీ॥ శక్రుని మునిపత్ని శాపంబుబెట్టిన, వెంట నేనింద్రుడు విఫలుడయ్యె। పితృదేవతలకు సంప్రీతియజ్ఞముల్లన్, ధన్యయంబ్లోసంగు మేషాండములను। దెచ్చి దేవతలంత దేవేంద్రునకు వృషణములుగా జేసిరి నాణ్యమొప్ప। నదిమొదలుగ యజ్ఞమందు మేషముల్లన్, వృషణహీనముగ నర్పింతురవని॥

తే.గీ॥ భర్త శాపంబుచేతన భస్మశయన।
యైయహల్యయు నీతన మందునున్న।
దిపుడు గనుమని శ్రీరాము నింపుమీర।
బిసికొనిపోయి చూపెనా దేవినపుడు॥

తోహరా.

రామునిపాదప, రాగగాలియపు, డామగువకుసోకగను
క్షేమముగనుగాం, చెనునిజతెనువును, భూమిజనులు మేలనను॥ శ్రీ॥
మునిపత్నికి వం, దనమునురాముడు, మసమలరగ జేయగను
ఘనభక్తినివం, దనముజేసెరా, మునకహల్యయంతటను॥ శ్రీ॥
తనశిరమునురా, మునిపదములపై, నను మోపిపరాగమును
ఘనముగదనశిర, సునదాల్చియుబా, వనియయ్యెనుదగధరను॥ శ్రీ॥
అంతటరామున, కర్ఘ్యపాద్యమిడి, యర్చించెనువినయమున
సంతసమునరు, చ్యంబులైనఫల, సముదయమొసగెముదమున॥ శ్రీ॥

వ॥ ఇటుల నహల్య రామునిఁ బూజించి యాతిథ్యంబిడి రాముని వినుతించుచున్నది.

కాపిరాగం-ఆది.

రామాశ్రీరమణీ మనోహరా। ప్రేమనేలుపరం ధామసత్యకామా ॥రా॥
నీపాదరజమున నేబవిత్రనైతి। కాపాడుమినకుల దీప, భూప, శ్రీప ॥రా॥
నారాయణహరి, నీరేజనయన। క్షీరోద లీలావి-హార, మేరుధీర॥రా॥
వేంకటాచలదాస, వినుతహృషీకేశ। సంకర్షణ శేషప, ర్యంక, నిష్కళంక॥రా॥

అమీరుకళ్యాణిరాగం-రూపకం.

ప్రసన్నరాఘవా భవా, నివా, సవా, బ్జభవవినుత॥ ప్ర॥
లసత్పద్మనేత్రకనక, వసనమహా, దేవపూజిత॥ ప్ర॥
పరాత్పరపరమపురుషనృవరా, మురహారభవభయవిహార।
కర్దివపావన, నిరంజన, నిగమవిహారా॥ ప్ర॥

రమాధవరఘుకులజనిగమాం, తవిదితఖగగమన।
క్షమాధవశమాదిసుగుణాకర, పరంధామా॥ ప॥
ఘనాఘన నిభశుభతనుసుజనా, వనవేంకటచలమనా।
శ్రియజనార్ధనసనా, తనస్పృశసుదర్శనా॥ ప॥

కృతి-నాటకరం-రూపకం. (సుజనదీవనా.)

విబుధసేవితా-రామా-విశ్వపూజితా॥రామా॥
త్రిభువనావృత-పద-త్రిజగవందితా।
శుభదాయక-సుజనావన-ఇభవరస్తుత॥రామా॥విబుధ।
సారసాక్ష-సాధురక్షా-సాగరజాపేక్ష।
నారదార్చితపద-నగరిపుస్తుత॥
వీరరాక్షసవిదారణ-వేంకటాచలావన రామా॥విబుధ।

పంచచామరములు.

సరోజవంశసంభవా భు-జంగ భూషణావనా।
నిరంజనావినీలగాత్ర-నిర్వికల్పశ్రీధరా।
పరేశ రామభద్రపీఠ-వాసనాజనేశ్వరా।
పరాకుకాపలేయ రామ-పాహిమాంపరాత్పరా॥ ౧
ఘనాఘనాభదేహభక్త, కామితప్రదాబుధా।
వనారమాపతీసురేశ-వారిజాక్ష శ్రీజనా।
ర్ఘనాభవాబ్ధి తారకాధ-రాసతీమనోహరా।
మునీంద్రవంది తానవద్య-మోక్షసంప్రదాయకా॥ ౨
ఘనంబులై ఘోరపాప-కర్మరాలనేభువిన్।
నినుంగనుంగొనంగగల్గె-నేబవిత్రనైతినిన్।
మనంబునందువేడుకొందు-మాసవేశనాపతిన్।
గనుంగొనంగజేసినన్ను-గాపుమోరఘూద్వహా॥ ౩

కీర్తన, జంఝూటి, లేక, బేగడరాగం, ఆదితాళం.

(ఏరాప్రాణాపరా, కోరికదీర్చకనన్నే చెద)

రామా, రాకొమరా, ప్రేమతోఁ బ్రోవుమునన్నీశ్రీకర।
రామతారకనామసజ్జన-కామనామ, నోరథమియ్యర॥ రామా॥
నీపదంబులప్రాపుగోరితి, శ్రీప, పాప, తాప, విదారణ॥ రామ॥
నారదప్రియ నేరమెన్నకు, ధీర, శూర, వారణసన్నుత॥ రామా॥
వేంకటాచల, సంకటంబుల, నింక, శంక, లేకనుఁదోలర॥ రామా॥

క॥ ఈతీరుననారాముని। జేతులు మేడ్చియునహల్య సేవించి వెసన్। బాతకరహితయుగానా। గౌతముఁడరుదెంచి రాముఁగనె హర్షమునన్॥

వ॥ గౌతమమునికి శ్రీరామలక్ష్మణులు నమస్కరించి రంత నా మునిచంద్రుండు శ్రీరామచంద్రుని స్తోత్రము జేసె నెట్టులనిన,

దండకము.

నానావిధానంతరూపా, వినిర్ధూతపాపా, సురారాతిభీమానవద్యప్రతాపా, నరాకారవాణీశ సంస్తోత్ర, శ్రీరామ హే సత్యకామా, పరంధామ శ్రీమానినీమానసాసక్త కామాంధ, రానాథ నారాయణా భక్తపారాయణా మానిసంత్రాణ నిర్వాణసంధాయకా శ్రీధరానంత, నానావిధాస్తోక లోకేశ సర్వేశ చండప్రభామండితానేక మార్తాండకోటిప్రతీకాశ, మీనావతారా సమామ్నాయనిర్వాహకా, కూర్మరూపాహిరణ్యాక్ష ప్రాణాపహా, సూకరాకారమానాథభక్తావనా, నారసింహామహాకాయ ప్రహ్లాద సంరక్షణా,

వామనా చక్రహస్తా, ధరనాధసందోహగర్వాపహా, భార్గవా, తాటకాప్రాణసమ్మర్దనా శ్రీకరారామభద్రా, సురానీకసంరక్షణా, కౌసలేయా సురేశా మునిస్తోసతప్రీపాతా, లత్పద్మనేత్రా, మునీనాంని। దానా-ఘృణాపారవారా, సుదా మేరుధీరాభవత్పాద పద్మం, భజేరామచంద్రా, సమస్తేనమస్తేనమః॥

మ॥ ఈరీతిని గౌతమముని శ్రీరాముని బ్రార్థించి, యర్ఘ్యపాద్యాదు లర్పించి, సుపక్వఫలంబుల, శ్రీరామలక్ష్మణుల కాతిథ్యంబిడిన, నారామలక్ష్మణులు, గౌతముఁడు నహల్యయు నర్పించిన పూజలు, నతిముదంబునఁగ్రహించిరి.

తోహరా.

గౌతముఁడునుదన కాంతనహల్యను-గైకొనిచ నెముడమునను।
నాతాపసిపై-నమరులుకుసుమము-లతిముదమునజల్లగను॥శ్రీ॥
మునివరులును లక్ష్మణుఁడును రాముఁడు-జనిరంతట మిధిలకును।
జనకుఁడుయజ్ఞంబును జేసెడు శా-లను జేరిరి ముదమునను॥శ్రీ॥

ప్రహరణకలితవృత్తము.

పనజభవనుతం వనచరవసపం।
వననిధి ప్రణుతం-వనజజపప్రియం।
ప్రణవప్రఫణితం పనదనవనిభం।
ఫణిపప్రతిప్రణుతం-ప్రణుతసుప్రణధిం॥

నౌమి.

(ఈవృత్తములోని మెనిమిదిపాదములలో నేపాదమునుండిచదివి నను కందపద్యములుగా నెనిమిది కందములు నడచును.)

శా॥ శ్రీరామాయణబాలకాండమున నిశ్శేషంబుగాఁ బార్వతీ
నారీరత్నకథాప్రసంగమును ధన్యంబైన శ్రీగంగస।
చ్చారిత్రం బునహల్యరాముదయచే-శాపంబులన్బాయుటల్।
శ్రీరామార్పణమంచుఁ జెప్పితిదయన్జేకొమ్ము నారాయణా॥

తోహరా.

పలుమరు మన్నేపల్లి వేంకటాచలపతి శ్రీరాములను।
దలచి చెప్పె విబుధులు దయచే దప్పులు మన్నించుడు ధరను॥శ్రీ॥

ఇతి శ్రీమద్భగవతా ద్భాగవచార్య దాసానుదాస మన్నేపల్లి
వేంకటాచలపతిదాస విరచితంబగు శ్రీరామచంద్రలీలాత
రంగిణి యను హరికథయందు బాలకాండమున
బార్వతీదేవిజననకథాప్రసంగంబును గం
గావతరణంబు నహల్యా శాపశమ
నంబునుంగల చతుర్థస్తరంగము
సమాప్తము.

శ్రీ

శ్రీయైనమః.

శ్రీమతేనారాయణాయనమః.

శ్రీగురుభ్యోనమః.

శ్రీసీతారామచంద్రలీలాతరంగిణి.

పంచమస్తరంగము.

కం॥ శ్రీరఘువీరాభవహార। కారుణ్యకృపాసముద్రకలుషవిదారా।
మారజనక మందరధర। నీరజనయనానమోస్తునిగమవిహారా॥

సురట-ఆదితాళం. (మాకులమునకిహ)

మంగళమినకుల-మణిపరాత్పరరామ ॥మంగళం-జయ-మంగళం।
గంగాధరవినుత-కాలమేఘశ్యామ॥ మంగళం-జయమంగళం॥ పల్లవి.
జానకీరమణ-సజ్జనగణపరిపాల॥ మంగళం జయమంగళం।
శ్రీనివాససుర-సేవ్యసద్గుణశీల ॥మంగళం జయమమంగళం॥ ౧
వనధిగంభీరశ్రీ-వత్సకౌస్తుభవక్ష॥ మంగళం జయమంగళం॥
వనజాసనవినుత-వరమౌనిజనపక్ష ॥మంగళం జయమంగళం॥ ౨

అంగజజనక వి - హంగపరతురంగా మంగళం జయ మంగళం।
మంగళదాయక-మహితశృంగారాంగా॥ మంగళం జయమంగళం॥ ౩
రావణాంతక శ్రీ- రమణావాసుదేవ॥ మంగళం జయమంగళం॥
శ్రీవసుధాధవ - శ్రితజనసంసేవ్య॥ మంగళం జయమంగళం॥ ౪
వేంకటాచలదాస-వినుతనారాయణా॥ మంగళం జయమంగళం॥
పంకజాక్ష పరమ-పావనభవహరణా॥ మంగళం జయమంగళం॥ ౫

కీర్తన-మంగళహారతి (రంగానికిదె మంగళం.)

సీతానికిదె మంగళం-జగదేకమాతానికిదె మంగళం॥ పల్లవి.

సీతా-లోక - విఖ్యాతా-సుజనపు, సీతా-సంపత్ప్ర-దాతా-
ఋషిపారిజాతా-భూజాత॥ సీతానికిదె మంగళం॥ అనుపల్లవి.

జననీ-సరసిజ, నయనీ-హరివక్ష-సదనీ వరగజ-గమనీ-
కమలవి-హారిణీ-భూజాత॥ సీతా॥ ౧

మాని, జనసం, త్రాణీ-వారిజ, పాణీ-సుందర వేణీ-
శ్రీహరి-రాణీ-భూజాత॥ సీతా॥ ౨

సూరి, జనహృద్వి, హారీ-దురితవి, దారీ-మణివర-ధారీ
సుజనోద్ధారీ-భూజాత॥ సీతా॥ ౩

కమలా-శ్రీవేంక, టచల-దురితభి-ద్విమలా-పుణ్యప-
రిమళా-శ్రీహరి-మహిళా-భూజాత॥ సీతా॥ ౪

తోహరా.

శ్రీరామాజయ-సీతారామా-శ్రీరఘురామాయనరే।
శ్రీరామునిశుభ-చారిత్రంబిది-శ్రితజనులారా వినరే॥ శ్రీ॥ పల్లవి.

శ్రీరాముఁడుకౌ-శికుఁడులక్ష్మణుఁడు-కూరిమింతోడఁ దవేగ।
చేరిరీమిథిలకుఁ-క్షేమముగను ముని-వరులగూడి ముదముగ॥ శ్రీ॥

కం॥ జనకుడు యజ్ఞమొనర్చెను । ఘనతరమగు యజ్ఞవాటి-కను జేరియునా యనఘులు విజనంబును జల|మునుగలమొక చోట మోదమున నిలువంగన్

తే.గీ॥ కౌశికుడు మొదలగు ముని-కాంతులేగు|
దెంచిరనివిని జనకుండు-తీవ్రముగను|
ముందుపౌరోహితుఁడు శతా-నందుఁడేపు|
మీఱనడువగ జనుదెంచె, మెప్పదోప॥

తోహరా.

అవనీశుఁడు కుశికాత్మజునకుదగ నర్ఘ్యపాద్యములనిచ్చి|
సవినయమునబూ, జలు జేసియునా, సనమిడె మోదము హెచ్చి॥ శ్రీ॥
ఒకరినొకరువిన, యోక్తులఁ గుశలము, లొప్పుగనడిగిరిదగను|
సకలమునులుల-క్ష్మణుడు రాముఁడా, సనములగూర్చుండగను॥ శ్రీ॥
అవనీశుఁడు కుశి, కాత్మజుగని యుగ్ర-తాంజలుఁడై యఘడనెను॥
భువినేధన్యుఁడ, బూజ్యుఁడనైతిని, తవసందర్శనమునను॥ శ్రీ॥
సవనంబిచటను-జరిగెడుబది రెం- డవదివసము నందునను|
దివిజులు భాగా-ర్థనులై వత్తురు, తివిరి చూడఁదగుఁదయను॥ శ్రీ॥

వ॥ అంత జనకమహారాజు విశ్వామిత్రుని సమీపమున సుఖాసీనులై యున్న శ్రీరామలక్ష్మణులంగని కౌశికునడుగుచున్నాడు.

కీర్తన. కమాజురాగం-ఏకతాళం-(పోపొమ్మనె-పొమ్మనె)

వే-వేగమె-వేగమె- దెల్పుమునాకు వే-వేగమె-వేగమె॥పల్లవి.
వేవేగ, ముగదెల్పు - మీవీరులెవ్వరో - దేవేశులే మైన దివినుండి,
వచ్చిరో॥ వే॥అ॥

సౌందర్య,మున (జూడగ-నశ్వినులకంటె, సుందరులు, గను
దోచెగా! యిందుసూ,ర్యులుదివి, యందువెలి, గడికీర్తి-నింపు వెలిగ
డీవీర-లెందుండి, వచ్చిరో॥ వే। ౧

గజసింహగ-తిదోపగా-శార్దూల-వృషభగతిపీరు - లైదోచె
గా। త్రిజగద్భ-యంకర దివ్యధ-నుఃఖడ్గ: దివ్యశస్త్రాస్త్రతూణీరధా
రులెవరో॥ వే॥ ౨

పరస్పర ముతుల్యులు-పద్మాక్షులును- వరకాక-పక్షధరులు-
ధరనెవరి-పుత్రులో-వర వేంకటాచల-వరదులై నట్టి శ్రీ-నరనారా
యణులేమో॥ వే॥

వ॥ అనిన విశ్వామిత్రుండిట్లనియె.

కీర్తన. హిందూస్తాని- ఆదితాళము- (శ్రీహరిశ్రీహరి)

దశరథపుత్రులు, ధరణిపతే। విశదముగనువిను-విమలమతే।
శశివదనులుబల-శౌర్య విక్రములు-దశదిశలేలెడి-ధన్యులు వీరలు
॥దశర॥పల్లవి.

రామలక్ష్మణులు, రవికులజులు బహు- తామసంబునను।
దాటకి నేసిరి, ధీమసమున మొ-త్తిలిమారీచుని, బామరుడైన సుబా
హుని జంపిరి ॥దశరథ॥

శూరతవీర్యము, జూసియు జ్ఞమును-దాశరథగాచియు । దరలిరి మీపురి।దారినహల్యను-గయ చేశాపము, దీర జేసిముని-వీరుని జేర్చిరి ॥దశ॥ ౨

అగణితప్రీతిని-హరుని విల్లుజూ డగవచ్చిరినా। దగు ప్రేరణ మున-జగతిని వేంగట చలపతి సేలెడు-ఖగ రాడ్గమనుని, కరుణను ముద మున॥దశ॥ ౩

వ॥ ఈవిధంబున విశ్వామిత్ర మునీంద్రుండు జనకమహా రాజేంద్రునితోఁ జెప్పిన వాక్యంబులను జనకుని పౌరోహితుండును గౌతముని జ్యేష్ఠ కుమారుండైన శతానంద మహాముని యాకర్ణించి కౌశికునితో నిట్లనియె.

తోహరా.

మునివరశ్రీరా, మునిగాంచియు నా-జనని యహల్యముదమున।
ఘనమగు శాపం, బును బాసియు బా, వనిమైనిజ దేహమున॥శ్రీ॥
సుమములరాముని సుందరపదముల, సురుచిరముగ బూజించి,
ప్రముదముతోదన. భర్తయైన గౌ-తముజేరెను ప్రణుతించి॥శ్రీ॥
చనుదెంచెనునా, జనకుడు గౌతము-డనఘుని రాముని గనె।
మనమలరగ రా-మునిబూజించెను-ఘనయాతిథ్యంబిడెను॥శ్రీ॥
మునివరశ్రీరా-మునిమీరిచ్చట-కును దెచ్చినకతమునను।
జనవందితనా-జననియుశాపం-బును బాసెను ముదమునను॥శ్రీ॥

వ॥ అనినగౌశికుండు శతానందునితో నిట్లనియె.

క॥ నీజననీజనకులురవి। తేజునిశ్రీరాముగనియు స్థిరచిత్తమునన్।

బూజించిచనిరిముదమున| నే జేర్చితి నీదు జనని నీ జనకుని
తో॥౬॥

వ॥ అపుడు శతానందుం డామాటలువిని సంతసించి కౌశికుని పార్శ్వంబున గోటిసూర్య ప్రభామండితుండును మకరకుండలగ్రై వేయక హార కేయూర కటక శ్రీవత్స కౌస్తుభ ముక్తాదామోదర బంధన కాంచీగుణ నూపురాద్యనేక దివ్యాభరణ భూషితుండును బీతాంబరధరుండును మేఘశ్యామల వర్ణుండును గంభీరాంభస్సముద్భూత సుమృష్టనాళ రవికర వికసిత పుండరీక సదృశామలాయతేక్షణుండును శంఖ రథాంగకల్పక ధ్వజారవిందాంకుశ వజ్రలాంఛన చరణ యుగళుండు నాజానుబాహుండును విశాలవక్షస్థలుండును గంబుకంధరుండును గాకపక్షధరుండు నర్ధచంద్రాకార సదృశవక్షనుండును బూర్ణ చంద్ర నిభాననుండునైన శ్రీరామ చంద్రునింగాంచి విస్మయంబంది, హేపరమపావనా । నీదివ్యమంగళ విగ్రహ సందర్శనంబున నాజనని పవిత్రయయ్యె; నిరతిశయ తపోమహిమగల విశ్వామిత్రుని యనుగ్రహంబు వడసిన నీ కసాధ్యంబేదికలదు; కౌశికుని ప్రభావంబు వినఁపించెద వినుమని శ్రీరామునితో శతానందుం డిట్లనియె.

కీర్తన. జంఝూటిరాగం. ఆట. (యిదిమానునితాప.)

వినుకౌశికుపూర్వ-వృత్తాంతమంత,ఘనపాపహారము, స-జ్జన
శ్లాఘునియము ॥విను॥ పల్లవి.

కమలాసనసుతుడు-కలఁడుమును కుశుఁడు|
ప్రముదముతోభువిని-బాలించెఘనుఁడు ॥విను॥ ౧

కుశనాభుడతనికి-గొడుకతనిసుతుఁడు|
విశదముగనుగాధి-విమలయశుండు ॥విను॥ ౨
ధరలోనగాధికి-దనయుఁడీఘనుఁడు|
పరిపాలించెనుభువిని-బహుకాలమితఁడు ॥విను॥ ౩
జగతిని వేంకట-చలదాసవరద|
ఖగరాట్కంఖాణశ్రీ-గజపతివరద ॥విను॥ ౪

వ॥ ఇటుల విశ్వామిత్రుండు రాజ్యంబు జేయుచు,

తోహరా.

అక్షోహిణిసే-నానీకముతో-నవని నెల్లదిరుగుచును|
వీక్షించెనుబహు - వేడ్క-వసిష్ఠుని - విమలాశ్రమరత్నమును॥శ్రీ॥

వ॥ వసిష్ఠునియాశ్రమంబెట్టిదనిన,

మధురగతిరగడ-శంకరాభరణరాగం-ఏకతాళం.

అవనివసిష్ఠముని-యాశ్రమ-మమితానందంబు॥పల్లవి॥

చందనచంపక-సంతానంబులు ! అందములగుపిచు-మందనగంబులు|
మందారంబులు-మామిడనిమ్మలు | కుందపనసవట-కురువకతరువులు|
మల్లెవిరులుచా - మంతిపుష్పములు | మొల్లలు జాజులు-మొగలిసు
మంబులు|
నల్లగలువలును-సవసురపొన్నలు | చల్లనితావులు వెల్లివిరియుటలు
॥అవని॥౧|
చమరీమృగములు - శార్దూలద్విర ! దములును ఖడ్గమృ-గములును
ఖరవర|

సమదశరభ సిం-హములును వనచర । గములును సారం-గములు
భయంకర।
కుముఖములును భ-ల్లములు కోతులును । సమజములును స-ర్పము
లునెమళ్ళును
గుములు గుములుగను-గూడుక మైత్రిని । సమరససంచా । రముగల
రీతిని॥అవ౧౬
శుకహంసో త్తమ-సురుచిరరవములు । బకగమనమును సు-పర్ణవ్యా
ధూక్తులు।
అకలంకతశా-రికమృదుర వములు । పికప్రముఖ విహాగ-నికరనినద
ములు
పరిమళసీరము-గొరికెడు భావులు । సరసులునూతులు - శలయేటి
జలలు।
సరసిజములపై-జల్లనితావులు । నిరవధికశుభా-కరవరశాలలు॥అవని॥
౧౭
వేదములనుజది-వెడుబ్రహ్మర్షుల్లు । వాదపరులుదే-వర్షిగణంబులు।
మేదినిఫలమరు-త్తోదకబక్షులు ! అదరమునబ-ర్ణాశననియతులు।
వాలఖిలమునులు - వైఖానసులును । వేలకొలదిముని - వీరగణ
ములును।
చాలగవేంకట - చలవరదుండుసిరి । లోలుసుతుండజుని - లోకము
తోసరి॥అవని॥

వ॥ ఇటుల నతిరమణీయంబగు వసిష్ఠాశ్రమమును గాంచి విశ్వామిత్రుం డాశ్చర్యపడుచు వసిష్ఠమహామునినిం గని వినయం

బున నమస్కరించి, సుఖాసీనుండయ్యె, నంతనొకరి నొకరు, కుశల
ప్రశ్నల నడుగుకొనిన వెనుక వసిష్ఠుండు విశ్వామిత్రున కిట్లనియె.

తోహరా.

అవనీశ్వరమీ - కాతిథ్యము నే - ననుపంపను జేసెదను|
దివసంబిచటని లువుమనుచును బృ - ధ్వీశుని ప్రార్థించియును॥శ్రీ॥ ౧
కామధేనువును-గాంచి వసిష్ఠుడు - కనికరంబు చేమించి|
క్షేమకరముగను-సృజియింపుము శబ-ళేమధురంబగు మంచి॥శ్రీ॥ ౨
అన్నపాన పా-యసము లేహ్యచో-ష్యాపూపంబులనసగ|
పన్నగనా మొద-వన్నపానముల-బాయసాదులను వేగ॥శ్రీ॥ ౩
సృజియించగదన-సేనలతోగా-శిశుడానందంబునను|
భుజియించెను బహు-భోగ్యంబనుచును-బొందుగ నన్నాదులను॥శ్రీ॥ ౪
క్షణములోననా-కామధేనువటు-లను పమాన్న రాసులను|
ఘనముగ సృజియిం-చిన నాశ్చర్యము-గనెను గాశికుండెదను॥శ్రీ॥ ౫

వ॥ అప్పుడు విశ్వామిత్రుండు వసిష్ఠమౌనీంద్రునికడకుంజని,

కం॥ మునివర శతసాహస్రము| లను గోవుల రత్న రాసులను మీ కర్పిం|
తును దయనివ్వుము కామము| ఘను నాకని వేడె మౌనికాంతుని
భక్తిన్॥

వ॥ అనిన వసిష్ఠమునీంద్రుం డిట్లనియె.

కం॥ జనవర హవ్యము కవ్యము| లను నాకును బ్రాణయాత్రలకు
నాధారం| బునుగాన నియ్యజాలను | ఘనగామదు ఘంబున
నగ గాశికుడలుకన్॥

వ॥ అంత విశ్వామిత్రుం డాగ్రహంబున వసిష్ఠునింబాసి చని యా కామధేనువును బట్టి తెమ్మని తన సేనలనంపిన వారుపట్టఁగొన బోయిన కామధేనువు వారలకుంజిక్కక వసిష్ఠమౌనీంద్ర చంద్రుని సాన్నిధ్యంబునకుంజని

బేగడ-లేక హిందూస్తానిరాగం-ఆటతాళము (ఘోరంబుగను)

కామధేనువు వసిష్ఠులకు సంవాదము.

కామధేనువు॥ ఈరాజసేనలు కోరినన్బట్టేరు-కారణమేమిమునే॥
వసిష్ఠుడు॥ కారణంబెఱుగనే-గౌశికుండునిన్ను గోరినాడోశబళే॥
కామ॥ నేరంబులేమిన-న్నీరాజుకిచ్చిన- కారణంబేమిమునే॥
వసి॥ శూరుఁడుబలవంతుఁ-డీరాజునోర్వగ-నేరనుగదెశబళే॥
కామ॥ధరనుబ్రహ్మర్షీఁవి-నరపతులుమీముం-దరనెంతవారుమునే॥
వసి॥ ధరణీశుసేవల - దండింపబుట్టించు-మరిదిసేనలశబళే॥
కామ॥ ఇంకనే గౌశికు-పొంకమణచెదని-శ్శంకమీయాజ్ఞమునే॥
వసి॥ వేంకటచలవరదు - విష్ణువేడిన్నృపు పొంకమణచుశబళే॥

కీర్తన-మయూరధ్వని-ఆటతాళము.

రామఘన-శ్యామసత్య - కామప్రియుతమా।
శ్రీకామదుఘము-చరితమువిను - కలుషవిరామా॥ రామ.

పల్లవి.

కామధేను-పంతపల్లవ-నాముల మేయుబలుల।
భూమిహుంభా-రవనురవమున-బుట్టగజేయు॥ రామ॥ ౧
ఆబలంబుకౌశికుసౌబ-లంబుముట్టి శూరు।
లైబోరియు భగ్నపరచి - రందఱబట్టి॥ రామ॥ ౨

అంతగా కౌశికుండు పహ్ల- వాన్వయబలముపైన।
వింతశరములేసిజంపి- వేసె వేగము॥ రామ॥ ౩

కామదుఘము-శకయవనుల-నామము హార్దిఁ బహు।
నేమముతో సృజియించెను-నిపుణత మీరి॥ రామ॥ ౪

శకయవనులు పట్టసాసి-నికరము దాల్చికా।
శిశుబలముల బట్టి కొట్టె-సెలగిరి హెచ్చి॥ రామ॥ ౫

శంక లేక గాశికుఁడా-శకయవనులను-శ్రీ।
వేంకటచలవినుత రామ-వెగడుపరచెను॥ రామ॥ ౬

వ. ఇటుల కామధేనువు సృజియించిన సైన్యములను విశ్వామిత్రుండు చంపివేసిన గని వసిష్ఠుండు మఱికొందఱిని సృజియించుమని కామధేనువున కనుజ్ఞయిచ్చె, నంతనా కామధేనువు,

జంఝూటిరాగం-ఆటతాళము. (ఆ-చాన సాటి-యెవగాన గాన.)

శ్రీరామ-సత్యకామ, వేగకామ, ధేను-వేమరకను-హుంభా యని-భీమసమున-భీమబలుల, గాంభోజుల-సేనమునను। భూమిని బుట్టించెవినుమా-ప్రేమ॥ శ్రీ॥ పల్లవి.

అంత, జనులలోన-బ్లవనులను బుట్టించె। యోని వసుర క్తిని, యవనుల గలిగించె। తనపంఘున రోమముల, లోమ్లేచ్ఛుల సృష్టించె, ఖారతనుహో-త్రకిరాతుల సృజించె॥ శ్రీ॥ ౧

ఆ బలములంత-కౌశికుని బలముల, ముట్టి, పలువిధాయు-ధముల గొట్టి-మిగుల బాధలను బెట్టి-సాశ్వరథగజముల వేగ, సిలను గూల్చి। నాశ సైన్యవరు॥ శ్రీ॥ ౨

కౌశికుని తనయులు-నూర్వురంత వేగ, వసిష్ఠుని గొట్టగ-
కోపము ననురాగ-నాఘనుఁడు-హుంకారంబపుడు జేయంగ, కౌశి
కునితనయులు, భస్మమైచావంగ॥శ్రీ॥ ౩

తనవారు చావ-గాంచి కౌశి-కుండు దుఃఖ-వారినిధిని, మునిఁ
గెనపుడ - తండ్రీ, మీరగ-వేఁగఁబావల వరదుండు లక్ష్మీనారాయ
ణుఁడు-కరుణజూపు మెండు॥శ్రీ॥ ౪

తోహరా, అంతకౌశికుం-డలమట చేల-జ్ఞాన్వితుడై వెతజెంది।
పంతముతో మునిపతి వసిష్ఠుని బరిభవించుతలపొందె॥శ్రీ॥
తన పుత్రునికొకరిన రాజ్యంబే, లను బట్టముగట్టియును।
ఘనహిమశైలం-బునదప మొనరిం-చె రుద్రునిగూర్చియును॥శ్రీ॥
శంకరు చేతను-సర్వాస్త్రంబుల, బొంకముగా గొనియపుడు।
శంక లేక వేఁజనియువసిష్ఠ, శ్రమమునను జేరెను ఘనుఁడు॥శ్రీ॥

కలిక-ఏకతాళము-మధ్యమావతి.

మఱియుగౌశికుండంతసురస, మ్మాన్యుండైన వసిష్ఠునమును।
బఱిగొనగనాగ్నేయశరమును, బంపికాల్చెనుబక్షులరవను।
మునివరేణ్యుండగువసిష్ఠుని, మూర్ఖమున జేరంగనాతని।
గనివసిష్ఠుడుబ్రహ్మదండము, గైకొనియు గౌశికునిగని గొని।
క్షత్రియాధమవనఘునేలను, గాల్చితివసిష్ఠాకారణంబుగ।
క్షాత్రమును జూపింపునాపై, ఘనుఁడవైనను శౌర్యకరముగ।
నినుగొజూడుముబ్రహ్మదండం, బేపుమీరను జూపుశౌర్యము।
వదలకనునీ యస్త్రములనీ, బ్రహ్మదండము పైకిబంపుము।
అనినగౌశికుడంతనాగ్నే-యాస్త్రమును వేయంగ మునియును।

ఘనముఁగనుఁడన బ్రహ్మదండము- ఖంబుననుదగ శాంతిపరచెను॥
ఘనుఁడుకౌశికుఁడంపనాముని, శాంతుపైనను బాశుపతమును।
బన్నఁపదానిని బ్రహ్మదండము, బరమప్రీతినిమ్రింగినను కనఁ।
మానవము మోహనము రౌద్రము, మాదనము పైనాకమస్త్రము।
నానుగలస్వాపనముశోషణ-మనఘమాజృంభణమువజ్రము।
కాలపాశము బ్రహ్మపాశము, క్రౌంచాస్త్రము వారుణాస్త్రము।
కాలచక్రముధర్మచక్రము, కాలదండనుమాగుతాస్త్రము।
కంకణము వైద్యాధరంబును-గాపాలమును త్రిశూలంబును।
బొంకమగుశక్తిద్వయంబును-భూరిదారుణశోషణములను।
మునివరునిపై వేయవాటిని-ముదముతోడను బ్రహ్మదండము।
ఘనముగామ్రింగగనుఁజూచియు-గౌశికుండును మిగుల గోపము।
తోడ బ్రహ్మాస్త్రమును మునిపై-దురుసునను వేయగ వసిష్ఠుఁడు।
పోడిమినిఁజెడకుండ మ్రింగెను-బుడమి రేఁపదరంగనప్పుడు।
మౌనిరోమములందుఘనమగు-మంటలెగయఁగ మునివరేణ్యుని।
మానితముగను మునులు వేడిరి, మదిని శాంతము బొందుమికనని॥

వ॥ ఈప్రకారంబున విశ్వామిత్రుండు తానుజేసిన ప్రయత్నంబు విఫలంబైన సిగ్గుపడి యిట్లనియె.

శ్లో॥ ధిగ్బలం క్షత్రియబలం। బ్రహ్మతేజో బలంబలం।
ఏకేనబ్రహ్మదండేన। సర్వాస్త్రాణిహతానిమే॥

వ॥ అనిచెప్పుచు గౌశికుండు కోపంబువిడచి బ్రాహ్మణ్యబలము ముందర క్షత్రియబలంబెందుకును బనికిరాదని తనకు బ్రహ్మత్వము గావడమునకు ప్రయత్నము జేయదలచి,

తోహరా.

దక్షిణదిక్కున - దపమొనరించెను - దగవేయబ్దంబులును ।
దీక్షనువశలక - దేవేశువిధా - తృనిగూర్చియు ముదముననుః॥శ్రీ॥
వనజాసనుఁడును - బ్రత్యక్షంబై - వత్సానినుమెచ్చితిని ।
ఘనరాజర్షివి - గమ్మనిచెప్పియు - గదలెను దన యునికికిని ॥శ్రీ॥

క॥ ఘనరాజర్షిత్వంబును।గనియునుగౌశికుడుతృప్తిగాంచక బ్రహ్మ
ర్షినిగావలెనసుదలపున।మనమరలగమరలదపముమక్కువజేసెఁ॥

శుద్ధసావేరి-ఆట. (రామనామ సంగ్రహము.)

రామవినురమ్యక-రముభువిద్రి - శంకమహా, రాజుచారిత్రమును।
త్రిశంకమహా-రాజు చారిత్రమును॥

భూమిలోరవివంశ-భూషణుడై బహుకాల - మీమేదినినేలె - నింపు
తోడుత మును॥

ఆమహీపతి దేహముతోనా, యమరపురిజేరగను।గ్రతువును
క్షేమముగ జేయింపుమనియువ-సిష్ఠునడుగగ-గాదనెనుముని ॥రామ॥

పల్లవి.

జననాథుడంతట, ఘనులవసిష్ఠముని, తనయుల జేరియు దనకోర్కెను।
మనమలరదీర్పుడం, చనివేడవారలు, జననాథుదలపుజే, యనుజాల
మనగను।
గినుకతోడద్రిశంకుడితరుల, మునులవేడగ జనెదనిక నన।
మునితనయులును శాపమిడిరా-ఘనునిఛండాలుడవుగమ్మని॥ రామ॥౧
జననాథుడప్పుడు, ఛండాలరూపంబు, మన మెరియ రా దుఃఖ
మగ్నాంగుడై ।

ఘునునిగాశికు జేరి.తనయాపద దెల్ప,జనపతిచేయు జ్ఞమునుజరిగించెదనని
మునుల నెల్లనుబిలువవచ్చిరి, ఘునవశిష్ఠుని తనయులును హే।
ళనము జేసిరియాజికుడునృపు-డనియుఛండా-లునిసవనమని ॥ రామ॥ ౨
అదివినికౌశికు-డమితకోపముతన-మదిదోప నూర్గుర-మానిసుతుల।
మదమణగ భస్మమై-మడియగశపియించ జదిసిరిభస్మమై-సన్మౌని సుతులంత
బదిలముగనుదిరి - శంకు చేతను - భవ్యముగుయజ్ఞ మునుజరిపెను-
సదయ వేంకట - చలపతినిసరసముగ నేలెడు-శ్రీశుకరుణను ॥ రామ॥

వ॥ ఇటుల విశ్వామిత్రుండు తననునిందించిన వసిష్ఠసుతుల నూర్గురను భస్మమై ఏడునూర్ల (౭౦౦) జన్మంబులు నీచజాతులయందు వికృతాకారంబులతో జనియించి పీనుగలను భక్షించుచు శ్వమాంస నియతాహారులై యుండగలరనియును వసిష్ఠతపయులవలె దనను నిందించిన మహోదరుడను ఋషిని గిరాతుండై దుష్టప్రవర్తనలో జేరి దుర్గతిని బొందగలడని యును శపించిన వారటుల దుర్దశలను బొందిరి. విశ్వామిత్రుండు యజ్ఞంబును బూర్తిజేసి యజ్ఞభాగార్థమై దేవతలను బిలువ రారైరి రాకారణంబున గౌశికుండు స్రువంబు (యజ్ఞమునం దుపయోగించు గరిటవంటి పాత్రను) హస్తంబునం బట్టి త్రిశంకునిబిలచి నరేశ్వరా నేను సంపాదించిన తపస్సుయొక్క ఫలితంబేమైన నున్నయెడల నీవీశరీరంబుతో స్వర్గంబునకు బోదువు గాక యనిన త్రిశంకుండా ఛండాల రూపశరీరంబుతో స్వర్గంబునకు జనెను।

సీ॥ ఈరీతినిత్రిశంకు-డిట్లుపోస్వర్గంబు జేరశక్రుండువీ-క్షించియాతని।
స్వర్గార్హుడవుగావు-జనుమనదలక్రిందు గనుబడున్నవుగని-కౌశికుండు।

నిలునిలుమనగను-నిలచెనాతండాక-సమునందుమునులువి-స్మయము
నొంద
కౌశికుండంతన - క్షత్రగణంబును సప్తర్షులస్సృజించె - సరగనపుడు॥

తే. గీ॥ అన్యమింద్రునిసృజియింతు-ననుచుబలుక।
దేవపతితోడసురలుపృ-థ్వికినివచ్చి।
కౌశికునిగాంచిగురుశాప-కలనస్వర్గ।
మునకుదగడితడనిరంత-మోదమునను॥

(సురులకు విశ్వామిత్రునకు సంవాదము.)

బేగడ లేక హిందుస్తానిరాగము-ఏకతాళము-(రామముద్రిక.)

సు॥ గాధినందనా-సుజన-ఘనతపోధనా।
వాదులెల్లనీకు-దివిజవరులతోడనా॥గా॥ పల్లవి.

వి॥ సాధుసీలుఁడు-యీత్రి-శంకుడెప్పుడు।
యీధరిత్రికి-ద్రోసినారి-దేలదెల్పుడు॥సా॥

సు॥ చాలుశీలము-చం-డాలరూపము।
గాలవశతనొందె-స్వర్గ-గతికనర్హము॥గాధి॥

వి॥ ఏలవాదము-యీభూ-పాలుస్వర్గము।
వేల-భింప-జేతునంటి-విడువబాపము॥సాధు॥

సు॥ కుశికనందనా-నీదు-శౌర్య-మానునా।
విశద-పరచు-చేతు-మింక-విమలగుణగణా॥గాధి॥

వి॥ శశియుసూర్యుడు-నుండు-పరణిసీతఁడు।
విశద-ముగను-స్వర్గమందు-వెలుగజేయుఁడు॥సాధు॥

సు॥ ఈత్రిశంకుఁడు-దివిన-క్షత్రరూపుఁడు।
గాత్రి-లోక, ములబ-ఖ్యాతి-గాంచునెప్పుడు॥గాధి॥

చ॥ చిత్రకరముగ-నీన-క్షత్రయుతముగ।
మైత్రిసప్త-ఋషులతోడ-మనుచు-డు వెలుగ ॥సాధు॥

చ॥ శంక లేలను-గోర్కె-సఫలమైమను।
బొంక-ముగను-దివిని-సురుల-బోలి వెలుగును ॥గాధి॥

చ॥ వేంకటాచల-వినుతు-విష్ణుదయగల।
శంకరముత్రి-శంకుస్వర్గ-సరణిగనునిల ॥సాధు॥

వ॥ ఇటుల ననుగ్రహించి సురలదృశ్యులైరి. త్రిశంకుండు తలక్రిందుగా నక్షత్రరూపుండై విశ్వామిత్రునివలన సృజియింపబడిన నక్షత్రములతోడను సప్తఋషులతోడను సురలతోడను వైశ్వానరమండలంబు పైన విశ్వామిత్రునిచే సృజింపబడిన స్వర్గంబున వెలుగుచుండె దీనినె త్రిశంకుస్వర్గంబని జనులందురు.

తోహరా.

అంతటనాకుశీ-కాత్మజుడాది-క్కాంతయుబ్రీతినివిడచి।
సంతసమునబు-ష్కరక్షేత్రమునకు-సరగబశ్చిమమునడచి ॥శ్రీ॥
తప మొనరించెను-ధన్యతబ్రహ్మ-త్వముగాంచగదలచియును।
చపలత లేకను-సరసిజభవుహృ-త్సరసిజముననిలిపియును ॥శ్రీ॥

కీర్తన. జంఝూటి. ఆది. (ఇభరాజవదనా)

భువి-నాయయోధ్యాధిపుఁడుశూరుఁడ-మేయవిక్రముఁడు।
అమేయవిక్రముడు-ము-న్నంబరీషుండు ॥భువి॥ పల్లవి.

ఘన-యజ్ఞమొకటొనరించగనునా-యజ్ఞవరపశువు।
నాయజ్ఞవరపశువు-గొని-యరిగెశతక్రతువు॥భువి॥ ౧

ముని-వరులుపశువునుగానియొక భూ-సురునిపశువునుగ।
భూసురుని పశువునుగా-భూవరుని దెమ్మనగా। ॥భువి॥ ౨

నృప-వరుడుపశువును వెదకుచునుబుర-వరములనుదిరిగి
పురవరములనుదిరిగి-వే-సరియుమదిగలిగి॥భువి॥ ౩
వర-వేంకటాచలపతినుతుడు|శ్రీ-విష్ణుదలచుచును|
శ్రీవిష్ణుదలచుచును-వే-వేగదిరుగుచును॥ భువి॥ ౪

వ॥ అంబరీషుండు యజ్ఞపశువునుగానక దిరుగుచు భృగుతుందము న (భృగువను గిరితటముయొక్క మధ్యను) దపంబొనరించు ఋచీకుండను సన్మౌని చెంతనుండి వద్దకా రాజేంద్రచంద్రుండు చనుదెంచి యాగమునకు ముగ్గురు పుత్రులుండుటం గాంచి ఋచీకునితో నంబరీషుండిట్లనియె.

తంగం మెట్టు.

మహామునీంద్ర నేను-మహామునీంద్ర నేను-దీనుడజన్మమునను|
దీనుడజన్మమునను | బూనియజ్ఞపశువును | గోరి వెదకితి |
గానకనీసుతుగోరితి॥ పల్లవి.
వేయిగోధనము | వే | వేయిహిరణ్యము వే | లియ్యక |
బూనిమిము | వేడితి | నోయనఘ | యసత్యమిటి॥ మహామునీం॥ ౧

వ॥ అనిన ఋచీకుండిట్లనియె.

తంగం మెట్టు.

భూపాలనీకు | భూపాలనీకు | నాపెద్దకొడుకు | నాపెద్దకొడుకు |
నేపగిదినిత్తునాకు | భువినితడు | ప్రాపనగభార్యయపుడు ॥భూ॥ పల్లవి.
నాచిన్నసుతుని | నా | చూచివిడువమదిని | చూ॥ దోచదు |
రాజభువిని | నన్నతడు | బ్రోచునసమధ్యముడు ॥భూ॥ ౧

నేపనికిరాసి | నే | పాపుడగాని | పా | భూపాలనన్నుగొని |
చను శున | శ్శేపుడజగతిలోన ॥భూప॥ ౨

వ॥ అంతట నంబరీషుండు.

తంగంమెట్టు.

భూపతివింత | భూ | బాపనికంత | బా | గోపసిడి చయములంత |
యిడి శున | శ్శేపునితో జనె ముదమున ॥మాసిం॥ ౨
వేంకటాచల | వేం | వినుతశ్రీలోల ! వి| పంకజోదరమిగుల |
బోర్రిపుమని | పొంగి ముగదలచిహారిని ॥మాసిం॥ 3

తోహారా.

ఆమునిసుతుతో - నంబరీషనృపు | డామధ్యాహ్నంబునకు |
సామజవరదుని - సన్నుతి జేయుచు జనెబుష్కరతీర్థముకు ॥శ్రీ॥
భూపాలునితో - నేపారశున - శ్శేపుండచటికిజనెను |
ఆపుణ్యక్షే - త్రవాసునిగుశి - కాత్మజునచ్చటగనెను ॥శ్రీ॥

వ॥ శునశ్శేపుండచటఁ దనమాతులుండగు విశ్వామిత్రునిం గాంచి చేరంజని యిట్లనియె.

బేహాగ్ రాగం. ఆదితాళ.

వందనమోమునిపర్యతపోదార్య | సుందరచరణార |
విందంబులకునార్య ॥వందన॥ పల్లవి.
తల్లియుదండ్రియు - ధరణీశునకునన్ను | గొల్లలుగ
గోవుల - గొనియమ్మిరాపన్ను ॥వందన॥ ౧

అంబరీషునకును -యజ్ఞప - శువుగన. । న్నమ్మిరితలి
దండ్రి - లహాహాయేమందును ॥వందన॥ ౨
దిక్కెవ్వరీవెగాని - దీనునిబ్రోవుమాని । మక్కువతోడనీ ।
మఱుగుజొచ్చితిని ॥వందన॥ ౩
వీక్షించునన్గరుణ, రక్షించునీకుశరణ । మక్షీణ
తపశ్చర - ణాత్మదరిసుగుణగణ ॥వందన॥ ౪
ధరను వేం - కటాచల - తారకు - విష్ణుచాల । నిరతంబు ।
దలచువిమల - కరుణా - సద్గుణశీల ॥వందన॥ ౫

తోహరా.

విశ్వామిత్రుడు - వినియామునిసుతు, వివిధాలాపంబులను ।
విశ్వాసంబున, బిలచిసుతులతో, వేగంబువనిట్లనెను ॥శ్రీ॥
తనయులారమునిని, తనయుశునశ్శే, పునికిమీరుబదులుగను ।
జనపతిసవనం, బునకుపశువుగను, జనుడొక్కడుతప్పకను ॥శ్రీ॥
అనసుతులనిర, త్యాశ్చర్యంబున, వినమెచటీధర్మంబు ।
తనయునితరమును, జనికైవిడువగ, దలపెట్టుటచిత్రంబు ॥శ్రీ॥
అనినకౌశికుడు, తనయులమధుష్యం, దాదులనాగ్రహమునను ॥
శునకమాంసమును, దినివేయుబ్రదుము, లనుహీనకులంబులను ॥శ్రీ॥
ఇలలోవాసి, ష్ఠలవలెదిరుగను, తులఘోరముగశపించె ।
విలపించుచువా, రలునస్లైజన, విబుధగణముఘోషించె ॥శ్రీ॥

హిం. భైరవి - ఆట, (నమిళాం.)

కరుణాసాంద్రుడు, కౌశికుడప్పుడు, ఘనునిశునశ్శేపుని
క్షేమును బిలచి ॥కరుణా॥ పల్లవి.

మఘవోపేంద్రుల, మాహాత్మ్యమును, జెప్ప ।
మంత్రములను రెంటిని, నుపదేశించె ॥కరు॥ ౧
సవనాంతంబున, జాలగనినుయూప ।
స్తంభమునకు గట్టగ జపించుము ॥కరు॥ ౨
వర వేంకటచల, వరదుడుశ్రీహరి, వర్ధిల్లజేయునని ।
దీవించియు ॥కరుణా॥ ౩

వ॥ ఇటుల విశ్వామిత్రుండు శునశ్శేపుని దీవించి పంపిన.

మధ్యమావతి. (ఇతడేనాబలి.)

వనజాప్త - వంశజావినుమా ॥వన॥ పల్లవి॥

ఘనునిశునశ్శే - ఫునిమునిబంపగ ।
మనమలరగనా - మౌనిసంతుఃడుదగ ।
జనపతి వెంటను - జనగనుఘనముగ ।
గొనిపోయె రాజువేగ । ॥వన॥ ॥అనుపల్లవి॥

జనపతియజ్ఞం - బునుబూనియుండగ ।
మునిసుతు స్తంభం - బునకునుగట్టగ ।
ఘనమంత్రంబుల - గదిసిజపించగ ।
అనిమిషులంపరాగ॥ ॥వన॥ ౧
సురవరులునునర - వరుయజ్ఞంబును ।
బరిపూర్ణతగా - బలికియుంగరుణాను ।
చిరజీవిశున - శ్శేపుండనుచును ।
సురలుదీవించివెళ్ల ॥ ॥వన॥ ౨

వర వేంకటచల - వరదుఁడు శ్రీహరి।
కరుణానుయజ్ఞము - కడతేరగపురి।
కరిగెనంబరీ - షావనిపతిహారి।
హరినారాయణయంచు॥ ॥వర॥ ౩

తోహరా.

కౌశికుడునుపు - వ్యాఘ్రక్షేత్రంబున - కదలక మెదలక ధరను।
క్లేశము లేమియు- లేకతపమువా - గీశుగూర్చి చేయగను ॥శ్రీ॥ ౧
శతశతసంవ - త్సరములుగాగవి - ధాతయుసురలేతెంచి।
ఋషికాత్మజనీ- కునురుషిత్వమును-గోర్కెనిచ్చితిమిమించి ॥శ్రీ॥ ౨
అనిబల్కియునా - యబ్జజునుసుర - లానందంబున నేగ।
మనమునదృప్తిని-గనకగౌశికుకు-మరలదపము జేయంగ॥శ్రీ॥ ౩
ఘనముగ మేనక-చను దేరగముని-కామవశుండై ధరను।
గానకొని మేనక-గూడియుం డెమది-గోరిద శాబ్దంబులును॥శ్రీ॥ ౪

కం॥ కుశికాత్మజుఁడా మేనక।
వశుడయ్యును దెలివిగలుగ వర్జించియునా।
దిశవిడిచిచ నెనుదీచీ।
దిశకుదనదుయశము నాల్గు దెసలనిండన్॥

వ॥ అంతవిశ్వామిత్రుండు త్తరదిశకుఁ జనుదెంచి.

అపూర్వరాగం- ఆది-(కలికి చిలుకల.)వలె

ఘనమై-నతపము। గౌశికుడు-జేసెగా॥ పల్లవి॥
తనకుబ్ర-హ్మాత్వము-గనగ వే-యబ్దము।
ఆనునిర-తినివిర-తినిసర-సముగా॥ ఘన॥ అనుపల్లవి॥

వనజా-సనుడంత- జనుదెంచి-యునునింత|
గనుమహా-ర్షిత్వము ! గనబల్కు-శ్లోకము|
ననుమాని-యనెవాణీ-శునిగని-భక్తితో॥ ఘుని॥ ౧

అమితభక్తి-యుతుడ-నవనిజితేం-ద్రియుడ|
తమరివ్వగల-బహుమా-నముమహా-ర్షిత్వమా|
క్షమపాత్రిమా-ణ్యమబ్రహ్మ-త్వమునివ్మ్మ-ప్రేమతో॥ ఘున॥ ౨

బహువడి-దుర్విహీనుడు-బలికెజి-తేంద్రియుడు|
ధరలోన-గావీవు॥ వరవేకట-చలులోర్వివు|
హరివేడు-మనఘుండు-కరుణించు-గాశికా॥ ఘున॥ ౩

క౦॥ వనజాసనుడీరీతని|
మునివరుతో బల్కి చనియె మునులున్నతించన్|
ఘనుడా కౌశికుడున్న దప|
మును జేయగసాగెమరల మోనముతోడన్|

చం॥ సురపతి వేగగౌశికుని జూచితపంబునకోర్కెవిఘ్నమున్|
గరమొనరింపు మంచుముని కాంతుని మొద్దకు రంభనంపనా|
సరసిజనేత్రి కౌశికుని-చాయకు వేజని యాటపాటలన్|
బరిసరభూములన్నలిపె| భావజునున్నన వెంటదోడ్కనన్॥

తోహరా.

బలరిపుడుంగో-కిలరూపంబున-కలరవమున గూయగను|
చిలుకలు పలుకగ-మలయమారుతము-సులలితముగవీవగను॥ శ్రీ॥

సీ॥ మునివరు జేరంగ-జనిరంభ చిరునగ-వునజూపుగలరవ-మునను
బాడు | వలుదగుబ్బలమీద-పయ్యెదదొలగంగ-జేయును
మూయును-సిగ్గుపడును | వలిపెపుదువ్వలు-వనజారవిను

చును-కంకణనూపుర-క్వణనజేయు । క్రేగంటిచూపుల-గీలిం
చుచును గౌశి-కునిచెంతనిల్చెను-గూర్మితోడ॥

తే॥ గీ॥ మరుడునాళీకసాయకో-త్కరముహాని।
వరునిపై నేయ గౌశికు-సరసి దెలసి-
బాకశాసనకృతమని-భావమందు।
శాంతమును సహాయించగఁ-జాలడయ్యె॥

తోహరా.

మదిలో గోపము-గదుముకొనగనా-మానియురంభనుగాంచె।
పదివేలేడులు-పాషాణంబై-పడియుండగను శపించె॥ శ్రీ॥
కుశికాత్మజుడా-దిశనువిడచిహి-మాద్రికేగియునచ్చటను।
దశశతసంవ-త్సరములుదపములు-విశదంబుగ జేయగను॥ శ్రీ॥

రాగం కాఫీ-ఆదితాళము (చూడవసంను కాసుదాసు.)

శ్రీరామతారకనామా-వినుమా॥ శ్రీ॥ పల్లవి॥
ఎరూపినికుశి-కాత్మజుండు వ్రతము-దీరదపను
వదలి। జనబూనగనన్ను॥ శ్రీ॥ అనుపల్లవి॥
సురనాథుడుభూ-సురువలెరూపము। ధరియించుకవచ్చి।
తపసిబిగనిముదమున॥ శ్రీరా॥ ౧
ఆకలిగొంటి నే-నన్న మొసగుమన-నాకేశునికొసగె।
నన్మలినన్నంబును శ్రీరా॥ ౨
అన్నమునంతయు-సమరేశుడుదిన-దన్నుసురలు।
బొగడ-దపముసుదగ బూనెను॥ శ్రీరా॥ ౩
ధర వేంకటాచల-దాసనుతుడుహరి।
కరుణచే గౌశికుడు। ఘనతపమొనరించెను॥ శ్రీరా॥ ౪

తోహరా.

ఉబువడిగాశికు-డుగ్రమైనతప-ముచ్ఛ్వాసమువిడువకను|
దలుచుగదశవ-త్సరములుసలుపగ-దల్లడిల్లెద్రిజగమను॥శ్రీ॥ ౧
మాళినండిధూ-మంబులెసగెభూ-మండలమార్తినిబొందె|
నాళీకభవుని-నాకేశాదులు-నలువుగశరణమునొందె॥శ్రీ॥ ౨
దేవకౌశికుని-తీక్ష్ణమైనత-పోవేడిమిలోకమున|
అవరించికా-ల్వంగబూనెభూ-తావళి బాధలగ వెను॥శ్రీ॥ ౩
పరీక్షించితిమి-పలువిధంబులను-బ్రహ్మర్షిత్వమునకును|
కరమర్హుండీ కౌశికుడీతని-గరుణింపుము తప్పకను॥శ్రీ॥ ౪

వ॥ అనవిని చతురాననుండు.

హిం. భైరవి. ఆట. (నమిళాంశ్రీగణ,)

కమలాసనుడును-గౌశికునొద్దకు-గారుణ్యమునవచ్చెను|
రామావిను|గారుణ్య॥ అమరనాథుడుమొద-లైన సురలు
వెంట-నతిమోదమున రాగను॥ రామావిను॥ అతిమోద॥కమ॥పల్లవి॥
కుశికాత్మజుగని-గొబ్బునబల్కె-నీకునుబ్రహ్మర్షిత్వ
మును-యిచ్చితినీ-కనుబ్రభ్రాశము గ్రతపమును.
బ్రీతిచేజేసియు-బృథివిబ్రహ్మణ్యమును-గైకొంటివి॥పృథివిబ్ర॥కమ॥౧
చిరకాలంబున-జీవించనాయువు-శ్రీకరముగనిచ్చితి-
విశ్వామిత్ర॥శ్రీక॥సరసనోంకారవ-షట్కారవేదముల-
సాకల్యముగనిచ్చితి-విశ్వామిత్ర-సాక॥కమ॥౨
చనువున వేంకట-చలదాసహృన్నివా-సునిహరిని
దలచుచును|వెల్లప్పుడూ-శ్రీహరిని॥

మునినాథ నీ వికఁ-మోదములోఁ దప-మునునిల్పిచనుఁ మనెనుఁ-కౌశిక
దప-మునునిల్పిచనుమ నెను॥కమ॥౩

వ॥ అంత విశ్వామిత్రుండు చతురాననునితో నిట్లనియె.

తోహరా.

సహఃబ్రహ్మర్షివి-యనుచువసిష్ఠుం-డనినదృప్తినొందెదనుః|
ఘనమగునాకో-ర్కెనుదీర్చుడు మె-చ్చిననను మీఁరందఱును॥శ్రీ॥
అంతవసిష్ఠుం-డమరులుఁ కోరిన-పొంతనచ్చటికివచ్చి|
సంతసమునవి-శ్వామిత్రునిఘన-వంతమునఁ మది మెచ్చి॥శ్రీ॥

క॥ ఘనుడువసిష్ఠుండుకౌశికు|గని బ్రహ్మర్షిత్వమిపుడుకాంచితివిధరణి
మనమలరవిఁకుపు మికదప|మునుగౌశిక యంచుఁబల్కె మోదము
తోడన్॥

వ॥ ఇటుల గమలాసనాదులు కౌశికునికి బ్రహ్మర్షిత్వ మొసంగి తమతమలోకంబులకుఁజనిరి. విశ్వామిత్రుండును వసిష్ఠుండును సఖ్యంబొనర్చి యథేచ్ఛంజనిరి.

ఉ॥ శ్రీరఘురామ కౌశికుని శ్రీకరమైన చరిత్రమంతనే|
గూరిమివిన్నవించితిని గోమల పద్మ దళాయతేక్షణా|
ధీరవరేణ్యుఁడీఘనుడు దివ్యతపోమహిమా విభూతిచే|
ధారుణిఖ్యాతినింగనిన ధన్యుడితండు నరేంద్రరత్నమా॥

తోహరా.

దశరథనృపవర-తనయునికిటులను-కుశికాత్మజు చరితమును|
విశదపర బహు-వేడుకసభికులు-వినగశతానందుడుఁ॥శ్రీ॥
జనకమహీపతి-సంయమివర్యుని-చరితమువినిముదమునను|
ఘనగౌరవమున-గౌశికుతోబలి-కెనుఁజోద్యంబందుచును॥శ్రీ॥

కీర్తన-కాంబోది-ఆదితాళము. (ఈమోహనాంగు.)

నీమహాత్మ్యమును నే-నేమనిపొగడుదు-నోమునికులవర్య।
ప్రేమతోఁ గుశికాత్మ-జామీరు నాపురికి-రామలక్ష్మణయుతులై।
రాగధన్యుడనైతి॥నీమ॥ పల్లవి.

మీదర్శనముచేత-నాదుజన్మముసఫల-మైదోచగనుగంటి।
నీదుచారిత్రము-నీదివసమున నేన-త్యాదరమునను శ।
తానందుచేవింటి॥నీమ॥ ౧

వింతముగ నాపూర్వ-పుణ్యమున నీపద-పంకజములగాంచితి।
వేంకటాచలదాస-వినుతుఁడౌభుజగప-ర్యంకునిదయచే
గృ-తార్థుఁడనేనైతి॥నీమ॥ ౨

తోహరా.

జనకమహీపతి-సంయమివరునకు-దనబంధువులునుదాను।
మనములరఁబ్రద-క్షిణవందనములు-నొనరించియునిట్లనెను॥శ్రీ॥
మునివర రేపటి-దినముప్రభాతం-బునగాంచెదనని చెప్పి।
జనకుఁడుచనెనగ-రునకుగౌశికుని-యనుమతిముదమున నొప్పి॥శ్రీ॥
గాధినందనుఁడు-కాకుత్స్థులుముని-గణములుపూజింపగను।
సాధుజనులతో-సల్లాపంబులు-సలుపుచుండెముదమునను॥శ్రీ॥

ఉ॥ పాయనిభక్తితోడభవ పాపవినాశనమైన యట్టిరా।
మాయణబాలకాండకథయం ధనఘుండగుగాధిసూనుతే।
జోయశముల్ఘనంబుగనుఁ జొప్పడనీకథఁ జెప్పినీకు నా।
రాయణమొప్పగించితి దయాకర నేలుము దీనిఁబ్రీతితోన్॥

తోహరా.

పలుమరుమన్నె-పల్లి వేంకటా-చలపతిదాసుడుహరిని।
దలచిచెప్పెద-ప్పులుమన్నించుడు-దయచేవిబుధులుభువిని॥శ్రీ॥

ఇతిశ్రీమద్భగవద్భాగవతాచార్య దాసానుదాస మన్నేపల్లి
వేంకటాచలపతిదాస విరచితంబగుశ్రీరామచంద్రలీలాత
రంగిణి యను హరికథయందు బాలకాండమున
విశ్వామిత్రమహామునీంద్రుని మాహాత్మ్య
ము దెలుపు పంచమతరంగము
సమాప్తము.

శ్రీ

శ్రియైనమః.

శ్రీమతేనారాయణాయనమః.

—•• ❁ ••—

శ్రీగురుభ్యోనమః.

శ్రీ సీతారామచంద్ర లీలాతరంగిణి.

పంచమస్తరంగము.

కం॥ శ్రీరఘువీరాభవహర। కారుణ్యాకృపాసముద్రకలుషవిదారా।
మారజనక మందరధర। నీరజనయనానమోస్తునిగమవిహారా॥

సురట-ఆదితాళం. (మాకులమునకిహ)

మంగళమినకుల-మణిపరాత్పరరామ ॥మంగళం-జయ-మంగళం।
గంగాధరవినుత-కాలమేఘశ్యామ॥ మంగళం-జయమంగళం॥ పల్లవి.
జానకీరమణ-సజ్జనగణపరిపాల॥ మంగళం జయమంగళం।
శ్రీనివాససుర-సేవ్యసద్గుణశీల ॥మంగళం జయమమంగళం॥ ౧
వనధిగంభీర శ్రీ-వత్సకౌస్తుభవక్షః॥ మంగళం జయమంగళం॥
వనజాసనవినుత-వరమానిజనపక్ష ॥మంగళం జయమంగళం॥ ౨

అంగజజనకదేవ - హంగసరతురంగా మంగళం జయమంగళం।
మంగళదాయక-మహితశృంగారాంగా॥ మంగళం జయమంగళం॥ ౩
రావణాంతక శ్రీ-రమణా వాసుదేవ॥ మంగళం జయమంగళం॥
శ్రీవసుధాధవ - శ్రితజనసంసేవ్య॥ మంగళం జయమంగళం॥ ౪
వేంకటాచలదాస-వినుత నారాయణా॥ మంగళం జయమంగళం॥
పంకజాక్ష పరమ-పావనభవహరణా॥ మంగళం జయమంగళం॥ ౫

కీర్తన-మంగళహారతి (రంగానికిదె మంగళం.)

సీతానికిదె మంగళం-జగదేకమాతానికిదె మంగళం॥ పల్లవి.

సీతా-లోక - విఖ్యాతా-సుజనపు, సీతా-సంపత్ప్ర-దాతా-
ఋభ పారిజాతా-భూజాత॥ సీతానికిదె మంగళం॥ అనుపల్లవి.

జననీ-సరసిజ, నయనీ-హరివక్ష-సదనీ వరగజ-గమనీ-
కమలవి-హారిణీ-భూజాత॥ సీతా॥ ౧

మానిని, జనసం, తారిణీ-వారిజ, పాణీ-సుందర వేణీ-
శ్రీహరి-రాణీ-భూజాత॥ సీతా॥ ౨

సూరి, జనహృద్వా, హారీ-దురితవి, దారీ-మణివర-ధారీ
సుజనోద్ధారీ-భూజాత॥ సీతా॥ ౩

కమలా-శ్రీవేంక, టచల-దురితభి-ద్విమలా-పుణ్యప-
రిమళా-శ్రీహరి-మహిళా-భూజాత॥ సీతా॥ ౪

తోహరా.

శ్రీరామాజయ-సీతారామా-శ్రీరఘురామాయనరే।
శ్రీరామునిశుభ-చారిత్రంబిది-శ్రితజనులారా వినరే॥ శ్రీ॥ పల్లవి.

శ్రీరాముఁడుకౌ-శికుఁడులక్ష్మణుఁడు-కూరిమింతోడుతవేగ|
చేరిరీమిథిలకు-క్షేమముగనుముని-వరులగూడిముదముగ॥శ్రీ॥

కం॥ జనకుఁడు యజ్ఞమొనర్చెను । ఘనతరమగుయజ్ఞవాటి-కను జేసియునా యనఘులు విజనంబును జల|మునుగలయొక చోట మోదమున నిలువంగఁగా

తే.గీ॥ కౌశికుఁడు మొదలగు ముని-కాంతులేగు|
దెంచిరనివిని జనకుండు-తీవ్రముగను|
ముందుపౌరోహితుఁడుశతా-నందుఁడేపు|
మీఱనడువగ జనుదెంచె, మెప్పుదోప॥

తోహరా.

అవనీశుఁడుకుశి, కాత్మజునకుదగ నర్ఘ్యపాద్యములనిచ్చి|
సవినయమునబూ, జలు జేసియునా, సనమిడె మోదము హెచ్చి॥శ్రీ॥
ఒకరినొకరువిన, యోక్తులఁగుశలము, లొప్పుగనడిగిరిదగను|
సకలమునులుల-క్ష్మణుడు రాముఁడా, సనములగూర్చుండగను॥శ్రీ॥
అవనీశుఁడుకుశి, కాత్మజుగనియుగ్ర-తాంజలుఁడై యఘ్రుడనెను॥
భువినేధన్యుఁడ, బూజ్యుఁడనైతిని, తవసందర్శనమునను॥శ్రీ॥
సవనంబిచటను-జరిగెడుబది రెం- డవదివసము నందునను|
దివిజులుభాగా-ర్థులై వత్తురు, తివిరిచూడఁదగుఁదయను॥శ్రీ॥

వ॥ అంత జనకమహారాజు విశ్వామిత్రుని సమీపమున సుఖాసీనులై యున్న శ్రీరామలక్ష్మణులంగని కౌశికునడుగు చున్నాడు.

కీర్తన. కమాజురాగం-ఏకతాళం-(పోపొమ్మనె-పొమ్మనె)

వే-వేగమె-వేగమె- దెల్పుమునాకు వే-వేగమె-వేగమె॥పల్లవి.
వేవేగ, మగదెల్పు - మీవీరులెవ్వరో - దేవేశులేమైన దివినుండి,
వచ్చిరో॥వే॥అ॥

సౌందర్య,మునఁజూడగ-నశ్వినులకంటె, సుందరులు, గను
దోచెగా! యిందుసూ,ర్యులుదివి, యందువెలి, గెడికీర్తి-నింటువెలిగ
డివీర-లెందుండి, వచ్చిరో॥వే। ౧

గజసింహగ-తిదోపగా-శార్దూల-వృషభగతివీరు - లైదోచె
గా। త్రిజగద్భ-యంకర దివ్యధ-నుఃఖడ్గ: దివ్యశస్త్రాస్త్రతూణీరధా
రులెవరో॥వే॥ ౨

పరస్పర ముతుల్యులు-పద్మాక్షులును- నరకాక-పక్షధరులు-
ధరనెవరి-పుత్రులో-పర వేంకటాచల-వరదులై నట్టి శ్రీ-నరనారా
యణులేమో॥వే॥

వ॥ అనిన విశ్వామిత్రుండిట్లనియె.

కీర్తన. హిందూస్తాని- ఆదితాళము- (శ్రీహరిశ్రీహరి)

దశరథపుత్రులు, ధరణిపతే। విశదముగనువిను-విమలమతే।
శశి వదనులుబల-శౌర్య విక్రములు-దశదిశలేలెడి-ధన్యులు వీరలు
॥దశర॥పల్లవి.

రామలక్ష్మణులు, రవికులజులు బహు- తామసంబునను।
దాటకి నేసిరి, ధీమసమున మొ-త్తిరిమారీచుని, భీమరుషైన సుబా
హుని జంపిరి ॥దశరథ॥

శూరతవీర్యము, జూపియజ్ఞమును-దారతగాచియు । దరలిరి మీపురి। దారినహల్యను-గయ చేశాపము, దీర జేసిముని-వీరుని జేర్చిరి ॥దశ॥ ౨

అగణితప్రీతిని-హరుని విల్లుజూడగవచ్చిరినా। దగు ప్రేరణమున-జగతిని వేంగట చలపతిసేలెడు-ఖగరాడ్గమనుని, కరుణనుముదమున ॥దశ॥ ౩

వ॥ ఈవిధంబున విశ్వామిత్ర మునీంద్రుండు జనకమహారాజేంద్రునితోఁ జెప్పిన వాక్యంబులను జనకుని పౌరోహితుండును గౌతముని జ్యేష్ఠ కుమారుండైన శతానంద మహాముని యాకర్ణించి కౌశికునితో నిట్లనియె.

తోహరా.

మునివరశ్రీరా, మునిగాంచియు నా-జనని యహల్యముదమున।
ఘనమగు శాపం, బును బాసియు బా, వనిమైనిజదేహమున॥శ్రీ॥
సుమముల రాముని సుందరపదముల, సురుచిరముగ బూజించి।
ప్రముదముతో దన. భర్తమైన గౌ-తమును జేరెను ప్రణుతించి॥శ్రీ॥
చనుదెంచెను నా, జనకుడు గౌతము-డనఘుని రామునిగనెను।
మనమలరగ రా-మునిబూజించెను-ఘనయాతిథ్యంబిడెను॥శ్రీ॥
మునివరశ్రీరా-మునిమీరిచ్చట-కును దెచ్చినకతమునను।
జనవందితనా-జననియు శాపం-బును బాసెను ముదమునను॥శ్రీ॥

వ॥ అనిన గౌశికుండు శతానందునితో నిట్లనియె.

క॥ నీజన నీజనకులురవి। తేజుని శ్రీరాముగనియు స్థిరచిత్తమునన్।

బూజించిచనిరిముదమున| నే జేర్చితి నీకు జనని నీ జనకుని
తో౯ ॥

వ॥ అపుడు శతానందుం డామాటలువిని సంతసించి కౌశికుని
పార్శ్వంబున గోటిసూర్య ప్రభామండితుండును మకరకుండల గ్రై
వేయక హార కేయూర కటక శ్రీవత్స కౌస్తుభ ముక్తాదామోదర
బంధన కాంచీగుణ నూపురాద్యనేక దివ్యాభరణ భూషితుండును
బీతాంబరధరుండును మేఘశ్యామల వర్ణుండును గంభీరాంభస్స
ముద్భూత సుమృష్టనాళ రవికర వికసిత పుండరీక సదృశామలాయ
తేక్షణుండును శంఖ రథాంగకల్పక ధ్వజారవిందాంకుశ వజ్రలాం
ఛన చరణ యుగళుండు నాజానుబాహుండును విశాలవక్షస్థలుండును
గంబుకంధరుండును గాకపక్షధరుండు నర్ధచంద్రాకార సదృశవశ
నుండును బూర్ణ చంద్ర నిభాననుండునైన శ్రీరామ చంద్రునింగాంచి
విస్మయంబంది, హేపరమపావనా। నీదివ్యమంగళ విగ్రహ సందర్శ
నంబున నాజనని పవిత్రయయ్యె; నిరతిశయ తపోమహిమగల విశ్వా
మిత్రుని యనుగ్రహంబు వడసిన నీ కసాధ్యంబేదికలదు; కౌశికుని
ప్రభావంబు వినఃపించెద వినుమని శ్రీరామునితో శతానందుం
డిట్లనియె.

కీర్తన. జంఝూటిరాగం. ఆట. (యిదిమూరునితాప.)

వినుకౌశికుపూర్వ-వృత్తాంతమంత,ఘనపాపహారము, స-జ్జన
శ్లాఘనీయము ॥విను॥ పల్లవి.

కమలాసనుసుతుడు-కలఁడుమును కుశుఁడు|
ప్రముదముతో భువిని-బాలించెఘనుఁడు ॥విను॥ ౧

కుశనాభుడతనికి-గొడుకతనిసుతుండు।
విశదముగనుగాధి-విమలయశుండు ॥విను॥ ౨
ధరలోనగాధికి-దనయుండుఘనుండు।
పరిపాలించెనుభువిని-బహుకాలమితండు ॥విను॥ ౩
జగతినివేంకట-చలదాసవరద।
ఖగరాట్కంఖాణశ్రీ-గజపతివరద ॥విను॥ ౪

వ॥ ఇటుల విశ్వామిత్రుండు రాజ్యంబుజేయుచు,

తోహరా.

అక్షోహిణిసే-నానీకముతో-నవనినెల్లదిరుగుచును।
వీక్షించెనుబహు - వేట్క-వసిష్ఠుని - విమలాశ్రమరత్నమును॥శ్రీ॥

వ॥ వసిష్ఠునియాశ్రమంబెట్టిదనిన,

మధురగతిరగడ-శంకరాభరణరాగం-ఏకతాళం.

అవనివసిష్ఠముని-యాశ్రమ-మమితానందంబు॥పల్లవి॥

చందనచంపక-సంతానంబులు। అందములగుపించు -మందనగంబులు।
మందారంబులు-మామిడనిమ్మలు। కందపనసవట-కురువకతరువులు।
మల్లెవిరులుచా - మంతిపుష్పములు। మొల్లలు జాజులు-మొగలిసు
మంబులు।
నల్లగలువలును-నవసురపొన్నలు। చల్లనితావులు వెల్లివిరియుటలు
॥అవని॥౧।
చమరీమృగములు - శార్దూలద్విర ॥ దములును ఖడ్గ మృ-గములును
ఖరవర।

సమదశరభ సిం-హములును వనచర । గములును సారం-గములు భయంకర।
కుముఖములును భ-ల్లములు కోతులును । సమజములును స-ర్పములు నెమళ్ళును
గుములు గుములుగను-గూడుక మైత్రిని । సమరససంచా । రముగల రీతిని॥అవ౧౮
శుకహంసోత్తమ-సురుచిరరవములు । బకగమనమును సు-పర్ణవ్యాదూక్తులు।
అకలంకతశా-రికమృదురవములు । పికప్రముఖ విహగ-నికరనినదములు
పరిమళనీరము-గ్రోలికెడు బావులు । సరసులునూతులు - శిలయేటి జలలు।
సరసిజములపై-జల్లనితావులు । నిరవధికశుభా-కరవరశాలలు॥అవని॥ ౨౪
వేదములనుజది-వెడుబ్రహ్మర్షులు । వాదపరులుదే-వర్షిగణంబులు।
మేదినిఫలమరు-త్తోదకభక్షులు! అదరమునబ-ర్ణాశననియతులు।
వాలఖిలమునులు - వైఖానసులును । వేలకొలదిముని - వీరగణములును।
చాలగవేంకట - చలవరదుఁడుసిరి । లోలుసుతుండజుని - లోకము తోసరి॥అవని॥

వ॥ ఇటుల నతిరమణీయంబగు వసిష్ఠాశ్రమమును గాంచి విశ్వామిత్రుం డాశ్చర్యపడుచు వసిష్ఠమహామునినిం గని వినయుం

బున నమస్కరించి, సుఖాసీనుండయ్యె, నంతనొకరి నొకరు, కుశల
ప్రశ్నల నడుగుకొనిన వెనుక వసిష్ఠుండు విశ్వామిత్రున కిట్లనియె.

తోహరా.

అవనీశ్వరమీ - కాతిథ్యమునే - నను౯ంపను జేసెదను।
దివసంబిచటని లువుమనుచును బ్ర - ధ్వీశుని ప్రార్థించియును॥శ్రీ॥ ౧
కామధేనువును-గాంచివసిష్ఠుడు - కనికరంబు చేమీరించి।
క్షేమకరముగను-సృజియింపుముశబ-ళేమధురంబగుమంచి॥శ్రీ॥ ౨
అన్నపానపా-యసములేహ్యచో-ష్యాపూపంబులననగ।
పన్నగనామొద-వన్నపానముల-బాయసాదులను వేగ॥శ్రీ॥ ౩
సృజియించగదన-సేనలతోగా-శిషుడానందంబునను।
భుజియించెనుబహు-భోగ్యంబనుచును-బొందుగనన్నాదులను॥శ్రీ॥ ౪
క్షణములోననా-కామధేనువటు-లనుపమాన్నరాసులను।
ఘనముగసృజియిం-చిననాశ్చర్యము-గనెను గాశికుండెదను॥శ్రీ॥ ౫

వ॥ అప్పుడు విశ్వామిత్రుండు వసిష్ఠమహామునీంద్రునికడకుంజని,

కం॥ మునివరశతసాహస్రము। లను గోవులరత్నరాసులను మీకర్పిం।
తునుదయనివ్వుము కామదు। ఘను నాకనివేడె మౌనికాంతుని
భక్తిన్॥

వ॥ అనిన వసిష్ఠమునీంద్రుం డిట్లనియె.

కం॥ జనవరహవ్యము కవ్యము। లను నాకును బ్రాణ యాత్రలకు
నాధారం। బునుగాన నియ్యజాలను। ఘనగామదు ఘంబున
ఁగ గాశికుడలుకన్॥

వ॥ అంత విశ్వామిత్రుం డాగ్రహంబున వసిష్ఠునింబాసి చని యా కామధేనువును బట్టి తెమ్మని తన సేనలనంపిన వారుపట్టఁగొనఁ బోయిన కామధేనువు వారలకుఁజిక్కక వసిష్ఠమౌనీంద్ర చంద్రుని సాన్నిధ్యంబునకుఁజని

బేగడ-లేక హిందూస్తానిరాగం-ఆటతాళము (ఘోరంబుగను)

కామధేనువు వసిష్ఠులకు సంవాదము.

కామధేనువు॥ ఈరాజు సేనలు కోరినన్బట్టేరు-కారణ మేమిమునే॥
వసిష్ఠుడు॥ కారణంబెఱుగనే-గౌశికుండునిన్ను గోరినాడోశబళే॥
కామ॥ నేరంబులేమిన-న్నీరాజుకిచ్చిన- కారణంబేమిమునే॥
వసి॥ శూరుఁడుబలవంతుఁ-డీరాజునోర్వఁగ-నేరనుగదెశబళే॥
కామ॥ధరనుబ్రహ్మర్షీ-వి-నరపతులుమీముం-దర నెంతవారుమునే॥
వసి॥ ధరణీశుసేవల - దండింపబుట్టించు-మరిదిసేనలశబళే॥
కామ॥ ఇంకనే గౌశికు-పొంకమణచెదని-శ్శంకమీయాజ్ఞమునే॥
వసి॥ వేంకటచలవరదు - విష్ణువేడిన్నృపు పొంకమణచుశబళే॥

కీర్తన-మయూరధ్వని-ఆటతాళము.

రామఘన-శ్యామసత్య - కామప్రియతమా।
శ్రీకామమఘము-చరితమువిను - కలుషవిరామా॥ రామ.

పల్లవి.

కామధేను-పంతపప్లవ-నాముల మేయబలుల।
భూమిహుంభా-రవనురవమున-బుట్టగ జేయు॥ రామ॥ ౧
ఆబలంబుకౌశికుసౌబ-లంబుముట్టి శూరు।
లైబోరియు భగ్నపరచి - రందఱబట్టి॥ రామ॥ ౨

అంతఁగౌశికుండుపహ్లవాన్వయబలముపైన|
వింతశరములేసిజంపి-వేసె వేగము॥ రామ॥ ౩

కామదుఘము-శకయవనుల-నామముసార్ద బహు|
నేమముతో సృజియించెను-నిపుణత మీరి॥ రామ॥ ౪

శకయవనులు పట్టుసాసి-నికరముదాల్చికో|
శిశుబలములబట్టికొట్టె-సెలగిరిహెచ్చి॥ రామ॥ ౫

శంకలేక కౌశికుండా-శకయవనులను-శ్రీ|
వేంకటచలవినుత రామ-వెగడుపర చెను॥ రామ॥ ౬

వ. ఇటుల కామధేనువు సృజియించిన సైన్యములను విశ్వామిత్రుండు చంపివేసినఁ గని వసిష్ఠుండు మఱి[illegible] సృజియించుమని కామధేనువున కనుజ్ఞయిచ్చె, నంతనా కామధేనువు,

జంఝూటిరాగం-ఆటతాళము. (ఆ-చానసాటి-యెఁగానగాన.)

శ్రీరామ-సత్యకామ, వేగకామ, ధేను-వేమరకను-హుంభా యని-ధీమసమున-భీమబలుల, గాంభోజుల-సేమమునను |భూమిని బుట్టించెవినుమా-ప్రేమ॥ శ్రీ॥ పల్లవి.

అంత, జనులలోన-బ్లవనులను బుట్టించె| యోని ననుర క్తిని, యవనుల గలిగించె | తనదుఘన రోమముల, లోమ్లేచ్ఛుల సృష్టించె, శూరతనుహో-కితకిరాతుల సృజించె॥ శ్రీ॥ ౧

ఆ బలములంత-కౌశికుని బలముల, ముట్టి, పలువిధాయుధముల గొట్టి-మిగుల బాధలను బెట్టి-సాశ్వరథగజముల వేగ,సిలను గూల్చి | నాశ సైన్యవరు॥ శ్రీ॥ ౨

కౌశికుని తనయులు-నూర్వురంతె వేగ, వసిష్ఠుని గొట్టగ-
కోపమున ననురాగ-నాఘనుడు-హుంకారంబపుడు జేయంగ, కౌశి
కునితనయులు, భస్మమైపోవంగ॥శ్రీ॥ 3

తనవారు చావ-గాంచి కౌశి-కుండు దుఃఖ-వారినిధిని, మునిఁ
గనపుడ - తంత్రీ, మీర-వేసటాచల వరదుండు లక్ష్మీనారాయ
ణుడు-కరుణజూపు మెండు॥శ్రీ॥ ౪

తో హరా, అంతకౌశికుం-డలమటచేల-జ్జాన్వితుడై వెతజెంది।
పంతముతో ముని-పతినివసిష్ఠుని బరిభవించుతలపొంది॥శ్రీ॥
తన పుత్రునికొకరిన రాజ్యంబే, లను బట్టముగట్టియును।
ఘనహిమశైలం-బునదప మొనరిం-చె రుద్రునిగూర్చియును॥శ్రీ॥
శంకరుచేతను-సర్వాస్త్రంబుల, బొంకముగా గొనియపుడు।
శంకలేక వేజనియువసిష్ఠా, శ్రమమునను జేరెన ఘనుడు॥శ్రీ॥

కళిక-ఏకతాళము-మధ్యమావతి.

మఱియుగౌశికుండంతసురస, మాన్యుండైన వసిష్ఠునమునను।
బఱిగొనగనాగ్నేయశరమును, బంపికాల్చెనుబక్షులరవను।
ముశివరేణ్యుండగువసిష్ఠుని, మూర్ఖమున జేరంగనాతని।
గనివసిష్ఠుడుబ్రహ్మదండము, గైకొనియు గౌశికునిగనగాని।
క్షత్రియాధమవనముసేలను, గాల్చితివనిపహ్కారణంబుగ।
క్షాత్రమును జూపింపునాపై, ఘనుడవైనను శౌర్యకరముగ।
నిముగొజూడుముబ్రహ్మదండం, బేపుమీరను జూపుశౌర్యము।
వదలకన్నినీ యస్త్రములన్నీ, బ్రహ్మదండము పైకిబంపుము।
అనినగౌశికుడంతనాగ్నే-యాస్త్రమునుపేయంగమఱియున।

ఘనము ఘనుఁడన బ్రహ్మదండము- ఖంబునను దగ శాంతిపరచెను॥
ఘనుఁడు కౌశికుఁడంప నా ముని, కాంతు పైనను బాశుపతమును।
బనుపదానిని బ్రహ్మదండము, బరమప్రీతిని మ్రింగిగిను కను।
మానవము మోహనము రౌద్రము, మాదనము పైనాకమస్త్రము।
నానుగల స్వాపనము శోషణ-మనఘ మా జృంభణము వజ్రము।
కాలపాశము బ్రహ్మపాశము, క్రౌంచాస్త్రము వారుణాస్త్రము।
కాలచక్రము ధర్మచక్రము, కాలదండము మానుగు తాఁ స్త్రము।
కంకణము వైద్యాధరంబును-గాపాలమును త్రిశూలంబును।
బొంకమగు శక్తిద్వయంబును-భూరిదారుణ శోషణములును।
మునివరుని పై వేయ వాటిని-ముదముతోడను బ్రహ్మదండము।
ఘనముగా మ్రింగగను జూచియు-గౌశికుండును మిగుల గోపము।
తోడ బ్రహ్మాస్త్రమును ముని పై-దురుసునను వేయగ వసిష్ఠుడు।
పోడిమిని జెడకుండ మ్రింగెను-బుడమి కేడదరంగ నవ్వుడు।
మానిరోమములందు ఘనమగు-మంటలెగయుగ మునివరేణ్యుని।
మానితముగను మునులు వేడిరి, మదిని శాంతము బొందుమికనని॥

వ॥ ఈప్రకారంబున విశ్వామిత్రుండు తాను జేసిన ప్రయత్నంబు విఫలంబైన సిగ్గుపడి యిట్లనియె.

శ్లో॥ ధిగ్బలం క్షత్రియబలం। బ్రహ్మతేజో బలం బలం।
ఏకేన బ్రహ్మదండేన। సర్వాస్త్రాణి హతాని మే॥

వ॥ అని చెప్పుచు గౌశికుండు కోపంబు విడచి బ్రాహ్మణ్యబలము ముందర క్షత్రియబలం బెందుకును బనికిరాదని తనకు బ్రహ్మత్వము రావలెనునకు ప్రయత్నము జేయదలచి,

తోహరా.

దక్షిణదిక్కున - దపమొనరించెను - దగవేయబ్దంబులును ।
దీక్షనువశలక - దేవేశువిధా - తృనిగూర్చియు ముదముననను ॥శ్రీ॥
వనజాసనుండును - బ్రత్యక్షంబై - వత్సానీను మెచ్చితిని ।
ఘనరాజర్షివి - గమ్మనిచెప్పియు - గదలెను దన యునికికిని ॥శ్రీ॥

క॥ ఘనరాజర్షిత్వంబును।గనియునుగౌశికుడుత్పప్తిగాంచక బ్రహ్మ
ర్షినిగావలెనసుదలపున।మనమరలగమరలదపముమక్కువజేసెన్॥

శుద్ధసావేరి-ఆట. (రామునామ సంగ్రహము.)

రామవినురమ్యక-రముభువిద్రి - శంకమహా, రాజుచారిత్రమును।
త్రిశంకమహా-రాజు చారిత్రిమును॥
భూమిలోరవివంశ-భూషణుడై బహుకాల - మీమేదినినేలె - నింపు
తోడుత మును॥

ఆమహీపతిదేహముతోనా, యమరపురిజేరగను।గతువును
క్షేమముగ జేయింపుమనియువ-సినష్ఠుడుగగ-గాద నెనుముని ॥రామ॥

పల్లవి.

జననాథుడంతట, ఘనులవసిష్ఠముని, తనయులజేరియు దనకోర్కెను।
మనమలరదీర్పుడం, చనివేడవారలు, జననాథుదలపుజే, యనుజాల
మనగను।
గినుకతోడద్రిశంకుడితరుల, మునులవేడగ జనెదనిక నన।
మునితనయులును శాపమిడిరా-ఘనునిఛండాలుడవుగమ్మని॥ రామ॥౧
జననాథుడప్పుడు, ఛండాలరూపంబు, మనమెరియరా దుఃఖ
మగ్నాంగుడై ।

ఘనునిగాశికు జేరి.తనయాపద దెల్ప,జనపతి చేయ యజ్ఞమునుజరిగించెదనని
మునుల నెల్లనుబిలువవచ్చిరి, ఘనవశిష్ఠుని తనయులును హే।
ళనము జేసిరియాజకుడునృపు-డనియుఛండా-లునిసవనమని ॥ రామ॥ ౨
అదివినికౌశికు-డమితకోపముతన-మదిదోప నూర్గుర-మౌనిసుతుల।
మదమణగ భస్మమై-మడియగశపియించ జదిసిరిభస్మమై-సన్మౌని
సుతులంత
బదిలముగనాదిని - శంకు చేతను - భవ్యముగుయజ్ఞ మునుజరిపెను-
సదయ వేంకట - చలపతినిసరసముగ నేలెడు-శ్రీశుకరుణను ॥ రామ॥

వ॥ ఇట్లుల విశ్వామిత్రుండు తననునిందించిన వసిష్ఠసుతుల నూర్గురను భస్మమై సప్తశతి (౭౦౦) జన్మంబులు నీచజాతులయందు వికృతాకారంబులతో జనియించి పీనుగలను భక్షించుచు శ్వమాంస నియతాహారులై యుండగలరనియును వసిష్ఠతపయులవలె దనను నిందించిన మహోదరుండను ఋషిని గిరాతుండై దుష్టప్రవర్తనలో జేరి దుర్గతిని బొందగలడని యును శపించిన వారటుల దుర్దశలను బొందిరి. విశ్వామిత్రుండు యజ్ఞంబును బూర్తిజేసి యజ్ఞభాగార్థమై దేవతలను బిలువ రారైరా కారణంబున గౌశికుండు స్రువంబు (యజ్ఞమునం దుపయోగించు గరిటవంటి పాత్రను) హస్తంబునం బట్టి త్రిశంకునిబిలచి నరేశ్వరా నేను సంపాదించిన తపస్సుకొక్క ఫలితంబేమైన నున్నయెడల నీవీశరీరంబుతో స్వర్గంబునకు బోదువు గాక యనిన త్రిశంకుండా ఛండాల రూపశరీరంబుతో స్వర్గంబునకు జనెను।

సీ॥ ఆరీతినిత్రిశంకు-డింపుగాస్వర్గంబు జేరశక్రుండువీ-క్షించియాతని।
స్వర్గార్హుడవుగావు-జనుమనదలక్రిందు గనుబడునృపుగని-కౌశికుండు।

నిలునిలుమనగను-నిలచెనాతండాక-సమూసందుమునులువి-స్మయము
నొంద
కౌశికుండంతన - క్షత్రగణంబును సప్తర్షులస్వంజించె - సరగనపుడు॥

తే. గీ॥ అన్యమిం|దునిసృజియింతు-ననుచుబలుక|
దేవపతితోడసురలుపృ-థ్వికినివచ్చి|
కౌశికునిగాంచిగురుశాప-కలనస్వర్గ|
మునకుదగడితడనిరంత-మోదముననను॥

(సురులకు విశ్వామిత్రునకు సంవాదము.)

బేగడ లేక హిందుస్తానిరాగము-ఏకతాళము-(రామమంత్రిక.)

సు॥ గాధినందనా-సుజన-ఘనతపోధనా|
వాదులెల్లనీకు-దివిజవరులతోడనా॥గా॥ పల్లవి.

వి॥ సాధుసీలుండు-యీ్యాతి-శంకుడెప్పుడు|
యీధరిత్రికి-ద్రోసినారి-దేలదెల్పుడు॥సా॥

సు॥ చాలుశీలము-ఛం-డాలరూపము|
గాలవశతనొందె-స్వర్గ-గతికనర్హము॥గాధి॥

వి॥ ఏలవాదము-యీభూ-పాలుస్వర్గము|
వేల-భింప-జేతునంటి-విడువబాపము॥సాధు॥

సు॥ కుశికనందనా-నీదు-శౌర్యమానునా|
విశద-పరచు-చేతు-మింక-విమలగుణగణా॥గాధి॥

వి॥ శశియుసూర్యుడు-నుండు-పరణిసీతడు|
విశద-ముగను-స్వర్గమందు-వెలుగజేయుదు॥సాధు॥

సు॥ ఈత్రిశంకుడు-దివిన-క్షత్రరూపుడు|
గాత్రి-లోక, ములబ్ర-ఖ్యాతి-గాంచునెప్పుడు॥గాధి॥

వి॥ చిత్రకరముగ-నీచ-క్షత్రయుతముగ।
మైత్రిసప్త-ఋషులతోడ-మనుచు-డు వెలుగ ॥సాధు॥

సు॥ శంక లేలను-గోర్క్య-సఫలమైయును।
బొంక-ముగను-దివిని-సురుల-బోలి వెలుగును ॥గాధి॥

వి॥ వేంకటాచల-వినుతు-విష్ణుదయగల।
శంకరముత్రి-శంకుస్వర్గ-సరణిగనునిల ॥సాధు॥

వ॥ ఇటుల ననుగ్రహించి సురలదృశ్యులైరి. త్రిశంకుండు తల క్రిందుగా నక్షత్రరూపుండై విశ్వామిత్రునివలన సృజియింపబడిన నక్షత్రములతోడను సప్తఋషులతోడను సురలతోడను వైశ్వానరమండలంబు పైన విశ్వామిత్రునిచే సృజింపబడిన స్వర్గంబున వెలుగుచుండె దీనినె త్రిశంకుస్వర్గంబని జనులందురు.

తోహరా.

అంతటనాకుశి-కాత్మజుడాది-క్కాంతయుబ్రీతినివిడచి।
సంతసమునబు-ష్కరక్షేత్రమునకు-సరగబశ్చిమమునడచి ॥శ్రీ॥
తప మొనరించెను-ధన్యతబ్రహ్మ-త్వముగాంచగదలచియును।
చపలత లేకను-సరసిజభవుహృ-త్సరసిజముననిలిపియును ॥శ్రీ॥

కీర్తన. జంఝూటి. ఆది. (ఇభరాజవదనా)

భువి-నాయమోధ్యాధిపుఁడుశూరుఁడ-మేయవిక్రముఁడు।
అమేయవిక్రముడు-ము-న్నంబరీషుండు ॥భువి॥ పల్లవి.

ఘన-యజ్ఞమొకటొనరించగనునా-యజ్ఞవరపశువు।
నాయజ్ఞవరపశువు-గొని-యరిగెశతక్రతువు॥భువి॥ ౧

ముని వరులుపశువునుగానియొక భూ-సురునిపశువునుగ।
భూసురుని పశువునుగా-భూవరుని దెమ్మనగా। ॥భువి॥ ౨

నృప-వరుడుపశువును వెదకుచునుబుర-వరములనుదిరిగి
పురవరములనుదిరిగి-వే-సరియుమదిగలిగి॥భువి॥ ౩
వర-వేంకటాచలపతినుతుడు(శ్రీ-విష్ణుదలచుచును।
(శ్రీవిష్ణుదలచుచును-వే-వేగదిరుగుచును॥ భువి॥ ౪

వ॥ అంబరీషుండు యజ్ఞపశువునుగానక దిరుగుచు భృగుతుందము న (భృగువను గిరితటముయొక్క మధ్యను) దపంబొనరించు ఋచీకుండను నన్మాని చందురినివద్ద కా రాజేంద్రి చందురిండు చనుదెంచి యాముకానికి ముగ్గురు పుత్రులుండుటంగాంచి ఋచీకునితో నంబరీషుండిట్లనియె.

తంగంమెట్టు.

మహాసీంద్ర నేను-మహాసీంద్ర నేను-దీనుడజన్మమును।
దీనుడజన్మమును । బూనియజ్ఞపశువును । గోల్పోతి ।
గానసీసుతుగోరితి॥ పల్లవి.
వేయిగోధనము । వే । వేయిహిరణ్యము వే । లీయుక ।
బూనిమిము । వేడితి । నోయనఘ । యనెబ్రీతి॥ మహాసీం॥ ౧

వ॥ అనిన ఋచీకుండిట్లనియె.

తంగంమెట్టు.

భూపాలనీకు । భూపాలనీకు । నాపెద్దకొడుకు । నాపెద్దకొడుకు ।
నేపగిదినిత్తునాకు । భువినితడు । ప్రాపసగభార్యయపుడు ॥భూ॥ పల్లవి.
నాచిన్నసుతుని । నా । చూచివిడువమదిని । చూ॥ దోచదు ।
రాజభువిని । నన్నతడు । బ్రోచుననమధ్యముడు ॥భూ॥ ౧

నేపనికిరాసి | నే | పాపుడగాని | పా | భూపాలనన్నుగొని |
తను శున | శ్శేఫుడజగతిలోన ॥భూప॥ ౨

వ॥ అంతట నంబరీషుండు.

తంగం మెట్టు.

భూపతివింత | భూ | బాపనికంత | బా | గోపసిడి చయములంత |
యిడి శున | శ్శేఫునితో జనె ముదమున ॥మాసీం॥ ౨
వేంకటాచల | వేం | వినుతశ్రీలోల ! వి| పంకజోదరమిగుల |
బ్రోవుమని | పొంకముగదలచిహరిని ॥మాసీం॥ 3

తోహరా.

ఆమునిసుతుతో - నంబరీషనృపు | డామధ్యాహ్నంబునకు |
సామజవరదుని - సన్నుతి జేయుచు జనెబుష్కరతీర్థముకు ॥శ్రీ॥
భూపాలునితో - నేపారశున - శ్శేఫుండచటికిజనెను |
ఆపుణ్యక్షే - త్రవాసునిగుశి - కాత్మజునచ్చటగనెను ॥శ్రీ॥

వ॥ శునశ్శేఫుండచటఁ దనమాతులుండగు విశ్వామిత్రునిం
గాంచి చేరంజని యిట్లనియె.

బేహాగ్ రాగం. ఆదితాళ.

వందనమోమునిని - వర్యతపోదార్య | సుందరచరణార |
విందంబులకునార్య ॥వందన॥ పల్లవి.
తల్లియుదండ్రియును - ధరణీశునకునన్ను | కొల్లలుగ
గోవుల - గొనియమ్మిరాపన్ను ॥వందన॥ ౧

అంబరీషునకును -యజ్ఞప - శువుగన | న్నమ్మిరితలి
దండ్రు - లహాహాయేమందును ॥వందన॥ ౨
దిక్కెవ్వరీవెగాని - దీనునిబ్రోవుమాని | మక్కువతోడనీ |
మరుగుజొచ్చితిని ॥వందన॥ ౩
వీక్షించునగ్గరుణ, రక్షించుసీకుశరణ | మక్షీణ
తపశ్శర - నాత్మద్రిసుగుణగణ ॥వందన॥ ౪
ధరను వేం - కటాచల - తారక - విష్ణుచాల | నిరతంబు |
దలచువిమల - కరుణా - సద్గుణశీల ॥వందన॥ ౫

తోహారా.

విశ్వామిత్రుడు - వినియామునిసుతు, వివిధాలాపంబులను |
విశ్వాసంబున, బిలచిసుతులతో, వేగంబువనిట్లనెను ॥శ్రీ॥
తనయులారమునిం, తనయుశునశ్శే, పునికివిూరుబదులుగను |
జనపతిసవనం, బునకుపశువుగను, జనుడొక్కడుతప్పకను ॥శ్రీ॥
అనసుతులనిర, త్యాశ్చర్యంబున, వినమెచటిధర్మంబు |
తనయునితరమను, జనికై విడువగ, దలపెట్టుటచిత్రంబు ॥శ్రీ॥
అనినగాశికుడు, తనయులమధుష్యం, దాదులనాగ్రహమునను ॥
శునకమాంసమును, దినివేయబ్దము, లనుహీనకులంబులను ॥శ్రీ॥
ఇలలోవాసి, ష్ఠలవలెదిరుగను, తులఘోరముగశపించె |
విలపించుచువా, రలునబ్జెజన, విబుధగణముఘోషించె ॥శ్రీ॥

హిం. భైరవి - ఆట, (నమిళాం.)

కరుణాసాంద్రుడు, కౌశికుడప్పుడు, ఘనునిశునశ్శేపుని
క్షేమునను బిలచి ॥కరుణా॥ పల్లవి.

మఘవోపేంద్రుల, మాహాత్మ్యమును, జెప్పి ।
మంత్రములను రెంటిని, నుపదేశించె ॥కరు॥ ౧
సవనాంతంబున, జాలగనినుయూప ।
స్తంభమునకు గట్టగ జపించుము ॥కరు॥ ౨
వర వేంకటచల, వరదుడుశ్రీహరి, వర్ధిల్ల జేయునని ।
దీవించియు ॥కరుణా॥ ౩

వ॥ ఇటుల విశ్వామిత్రుండు శునశ్శేపుని దీవించి పంపిన.

మధ్యమావతి. (ఇత డేనాబలి.)

వనజాప్త - వంశజావినుమా ॥వన॥ పల్లవి॥

ఘనునిశునశ్శే - ఫునిమునిబంపగ ।
మనమలరగనా - మౌనిసంతుఁడుదగ ।
జనపతివెంటను - జనగనుఘనముగ ।
గొనిపోయె రాజువేగ ॥ ॥వన॥ ॥అనుపల్లవి॥

జనపతియజ్ఞం - బునుబూనియుండగ ।
మునిసుతుస్తంభం - బునకునుగట్టగ ।
ఘనమంత్రంబుల - గదిసిజపించగ ।
అనిమిషులంపరాగ॥ ॥వన॥ ౧

సురవరులునునర - వరుయజ్ఞంబును ।
బరిపూర్ణతగా - బలికియుఁగరుణను ।
చిరజీవిశున - శ్శేఫుండనుచును ।
సురలుదీవించివెళ్ల ॥ ॥వన॥ ౨

వర వేంకటచల - వరదుఁడు శ్రీహరి।
కరుణామయ జ్ఞము - కడతేరగపురి ।
కరిగెనంబరీ - పావనిపతిహరి ।
హరినారాయణయంచు॥ ॥వర॥ ౩

తోహరా.

కౌశికుడనుపు - ష్కరక్షేత్రంబున - కదలక మెదలక ధరను ।
క్లేశములేమియు - లేకతపమువా - గీశుగూర్చి చేయగను ॥శ్రీ॥ ౧
శశశతసంవ - త్సరములుగాగవి - ధాతయుసురలేతెంచి ।
బుశికాత్మజనీ - కునురుషిత్వమును - గోర్కానిచ్చితిమిమించి ॥శ్రీ॥ ౨
అనిబల్కియునా - యబ్జజుడనుసుర - లానందంబున నేగ ।
మనమునదృప్తిని - గనకగౌశికుకు - మరలదపము జేయంగ॥శ్రీ॥ ౩
ఘనముఁగ మేనక - చను దేరగముని - కామవశుండై ధరను।
గానకొనిమేనక - గూడియుం డెమది - గోరిదశాబ్దంబులును॥ శ్రీ॥ ౪

కం॥ కుశికాత్మజుఁడా మేనక।
వశుడయ్యును దెలివిగలుఁగ వర్జించియు నా।
దిశవిడిచిచ నెనుదీచీ।
దిశకుదనదుయశము నాల్గు దెసలనిండన్॥

వ॥ అంతవిశ్వామిత్రుం డుత్తరదిశకుఁ జనుదెంచి.

అపూర్వరాగం- ఆది-(కలికి చిలుకల.)వలె

ఘనమై-నతపము। గౌశికుడు-జేసెగా॥ పల్లవి॥
తనకుబ్ర-హ్మత్వము-గనగ వే-యబ్దము।
అనునిర-తినివిర-తినిసర-సముగా॥ ఘన॥ అనుపల్లవి॥

వనజా-సనుడంత- జనుదెంచి-యనుమతింత|
గనుమహా-ర్షిత్వము ! గనబల్కె-శ్లోకము|
ననుమతాని-యనెవాణీ-శునిగని-భక్తితో॥ ఘన॥ ౧

అమితభక్తి-యుక్తుడ-నవనిజితేం-ద్రియుడ|
తమరివ్వగల-బహుమా-నముమహా-ర్షిత్వమా|
క్షమప్రామా-ణ్యమబ్రహ్మ-త్వమునిమ్మ-ప్రేమతో॥ ఘన॥ ౨

బనువడి-ద్రుహిణుడు-బలికెజి-తేంద్రియుడు|
ధరలోన-గాధిపు!వర వేకట-చలులో్రపు|
హరి వేడు-మన ఘుండు-కరుణించు-గౌశికా॥ఘన॥ ౩

కం॥ వనజాసనుడీరీతని|
మునివరుతో బల్కి చనియె మునులు నుతింప౯|
ఘనుడా కౌశికుడున దప|
ముని జేయగ సాగెమరల మోదముతోడ౯|

చం॥ సురపతి వేగ గౌశికుని జూచితపంబున కొక్క విఘ్నము౯|
గరమొనరింపు మంచుముని కాంతుని మొద్దకు రంభ నంపనా|
సరసిజనేత్రి కౌశికుని-చాయకు వేజని యాటపాటల౯|
బరిసర భూములన్నలిపె| భావజుడున్నవ వెంటదోడ్కొన౯॥

తోహరా.

బలరిపుడుంగో-కిలరూపంబున-కలరవమున గూయగను|
చిలుకలు పలుకగ-మలయమారుతము-సులలితముగ వీవగను॥శ్రీ॥

సీ॥ మునివరుజేరంగ-జనిరంభ చిరునగ-వును జూపుగలరవ-మున సొం
బాడు | వలుదగుబ్బలమీద-పయ్యెదదొలగంగ-జేయును
మూయును-సిగ్గుపడును | వలిపెపుదువ్వలు-వను జారవిడు

చును-కంకణనూపుర-క్వణనజేయు । గ్రేగంటిచూపుల-గీలిం
చుచును గౌశి-కుని చెంతనిల్చెను-గూర్మితోడ॥

తే॥ గీ॥ మరుడు నాళీకసాయకో-త్కరము మాని।
వరునిపై నేయ గౌశికు-సరసి దెలసె-
బాకశాసనకృతమని-భావమందు।
శాంతమును వహియించగం-జాలడయ్యె॥

తోహరా.

మదిలో గోపము-గదుముగొనగ నా-మానినియురంభను గాంచె।
పదివేలేడులు-పాషాణంబై-పడియుండగను శపించె॥ శ్రీ॥
కుశికాత్మజుడా-దిశను విడచి ప్రాగ్దిశ కేగియు నచ్చటను।
దశశతసంవ-త్సరములు దపములు-విశదంబుగ జేయగను॥ శ్రీ॥

రాగం కాఫీ-ఆదితాళము (చూడవసంను కాసుదాను.)

శ్రీరామ తారకనామా-వినుమా॥ శ్రీ॥ పల్లవి॥
బరువోసి కుశి-కాత్మజుండు వ్రతము-దీరదపము
వదలి । దినబూనగ నన్నము॥ శ్రీ॥ అనుపల్లవి॥
సురనాథుడు భూ-సురువలె రూపము । ధరియించుకవచ్చి।
తపసి విగనిముదమున॥ శ్రీరా॥ ౧
ఆకలిగొంటి నే-నన్న మొసగుమన-నా కౌశికుని కొసగె।
నన్నలి నన్నంబును శ్రీరా॥ ౨
అన్నమానంతయు-నమరేశుడుదిన-దన్నుసురలు।
వొగ్గడ-దపముసుదగ బూనెను॥ శ్రీరా॥ ౩
ధర వేంకటాచల-దాసనుతుడు హరి।
కరుణచే గౌశికుడు । ఘనతపమొనరించెను॥ శ్రీరా॥ ౪

తోహరా.

ఉఱువడిగాశికు-డుగ్రమైనతప-ముచ్ఛ్వాసములవిడువకను।
దఱచుగదశవ-త్సరములుసలుపగ-దల్లడిల్లెద్రిజగమను॥శ్రీ॥ ౧
మాళినండిధూ-మంబులెసగెభూ-మండలమార్తినిబొందె।
నాళీకభవుని-నాకేశాదులు-నలువుగశరణమునొందె॥శ్రీ॥ ౨
దేవకౌశికుని-తీక్ష్ణమైనత-పోవేడిమిలోకమున।
అవరించికా-ల్పంగబూనెభూ-తావళి బాధలగను॥శ్రీ॥ ౩
పరీక్షించితిమి-పలువిధంబులను-బ్రహ్మర్షిత్వమునకును।
కరమర్హుండీ కౌశికుడీతని-గరుణింపుము తప్పకను॥శ్రీ॥ ౪

వ॥ అనవిని చతురాననుండు.

హిం. భైరవి. ఆట. (నమిశాంశ్రీగణ,)

కమలాసనుడును-గౌశికునొద్దకు-గారుణ్యమునవచ్చెను।
రామావిను॥గారుణ్య॥ అమరనాధుడుమొద-లైన సురలు
వెంట-నతిమోదమున రాగను॥ రామావిను॥ అతిమోద॥కమ॥పల్లవి॥

కుశికాత్మజుగని-గొబ్బునబల్కె-నీకును బ్రహ్మర్షిత్వ
మును-యిచ్చితినీ-కును బ్రాభృశము గ్రతపమును.
ప్రీతిచే జేసియు-బృధివిబ్రహ్మణ్యమును-గైకొంటివి॥పృధివిబ్ర॥కమ॥౧

చిరకాలంబున-జీవించనాయువు-శ్రీకరముగనిచ్చితి-
విశ్వామిత్ర॥శ్రీక॥సరసనోంకారవ-షట్కారవేదముల-
సాకల్యముగనిచ్చితి-విశ్వామిత్ర-సాక॥కమ॥౨

చనువునవేంకట-చలదాసహృన్నివా-సునిహరిని
దలచుచును। యెల్లప్పుడు-శ్రీహరిని॥

మునినాథ నీ విక-మోదముతోఁదప-మునునిల్పుచునుమనెను-కౌశిక
దప-మునునిల్పుచునుమనెను॥కమ॥3

వ॥ అంత విశ్వామిత్రుండు చతురాననునితో నిట్లనియె.

తోహరా.

సనఁబ్రహ్మర్షివి-యనుచువసిష్ఠుం-డనినదృప్తినోఁచెదను|
ఘనమగునాకో-ర్కెనుదీర్పుడుమె-చ్చిననుమీరందఱును॥శ్రీ॥
అంతవసిష్ఠుం-డమరులుఁకోరిన-పొంతనచ్చటికివచ్చి|
సంతసమునవి-శ్వామిత్రునిఘన-వంతమునను మదిమెచ్చి॥శ్రీ॥

క॥ ఘనుఁడువసిష్ఠుండుకౌశికు|గనిబ్రహ్మర్షిత్వమిపుడుకాంచితివిధరణ
మనమలరవిడువు మికదప|మునుగౌశిక యంచుఁబల్కె మోదము
తోఁదగ॥

వ॥ ఇటుల గమలాసనాదులు కౌశికునికి బ్రహ్మర్షిత్వ మొసంగి తమతమలోకంబులకుఁజనిరి. విశ్వామిత్రుండును వసిష్ఠుండును సఖ్యంబొనర్చి యథేచ్ఛంజనిరి.

ఉ॥ శ్రీరఘురామకౌశికుని శ్రీకరమైనచరిత్రమంతనే|
గూరిమివిన్నవించితిని గోమల పద్మ దళాయతేక్షణా|
ధీరవరేణ్యుఁడీఘనుఁడు దివ్యతపోమహిమా విభూతిచే|
ధారుణిఖ్యాతినింగనిన ధన్యుఁడితండు నరేంద్రరత్నమా॥

తోహరా.

దశరథనృపవర-తనయునికిటులను-కుశికాత్మజుచరితమును|
విశదపరచెబహు-వేడుకసభికులు-వినగశతానందుఁడును॥శ్రీ॥
జనకమహీపతి-సంయమివర్యుని-చరితమువినిముదమునను|
ఘనగౌరవమున-గౌశికుతోఁబలి-కెనుజోద్యంబందుచును॥శ్రీ॥

కీర్తన-కాంబోది-ఆదితాళము. (ఈ మోహనాంగు.)

నీమహాత్మ్యమును నే-నేమనిపొగడుదు-నోమునికులవర్య।
ప్రేమతోఁ గుశికాత్మ-జా మీరు నాపురికి-రామలక్ష్మణయుతులై।
రాగ ధన్యుడనైతి॥నీమ॥ పల్లవి.

మీదర్శనముచేత-నాదుజన్మముసఫల-మైదోచగనుగంటి।
నీదుచారిత్రము-నీదివసమున నేన-త్యాదరమునను శ।
తానందుచేవింటి॥నీమ॥ ౧

పొంకముగ నాపూర్వ-పుణ్యమున నీపద-పంకజములగాంచితి।
వేంకటాచలదాస-వినుతుఁడౌ భుజగప-ర్యంకుని దయచే
గృ-తార్థుఁడనే నైతి॥నీమ॥ ౨

తోహరా.

జనకమహీపతి-సంయమివరునకు-దనబంధువులును దాను।
మనమలరఁబ్రద-క్షిణవందనముల-నొనరించియు నిట్లనెను॥శ్రీ॥
మునివర రేపటి-దినము ప్రభాతం-బున గాంచెదనని చెప్పి।
జనకుఁడుచనె నగ-రునకు గౌశికుని-యనుమతి ముదమున నొప్పి॥శ్రీ॥
గాధినందనుఁడు-కాకుత్స్థులుముని-గణములు పూజింపగను।
సాధుజనులతో-సల్లాపంబులు-సలుపుచుండె ముదమునను॥శ్రీ॥

ఉ॥ పాయని భక్తితోడభవ పాపవినాశనమైన యట్టిరా।
మాయణ బాలకాండకథయం ధనఘుండగు గాధిసూను తే।
జోయశముల్ఘనంబుగనుఁ జొప్పడ నీకథఁ జెప్పి నీకు నా।
రాయణ యొప్పగించితి దయాకర నేలుము దీనిఁబ్రీతితో౯॥

తోహరా.

పలుమరు మన్నె-పల్లి వేంకటా-చలపతి దాసుఁడు హరిని।
దలచి చెప్పెద-ప్పులు మన్నించుడు-దయచే విబుధులు భువిని॥శ్రీ॥

ఇతిశ్రీమద్భగవద్భాగవతాచార్య దాసానుదాస మన్నేపల్లి
వేంకటాచలపతిదాస విరచితంబగుశ్రీరామచంద్రలీలాత
రంగిణి యను హరికథయందు బాలకాండమున
విశ్వామిత్రమహామునీంద్రుని మాహాత్మ్య
ము దెలుపు పంచమతరంగము
సమాప్తము.

శ్రీ

శ్రీరస్తు

శ్రీయైనమః.

శ్రీమతే నారాయణాయనమః

శ్రీగురుభ్యోనమః.

శ్రీ రామచంద్ర లీలా తరంగిణి.

సప్తమతరంగము.

కం॥ శ్రీరంజిల్లగనన్నుకృ। పారసమునబ్రోవ పరమపావసమగున।
ర్వారూపమును ధరించిన । నారాయణ నతులొనర్తు
నవజలదాభా॥

కమాజురాగము, ఏకతాళము. (గంగాధరగౌరీశవలె)

నా-రా-యణా । నాళీక-భవముఖనుత ॥నా॥

దారుణభవ బంధహరణసు-రారి విదారణ ॥నా॥ పల్లవి.

నిన్ను-నన్ను-తిని జేతునిక ॥నా॥ ౧

గరుడగమన-కమలనయన । సురనికరార్తిహరణ ॥నా॥ ౨

ననుగావ-గనుగతినీవ-నిను భావ-మునసిల్పి సేవ - లను జేతు
బ్రోవ । నారా॥ ౩

నీపాదమేను - జేపట్టినాను, గాపాడుదీను - గనిప్రేమతోను।
బ్రాపనివేడెద । బాపము--బాపుము । శ్రీపతిమముసక ॥నా॥ ౪

కావుకావు వేం-కటచలపతినుత। రావణాంతకని రంజన శ్రీధర।
భావాతీతప్రభావా సజ్జన సేవితాంఘ్రియుగ। దేవదేవ రఘు-రామ
శరణు ॥నా॥ ౫

కాఫిరాగము, సవారితాళము. (సంతోషమాయెనుగా)

శ్రీ-ల-క్ష్మి-భోగ్యవగదేయో।హరిసతి కమలాలయ ॥శ్రీ॥ పల్లవి.

సరసిజనేత్రినీ-కరుణకు పాత్రుడగా।బిరా-నరా - గారాబము
పెంపారా హరిసతి కమలాలయ ॥శ్రీ॥ ౧

మనమునసీపదంబు లనేనిక నిల్పెదగా । సను - గనో-నానో।
ముఘలిం, చానోహరిసతి కమలాలయా ॥శ్రీ॥ ౨

సలలిత వేంకటా।చలపతినేలగదే.। చలం-బులా।మేలా-సిరు
లీవేలా । హరిసతి కమలాలయా ॥శ్రీ॥ ౩

శార్దూల విక్రీడిత వృత్తము.

పౌరుల్మెచ్చగనప్పుడా జనకభూ-పాలుండుసద్భక్తిసీ।
తారామప్రభు పెండ్లిచేసియును మో-దంబావహిల్లంగబెం।
పారన్మానుల కర్ణ్యపాద్యమిడి యున్నచ్ఛంబులో గోవులన్।
ధీరత్వంబుననిచ్చె రత్నములు భూదేవోత్తముల్మెచ్చగన్॥

తోహర.

అప్పుడుకౌశికు-డనఘులజనకము, హారాజును దశరథుని।
మెప్పుగవీడ్కొ-నె, మేరదీవన।లొప్పగజేసియుభృతిని। శ్రీ॥ ౧
హిమశైలప్రాంతమునకు జనెబుషి, సముదయముంతోడుతను।
కమలసంయమునుశ్రీ-కాంతునిరామునిఁ,ఘనమహిమలనెన్నచును॥శ్రీ॥ ౨

తంగంమట్టు.

ఆనందమాయె, అంధకరమాయె, జానకి పెండ్లాయె, దివిజ
సంమూర్మానితమననాయె। ఆ॥ పల్లవి.

రాజన్యచంద్రు, డాజనకరాజు, పూజించిసాగనంపె, దశరథ,
రాజునయోధ్యకపుడు। ఆ॥ ౧

దివ్యాంబరములు, ధేనువులగములు, నవ్యభూషణంబులు। కూతులకు, భవ్యముగ జనకుడిచ్చె। ఆ॥ ౨

దాసీజనములు, ద్రవ్యరాసులును, తపయరజితములును-మణులును, వాసిగ జనకుడిచ్చె।ఆ॥ ౩

ముత్యాల విద్రుమ-మణుల హారములు మంజులాశ్వహస్తి, చయములభక్తితో జనకుడిచ్చె। ఆ॥

పాదాతిచయము, భవ్యరథాదులు, మోదమున కన్యాధనమిచ్చెను, ముద్దుచూపగ జనకుడు ॥ఆ॥ ౫

వేంకటాచల-వినుతుడౌ శ్రీశు, వేడి పుత్రికలను, అల్లుండ్ల పొంకముగ సాగనంపె ॥ఆ॥ ౬

అఠాణ, ఏకతాళము (తాటకొచ్చెవలె)

దారిబట్టిరిగా, అయోధ్య, దా॥ కోరి, దశరథుడింపుమీరి। సూరి బృందములజేరి, నారీమణులజేరి, బహుకూరిమినిమీరి, తనయూరి- ॥దారి॥పల్లవి.

మించిజనకుని పురివిడి, పించి। మంచితోవబట్టించి। అంచితధృతివహించి, మదినెంచి, బరికించి। శ్రీమించి ॥దా॥ ౧

చాల, వేంకటాచల హృల్లక్ష్మీతేల. పాలించరా శ్రీలోల । యని వేడుచును బహుసీల, మునమేళములు. తాళములు కాళ్రిల ॥దా॥

ద్విపద.

దశరథుడిటులను తనయులగూడి। కుశలంబుగనుదన కోడండ్లగూడి।
దిశలెల్లవెలుగంగ దేజరిల్లుచును । యశలెల్లదిక్కుల నావరింపగను।
మునిగణములగూడి మోదంబుమీర । జనుచుండపక్షులుచయ్యన
ఘోర । ముగ నరువగసాగెముందటనపుడు । మృగములుభూమిపై

మెలగుచు గూడు । కొన ప్రదక్షిణము - గగుములుగుములు। గ
జననాథుఁడుండట । సరవినిదిరుగ । నరపతిదుశ్శకునములనుగాంచి।
సరిగవసిష్ఠుని చాలనుతించి । ఈదుశ్శకునముల - కేమికారణము ।
కాదనకనుదెల్పంగదె యనమనము।ననుచాల యోచించినరవరుతోడ।
మునివరుడిట్లనె మోదంబుతోడ॥

ఉత్సాహ వృత్తము.

వినునరేంద్ర పక్షులిట్లు వీచికూయుచుండుటన్।
ఘనవిపత్తురాగఁజూపు గాని మృగములెల్లభూ-।
మినిప్రదక్షిణకంబురాగ మేలుజూపుగానమా।
కనఘకీడు ముందుదోచునది దొలంగు మేలగున్॥

భుజంగ ప్రయాతము.

ఘనల్వారలీరీతిగన్పల్కుచుండన్ । జనుల్భీతిలన్గాలి చాలంగవీవన్।
మునుల్లుండగన్ వృక్షముల్గూలెనేలన్ । ఇనున్గప్పెజీకట్లు యిక్కట్లు
దోచెన్॥

ధృవకోకిల వృత్తము.

నరవరేణ్యునికాంతలెల్ల మనంబులందునభీతిలన్ ।
ధరణిగప్పెను భస్మరాసులు తత్తరిల్లిరి సైనికుల్।
కరమువిస్మయ మందిదానికి కారణంబువసిష్టునిన్।
పరమప్రీతిని జెప్పుమంచనె పార్థివోత్తము డంతటన్॥

వ॥ ఆసమయంబున,

కీర్తన-ఏకతాళము (చిత్తగింపుభూవరా)

ఘను-డొచ్చె పరశురాముడు । బహు, మచ్చరంబుజూపెడు।
సుర లచ్చెరువుగజూడగ-దన।యిచ్చరాము గెల్వగ ॥ఘను॥ పల్లవి.

చేతిలోనవిల్లువెలుగగ-భుజము-పైన పరశువొప్పగ।
పొడుగైనజడలుపొందుగ-తల-పైనవిఱ్ఱవీగగ ॥ఘను॥ ౧
పట-పటనుపండ్లు కొరుకుచు-చిట-చిటనుకోపమూనుచు।
నృప-పటలివొవ్వ జేయుచు-దన-పటుబలంబు జూపుచు ॥ఘ॥ ౨
వర-వేంకటాచలాఖ్యుని-బలు-వేడ్క నేటు శ్రీశుని।
శ్రీ-పంకజాక్షు రాముని-చిక్కు-పరచిగెల్వగలనని ॥ఘు॥ ౩

మందాక్రాంత వృత్తము.

ఈరీతిన్భార్గవు డచటికిన్నింపుతో రాగమూనల్
ధీరుండీతండును మరలనేతెంచె పృథ్వీశహింసన్
నారూఢిన్జేయగనొకనికై సన్యులజ్ఞంపునయ్యో
శూరుండీతండనుచునతనిజ్ఞా చిపూజించిరంతన్

వ॥ఇటుల జనుదెంచి పరుశురాముండు శ్రీరామునితో నిట్లని మె.

కీర్తన - ఆరభి - ఆట.

ఎరుగవటరా - రాఘవన-న్నెఱుగవటరా॥ఎఱుగవటరా-పరశురాముడ-నరిమురిని నాతండ్రిజంపిన-కఱటియగుకా - ర్తవీర్యార్జును దఱిమికరములదఱిగి వేసితి॥ నెఱుగవటరా॥ పల్లవి.

రామపనుజమదగ్నిపుత్రుడ । నీమహినినిరువదియునొకమా-రేమరకనృపులను వధించియు, భూమినలకాశ్యపునకిచ్చితి॥ శ్రీమహేశుని కార్ముకంబును, ధీమసంబున నీవువిరచుట- నేమమున నేవినియు వచ్చితి- నీమశౌర్యముజూడనిచటికి ॥నేఱుగ॥ ౧

వెంకటాచలవినుతుడగు శ్రీ, పంకజాక్షుండైనహరివిలు, నింక జూడుముదీనిగరముల, నెత్తిశరమునుదొడుగుమీవని, బొంకముగ. జేసినను నీతో, బొందుగను నేద్వన్ద్వయుద్ధము శంకలేకను జేయగోరెవ శక్తిగలిగిన రనుమ్రవేగమే॥ఎఱుగ ॥

తోహర.

పరశురాముడిటు, పరమక్రోధముస - బల్కుటవినిదశరథుడు।
కరముభీతిభా - ర్గవుతోనిట్లనె। గడగడవణకుచునవుడు। శ్రీ। ౧

కీర్తన, ముఖారి ఆట (కలికీయిదియేమే)

వినుభార్గవరామా, రక్షించుము, ననుపావననామా।

వినుము భార్గవరామనన దయ, గనుము మ్రొక్కెద నీపదము
లకు, మనమురంజిలగావుమానా, తనయులనునిరపరాధులను॥విను॥ప॥

కృపజూపగ నేన, ప్రార్థించెద, నృపక్రోధముమాను,
అపరమితస్వా-ధ్యాయవ్రతపరు। లైనభార్గవవంశజుండవు - తపజ
పంబులకీర్తిగాంచిన - ధన్యుడవు బ్రాహ్మణుడవీభువి॥విను॥ ౧
దురమేలను దేవ- శ్రీరాముని-కరుణింపగనీవ। ధరను వేంకట
చలపతినిదయ - నిరతమునురక్షించుశ్రీరఘు వరునిరామునివిడచి
బ్రతుకగ దరముకాదు మహాత్మనాకును॥ విను॥ ౨

వ॥ అని దశరథుండు ప్రార్థించిన పరశురాముండు దశర
థుని పలుకులయెడ ననాదరణంబుజేసి భవబంధ విరాముండగు శ్రీ
రామునితో నిట్లనియె,

హిం॥ కాపి, ఏకతాళము, (నీతోటిమాటలు)

శ్రీరామ-వినుదేవ-మునిప్రార్థన, పూర్వమారూఢి, గన్విశ్వ,క
ర్మమహా। భారంబులైనట్టి, సత్కార్ముకద్వయము మేరుగిరి- సార
మును మీఱంగనుజ్జేసె॥పల్లవి॥

అందొక్క విలునిందు ధరుకివ్వ గన్గాన మ్రందించె త్రిపు
రంబులగరుద్రుడు॥

అందంబు, గనుద్రుంచి, తి: నీవు, భువి మెచ్చ। ఇందుధరు, విల్లిదియె, బృందారకస్తుత్య॥ శ్రీరామ॥

దేవేశు,లను రెండ,వదియైన, విల్లిచ్చి। రావి,ష్ణుకిదెచూడు, రంజిల్లగ। శ్రీవేంక,టాచలా. ఖ్యునినేలు, శ్రీరామ,నీవికను, నేనుపున నీవిల్లుచేపట్టు ॥శ్రీరామ॥

వ॥ మఱియు కౌసల్యాగర్భ పయఃపారావార పరిపూర్ణ చంద్రోదయాభిరాముండగు శ్రీరామునితో పరశురాముండిట్లనియె.

తోహరా.

మున పుసుపర్వులు- ఘనులగు శ్రీవి- ష్ణునకును శంకరునకును।
అనయముగలుగుబ,లాధిక్యంబులు,గని పెట్టెడుతలపునను॥ శ్రీరామ॥ ౧
వనజాసనుకడ, కునుజనిసంశయ- మునుదీర్పగ వేడగను
ఘనవిరోధమును, గలుగజేసెశం, కరసంకర్షణులకును॥ శ్రీరామ॥ ౨

వ॥ అంతరుద్రుండు విష్ణువును జయించుతలంపున యుద్ధమునకు వచ్చిన॥

సురట, చాపుతాళము, (అంతేటరఘు) (భీకరగతినేని)

భీకరగతియుద్ధ, నైపుణిదోప, సౌకర్యమునుజూప - పాకారి ముఖులదరి-వ్యాకులతజెందగ, శ్రీకాంతుడు, గౌరీకాంతుడు, ఘోరాకారులై, జయాకాంక్షతో పోర॥భీ॥ పల్లవి

నారాయణుండు। హుం। కారంబుజేయ। నాగభూషణు విల్లు సారంబుచెడివేగ। స్తంభింపబడనా। గౌరీశుడు।ని। ర్వీర్యుండుగ। శ్రీనారాయణు। తో-బోరంతజాలించె ॥భీకర॥

దేవేశులునుయుద్ధ-మావేళనిలుపగావారిబ్రార్థించి॥ శ్రీవేంక-టాచల-సేవితుడగుహరిని-భావంబున। గౌరీవల్లభు। కంటేమెక్కువగా - సేవించిరపుడంత ॥భికర॥

శ్రీమద్రామాయణె.

జృంభితం తద్ధనుర్దృష్ట్వా। శైవం విష్ణుపరాక్రమైః।
అధికం మేనిరే విష్ణుం। దేవాస్సర్షిగణాస్తదా॥

వ॥ శ్రీరామా, దేవతలు ఋషిగణంబులును శ్రీమన్నారాయణుడు శివునికంటె యెక్కువ యనితలచి సేవించి-కృతార్థులయిరి॥ విష్ణువుయొక్క-హుంకారమువల్లనే శివధనుస్సు జడీకృతమై తగ్గిపోయినది, అటుల బాణప్రయోగము లేకనే తగ్గిపోయిన శివధనుస్సును విరచుట విక్రమంబుకాదు. నా చేతనుండు విష్ణుధనుస్సు నెత్తిచేపట్టి శరంబుసంధించి మీ పెద్దలకాలంబునుండి సూర్యవంశపురాజులు శూరులనెడి ఖ్యాతిని గాపాడుకొనుము, నీవిది జేసినపిమ్మట నీతో ద్వంద్వయుద్ధము నాకొసంగుమనిన, లోకాభిరాముండగు శ్రీరాముండు పరశురామునితో నిట్లనియె॥

కల్యాణిరాగము, రూపకము (తాటకొచ్చె) అంతవాడవా।

వింతభార్గవా-నీ-పంతముల-సు వేడ్క విననాకును ॥వింత॥ పల్లవి.

పంత-తంబు-తండ్రి - పాటు - నంతరంగమందు-గల్గి। సుంకక
రుణ-లేక-నృపులనంత-మొంద-జేతువనివింటిని ॥వింత॥ అనుపల్లవి॥

చూడు, నాదు-శౌర్య-మింక।బోడి-మెల్ల-చెడగనీక।వాడి-
శాణ-ములను-తనువు। గాడ-నేసి-నొవ్వగన జేసెద ॥వింత. ౧

వేంక-టాచ-లాఖ్య-దాసు। వేడు-కలర-బ్రోచుశ్రీ। పంక
జాక్షుశ్రీ-విల్లు। ప్రౌఢి-మీర-నివ్వ-గనుగోరెద ॥వింత॥ ౨

వ॥ అంత శ్రీరామ చంద్రుండు.

సాధ్వీ వృత్తము.

శూరతరఘుకుల సోముడు దశరథ-సూనుడు త్రిదశులు-జూడగల।
క్షీరమణువిలును జివ్వనగొనియును జెచ్చెరశరమును-జేకొనెవె।

బారులుబెదరగ భార్గవుపదములు-భగ్నములగునని ప్రాజ్ఞగా।
నీరసమునవిలు-నీడ్చియును శరము-నెక్కిడెమనమున-నేమరకే॥

వ॥ ఇటుల శ్రీరామచంద్రుండు పరశురాముని చేతివిల్లును
తీసుకొని యొక యమోఘ శరంబును వింటసంధించి-నారీటంకారము
జేసిన నామహాధ్వని యతిభీకరంబయిన.

మహాస్రగ్ధరావృత్తము.

జనులెల్లన్భీతినొంద- న్సకలదిశలనా- శబ్దమున్ ఘోరమయ్యె।
న్వినుడ న్నద్రిస్తిడప్పె - న్నదిప్రళయమటం- చెల్లభూతాళిబల్కె।
న్ననఘుల్గంధర్వయక్షా - ద్యమరవరుల- న్కంజాసనుండున్సురర్షుల్।
ఘనులెల్లన్వచ్చిచూడంగ-గను దశరథుడు న్గంపమొందెన్నెంగన్॥

వ॥ అప్పుడు రఘువంశ పయఃపారావారపరిపూర్ణచంద్రుం
డగు రామచంద్రుండు కఠినంబుగా పరశురామునితో నిట్లనియె॥

శ్రీరామ, పరశురామ సంవాదము.

ఆదితాళము॥ హిందుస్థానిరాగము *మానవపూల*

శ్రీరామ॥ ఘోర-మైన- శరము-వింటి-కూర్చి-నాను- నీపాదముల।
నేరుపు,నను-నరికి- వేతును। ఓపరశురామ, పారి-చనిన
నిన్ను విడువను॥

పరశు॥ ధాత్రినెల్ల -కాశ్యపునకు- ధార-బోసినానుమున్ను।రాత్రి
మహేం- ద్రాద్రిజేరుదు। ఓరామచంద్ర,మైత్రి-పదము।
లివ్వగోరుదు॥

శ్రీరామ॥ మేన మామ।యగును- విశ్వామిత్రుడరయ।మీతండ్రికి।
గాన నీ ప్రాణములగాచెద। ఓపరశురామా। పూని
పాదముల ఖండించెద॥

పరశు॥ వీక-తపము-జేసి-పుణ్య।లోక।ములను- నిర్జించితి। భీకర
ముగ-బంపు శరమును। ఓరామశంక।లేక-నాలో-కముల
పైనన॥

శ్రీరామ॥ ముదముతోడ-నేడు-నీదు। పదయుగమును విడిపించితి।
సదయ-పుణ్యలోకములను। ఓపరశురామా। బెదర శర
ము వేయు,వాడను॥

పరశు॥ ధరను-వేంక-టాచ లాఖ్య। దాస-వరదు-డైన హరివి,వరి
భ-వమున-కేచలించను। ఓరామచంద్ర। శరము-
విడువు- గిరికి పోదును॥

వ॥ అప్పుడు శ్రీరాముండు శరమును బ్రయోగించినబుణ్య
లోకంబులనుహరించెనంత పరశురాముండు శ్రీరామునితోనిట్లనియె॥

నవరోజు॥ ఆదితాళం॥ *మొగంబులనురే*సరోజాప్త*

పరాత్ప-రుడవీ। ధరన్నుజనులను। దిరంబు-గనుబ్రోవ। రవి
కుల। వరుండైన దేవ॥ పల్లవి.

రఘూ-రమణువిలు। బ్రమోదమున నె। త్తుమాన-వులు లేరు।
హరివ। ప్రమోయు,డవునీవు। పరా॥ ౧

హంరామ-రేశులు। విరించి ప్రముఖులు। పరబ్రహ్మమైన। నిను
దల।తు రెప్పుడెదలోన॥ పరా॥ ౨

అశేష-జనహృ-త్కు-శేశ-యములన। నిశంబునుండెదవు।
నీవా। రఘూకవతునీవు॥పరా॥ 3

ఇలన్వేంకటా, చలాఖ్యవరదుక। మలామ-నోహరుడ। వనిధ
న్యులార్తినినువేడ॥పరా॥ ౪

కం॥ అనఘుడుభార్గవుడురా।మునకుబ్రదక్షిణము జేసిమోదముతో
నా।యనఘుని సుగుణములెన్నుచు।జనెనుమహేంద్ర గిరి
కపుడు సంతోషమునన్॥

వ॥ పరబ్రహ్మంబగు శ్రీమన్నారాయణుని యనంతావ తారంబులలో దశావతారంబులు శ్రేష్టంబులని జెప్పబడుచుండగా నా దశావతారంబులలో నొకటియగు పరశు రామావతారంబు రామావతార పురుషునిచే నెటుల భంగిభవింపబడెనని శంకగలుగ వచ్చును. అదియెటులననగా:— " భగవతోనేకావతారాస్సన్తి తత్రావతారాశ్చద్వివిధాః॥ అను ప్రవేశావతారాః-స్వేనరూపేణా వతారాశ్చేతి"॥ భగవంతుని యవతారంబు లనేకంబులుగలవు। అవి అనుప్రవేశావతారములని-స్వేనరూపేణ అనగా స్వరూపముతో నావిర్భవించిన యవతారములని రెండువిధములు-అనుప్రవేశావ తారములనగా నొక చేతనునియందు భగవత్కళను బ్రవేశబెట్టి ఈశ్వరసంబంధి కృత్యములనొనర్చు రూపములు. ఇవి చేతసమిశ్రము లైయుండును. పరశు రామావతారమను ప్రవేశావతారంబు పరశు రాముడను చేతనునియందె భగవదవతారకళ ప్రవేసించి భగద్భక్తి విముఖులగు రాజుల శిక్షించి తిరిగి భగవంతునియందు జేరెను. నారసింహ రామకృష్ణాద్యవతారములు స్వతస్సిద్ధముగా భగవత్స్వ రూపముతో నేర్పడిన పూర్ణావతారములు. పరశురామావతార క్లుప్తకాలము సమాప్తమైన వెనుక పరశురామ సమాగమమని తెలి యునది.

తే॥గీ॥ భార్గవుడు జనినంతట ప్రజలుభీతి । బాసి సంతోషమున
రాము బలపరాక్ర । మమును శ్లాఘింపుచుండిరి మానవు
లెల్ల పు। రుష సత్తముడగు రాము బొగడిరపుడు॥
ఆ॥వె॥ పరశురాముడుసరి - భవముమనొందియుజన । దశరథుండు
తనదు తనయురామ। చంద్రుగౌగలించి సంతోషమును
బొంగె। దిశలు తెలివినొందెదీప్తిగాంచె॥

వ॥ అంత శ్రీరామచంద్రుండు విష్ణుధనస్సును - వరుణునిచేతి కిచ్చి మునులకు నమస్కరించి దశరథుని కడకేతెంచి పరశురాముండు వెళ్ళె నిక నయోధ్యకు వెళ్ళవచ్చుననివిన్నవించెను.

క్రౌంచపదవృత్తము.

పావనమౌ రామాయణమందు - న్పరమజవమునను పరశుపుత్రోద్ధా।
ధీవరుడౌ శ్రీభార్గవురాక - న్దినకరకులవర తిలకునిచే ప్రా-
గ్భావమలిజ్ఞేయంబడుటన్నే - హరికథగను భువి - నలరగ భక్తి।
న్నోవనజాక్షా చెప్పితిదీని - న్నరుదయు గొనుమిక - నుదధిశయానా॥

తోహర

ఫణిపతిశయనుని - భక్తుడు మన్నేపల్లి వేంకటాచలుడు।
మనమలరగ జెప్పెను తప్పులుదయ మన్నించుడు బుధులెపుడు॥ శ్రీ॥ ౧

ఇతిశ్రీమద్భగవద్భాగవతాచార్య దాసానుదాసుండగు మన్నే
పల్లి వేంకటాచలపతిదాసవిరచితంబగు శ్రీరామచంద్ర లీ
లాతరంగిణియను హరికథయందు బాలకాండ
మున పరశురామ సమాగమంబును శ్రీ
రామునిచే భంగపడుటయును
గలది సప్తమ స్తరంగము
సమాప్తము.

శ్రీ

శ్రీ రామాయ నమః.

శ్రీమతే నారాయణాయనమః.

శ్రీగురుభ్యోనమః.

శ్రీ రామచంద్రలీలాతరంగిణి.

అష్టమ తరంగము.

కం॥ శ్రీజానకీమనోహర। యాజితనయపవన నందనార్చిత పదపం।
కంజభవవినుతరఘువర। రాజీవదళాయతాక్ష రామనృపాలా॥

కీర్తన-శ్యామకల్యాణి-ఆదితాళం. (పాలించరాపాండురంగ.)

సేవింతురాగోపబాలా - కావుము శ్రీకృష్ణ కారుణ్యశీలా।
భావజజనక శ్రీలోలా - భావమందేనుస-ద్భక్తితోనీదివ్య- పాదార
విందయు-గము నిల్పిచాలా। యుగము నిల్పిచాలా ॥సేవిం॥ పల్లవి.

నారాయణావాసుదేవా - శ్రీరామ గోవింద శ్రీశా కేశవా।
నారద వరదాననుగావ । కోరివేడెదనో - కోమలాంగ వేగ । ధీరత
బ్రోవగ-దిక్కెవ్వరీవ। నాకు। దిక్కెవ్వరీవ ॥సే॥ ౧

దామోదరపరంధామా-తామసవిదళనతారకనామా।రామ
రసాక్షశ్రితకామా।నీమహిమను దెలియ।నేనెంతవాడను।కామితంబులి
చ్చి-కాపాడుకోనుమా । నను - కాపాడుకొనుమా ॥సేవింతు॥ ౨

వేంకటాచలదాసవరదా-పంకజోదరకరివరద శుభప్రద-శం
కరార్చితదివ్యపాద।పోకముగను ననుబ్రోవుముసర్వేశ-శంకలేకనిను
సన్నుతించెద ॥నినుసన్నుతించెద ॥ సేవింతురా॥ ౩

కీర్తన-పిం ॥ కాపి॥ ఆదితాళం॥ (రామానేనేకోమలి.)

శ్రీదేవిని సేవింతు సిరులివ్వ-నే-శ్రీ॥ మోదముతో మధు-సూదను ప్రియరాణీ దయఁబ్రోవుమ-నీమదిని॥ నే॥ శ్రీదేవిని సేవింతం॥

పల్లవి.

కామితఫలదే-కమలదళాక్షి రో-ప్రేమనేలునీ-వికనన్ను॥ నే॥ శ్రీదేవిని ॥ సేవింతు॥ ౧

పారసప్రియునిను-కోరిభజించెద-ధీరతకోర్కెలు-దీర్చగను-నే॥ శ్రీ॥ ౨

వేంకటచలపతి-నింకబ్రోవుమో, పంకజగంధిరో, పొంకముగా॥ నే॥ శ్రీ 3

తోహరా.

పరశురాముపరి, భనమునువినియును, కరమరుదుగదశరథుడు।
కరుణనురాముని, కౌగలించియును, శిరమునమూర్కొనెనపుడు ॥శ్రీ॥ ౧

జనపతిరాముం, డునుతానుపున - ర్జాతమైనటులనెంచె,
ఘనమగుదనశే, ననుసాకేత్రం బునకేగగళలవిచ్చె॥ శ్రీ॥

వ॥ అంతదశరథుండయోధ్యకేగెనెటులనిన॥

కీర్తన, కల్యాణి॥ రూపకము. వనముజేర

దశరథుండయోధ్యకపుడు, తరలెముదమునా । కుశలంబుగ కోడండ్లును - కొడుకులుమొద - లగువారితో॥ దశ॥

పూనిపర్యులంత-దన-సేనలెల్లవింత। గాసపుడంగరు రాగను - ఘనవాహనములనెక్కియు॥ దశ॥ ౧

వేంకటచలదాసు-భువి, వేడ్కనేలుశ్రీశు, పొంకముగల, శ్రీరాముడు పొందుగ భార్గవునొంపగ ॥దశ॥

వ॥ అప్పుడుదశరథుండ యోధ్యాపురిని బ్రవేశించు సమయమున పురజనులు పట్టణము నలంకరించి రెటులననిన॥

హిం॥ జంఝూటి, రూపకం॥ (మంగళముఖ.)

సా, కే, తపురినిబౌరుల, లంకరణము సేసి, శ్రీ, సాకేతపురిని॥

ప్రాకటసిరిభాసిలగ, న, నేకముత్తైనమణిప, తా, కము, లు వె, లుగ, జేయ॥సాకేత॥

మో-దమునను సుదతులు-శుభ - ముత్తియములతో-బహు-మోదమునను సుదతులు॥

ముగ్గులుమణి తోరణము-లాధిక్యముగను పుర-మం-తటన మరగ జేయ॥సా॥ ౧

పొంకముగను - పురవీథుల-లో-బువ్వులుజల్లి|బహు॥పొంక॥ వేం-కటచల-వినుతుడుశ్రీ-పం - కె-జభవజనకు-పా-దములను నమ్మి॥సా॥ ౨

కం॥పురజనులిటులన యోధ్యా- పురవరమునలంకరించి పొందుగ నృపశే|ఖరునకు నెదురుగమంగళ - కరవాద్యము లలరజనిరి--కడు కడు మోదమునన్॥

చం॥ నరవరునిట్లు పౌరులుమనంబుల మోదముతో నెదుర్కొన
న్దురితముగా జనెన్దశరథుండు పురంబున కిష్టులాప్తులు
న్వరసు గుణాన్వితుల్మనులు బంధువులున్దన పుత్రులాదిగా
పరిజనయుక్తుడై సకలవాద్య నినాదము లొప్పచుండగన్॥

వ॥ ఇటుల శుభలగ్నంబున పురముప్రవేశించిన మీదట ఃథ--ంలు గృహప్రవేశము జేసి రెటులననిన.

కీర్తన-ఏకతాళం (పురమునలంకర.)

గృహాము ప్రవే-శమునొనరించిరి-గృహిణులతోడఁ॥పంకే-రుహాప్రియకులజులు ॥కృహాము. పల్లవి.

మహీసుతయును- రాముని భవనము-మనమలరగ జేరి గృహదేవతనర్చించె॥ గృహాము. అనుపల్లవి

నర్మిలితో లక్ష్మణుడు, నూర్మిళయు క్తముగఁ । భర్మగృహము జేరె - భవ్యముగఁ । కూర్మిని మాండవి - భరతుడు జేరిరి । కుతుకముతో తమ - గృహములకేలరుచు॥గృ॥ ౧

శృతకీర్తియుఁ । శత్రుఘ్నుడుఁ । అతులితరత్నమయ - మగు నిలు జే - రగ మోదంబున॥గృ॥

ఊర్మిళాదులు - నొప్పుగ గృహదే. వోత్తములనుబూజించిరి వరుసను॥గృ॥ ౪

సీతయు రా-ముడు - ధరప్రఖ్యాతిగ శ్రీవేంకటచలపతి సుతులగు । శ్రీతరుణీమణి - యును - శ్రీహరినియునుగూడియుండునటులను-ఆతత సుఖముల - నందిరినిరతము॥గృ॥ ౫

వ॥ ఇటుల ధశరథుండు-తన కోడండ్రను గృహప్రవేశము జేయించి బంధువులంగూడి-యానందింపుచుండె - కౌసల్యాదేవియు సుమిత్రయు కైకయు తక్కిన రాజకాంతలును, పరమానందంబున సీతోర్మిళా మాండవిశృతకీర్తుల కమూల్య వస్త్రాభరణంబులు ధరియించి సుమములుజుట్టి మంగళా లంకారంబులు జేసి దేవతాగృహ పూజచేయించిన సీతాప్రముఖ రాజకన్యలు, కౌసల్యాది కాంతలకు నమస్కరించి-తమతమ భర్తలంగూడి యేకాంతంబున-యథాసుఖం

బున గ్రీడింపుచు-సకలవిధ సౌఖ్యంబుల భర్తలనానందింప జేయు
చుండిరి.

తోహార.

ఈరీతినినా- యినకులతిలకులు, శ్రీరామామలుచాల।
కూరిమితోదమ, నారీమణులను, గూడిసుఖించిరిమిగుల॥ శ్రీ॥ ౧

వ॥ అప్పుడు.

కం॥ మనమలర దశరథుసుతన । తనయు భరతుబిలచి పరమ
దయనిల్లినెనీ ।
కనుమాతులుడు యుధాజి । త్తనఘుడుసిన్బిలువ వచ్చెనా
తనిపురికిన్ ॥

కీర్తన, బేగు, ఆట (లంకకునె)

కేకయపురి కేగుమా । కైకతనయా । కేకయపురి కేగుమా
॥పల్లవి.॥

నీకుపితామహుం- డా కేకయరాజు ।నినుబిలువ తనయునంపె॥
కైక తనయా । కేకయ॥ అను పల్లవి.

సంతోషముననీ-సహజన్ముడైనట్టి । శత్రుఘ్నుగూడిచనుమా॥
కైకతనయా ॥ కేకయ॥ ౧

మతామ-హునకివ్వ - మాల్యాభరణాదుల - మూల్యవస్త్ర
ములగొనుచు ॥ కైక తనయా॥ కేకయపురి కేగుమా॥ ౨

వేంకటచలదాస-వినుతుడౌ శ్రీశుని వేడిమాతులు చేంటను
॥ కైక తనయా॥ కేకయ॥ ౩

వ॥ ఇటుల దశరథుం డనుజ్ఞయిచ్చిన భరతుండు॥

హిందుస్తాని రాగము, ఆదితాళము (శ్రీహరి శ్రీహరి)

మాతులు వెంటను, మనమలర । ఖ్యాతిగభరతుడు కదిలెత్వరా॥ అతతభుజబలు-డగుశత్రుఘ్నుడు। ప్రీతితోడదన, వెంటనురాగను, మాతు॥ పల్లవి.

తల్లులకునుదన, తండ్రికినన్నకు । దండములిడియును, తడయకను ఉల్లమునను ముద-మొప్ప నూర్మిళా, వల్లభుపరిరం-భణ మొన రించియు॥ మాతు॥ ౧

రాజితమణినిక,రంబులుభూషణ రా సులు,గొనియును,రమ్య ముగ। తేజమలర నొక-దివ్యరథమున యు,ధాజిత్తును దన-తమ్ముడు గూర్చొని॥ మాతు॥ ౨

వేంకటచలపతి - వినుతుడుశ్రీరఘు। వీరుని వేడుచు వేడుకను। పొంకముగను బహు పురములుగడచియు । పొందుగ కేకయపుర మును జేరెను ॥మా॥ ౩

తే-గీ॥ భరతుడీరీతి కేకయపట్టణమును। జేరిశత్రుఘ్నుడును దాను క్షేమముగను । సకలవిధసౌఖ్యములబహుసంతసమున । ననుభవించు చునుండిరాయనఘులచట॥

సీసము.

భరతుండుజనినంతబరమభక్తినిరామ-చంద్రుడుసౌమిత్రిసంతతమును।
దండ్రియాదశరథుదడయకబూజించి-సకలోపచారముల్సలుపుచుండ
రాముడుపిత్రాజ్ఞచేముదమునబౌరకార్యంబులెల్లసంకల్పసిద్ధి।
గను జేయుచుండియు - గరమరుదుగమ్మాత్య - కార్యంబులను।బ్రీతిగా
నొనర్చె।

ఆ॥ వె॥ గురువులకును మునులకున్భక్తిశుశ్రూష-గరము బ్రీతి జేసె ఘనతతోడ। దశరథుండు సంతతము-మోదమందంగ। భూసు రులు వణిజులుబాగడుచుండ।

కీర్తన- ఆటతాళం.

(అనందమానందము హరిరాసవిలాస వలె.)

ఆనందమానందము - రఘురామవిలాస-మానందమానందము॥
భూనందనయు రాము - డానందపరవశు|
లైనిత్యమిరువుర - త్యాసక్తివిహరించి॥ రానం॥
శ్రీరాముడనుకూర్మి - సీతామనోంగిత|
మేరీతినుండును - ట్లింపొంద మెలగె బ్రహ్మానంద॥ ౧
భూమిజయు-రాముని కామితంబుల నెరిగి|
ప్రేమవిభుడు మెచ్చ - గా మెలగె నిరతంబు ॥ఆనం॥ ౨
శ్రీదేవిశ్రీశుని - జేరిమెలగురీతి|
గాధరణిజ రాము - గలసిరతుల దేల్చె ॥నా॥ ౩
కాలానుగుణ్యము - గన్బహుఋతువులు|
మేలైనభోగముల - నోలలాడగపర, మానంద॥ ౪
వేంకటచలదాస - వినుతుడౌ శ్రీరఘు|
వీరుడు - సీతయు - వేడుకలనుసల్పి ॥ రానంద॥ ౫

శా॥ శ్రీరామాయణ బాలకాండమున శ్రీసీతామహాదేవిశ్రీ|
మీరన్భర్తృగృహంబు జేరి పతితో మేలైన భోగంబులన్|
గారాబంబునగూడి గాంచుకథ శృంగారంబు గన్భక్తితో|
శ్రీరామార్పణ మంచుజెప్పితిదయన్జేకొమ్ము నారాయణా॥

తోహరా.

వసుధనుభాత - ద్వాజమునీంద్రుని - వంశజుండను బుధసఖుండ|
వసుదేవాత్మజు, భక్తుండమన్నె- పల్లివేంకటాచలుడ ॥శ్రీరామా॥ ౧
పరమభక్తితో, బాలకాండమును - హరికథగను జెప్పితిని|

కరుణనుదప్పలు. గావంగనుబుధ - వరులనువేడెదమదిని ॥శ్రీరా॥ ౨

మంగళమహాశ్రీయను వృత్తము.

మంగళముశ్రీశునకు మంగళము రామునకు।మంగళముసీతకునుశృంగా
రాంగియగు రుక్మిణికి నర్మిలిని వేంకటచలావనుడుకృష్ణునకు బ్రిహ్లా
దుంగరుణనేలుభవ-దూరునరసింహునకు । దుష్టజన శిక్షకునకు శ్రీ
రంగనికిలక్ష్మికినిరంజిలెడుశోభనమురమ్యమగుమంగళము వేడ్కన్॥

ఇంగ్లీషుమట్టు, మంగళము.

శ్రీరథాంగపాణిమంగళం, రమాధినాథ నారసింహ్వా భవతుమంగళం

శ్రీ, రం, గే - శా॥

సూరిజనా, ధారఘనా, శ్రీరఘునాథా-

సా, రా, చా, రా. శూ, రా, శే-

షాహిశయన, పాహిసుజన, మోహహరణ, భూ-

రమణా, సుగుణా, భరణా, శ్రీ-

దామోదర, ప్రేమాకర, ధారాధర, భా-

వేం, కటరమణా, సం, కటహరణా-

గరుడగమన, మురహరఘున, తరరిపుహన, నా-

శ్రీ, కృ, షా-

కేశవామర ప్రసన్న, ఈశరక్షక ప్రపన్న,

శ్రీరథాంగపాణి మంగళం॥

రమాదినాథ-నారసింహ-భవతుమగళం॥

ఇతి శ్రీమద్భగవద్భాగవతాచార్య దాసాను దాసుండగు మన్నే
పల్లి వేంకటాచలపతిదాస విరచితంబగు శ్రీరామచంద్రలీ
లాతరంగిణియను హరికథయందు బాలకాండమున
శ్రీసీతోర్మిళామాండవి శ్రుతకీర్తుల గృహప్ర
వేశంబును, శ్రీసీతారామ విలాసంబును
గల అష్టమతరంగము
సమాప్తము.

శ్రీ

బాలకాండము సమాప్తము.

శ్రీలక్ష్మీనారాయణార్పణమస్తు.

శ్రీరామచంద్రలీలాతరంగిణి.

అయోధ్యాకాండము.

మొదటికూర్పు యొక్క

విజ్ఞాపనము.

ఆర్యులారా!

మజ్జనకునిచే రచియింపబడిన శ్రీరామచంద్ర లీలాతరంగిణి యనుగ్రంథమందలి ద్వితీయభాగముగు అయోధ్యాకాండ, సస్మృతిప్రత్య వ్యాఖ్యానసారముగఁ బ్రచురము చేయు భాగ్యము నేటికి సంప్రాప్తమై నందులకు సంతసించుచున్నాఁడను. వారు, శ్రీమద్వాల్మీకిమహర్షిప్రణీతంబగు శ్రీమద్రామాయణము ననుసరించి శ్రీరామచరితంబంతయు హరికథరూపముగా రచియింపనుత్సహించి, 1902 వ సంవత్సరము నందాయుద్యమమును ప్రారంభించి, భగవంతుని నామమును స్మరించుచుండుటకీ గ్రంథరచనయే పరమసాధనోపాయమని తలంచి, వారొనర్చుచుండిన న్యాయవాది యుద్యోగంబున మిక్కుటమగు పనిగలవారయ్యు పగలు సావకాశముగల సమయమునెల్ల నీగ్రంథరచనకై

వినియోగపఱచుచు, రాత్రికాలంబున పెద్దపొద్దువరకు మేల్కొ-
నుచు, లేశమైనను కాలము వ్యర్థపుచ్చక, వ్యాకరణశాస్త్రంబునను
గానవిద్యయందును సంస్కృతాంధ్ర భాషలయందును, విశేషపరిచితి
లేకపోయినను పరబ్రహ్మమునునమ్మి వారి కటాక్షవీక్షణమున వా
క్కునగలిగిన వాక్యంబుల నిందు బొందుబఱచుచు, గ్రంథరచన
గావింప దొడంగిరి. అటుల బాలకాండ, అయోధ్యాకాండ, అరణ్య
కాండ, యను త్రికాండలను రచియించిరి. అట్టితరుణమున దేహ
స్వస్థతచెడి, యౌషధసేవవలన ప్రయోజనంబులేక, 1905 వ సంవత్స
రము మే నెల 22 దికి సరియగు విశ్వావసు సంవత్సర వైశాఖ
బ ర లు సోమవారమున పుదయము 10 ఘంటలకు శ్రీమన్నారా
యణుని ధ్యానంబునందేకాగ్రచిత్తులై పరమపదమునకరిగిరి. జాడ్య
గ్రస్తులైయుండు సమయమున, వారు గ్రంథరచన సంపూర్ణముగా
కాకపోవుటకై కడుచింతించుచు, రచియించినంతవఱకు ముద్రించి
ప్రచురింపుమని నాకనుజ్ఞనొసంగిరి. వారు జీవించియుండగనే బాల
కాండమును ముద్రించి ప్రచురము జేసిరి; అయోధ్యాకాండ నిపుడు
ప్రచురము జేసితి ; అరణ్యకాండ నికముందు ప్రచురము జేయదల
చితి. మాతండ్రిగారీ గ్రంథముయొక్క లిఖితప్రతియందుం దప్పులు
సవరించి ముద్రితమునకు సిద్ధముచేసియుండకపోవుటచే నిందు
వ్యాకరణాది దోషములనేకములు చొరబడియుండవచ్చును ; గాన
సుధీమణులగు చదువరులా లోపముల దయాకలిత మానసులై
నాకుం దెలియబరచినచో, వందనపూర్వకముగ వానిని గైకొని ద్వి
తీయముద్రణంబు నందుచితసవరణల గావించుకొనుటకు శక్తియుక్తు
డనగుదునని విన్నవించుకొనుచున్నాను.

వంగోలు. — ఇట్లు,
భవద్విధేయుడు
1—9—1909. — మన్నేపల్లి రామకృష్ణరావు.

శ్రీరస్తు —

శ్రీయైనమః

శ్రీమతే నారాయణాయ నమః

శుభమస్తు.

శ్రీరామచంద్రలీలాతరంగిణి.

అయోధ్యాకాండము.

ప్రథమతరంగము.

శా॥ శ్రీ భూనీళలహర్నిశంబు నియతిన్శృంగార లీలారస।
శ్రీభాసిల్లెడు భావముల్సలుపుచు న్సేవింపగా వారితో।
నాభోగంబగు వేడ్కఁగూడిసరసేష్టాలాపముల్సేయుచున్ ।
సౌభాగ్యంబునవొప్పుమాధవుహరిన్సద్భక్తితో వేడెదన్ ॥

సీ॥ సకల భూతాళిసిఁజల్లఁగ బ్రోచెడి-సరణి నెమ్మోముచం-
దురునితోడ। ఆర్యులకెల్లఁబూర్ణాయువిచ్చెడిసుశోభనసు
ధాపూర్ణ కుంభములతోడ । సేవకులకునిత్య సిరులిచ్చు

చుండెడు-లలితభుజాకల్పలతలతోడ। ఇష్టఫలంబులనిచ్చెడు
నియతిని। నెరపుకెమ్మోవిమా-నికముతోడ।

తే॥గీ॥ కర్షకునిసంతసిలఁజేయు వర్షసూచ। కంబునానొప్పుతనుతటి
త్కాంతితోడ। విష్ణువామాంకమున నొప్పువిజయలక్ష్మి
నమితభక్తిని సేవింతునను దినంబు॥

శా॥ మన్నేపల్లివరాన్వయుండ బుధసమ్మాన్యుండ బ్రఖ్యాతిమీ।
రన్నే నొప్పెదు వేంకటాచలుడు భారద్వాజగోత్రుండునా॥
మున్నే జెప్పితి బాలకాండ కథ సమ్మోదాన సాకేతకాం।
డన్మేమెప్పుగ జెప్పయత్నపడినాడన్గాన మాధుర్యతన్।

చం॥ నిరుపమనీలగాత్ర రజనీచరగర్వ వినాశరామనీ।
సురచిరసత్కథామృతముఁ జొప్పడగన్భువి బాలకాండనే।
హరికథగారచించి మదినార్తిని వేడియయోధ్యకాండనీ।
కరుణను జెప్పబూనితి సుఖంబుగ వేనెఱవేరఁజేయుమా॥

జంఝూటిరాగం-ఏకతాళం, (శ్రీరమేశ శ్రీదపరమేశ) వలె.

రామచంద్ర-రాజేంద్రచంద్ర। శ్రీరామచంద్ర॥

రామ-జగదభి-రామ-శ్రితజన-కామతారక-నామమోహవి॥
రామ రాక్షస-భీమరవికుల-సోమరాజల-లామశ్రీరఘు॥ రామచంద్ర॥

నారసింహాసు-ధీరభవభయ-దూరదనుజవి-దారమణిమయ॥
హారనిగమవి-హారసుజనో-ద్ధారపరమో-దారసీతా॥ రామచంద్ర॥ ౧॥

నందతనయసు-నందనముఖవి-నందితామర- బృందనుతధృత॥
మంధరాచల-యిందుమౌళివి-నందితాముచుకుందరక్షక ॥ రామ॥ ౨

దాసహృదయని-వాసబుధజన-తోషమంజుల-వేషభవని-ర్యా
సుగుణవి-కాసపరమో-ల్లాసనిగమని-వాసశ్రీరఘు ॥ రామచంద్ర॥ ౩

శంకరార్చిత-పంకజాక్షశి-వంకరాచ్యుత-శంఖచంక్రఘు-నాం
కయుతపద-వేంకటాచల-సంకటహారని-రంకుశవిభవ ॥రామ॥ ౮

మంగళము, రూపకము.

(శ్రీమతేసదా-కామితసురపాదపనిభ సేవితబ్ర-
హ్మాండ నికర తేసుమంగళం) వలె.

శ్రీరమాపతే-వారణభయ-వారణసుజ-నావననా-రాయణ
గురవే-సుమంగళం॥ ॥పల్లవి॥

వారి-జాన-నాది-వందిత-వరపద-సారసాక్ష-సాధురక్ష-వీర
రాక్ష-సౌఖ్యశిక్ష ॥శ్రీర॥ అనుపల్లవి.

గరుడగమన-సుజన-కామిత-ప్రదానమో, నమో। ముర
హరవరకాంతకా। మోక్షసుఖసంధాయకా-సురగణభయవారకా-
వరదా।
దురితౌఘహరా-వరసుందరాంగ - సురచిరమందహాస ॥శ్రీనివాస॥
శ్రీర॥ ౧

ముని-జన-గణమునిశ-మోహవార-ణాజనార్దనా।మనసిజశతసుం
దరా-మత్స్యకూర్మకిరిసరహరే-ఘనవటుభార్గవదాశరథే।ముచుకుంద
వరదా।వరబుద్ధకాల్కితనుధృత-రఘుసత్తమ-పురుషోత్తమ ॥శ్రీర॥ ౨॥

సరసిజ భవవినుత సర్వలోక నాయకాహరే॥ సురగణభయ
వారణా-సూనృతవ్రత పరిపాలనా-సురుచిర మృదుహాసనరసఖా-ఖర
ప్రాణహరా-వర వేంకట చలపతివాసపరిపాలన-మధుసూదన ॥శ్రీ॥౩

మధ్యమావతి రాగం. ఆదితాళం.

(మదనగోపాలతే మంగళం) వలె.

సరసిజావాసే తే మంగళం-సాగరతనయే తే। మంగళం॥

శ్రీమదశేషశు భాకరే|శ్రీరమే-శ్రీకరేకామిత దాయకే| శ్రీమధు
సూదనవక్షనివాసిని|శ్రితజన రక్షిణీమంగళం॥సరసిజావాసితే
మంగళం ౧

వారిజసుదళాలంకృతసుందర-పాణిపల్లవయుగే|మంగళం|నీరజభవ
ముఖనిర్జరసేవితే నారాయణప్రియే మంగళం॥సరసిజావాసితే ॥౨॥

మంగళదాయకేమానిజనావనే|శృంగారఘనేమంగళం|అంగదకట
కము|ఖాభరణయుతవ| రాంగవిభవతే మంగళం ॥సరసిజా॥ ॥౩॥

అక్షయకృపాకటాక్షేక్షణాశ్రిత-రక్షణదీక్షితే మంగళం| వీక్షణ
సముదిత-విమలశరీరిణీవిశ్వజనిత్రీ మంగళం ॥సరసిజా॥ ॥౪॥

కరసరసిజగత-కనకసు నిర్మిత-కమనీయవలయ విభూషితే-వర
వేంకటాచల-వందితేకమలే-వనజభవార్చితే మంగళం ॥సరసిజా॥ ౫

కథాప్రారంభము.

హిందూస్తానిరాగః జుల్వతాళం. (రామమంత్రము) వలె,

రామచరిత్రము-పరంధాము చరితము|
కామితార్థములనొసంగ-గల్గుచరితము ॥ రామ చరితము ॥ప॥
సూరిసేవ్యము-మద-నారి భావ్యము|
వారిజాసనాది దేవ-వర్య వంద్యము ॥రామ॥ ౧
లోకవిదితము-వాల్మీకి ప్రణీతము|
ప్రకటముగ సకలసుజన-శోకహరణము ॥రామ॥
వేంకటాచల-దాస-వినుతగీతము|
శంకరీ-మనఃకు-ముదశ-శాంకసదృశము ॥రామ॥ ౩

వ॥ మఱియు శ్రీరామాయణచారిత్రం బెట్టిదనిన,

కమాజురాగం. త్రిశ్రిజాతి, ఏకతాళం.

(వనమునఁజూపుతరుణి) వలె.

వినరయ్యరామచరితం-జనులారనిజభక్తితోడ ॥వి॥
క్షణమాత్రిముననుఁ-ఘనమైన-తాపంబులారు ॥వి॥ పల్లవి.
సుర సేవ్యమై-జగతి-దురితంబుల-న్బాయజేసి ॥సుర॥
నరులకుపరమ-పురుషార్థ-ములనెల్ల నిచ్చు ॥విన॥ ౧
మునుపువాల్మీకిమౌని-ఘనగాయత్రిమంత్రివరము ॥ముని॥
నొనగూర్చి రామా-యణకావ్య-మొనరించెదీని ॥విన॥ ౨
ధర వేంకటాచలపతి-దాసుని-నిరతంబుబ్రోచు ॥ధర॥
సిరివల్లభుని-దరిజేరు మార్గంబుజూపు ॥వినర॥ ౩

తోహరా. నాదనామక్రియ రాగము.

శ్రీరామాజయ-సీతారామా-శ్రీరఘురామాయన రే।
శ్రీరామునిశుభ-చారిత్రంబిది-శ్రితజనులారా విన రే ॥శ్రీ॥
భరతశత్రుఘ్నులు-ప్రముదముతో జే-రిరిమాతులునిగృహమును।
కరముప్రీతితో-గారవించె కే-కయనృపుడతిముదముననుఁ॥శ్రీ॥ ౧
అనయముమాతులు-డైనయుధాజి-త్తతిదయదశరథసుతుల।
తనయులవలెబెం-చినమఱిచిరితమ-జననీజనకులసఖుల ॥శ్రీ॥ ౨
ఘనులగురాముం-డునుసౌమిత్రియు-జనకుని సేవించగను।
అనఘుఁడుదశరథు-డునఃమఱచెనుఁభర-తునిశత్రుఘ్నులనెదను॥శ్రీరా౩

(బాలకాండమున:శ్లో॥ఏతస్మిన్నంతరేవిష్ణు రుపయాతో మహాద్యుతిః
శంఖచక్రగదాపాణిఃపీతవాసాజగత్పతిః॥ అని బ్రహ్మేశానాద్యమ
రులకు విష్ణువు ప్రత్యక్షమై రావణకుంభ కర్ణాదుల సంహరించుటకై

దశరథుని పుత్రుడనై జనించెదనని చెప్పి యామేరకు శ్రీశానంత సుద ర్శన పాంచజన్యాంశంబుల రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులుగా నుద్భవించి నందునను,

"శ్లో॥ అహంవేద్మి మహాత్మానం-రామంసత్య పరాక్రమం॥"

అని దశరథునికి విశ్వామిత్రుడు చెప్పుటవల్లను,

"శ్లో॥ జృంభితంతద్ధనుర్దృష్ట్వా। శైవం విష్ణు పరాక్రమైః॥ అధికంమేనిరేవిష్ణుం। దేవాస్సర్షిగణాస్తదా॥" అని శివధనుస్సు నారాయణునియొక్క హుంకారమువల్లనే లోఁబడినందున శివుని కంటె విష్ణు నధికముగా దేవతలును మునులును దలచిరని శ్రీరాము నితో పరశురాముడు చెప్పినందునను, "ఏకోహవై నారాయణ ఆసీ" దిత్యాదిశ్రుతిచోదితమగు పరతత్వము శ్రీరామచంద్రుండని తెలియుంగవలయు. బాలకాండయందు శ్రీరామావతార ప్రయో జనములగు తాటకా తాటకేయాది నిరసన కౌశికాధ్వర త్రాణా హల్యా శాపమోచన, హరధనుర్భంగ, వైష్ణవ చాపసంగ్రహ ప్రభృతి పరత్వ గుణములు చూపబడినవి.

అయోధ్యా కాండయందు పితృవచనపరిపాలనమను సామాన్య ధర్మము, శ్రీరామునివల్లను, భగవచ్ఛేషత్వ ధర్మము లక్ష్మణుని వల్లను, భగవత్పార తంత్ర ధర్మము భరతునివల్లను, భాగవతాభి మాననిష్ఠా ధర్మము, శత్రుఘ్నునివల్లను, ఆచరింపబడును. లక్ష్మణ భరత శత్రుఘ్నులవలన నాచరింపబడిన ధర్మములు విశేషధర్మము లని చెప్పబడును. ఈ కాండయొక్క ఆరంభమున మాతులు నింటికి వెళ్లుచుండు భరతుని వెంట శత్రుఘ్నుడు వెళ్లెనని చెప్పుటచే, శత్రు ఘ్నుని పిలువకపోయిననూ-పరమభాగవతుడగు భరతుని వెంట శత్రు ఘ్నుడు వెళ్లడము భాగవతాభిమాన నిష్ఠాధర్మమని తెలియునది.)

కం॥ తనదేహమునుండియు వెడలిననాలుగు శాహువులవ-లెన్దన
పుత్రుల్।
దనకిష్టులుగను మెలగం। గను దశరథుడమిత ముదముగాంచె
ధరిత్రిన్॥

సీ॥ నలుగురుసుతులలోనను రాముడతిప్రియు-తముఁడుగావర్తిలెదం
డ్రికెప్పుడు।ధరభూతకోటిలో-ధాతనుబోలియు-సుగుణగణంబులసొంపు
గాంచె। సురలెల్ల రావణాసురుజంపఁ బ్రార్థింప-రాముఁడై పుట్టెనారాయ
ణుండు। అదితిశక్రునిఁజూచి-యానందపడురీతి గౌసల్య రాముని గాంచి
యలరె॥

తే. గీ॥ దివ్యరూపంబుతోడను దేజరిల్లి। వీర్యపౌరుషముల చేతవిను
తికెక్కె।భవ్యగుణముల దశరథుపగిదినొప్పి। గణ్యతను గాంచె రాముఁడు
ఘనుడనంగ॥

కళ్యాణిరాగం- ఆట తాళం. (నన్ను విడచినీవావ
న్నెలాడినిగూడదు.) వలె.

శ్రీరామచరితంబు-శ్రితజనోద్ధరణంబు - శ్రీకరము-భక్తితో
సేవించ-రయ్యా. పల్లవి,

ధీరుఁడును శూరుఁడును శాంతుఁడును। మృదుభాషణుండును।
చేరిపరుషపుపలుకుల నుతసను-బలికినను జెప్పఁడు। దారతను బ్రత్యుత్త
రంబులను। శ్రీరాముడెపుడు।

కూరిమితోనెవరైనదనకుప కారమొనరించినను దృప్తిని-
మీరియుపకారశత-ములమన-సార జేసినఁదలపఁడాఢ్యుడు ॥శ్రీ॥ఆ॥ప॥

మానితముగశీల-జ్ఞానవయోబలవి-జ్ఞానవృద్ధులకెపుడు-చాల
మోదమున।

పూనికనుఁపరమార్థతత్త్వముల-బోధించివిలువి-ద్యానవధికాభ్యాసనసమయముల-అవకాశకాలము-లోసనైతముదయనుఁసజ్జనుల-తోఁజేరియుండును-సానుక్రోశుడు।ప్రియంవదుఁడును - సత్యవాక్యవ్రతావలంబుఁడు-దీనజనపాలనుఁడుసకలజ-నానురంజనుఁడప్రమేయుఁడు ॥శ్రీ॥ ౧

మధురభాషియుధర్మజ్ఞుఁడుకులధర్మ।మార్గోచితమతియు-మహానీయగుణాఢ్యుఁడు॥

బుధవరేణ్యులకెల్లబ్రియకరుఁడు।భువిలోనగీర్తిని-బొందినట్టిజితేంద్రియుఁడుఘనుఁడు-ధర్మతత్త్వజ్ఞ-నిధియు।బ్రాహ్మణప్రియుఁడుదాంతుఁడును।బ్రణతార్తిహరుఁడు।పృథివివాచస్పతినిబోలిన-ప్రియంకరోత్తమవాక్యశీలుఁడు।విధిముఖాద్యమరేంద్రవినుతుఁడు ।వేదవేద్యుఁడుజితక్రోధుఁడు ॥శ్రీరామ॥ ౨

స్వపరదోషవిదుఁడు శాస్త్రజ్ఞుఁడనఘుఁడు। సమ్యగ్విద్యావ్రతస్నాతుఁడవ్యయుఁడు॥ప్రాపకుఁడుసాకేతవాసులకు।ఎవరయినపురజను।లాపదలుగాంచియనుదుఃఖించ। వాగతోఁజేరియు। నేవుమీరగఁదాను దుఃఖించు।ఇష్టములుదీర్చు।భూపతులుదనుబాగడజనులకు।భోగభాగ్యములిచ్చుచునుదయ।జూపు వేంకటచలపతినిబహు। సొంపుమీరగనేలుహరివలె ॥శ్రీరామ॥ ౩

సీ॥ సాకేతపురినుండుజనులగృహంబులలోశుభకార్యంబులునుదటస్త।మైనరాముండుదానచ్చోటికేతెంచినేర్పులో కార్యముల్నిర్వహించి।నంతసించుచుదన్ను సకలజనంబులుప్రియబంధువుగబహుప్రేమదమకు।బయటనుజరియించుప్రాణంబులపలెను।బరమాప్తునిగమదిబారులెంచ।పరమముదమునసాకేతవాసులెల్ల।కోరికలదీరరామునిగుణగణములు।బొగడుచుండగనొప్పెనీభువనమెల్ల! రాజుగాబొందగోరెశ్రీరామునపుడు॥

చూర్ణిక.

శ్రీయఃపతిర్నిఖిలహేయ ప్రత్యనీక కళ్యాణైకతా నానంతజ్ఞానానందస్వరూపః- స్వాభావికానవధికాశయజ్ఞాన బలైశ్వర్య వీర్యశక్తి తేజఃప్రభృత్యసంఖ్యేయకళ్యాణ గుణగణమహోదధిః-స్వాభిమతానరూపైక రూపాచింత్యదివ్యాద్భుత నిత్యనిరవద్యనిరతిశయౌజ్జ్వల్య సౌగంధసౌందర్యసౌకుమార్య లావణ్య యౌవనాద్యనంతగుణనిధిదివ్యస్వరూపః-స్వోచిత వివిధవిచిత్రానన్తాశ్చర్యనిత్యనిరవద్య నిరతిశయసుఖస్పర్శాపరిమిత దివ్యభూషణః-స్వానురూపాసంఖ్యేయాచింత్యశక్తినిత్యనిరవద్యనిరతిశయకళ్యాణదివ్యాయుధః- స్వాభిమతానురూపనిత్యనిరవద్యస్వరూపరూపగుణవిభవైశ్వర్యలీలాద్యనవధికాతిశయాసంఖ్యేయకళ్యాణగుణగణశ్రీవల్లభః-అనంతకళ్యాణగుణగణాభిష్టుతచరణయుగళః-నిఖిలజగదుదయవిభవలయలీలః-పరబ్రహ్మపురుషోత్తమోనారాయణః బ్రహ్మాదిస్థావరాంతమఖిలంజగత్సృష్ట్వా తేనరూపేణావస్థితో బ్రహ్మాదిదేవమనుష్యాణాంధ్యానారాధనాద్యగోచరోపారకారుణ్యసౌశీల్య వాత్సల్యౌదార్యమహోదధిస్స్వమేవరూపమ్తత్తత్సజాతీయం సంస్థానంస్వస్వభావమజహదేవకుర్వన్ తేషు తేషులోకేష్వవతీర్యావతీర్య-తైస్తైరారాధితస్తత్తదిష్టానురూపమ్ ధర్మార్థకామ మోక్షాఖ్యంఫలంప్రయచ్ఛన్ భూభారావతరణాపదేశేనాస్మదాదీనామపి సమాశ్రయణీయత్వాయ శ్రీరామచంద్రరూపేణావతీర్య్యాస్వాం సకల మనుజనయనవిషయతాంగతః॥

వ॥ ఇటుల శ్రీమన్నారాయణుని ముఖ్యావతారమూర్తులలో నొకరగు శ్రీరామచంద్రునిసాకేతపురివాసులెల్ల సేవించి కృతార్థులైరి గాన భగవంతునియందు పూర్ణభక్తినిలిపి సేవించినజనులు కృతార్థులగుదురనుటకు సందియము లేదు.

మలయమారుతము-చాపుతాళము (అమితోగ్రదండి) వలె

వినుఁడార్యులార-మనసింపుమీర ॥విను॥ ఘనభక్తియోగ-తాత్ప ర్య-మునుపీనులారా ॥విను॥ పల్లవి

స్థిరమైనభక్తి-హరిపయినశక్తి-కిరలేకరక్తి-తోనిల్ప-గరుణించు ముక్తి ॥విను॥ ౧

హరిపాదసేవ-పరలోకత్రోవ-నరులెన్నగావ-దురితాబ్ధి-దరిజేర్చు నావ ॥విను॥ ౨

ఘనప్రేమదోచ-గను వేంకటాచ-లుని వేడ్క నేలు-నారాయ-ణుని భక్తిమేలు ॥విను॥ 3

కం॥ జన్ములారభక్తియదజను-ఘనమగుసంప్రీతి పూర్వకమనుధ్యానం।
బనయంబు తైలధారవ-జనవిచ్ఛిన్నమగుధారణాంశముజగతిన్॥

మఱియు భక్తి తొమ్మిది విధములయియుండు.

“ శ్రవణంకీర్తనంవిష్ణోస్స్మరణంపాదసేవనం అర్చనం వందనందా స్యం-సఖ్యమాత్మనివేదనమ్॥ ” అని

సీ॥ విష్ణుసద్గుణకథవినుటయే శ్రవణంబునామోచ్చరణకీర్తనంబుధాత్రి।
మనమునహరిరూపమునునిల్పి సేవలు సల్పనెన్నెంచుట స్మరణమంద్రు
పాదసంహాసనంబుపద్మాత్మునకుభక్తి-పరవశతనుగల పాదసేవ।
హరివిగ్రహారాధనాసక్తతో జేసి-యనయంబుపూజించుటర్చనంబు।
భక్తిపూర్వము మ్రొక్కుట వందనంబు। దాసవత్త్యుపచారంబు దాస్యమండ్రు
సఖునిరీతిని సేవించ సఖ్యమొప్పు। ప్రియుకరార్పణమాత్మనివేదనంబు॥

వ॥ అందాత్మనివేదన, నవవిధభక్తులలో శ్రేష్ఠంబై యుండు॥

"సర్వధర్మాన్పరిత్యజ్య-మామేకంశరణంవ్రజ-అహంత్వాం సర్వపాపేభ్యో-మోక్షయిష్యామిమాశుచ॥" అనగా సర్వవిధకర్మఫలములను నాకర్పణచేసి దేవతాంతర సేవజేయక నాయందే భక్తి నిలిపి నన్నేశరణము పొందుము. నేను నీ పాపములను హరించి నిన్ను కృతార్థునిజేసెదనను గీతావచనమందు సూచింపబడిన యర్పణమే ఆత్మనివేదనమయి యొప్పును గాన నారీతి శ్రీమన్నారాయణుని యందు ననన్యభక్తి నిలిపి,

దర్బారు-ఆటతాళము, (కులకాంతవినుము నామాట-నిర్గుణ తత్వము నుగనుము తేట) వలె.

వనజాక్షుహరిని ధ్యానించు-రీ-తిని విన్నమనము మొదించు॥పల్లవి

ఘనభక్తిశోడవే-కాంత స్థలమున నా-సనమునిర్మించుకనను పొందగూర్చొని। కనులుమూసియుహస్తములనం-కమునునుంచియుసూక్ష్మదృష్టిని।కనుబొమలమధ్యమున నిల్పియు-కంజనాభుని జూడవలయును॥ వన॥ అనుప

హరిరూపముభ్రూమి-ధ్యమునధారణచేసియనవిచ్ఛిన్నదృష్టి-నను పొందనిల్పియు।కరములను నాల్గింటచక్రము-గదయుశంఖము ఖడ్గమును సురు-చిరముగను మాపుననుశార్ఙ్గము-నిరతమును। హరి దాల్చినట్లుగ ॥వనజాక్షు॥ ౧

మకరకుండల గ్రై వే-యకహార కే-యూర కిరీటనూపుర-మకుట కౌస్తుభమును॥సకలభూషణములునుశ్రీవ- త్సాంకమును పీతాంబరంబును-బ్రకటముగ ధరియించి హరిహృత్పద్మమున గూర్చుండినటులను॥వన॥ ౨

వక్షమున శ్రీదేవి- వరుసభూనీళలు-పార్శ్వముల వెలుగగ- పరమ
మోదంబున|దక్షతను శేషుండునాగాం-తకుడు సేనేశ ప్రముఖులుస-మ
క్షమున సేవించునటులను-మాధవుని మనమునను నిల్పి ॥వన॥ ౩

హరిపదములు మొదలు-శిరసువరకు నుండు-పరమావయవసౌష్ఠ
వమును వీక్షించుచు| పరమభక్తుండు వెంకటాచల-పతినిదయరక్షించు
శ్రీనర-హరిని|భక్త్యతిశయము చేతను-నిరతమును సేవించవలయును॥
॥వనజాక్షుని॥ ౪

వ॥ మఱియు ॥శ్లో॥ "అనన్యాశ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే। తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్॥" అనగా ఇతర ప్రయోజనములను జింతించక యే మహాత్ములు నాయుపాసన జేయుదురో నాయొక్క నిత్యసాయుజ్యమును బొందఁగోరు నామహాత్ములకు పునరావృత్తి రహితరూపమై నక్షేమమును, అనగా తిరిగి ప్రకృతి సంబంధము నెప్పుడును బొందని పదము నిచ్చుచున్నానని శ్రీకృష్ణపరబ్రహ్మం బర్జునున కుపదేశించినటువలె నయోధ్యయందలి సకలజనులు శ్రీరాముని తమకుఁ బ్రాపకునిగా నెంచి తమ బంధువుని వలెను సఖునివలెను మిత్రునివలెను దైవము వలెను దలచి సేవించుచుండిరి శ్రీరాముండును వారల యోగక్షేమములను విచారించుచు, వాత్సల్యసౌలభ్య-సౌహార్ద-మార్దవ- ఆర్జవ సౌమ్య. కారుణ్యాది భగవద సాధారణ గుణములతో నొప్పి మెలంగుచుండె నంత దశరథుండు॥

హిందుస్తాని జంఝూటిరాగం-ఆదితాళం.

(పరమపురుష.హరిపాహిజనార్దన) వలె

దశరథుఁడప్పుడు-తనసుతురాముల-యశమునిండఁగనె-దశదిశల|
విశదముగనసుతు-విమలగుణంబుల- వీర్యశౌర్యముల - వినిమిగుల॥
॥దశ॥ప॥

తనవృద్ధాప్యము-తనయుసుశీలము మనమునదలఁచియు| ఘనము
దము,గని రాముని వేగ మేయువరాజును - మనమలరఁగఁజే- యను
దలఁచె ॥ద॥ ౧

రామునిరాజును - రంజిలఁజేసియు కామితసిద్ధిని - గాంచియును
అమహానీయుం-డలరుచుస్వర్గము-కేమరకనుఁజను-నిచ్ఛగని ॥దశ॥ ౨

వర వేంకటచల-పతిదాసునికని-కరమున నేలెడు-కమలేశుఁ |
డరయఁగ రాముం-డనియెఱుఁగకసీధరకుబతిసి చేయఁగఁదలఁచె॥దశ॥౩

వ॥ అప్పుడు దశరథుండు.

తోహరా

అంతరిక్షమున-నవనియందుఘో-రాశుభసూచకములను॥
వింతజూపగని-చింతిలెతనదే | హాంతము దప్పదనియును ॥శ్రీ॥ ౧
జనక కేకయా-వనిపతులువినా- జనవరేణ్యులనుమునుల |
జనముఖ్యులముద-మునబిలిపించియు-ఘనసభదీరెనుచాల ॥శ్రీ॥

సీ॥ ఘనులువసిష్ఠమా - ర్కండేయజాబాలి - వామదేవాదులు
వరుసదీర | సిద్ధార్థవిజయదృ-ష్టిసుమంత్రముఖమంత్రు - లనవద్య
మయినయాలోచనలు సేయ | సకల దేశాధిరా-జవరేణ్య సముదయ
ముచితాసనంబులనొప్పియుండ | నానానగరపట్ట - ణంబులపల్లెల-
జనముఖ్యులాసభా-స్థలినినిండ |
తే॥ గీ॥ వందిమాగధరులుకై-వారములను| సేయ వేశ్యలు నృత్యము
లేసేయుచుండ| స్వర్గమునసుధర్మమునందు శక్రికరణి| కొలువుదీరెను
దశరథుఁడలరియపుడు॥

తోహరా

అనఘుఁడుదశరథుఁ-డసియెసభాస్థలినందరితో ముదమునను|
ఘనమగుతనకో-ర్కెనుదెల్పెదవినుఁ-డనిసభికులబిలచియును॥శ్రీ॥ ౧

చిరకాలంబీ-ధర నేలితి నే-నరయగ వృద్ధుడ నైతి ।
మురిపెముతో రా-మునియువరాజును-సరగున జేయదలచితి॥ శ్రీరా॥ ౨

అనఘులార- మీకందరికి-ష్టంబైనను దెల్పుడు వేగ।
మనమలరగ మీ-కునుగలయాక్షే-పణలను దెల్పుండనగ॥ శ్రీ॥

కం॥ దశరథునృపవరుపలుకులు। విశదంబుగ వినియు జనులు వేడుక దోపన్॥
దిశలు ప్రతిధ్వనులివ్వఁగ। భృశమానందమున రాజ వినబల్కిరటన్॥

జంఝూటిరాగము, ఆటతాళం (ఆనందమానందము) వలె

అత్యంత సంతోషము-మీమాటలుమా। కత్యంత సంతోషము।
సత్యముగ శ్రీరాము-నత్యాదరంబున- వ్యత్యయము లేక భూ పతినిగా
గోరెద॥ మత్యంతసంతోషము॥ పలవి.

నగరమున పట్టపే-నుగ నెక్కి- శ్రీరాముఁ-డగణిత శ్వేతచ్ఛ-త్రా
వృతుఁడై రాగ ॥నత్యంత॥ ౧

వృద్ధుఁడవిఁక బహు-వేడ్క మీకోరిక -సిద్ధించ పట్టాభి- షేక మొన
ర్చుమా ॥కత్యంత॥ ౨

అనఘు వెంకటాచ- లావనుఁడగు రాము-నవనికి యువరా -జును జే
యుమిది యేమా ॥కత్యంత॥ 3

వచ॥ అనిపలికిన పలుకులు -వినిదశరథుండు శ్రీరాముని కళ్యాణ గుణంబులను స్వయముగా నెఱిఁగినవాఁడైనను దానెఱుఁగని యట్లు సభ్యులతో నిట్లనియె.

తే॥ గీ॥ అనయమును ధర్మమునను బాలన మొనర్తు। రాజుగాఁగోరుటది యేల, రాముని పుడు। తప్పులే వైనగల వే ధరణి నేలు। పట్లదెల్పుడు తడయక పరమదయను॥

వ॥ అని పలికిన నాసభయందుగలి ప్రజలెల్ల దశరథునితో నిట్లనిరి.

యదుకులకాంభోధి రాగము, ఆటతాళం.

(ఈ మోహానాంగు నేనేమని పొగడుదు) వలె

శ్రీరామచంద్రునినా-శ్రితరక్షకునిసరి-లేరు జగతిలోన॥ కారుణ్యశీలుడు - కంజదళాక్షుడు - కళ్యాణాభిజనుడు కామితార్థప్రదుడు ॥శ్రీరామ॥ పల్లవి.

శక్రసముండగు-సద్గుణంబులజూపు-సత్యవ్రితామోదుడు॥ నక్రశిక్షకుడగు - నారాయణుసరిప - రాక్రమవీర్యశౌ - ర్యముగల శూరుడు॥శ్రీరా॥ ౧

త్రైలోక్యములనేల-దగినసమర్థుడీ - ధరణినేలుటెంత । చాల కృతజ్ఞుడు-శాంతుడుదాంతుడు- సంగరశూరుడు - సర్వాస్త్రికోవిదుడు ॥శ్రీరా॥ ౨

బాలులువృద్ధులు- పతివ్రతాస్త్రీలు - పౌరితస్వాయంతనముల । చాలగ వేంకటాచలవరదు శ్రీశుసి- సన్నుతింతురు రామ - సౌభాగ్యమున కెవ్వడు ॥శ్రీరా॥ ౩

తోహరా.

అనియిటులనుజను- లాడినమాటలు - విని దశరథుడెంతయును।
మనముననంతస-మునుగ నెరాముని-జనులిటువలెపొగడగను ॥శ్రీ॥౧
ఘనునివశిష్ఠుని-గనిపలికెశుభ-స్కరము చైత్రమాసంబు।
మనమలరగ రాముని యువరాజును-మన మొనర్చ శ్రీయంబు ॥శ్రీ॥౨
అభిషేకంబున - కనువగుయత్నము - లన్నియునిక జేయింపు ।
శుభకార్యమునకు-శోభనద్రవ్యము-లభివృద్ధిగసమగూర్పు ॥శ్రీ॥ ౩

చ॥ దశరథ భూవరేణ్యుఁడుము-దంబునఁబల్కె వశిష్ఠమౌనియుఁ।
గుశలత మంత్రిసత్తములఁగూర్చి యనుజ్ఞ నొసంగెశ్వఃప్రభా।
తశుభముహూర్తకాలమునకు-ధన్యత వేనభిషేకద్రవ్యముల్।
భృశమనురక్తిఁజేర్చిబహుప్రీతి నొనర్చగ-సర్వయత్నముల్॥

తరళ॥ దశరథుండుసుమంత్రుబిల్చిముదంబునన్జని రాము వే
గశుభదంబుగ తోడితెమ్మనగఁ రఘూద్వహుఁబిల్వదా।
భృశము వేడ్కను వెళ్లి రామునిబిల్వ దేహసుకాంతులఁ।
దశదిశల్ వెలుఁగంగవచ్చియు దండ్రికిఁబ్రణమిల్లినఁ॥

వ॥ అప్పుడుదశరథుండు రామునితో నిట్లనియె.

మత్త॥ రామనీకుహితంబుజెప్పెద। రాజనే వినఁగోరెదఁ।
బ్రేమనిఁ యువరాజు జేయఁగబిల్వనంపితిపుత్రకా।
నీ మహాజ్ఞను రాజ్యభారము నే వహించెదనోపితా।
క్షేమమావహిలంగ రాజ్యము జేయుమింకను బుత్రికా॥

తోహరా.

రామునియాప్తులు-రంజిలయావా- ర్తనుకౌసల్యకు జెప్ప।
నేమముతో ధన-నిచయములొసగెను-ప్రేమనుబహుముద మొప్ప॥శ్రీ॥

జనపతిదశరథు-డును సభికులవీ-డ్కొనియంతర్గృహమునకు।
జనెశ్రీరాముడు-జనకునివీడ్కొని-చనె వాసస్థలమునకు ॥శ్రీ॥

కం॥ సూతునిబిల్చియుదశరథు।డాతతముదమావహిల్లనచటికి
రాముఁ।
బ్రీతిగబిలుచుకరమ్మన। నాతడుచనిబిలువ రాముడచటికివచ్చెఁ॥

వ॥ ఇటులవచ్చితనకు నమస్కరించి నిలువంబడిన రాముని యుచితాసనంబున నుండనియమించి రామునితో దశరథు డిట్లనియె॥

ఆటతాళం- (మానివర్యనీతోగొన్ని మాటలాడగోరితి) వలె

రామచంద్రనిన్నుయువ- రాజుజేయబూనితి।
క్షేమమునను భూమిపాలన- సేయుమంచుగోరితి ॥రామ॥

అశుభసూచకంబులిప్పు-డంత తోఁదోచెనో।
విశదముగను రాజుచావో వేరెకీడుకల్గునో ॥రామ॥

అనఘునామజన్మతార- నమరుపొందుజూడగ।
ఘనసూర్యాంగారకరాహు।గ్రహములు చాలరుగా ॥రామ॥

రేపుపుష్యయోగమందు-చూపుసొంపుగుల్కగా।
నేపుమీరయువరాజుని। న్నింపుతోడజేతుగా ॥రామ॥

కోరిభార్యాభర్తభక్తి।మీరగనుపవాసంబు।
కూరిమిదర్భశయనులై।మీరుండుటశ్రేయంబు ॥రామ॥

భరతుడురాకమునుపేనీ। పట్టాభిషేకంబును।
నెరవేర్చంగవలెను-విఘ్న। మరయరాకయుండను ॥రామ॥

వేంకటాచలపతిదాస। వినుత తత్ప్రియత్నంబు।
పొంకముగనుజేయగబొ। మ్మింకనీవువేగంబు ॥రామ॥

వ॥ ఇటుల భరతుండు రాకమునుపే శ్రీరాముని పట్టాభిషేకమొనర్చ నేలగోరెననిన-దశరథుడు మొదట గైకను బెండ్లాడునపుడు-తన రాజ్యమును- గన్యాశుల్కమునిచ్చి పెండ్లిచేసుకొనెనుగాన నా సందర్భము మనసున బెట్టుకొని భరతునికి రాజ్యమును గోరుదురనే తలంపున నిటులఁజెప్పెనని యెఱుంగునది.)

తోహరా.

రాముఁడపుడుదశ- రథువీడ్కొని మది-రంజిల వేగంబునను
ప్రేమనుగౌస-ల్యామణిగృహమున-కామహనీయుఁడుచనెను ॥శ్రీరా॥

వ॥ శ్రీరాముఁడు తనతల్లి నగరునకు వెళ్లిన సమయమున నా పతివ్రతాసిరోమణి యేమిచేయుచుండెననిన॥

కం॥ తనసుతు రామునియువ । రాజునుగా బట్టాభిషేక-శుభకార్యము వే- గను నిర్విఘ్నముగాజరు-పను బూజలొనర్చుచుండె- బద్మాకాంతున్॥

వ॥ పూజావిధానం బెట్టిదనిన॥

శ్రీరంగనాయక పూజావిధానము.

సీ॥ పూజలొనర్చెద పురుషోత్తమా సీదు - పదకమలములను ప్రణుతిజేసి । మంత్రాసనంబిదె - మాధవా గైకొను - స్నానాసనమొనర్తు శౌరినీకు । నవయలంకారాసనంబిదె నారాయ - ణానీకొనర్చెద నార్ఘ్యముగను । ఆచమనంబిదెయచ్యుతా గైకొనుమర్ఘ్యపాద్యము లిత్తునన ఘునీకు ।

ఆ॥ పట్టుపుట్టములను-గట్టుముశ్రీధర । భూషణంబులివిగో పుచ్చుకొనుము । పుష్పచయములివిగో పొందుగా ధరియింపు । చందనంబు నీకు చాలబూతు ॥

శ్లో॥ నారాయణః పరంజ్యోతి రాత్మానారాయణః పరః । నారాయణః పరంధామ-నారాయణనమోస్తుతే॥ నారాయణః పరబ్రహ్మ ధాతానారాయణః పరః । నారాయణః పరోధర్మ - నారాయణ నమోస్తుతే॥ నారాయణపరోవేదా - సిద్ధిర్నారాయణాత్సుఖమ్॥ విశ్వం నారాయణ స్సాక్షాత్ -నారాయణ నమోస్తుతే॥

తరళ.

జలజలోచన ధూపహారతి జాలభక్తినొనర్తునో। కలశజాది మునీంద్ర
వందిత కంబుకరజనార్దనా । హలధరాముచుకుందరక్షక యచ్యుతా
మధుసూదనా । వలరిపుస్తుత వేగగైకొను వామనాపురుషోత్తమా॥

సుగంధి.

దీపహారతిత్తు వాసుదేవపంకజోదరా । పాపనాశనామహాత్మ పాహి
దానవాంతకా। చూపుమయ్య నీదుపాదసుందరంబు శ్రీధరా।పాపిపు
నీవెమాధవా పరాత్పరా త్రివిక్రమా॥

పంచచామరము.

రమేశ నీకు ఛత్రచామరంబులిత్తునో త్రివి। క్రమామురాంతకాపరేశ
కంజలోచనాహరే। క్షమాపతీ జనార్దనా సుఖప్రదానిరంజనా। ప్ర
మాదమేలనారశింహపాహిమామధోక్షజా॥

మానినీవృత్తము.

వాసవవందిత కేశవమాధవ వారణరక్షక వామనభో। వ్యాసనమేను
సమర్పణజేతు శుభాకరమౌ మధుపర్కమిదే। దాసజనావస
సారతరాన్నయుత ప్రముఖామల వస్తువుల। న్వాసిగగైకొను మాసతి
గూడుక వర్ధిలజేయుము మమ్ముదయన్॥

ఉత్సాహవృత్తము.

వాసుదేవభక్తపాల-వామనామరేశ మం। త్రాసనంబొనర్తు నీకు
రంజిలంగబోకలు।న్వాశికెక్కు-నాగవల్లి పత్రముల్సమర్పణ। జ్జేసివేడు
కొందునిన్నుజేకొనో జనార్దనా॥

కవిరాజవిరాజితము.

సనకసనందన సన్నుత నే ఘనసారముతో సరసంబుగనీ, కనువగు
మంగళహారతి భక్తితో నర్పణజేసెదనయ్యా నిక । న్ననుదయనేలు స

సాతన శ్రీధర నారదసన్నుతసతతశరణా|వనజభవామరవంద్యపరాత్పర వారిజలోచనపార్థసఖా॥

మత్తకోకిల.

రామచంద్రుని వేడ్కతో యువరాజు జేయగ బూనినా| మోహమహాత్మరమామనోహర యొప్పుగానెర వేర్పుమా | కామితంబులువిఘ్నమొందక గాసిజెందక యుండబ్రేమతోమముగావుమానిను వేడెదన్మథుసూదనా॥

ఇంద్రవజ్రావృత్తము.

పంకేజనేత్రామరపాలకాప| ర్యంకాసనంబిత్తును రంగనాథా సంకోచముజ్జేయకశయ్యపైవే| పొంకంబుగా నిద్రనుబొందు దేవా॥

వ॥ ఇటుల శ్రీమన్నారాయణుని బూజించి,

కం॥ తనయింటనుండునారా| యణునర్చామూర్తిని మదినమ వొందగభ| క్తిని నిల్పిమౌనమునవా|క్కునుగట్టియు యోగనియతి గొల్చుచు నుండెన్॥

వ॥ మఱియునా కాంతాలలామంబు శ్రీకాంతుని కళ్యాణగుణానుభవం బెటుల జేసెననిన॥

కమాజురాగము-ఏకతాళం. (గంగాధరా-గౌరీశ) వలె.

నారాయణా-నాళీక-భవముఖనుత ॥నారా॥
దారుణభవ బంధహరణసు- రారివిదారణ ॥ నారా ॥
కావుకావు- కలుషాపహర ॥నారా॥ గరుడగమన కమలనయన-సురనికరార్తి హరణ ॥నారా॥ ౧
సనుగావ గనుగతినీవ-నినుభావ-మునునిల్పి సేవ-లను జేతుబ్రోవ ॥నారా॥

నీపాదమేను- చేపట్టినాను- కాపాడుదీను- గని ప్రేమతోను- ప్రాపని వేడెద- బాసపు బాపుము- శ్రీపతిమరువక ॥నారా॥

కావ వేల వేంకటచలపతినుత- రావణాంతకని- రంజనశ్రీధర-భావాతీతప్ర భావాసజ్జన- సేవితాంఘ్రియుగ- దేవ దేవ ఋజు-భావ శరణు ॥నారా॥

(పై మేరకు కౌసల్యాదేవి పూజించుచుండిన శ్రీమన్నారాయణుని విగ్రహము మొదట చతుర్ముఖబ్రహ్మవలన బూజింప బడుచుండు విగ్రహముగానున్నది. ఆవిగ్రహమును చతుర్ముఖబ్రహ్మ మనువున కిచ్చె; మనువువలన నిక్ష్వాకుమహారాజున కీయబడియె; అది మొదలి క్ష్వాకుని వంశ క్రమానుగతముగా దశరథునియింటనుండె; నా విగ్రహమును శ్రీరాముడు పట్టాభిషేకానంతరము విభీషణునకిచ్చె- నా ఘనుండా విగ్రహంబును రాక్షసుసంకుల లంకకు దీసికొనిపోక శ్రీరంగ క్షేత్రంబున నుంచె నా విగ్రహంబె శ్రీరంగనాయకులని తెలియునది.)

వ॥ మఱియు నిటుల భగవద్ధ్యానమం దేకాగ్రచిత్తతతోనుండు తల్లిని రాముండు చూచి నమస్కరించి యిట్లనియె.

తే॥ అంబవినునాదు తండ్రి యీయవనికెల్ల| రమ్యకరముగనను యువరాజుగాను| జేయదలచియుఁబట్టాభిషేక మెల్లి| యనుచు నుప వాసముండుమటంచు బలికె॥

కం॥ సీతనుసహితము బహుసం| ప్రీతిని నుపవాసమునుప| బేమను జెప్పెక| ఓతల్లి వేగనీనిశి| నాతండ్రియనుజ్ఞమునదముసను జేయదగుణ॥

వ॥ అనినకౌసల్యాదేవి శ్రీరామునితో నిట్లనియె.

తే॥ రామనీకును దీర్ఘాయు వేమరకను| నీదుశత్రువులలమటని హతులగుదు, రీమహినిసిరిసంపద లేపుమీర| గాంచిబంధుల నెల్లనుగావు న నఘు।

వ॥ ఇటుల సంభాషించు సమయంబున.

తోహరా

ఘనుఁడగు లక్ష్మణుఁడును సుమిత్రయును - జనకజయును ముదమునను
మనమలరగ రా - గను సౌమిత్రిని - గని రాముండిట్లనెను । ॥శ్రీరా॥
నీమదికింపుగ - నిఖిలభోగముల - నేను ముత్తోగను మికను ।
ఈ మహి రాజ్యం - బీజీవితమును - నీ మేలున కంచ నెను ॥శ్రీరా॥

వ॥ అంతట రాముండు తల్లి యనుజ్ఞగొని తన గృహంబున కరిగిన మీదట దశరథుండు వశిష్ఠుని మరల బిలువనంపి నమస్కరించి యుచితాసనంబుననుండ నియమించి యిట్లనియె.

సురటరాగం ఆదితాళం (గణాధిపతిమీఁదె)వలె

మునీంద్రవినుమా - మనవిని - ఘనంబుగ నుని దు। మనంబునందతి ఘృణాభరంబున ॥మునీం॥ పల్లవి.

రామునినిక యువ - రాజును జేయగ - క్షేమముగా నభిషేకముకు। నేమముతో రే - పేముహూర్తమగు ॥మునీం॥

సీతారాముల - చేను పవాసము । క్షేమముగానిక జేయింపు। రాతిరి నంతయు - రంజిలగను దయ ॥మునీం॥ ౨

వేంకటచలపతి - వినుతిని శ్రీశుని - పొంకముగను నిశి బూజింప। నింకను రాముని - కేర్పడ దెలుపుము ॥మునీంద్ర॥ 3

తోహరా.

మునివరుఁడటరా - ముని గృహమునకును - జని మంత్రయుతంబుగను।
ఘనయుపవాసం - బునుఁగగ జేయిం - చెనుఁ సీతారాములను ॥శ్రీరామా॥

బేగడరాగం-(సొగసుగంటిరె) వలె.

ఉపవసించిరి- ఉర్వీసు-తయు రాము ॥ డుపవసిం ॥ కృపవసిష్ఠు-ఈ
చెప్ప- సుపవిత్రులైరయొప్ప ॥ నుప ॥ ఘనకుశాసన-మునగూర్చొ-ని
యుభక్తి ॥ఘన॥ ననురక్తినా రాయ- ణునిబూజ- లనుజేయ ॥నుప॥
త్రిభువనేశుడు-అభవుడ- వ్యయుండు ॥త్రి॥ శుభుడయో- ధ్యాకపు
డు- ప్రభువుగాగోరెను ॥ఉప॥

సరగ వేంకటా-చలు నేలు రాముండు। ధరణీసుతయు రాత్రి-పరమ
ప్రీతిని ధాత్రి ॥ నుప ॥

తొహార. నాథనామక్రియ రాగం.

ఈరీతినివా- రారాత్రిరిమది- గోరిమూడుజాములును।
కూరిమిగడపియు- ధీరతనుపవా- సారతివిడచిసరగను ॥శ్రీరా॥
పొంగుచువేకువ- మంగళస్నానము- నంగుగజేసియు వేగ ।
అంగదప్రముఖశు- భాభరణంబుల- శృంగారించుక బాగా ॥ శ్రీరా ॥
పట్టుపుట్టములు-గట్టియుకాంతలు-బహుముదమునుగనుచుండ।
బొట్టులుదీర్చియు- బొందుగబట్టము- గట్టుటగోరుచునుండ ॥శ్రీరా॥

వ॥ అపుడయోధ్యాపురం బెటులనుండెననిన॥

మధురగతి రగడ-మధ్యమావతి ఆటతాళం.

సారెకువినరయ్య- పురిశృం- గారముగనరయ్య ॥పల్లవి॥
శ్రీరామునకభి- షేకము రేపన- పౌరులువినియును- పరమముదంబున-
కోరికలరవే-కువలేచియుఘన - కూరిమితోగృహ - కోటినిదమమన
మారనలంకర-ణానందంబున-మీరిముగ్గులను మేలుగదీర్చిన-ద్వారము
లనుము-త్యములసమర్చిన- తోరణములరుచి- దోపగగట్టిన ॥సారె॥
ఎక్కడజూచిన-నింపుగమనుజులు-పిక్కటిలగబహు- పెంపగునా
టులు-చక్కనినటనము- సలిపెడిగణికలు- మక్కువధ్వజములు-లమర్చి

న-వీథులు- నిక్కముల గుద్విజ- నివహమ్ము దూ క్తులు- దిక్కుల వెలిగెడి- దివ్యరథంబులు-మిక్కిలిసొంపున-మెలిగెడి యువతులు-సుస్రీక కగానము-జేసెడి పురుషులు ॥సారెకు॥

మురిపెముతో రా-మునకభిషేకము-జరుగగ గోరెడు- సల్లాపర వము-ధర వేంకటచల-దాసవరదుడగు-మురహారియగు రా-ముడురాజికనగు-ధరణీ పతితన- తనయుని రాముని-సురుచిరముగ రా- జును జేయుటగని-కరము సుఖంబుల- గాంచగలుగుదుమని- పురజనులందరు పొగడ ముదముగని॥సారెకు॥

కం॥ శ్రీరామునకభిషేకము। నారూఢిగనృపుడొనర్పనంచు వసిష్ఠుం। డారాత్రిసర్వయత్నము। నేరుపరుపజేసె మదికి నింపు దలిర్పన్॥

మాలినీవృత్తము,

ఇనకులమణిరామా- యింపుమీరంగ రామా యణమున నీ పట్టాభిషేకంబొనర్ప।న్నిస కులపతియారంభించు చారిత్రిమున్నే। నన ఘుముదముతో నీ-కర్పణన్జేసినాడన్॥

తోహరా

ధర వేంకటచల-దాసుండురమా-ధవుకర్పణముగ జెప్పె।
అరయాగనీకథ-నిరతము బుధగే- యం బైవిసిలనొప్పె ॥శ్రీరా॥
ఇతిశ్రీభగవద్భాగవతాచార్య దాసానుదాస- మన్నేపల్లి వేంకటాచలపతిదాసవిరచితంబగు రామచంద్రలీలాతరంగిణి యనుహరికథయందు సాకేతకాండలో దశరథమహారాజు శ్రీరామ పట్టాభిషేకంబొనర్చ-ప్రయత్నంబుచేయుటగలది ప్రథమతరంగము

సంపూర్ణము

శ్రీ

శ్రీయైనమః

శ్రీమతే నారాయణాయనమః

శ్రీ గురుభ్యోనమః

శ్రీరామచంద్ర లీలాతరంగిణి.

అ యో ధ్యా కాం డ ము.

ద్వితీయతరంగము.

కం॥ శ్రీనారాయణజలదా। కారాధీరాగ్రిగణ్యకరివరవరదా।
నారదవందితపాదా। నీరజభవజనకనిత్యనిర్మల సుఖదా॥

ఏకతాళము. (కాంచివచ్చితి-కనులారా) వలె.

మంగళంహరే - కమలేశా-మంగళంహరే ॥ మంగళాలయ ఖగతురంగా- సంగర శూరశృంగా-రాంగా మోహనరంగా-వేదాంగా-సత్సంగా- శ్రీరంగా ॥మంగళం॥

ధీరా-సజ్జనహృద్విహారా- మారాకారాఘదూరా।సారాచారబృందార-కాధార-శృంగార-శరీర-॥ మంగళం॥

శ్రీనా- రాయణభక్తాధీనా- జనార్దనదీన- జనగణసన్నిధాన సుజ్ఞాన-నిర్వాణ-సంధాన ॥మంగళం॥

రామ-వేంకటాచలహృద్ధామ-శ్యామలాంగాసుత్రామ- వందితపాదహేమ- చేలామ- సౌబాద్దామ-నిష్కామ ॥మంగళం ॥

మంగళము, ఆదితాళము.

మంగళాలయే- కమలే- మంగళాలయే ॥మంగే- హేమాంగే భవభంగే-భక్తహృత్పంకజరవిహంగే- కరుణారసాంతరంగే- సత్సంగే-జయ ॥మంగళాలయే॥

భూతభావనే. పద్మే, భూతభావనే ॥ మాతే సత్ఖ్యాతే- సుజనపునీతే- సరసిజదళజాతే- బుధజనపారిజాతే- సంప్రీతే। జయమంగళాలయే॥

సారసప్రియే- దేవీ- సారసప్రియే ॥ సారే- మణిహారే-భవదూరే-హరివక్షస్తలవిహారే- దురితౌఘవిదారే-గంభీరే-జయ॥ మంగళాలయే ॥ ౨

వాసవార్చితే-లక్ష్మి- వాసవార్చితే। భాసే - మృదుభాషే. బుధపోషే-సజ్జనగణపరితోషే- వేంకటచలహృన్నివాసే - దరహాసే జయ॥ మంగళాలయే॥ 3

తోహరా

శ్రీరామాజయ- సీతారామా శ్రీరఘురామా యనరే।
శ్రీరామునిశుభ। నారితప్రింబిది-శ్రితజనులారావినరే॥శ్రీ॥
రామునకప్పుడు- రమ్యముగనుయువ- రాజ్యముగట్టెదరనుచు
శ్రీమదయోధ్యను-శృంగారించిరి-శ్రితజనులుముదముగనుచు ॥శ్రీ॥

కం॥ కైకకు ప్రియదాసియుకు। బ్జాకారియునైన మందరాఖ్యయువతిశో। భాకరముగజనులందరు। సాకేతమలంకరించుసరణివిజూచెn॥

తే॥గీ॥ మందరయునంత రామోపమాతయైన। యొక్కచెలినచ్చటనుగాంచియోర్పులేక। బల్కెనోకాంత యిప్పుడీపట్టణంబు। నేలశృంగారమునఁజేతు రింపుదోప॥

వ॥ అనియడిగినమందరతో నాచెలికత్తెయిట్లనియె॥

హిందుస్తానిరాగం, ఆదితాళం (మంగళంహరే) వలె.

కాంతరోవినే-యెఱుగింతునేసదా ॥ స్వాంతములోను-సంతోషమూను-వింతలుమాను-వేడుకబూను ॥కాంత॥

రామచంద్రుని-యువ-రాజుగాముని| స్వాములనాజ్ఞ-సల్పమనోజ్ఞ-మైమహాప్రజ్ఞ-నౌనృపునాజ్ఞ ॥కాంత॥

వేంకటాచల - పతి - సంకటంబుల | నింకనుబాపు-ననకులుడు రేపు-పొంకముగరాజై-పొందికజూపు ॥కాంత॥

తోహర.

దాసిమాటలను-దడయకవినిమం-దరయొార్పగజాలకను |
వాసిగ కైకయు వసియించెడుగృహ వరమునకేగె కినుకను ॥శ్రీరా॥
అపుడు కైక సక-లాభరణంబులు-నందముగనుధరియించి |
సుపవిత్రంబగు-సురుచిరశయనము-నపరుండగవీక్షించి ॥శ్రీరా॥

వ॥ అప్పుడు కైకతో మందరయిట్లనియె.

హిం॥ కాఫిరాగం, ఆదితాళం (వినవేమేమదనాతారి) వలె.

విను మూఢే-ఘనకీడుమూడే- ఘనులెవ్వ - రేనీకుతోడే ॥విను॥
భామరోనీపుని-ర్భయముగనుండుట-కేమదిదుఃఖించుట ॥విను॥ ౧
నీకునీపుత్రున-కీడుసంకట-మేకల్గునీచోట ॥విను॥
కడుదుఃఖకరమైన-కాలమునసీసొంపు-కాల్పనలేపెంపు ॥విను॥ ౨
వేంకటాచలదాస-వినుతుడౌహరికృప-లింకనీపైదప్ప ॥విను॥ ౩

ద్విపద.

అనియిట్లుపల్కి-న-నాకైకమంద-రనుజూచియిట్లని-యెనుబహుమంద
హాసంబుతోడనా-కాపదలేక- వాసిగగల్గునా-వార్తలనేల- దాచెద
వికదెల్పు-తడయకననగ- నాచేడి కైకతో-న నెనుఘోరముగ॥

హిందుస్తాని జంఝూటి(ఆది-రామకృపావర-రణరంగభీకర)వలె.
ఏమని దెల్పెద-నేమహాదాపద-లేమర కేమది-నింకను జెప్పెద ॥ఏ॥

రామునిపృథివికి రాజుగ జేసిన భామభరతుడడవి పాలుగాజే
విన ॥ఏమని॥

౧
శోకదుఃఖంబులు సోకికాల్చె నేనను కైక నీమన సేల కందదేమొ
నదను ॥ఏమని॥

౨
వేంకటాచలదాస-వినుతుడౌ రాఘవుడింక రాజైననీ విడుము
లుగాంతువు ॥ఏమని॥

"శ్లో॥ ధర్మవాదీశఠోభర్తా శ్లక్ష్ణవాదీచదారుణః।
శుద్ధభావేనజానీషే-తేనైవమతిసంధితా॥"

వ॥ నీభర్త నీతో మంచిమాటలు పలుకుచునుగాని మిగుల చెడ్డవాడు; నీకు కష్టముల నిక కలుగ జేయబోయెడు; ననిన కైక పరమహర్షంబున పడకనుండిలేచి మందరతో నిట్లనియె॥

బ్యాక్ రాగము, ఆటతాళం (మొవరేనారీమొవశేమితారి) వలె.

వినవే చేడె-మనసింపుకూడె ॥ విన ॥ పూనికనురా జైనరా
ముడు|పొందుగాననుబూజ సేయుడె ॥ విన ॥

జేషసుత్తుండు చెలియ రాముడు|కష్ఠమేలను గల్గుభరతుడుస్ప
ష్టముగ నా|భాగ్యమొందెను ॥విన॥

మంచిమాట మగువ చెప్పుట| నెంచి నామొక్కటిచ్చిరి నీ|కిది
మోసౌందము మికను వేసట ॥విన॥

శంక లేల|సఖియరోచాల|వేంకటాచల-వినుతు రాముని- వంక
చెనుగులు|నింకగనుమని ॥విన॥

తోహార

అనిచెప్పియుదన-యాభరణంబొక-టినమంథరకిచ్చియును|
వనితనీవుకో-రినదిచ్చెదశుభ-వార్తజెప్పినందునను ॥శ్రీరా॥

వ॥ అపుడుమంధర మిగులకోపముతో నిట్లనియె॥

ఏకతాళము (జయమంగళమిభపాలా)వలె

విను నాపలుకులు కైక-ఘన-యాపదలిక రాక|మును పేదశరథు ధాక-గను-మామనసునసోక|నీక-నేక-ములు-కీడు-లేను-జూడ-నగు గాక ॥విను॥ నర- పతిరాముని రేపు- ధర- ణీపతిగనుజూపు | భర- తునినడవికి తెంపు- బయ- లుపడగవనికంపు | ఇంపు సొంపు- గన- లేవు-కష్టపెట్టు-బహు-రంపు ॥విను॥

వర-వేంకటచలదాస-వరదుడు రాముడుదోష- మరయుడుకా ననవాస- మగునీసుతుపైనాస | లోస- ఖీసం-శయ- మాను- రా ము-నంపు-వనవాసం ॥విను॥

వ॥ అపుడు కైకె తన కొడుకునకును తనకు నుకష్టముకలుగునే మోయును సంశయముకలిగియును సత్కుల ప్రసూతయగుటచేత ధర్మమార్గమును దప్పనేరక నిట్లనియె॥

సీసపద్యము.

కై॥ మంద రేరాముడు మక్కువతో నాకు సకలోపచారము ల్సల్పుగదవె|

మం॥ యెందు కైకైకనీ-కిట్టిదుర్భ్రమగల్గె-సవతిపుత్రునినమ్మ చానగలదె॥

కై॥ చవతిపుత్రునిరీతి-చరియించడే రాము-డతివగో నాకలడ తిప్రియుండె॥

మం॥ ప్రియుడనిపలుమారుప్రేలెదవే కైక-వెఱ్ఱిపట్టినదేమొ-వేగజెప్పు।

కై॥ రాముడీ భువికిని యువరాజుగాక। తగడె చెప్పుము మందరే తథ్యముగను॥

మం॥ కైకనీపుత్రుభరతుని శీఘ్రకరముగ।క్షితిపతిని జేయు యత్నంబు జేయరాదె॥

వ॥ మఱియు కైక మందరతో నిట్లనియె.

ముఖారి-అట (కలికీయిదియేమె) వలె.

చెలియామెటునాదు - వాక్కునవట్టి - పలుకాడగ నాదు॥
చెలియరాముని-దండకాటవి- జేరనంపుమటంచునేభువి- బలుకగల నామగనితోసుల-భముగ నేనోరెత్తుదెటుల ॥చెలి॥

వినునాప్రియవల్ల-భునినీతీరు- నను వేడగనోల్ల। మనసుకఠినము జేసుకొనినే-జనపతినినడగినను వినునే- వనమునకుబంపుటకునోల్ల-నను మాటలువినుటకల్ల ॥చెలియా॥

సఖియా మెటులేను - వినునామాన - సమునిల్పగనౌను॥
సఖియ వేంకటచల నుతుండగు-సత్సుగుణుని ఘనంబగు-ముఖముజూచినమనసు కరుగును। మూర్ఖమెట్లు వహింపనేర్తును ॥చెలి॥

తోహర.

కైకపల్కువాక్యములకుమందర-కడుకోపము జెందుచును।
ప్రకటముగనా పలుకులువినినశు-భాకరమగునీకనెను ॥శ్రీరామా॥

మత్తకోకిలలు.

కైక మందర సంవాదము.

కైక॥ జ్యేష్ఠపుత్రుని భూమిపాలకు జేయుటెగ్గగునాసఖి।
మం॥ కష్టపెట్టును కైకనీసుతుగాన లేయుడు నమ్మమా।

కైక॥ శిష్టసేవ్యుడు రాముడట్టుల- సేయు డేవిసుమందరే।
మం॥ స్పష్టమగునది ముందు నీ కగచాట్లు కల్గిన కాంతరో ।
కైక॥ తల్లికంటెను మిన్నగానిర-తంబునన్భజియించునే।
మం॥ కల్లగాదిది నీదుపుత్త్రుని గాననంబున కంపునే।
కైక॥ తెల్లమౌనటు దెల్పుమందరె దీనికేమిక యోచనే।
మం॥ పల్లవాధరి కద్దుయోచన పట్టుగానొనరించినన్ ।

వ॥ మఱియు మందర కైకతో నిట్లనియె॥

తే-గీ॥ అవనిపతిరాము డైన నీకనవరతము । చవితిపోరుననొప్పు కౌసల్యకింక । దాసివై యుండగలవీవు తథ్యమరయ । చవితికిని దాసియగునట్టిచానగలదె॥

వ॥ అప్పుడు కైక యిట్లనియె- సఖీమణీ- రాముడు రాజైననే కౌసల్యకు దాసిని గావలసివచ్చు నని జెప్పెద వేరీతి నటుల దాసిని గాకుండ దప్పించుకొనగలనో నా కెఱుంగింపు మనిన మందర యిట్లనియె.

కాంభోధిరాగం, ఆదితాళం-(అత్తవారింటికి) వలె

నీమూగమునకునే- నేమిచెప్పదునుకాం- తామణివినవమ్మ॥
భామినిశునుసీదు- భర్తసురులకు దోడ్పడగనీతోడశం- బరుని పైకిని బోయె॥ నీమూ॥ పల్లవి.

వైజయంతినితిమి - ధ్వజుడైనశంబరు - తేజమలర దాకి । ఆజిసేయగనుమూ - యలుజేసిదనుజుడు -రాజునుమూర్ఛాప రవశునిగ జేయ ॥ నీమూ ॥

అపుష్పర-థమును నీ -వవతలకితోలగు- నటులదీసుకపోయి॥ కపటము లేకనీ-కాంతునిగాపాడ- కృపవరద్వయమునీ- కపుడిచ్చెనెరుగవే ॥నీమూ॥

అవరద్వయమును - భూవరునడుగుము - నీవిపుడందముగ। భావించియువరాజ్య-పట్టముభరతునికి-ప్రౌఢిమీరగగట్ట-వర మొక్కటడుగుము॥ నీమూ॥

వర వేంకటాచల- వరదుడౌ రాముని - సరసపథ్నాలుగేండ్లు। కరముకాఠిన్యముగ- గాంతారముననుంచ-నరపతి రెండవ-వరమివ్వమనియడుగు ॥నీమూ॥

వ॥ ఆ మాటలువిని కైకే మందరతో నిట్లనియె॥

" శ్లో॥ కుబ్జేత్వంనాభిజానామి శ్రేష్ఠాం శ్రేష్ఠాభిధాయిని।
పృథివ్యామసికుబ్జానా-ముత్తమాం బుద్ధినిశ్చయే ॥ ,,

వ॥ హేమందరా! లోకములో పొట్టివాండ్లకు సాధారణముగా బుద్ధి విశేషముండును- నీ వాలాటివారందరిలో శ్రేష్ఠురాలవైన దింతవరకు నే నెఱుంగను. నీ వుపదేశించిన తీరున నే జేసెదను. భరతుడు రాజైన నీ పొట్టకు బంగారు పూత పూయింతును. నీ ముఖమునకు బంగారు తిలకంబు జేయింతును. ని న్నమూల్య వస్త్రాభరణంబుల నలంకరించి నాతో సమానముగా మర్యాదలు నీకు జరుగునటుల జేసెద ననిన మందర యిట్లనియె॥

ద్విపద

చెలియయాలస్యంబు-చేసిన రేపు। ఇల కెల్లరఘురాము-డింపును సొంపు। తోగడుహర్షము-తో యువరాజు- గాగలడావల - గతజల

సేతు-బంధనంబగుగాన- ప్రొద్దిమీరంగ- గంధమాల్యాదిసౌ-ఖ్యములను విడచి- పాటవమునకోప- భవనము జేరు-చేటువచ్చును నాదు-మాటవినకున్న- జాగు సేయకుమన-చలమున కైక - వేగనట్లొనరించె-విధి ప్రేరణమున ॥

జంఝూటిరాగం-ఆటతాళం (ఆనంగమానందము) వలె

దుర్బోధమాహాత్మ్యము-యేమనవచ్చు-దుర్బోధ ॥

దుర్భరమగు కోపా-విర్భావమున కైక- గర్భాగారమునకు దుఃఖంబున వేంచేసె ॥దుర్బో॥

మాలిన్యవస్త్రము-దాల్చియును పుష్ప- మాలికలసొమ్ములు-మగువతీసివేసె ॥దుర్బో॥

భూమిపైబడిపొర్లి- పొర్లిదుఃఖించుచు। భూమీశు రాకనిం-పునగోరుచుండెను॥ దుర్బో॥

వేంకటాచలదాస- వినుతుడౌ రాముని- సంకటముల పెట్టి సంతోషపడగోరె ॥దుర్బో॥

ప్రస్తావన.

ఓ జనులారా- యెవడుగాని సత్పురుషుల సహవాసము జేసిన యెడల సద్గుణములు కలుగును- దుష్టుల సహవాసము చేసినయెడల దుర్గుణములు కలుగుననుట పైన చెప్పబడిన మందరకును కైకకును జరిగిన సంభాషణవలన గ్రహింపనగు. గాన వర్ణాశ్రమోచితాచార నియమంబుల జరుపుచు భగవంతునియందుభక్తి కలిగి సేవించవలయునా భగవద్భక్తి సజ్జనులతోడి సహవాసము వలన కలుగునే గాని మఱియొక మార్గమున కలుగ దదెటుల ననిన ॥

ఖరహరప్రియరాగము - ఏకతాళము.

కాల్చినరాబోదయా - నరహరిభక్తి - కాల్చినరాబోదయా।

చీల్చిగోడ్డంటను - జీరిమూఖ్గులవాత - తాల్చిమన్నగొట్టిచితి - పేల్చితిప్పితిప్పి ॥ కాల్చిన ॥ పల్లవి॥

భాగవతులకెల్ల - సాగిలిమ్రొక్కుమని - కాగినగరిటెలో - కరములరెంటిని ॥ కాల్చిన ॥

హరినివేడుమనుచు - నాసక్తితోడపరి - పరివిధములజెప్పి - కోరి వికట్టైతోమూతి ॥ కాల్చిన ॥

సుజనులతోడగూడి - గజపతివరదుని - భజన జేయుమనుచుగజ పుటమునబెట్టి ॥ కాల్చిన ॥

నోటహరినామమును - ధాటిగబల్కుమాటి - మాటికిజెప్పినవల్ల కాటిలోపండబెట్టి ॥ కాల్చిన ॥

వేంకటాచలదాస - వినుతుడుహరిపద - పంకజములనెపుడు హర్థనసేయుమని ॥ కాల్చిన ॥

వ॥ మరియు దుర్జన సహవాసము చెడువృత్తికి రాదీసి సుజనులకైనను స్వరూప నాశనము కలుగజేసి సర్వానర్థములను కలుగ జేయును. కాబట్టి దురాచారములు కలవారిని దుష్టనడవడి కలవారిని దగ్గిఱ చేరనీయ కూడదని గ్రహించవలెను.

శో హా రా.

అంతదశరథుం - డగ్రసూనుప - ట్టాభిషేకయత్నముల।
వింతలుదోపగ - వేగనొనర్చియు - సంతసమందెనుచాల ॥శ్రీ॥
రామునికినియువ - రాజ్యముగట్టెడు - రమ్యమైన వార్తలను।
ప్రేమనుజెప్పగ - వేగముతోడను - వెళ్లైకెకవద్దకును ॥ శ్రీ ॥

వ॥ అప్పుడు దశరథుండు కైకయొక్క భవనమునకు జనుదెంచి॥

తే గీ॥ శయ్యపై కైక లేకున్న జనవరేణ్యు। డడిగెదావారికుని గైకనరయుమంచు। కరములు మొగిడ్చియతడనె కైక కోప। మునను జనెను క్రోధాగారమున కటంచు॥

వ॥ క్రోధము గలిగినపు డుండుటకై నిర్మించబడిన యింటికి క్రోధాగార మని పేరు. అచ్చటికి పోయినదని ద్వారపాలకుడు సెప్పినః దశరథుం డచ్చటికి వెళ్లెను.

చం॥ జనపతిగాంచెనచ్చటను జాలగమూర్ఛనము చేత భూమిపై
నను బడి పొర్లుచున్నది ఘనంబుగ వేసటతోడమూల్గుచున్।
మన మెరియంగ సొమ్ములను మానివెసన్మలి నాంబరంబుజా।
లనుధరియించికోపముచలంబును బూనియునుండ వింతగన్॥

తొహరా.

అపుడుదశరథుం-డతివదగ్గరకు-నతిసంభ్రమముసజనియె।
ఎపుడెఱుగను నే- నిట్టిచేతలని- యింపుదోపనిట్లయె॥ శ్రీరా॥

ఆదితాళం. (సరోజాసమానాముఖి) వలె.

ఇదేమేసరోజానసా- ముదాజూడవేమేలననే॥ ఇదే॥

సదాము-దంబుతోడనన్నదుర్గ్గానంగవత్తువే- నుదుఃఖం-బుదాల్పం గదూరేమిఁటే॥ఇదే॥

ధరిత్రిలోన నెగ్గునీ-కరాతు-లేరు సీసిరే। బిరానన్-సరేనా - కెఱింగింపవే॥ఇదే॥ ౧

శరీర-మెల్ల-కందగా-శరంబు-పొర్లు-టేలనే। వరాంగీ- యెఱుంగిం-పురంజిల్లగా॥ఇదే॥ ౨

విలాస-మొప్ప వేంకటా-చలాఖ్యునేలు రాముసా। క్షిలోలా-క్షినీకో-ర్కెలేజేసెదన్॥ఇదే॥ ౩

వ॥ అపుడు లేచికూర్చొని దశరథునితో నిట్లనియె॥

సుగంధివృత్తము.

భూపనాడు కోర్కెలియ్య బూనినానటంచుసం| తాపమార బల్కు మాటతథ్యమేకదాదయర్ణ | కోపగించకీవునాడు కోర్కెలెల్లనిత్తువే యేపుమీర జెప్పదాన నిచ్చుమాట జెప్పుమా॥

తోహరా.

చిరునగవుననర-వసడిట్లనెసురు-చిరముగ గైకశిరమును|
మురిపెముతోడను-మూర్ధజములకర-మునదువ్వుచు మోదమున॥శ్రీ॥

ఏకతాళము-మోడిమట్టు-(నాపుత్రిరత్నమా) వలె

ఓమోహనాంగినే-నీమాట జేతునే-సారసాక్షి ॥ఓమో॥

నీవేమికోరినా-నేవేగనిత్తునా-నందదాయీ ॥ఓమో॥ ౧

జాగేలకోరుము-సాగింతువేగము-సన్నుతాంగి ॥ఓమో॥ ౨

వరవేంకటాచల-పతినేలురాముల-సాక్షిగాను ॥ఓమో॥ 3

వ॥ అంతకైకదశరథునితో నిట్లనియె.

సురటరాగము, ఆదితాళము.

భూవరయీమాటల్-తప్పకు ॥భూవర॥

ఏవరమడిగిన-నిచ్చెదననితమ-రీవేళనుభా-షించితి కేర్పడ ॥భూవర॥ ౧

సూర్యవంశజుడ-వార్యసుతుండవు-వీర్యధైర్యములు-విశ్రుత యశుండవు ॥భూవర॥ ౨

వరవేంకటచల - వరదుసిరాముల - వరయుసాక్షిగా - నాడితివిప్పుడు ॥భూవర॥ 3

వ॥ అంత దశరథుం డిట్లనియె॥

ఉ॥ తప్పనునాడుమాట ననృతంబువచింతునె జీవితాంతమై |
చొప్పడ సీధరిత్రిశశిసూర్యులు దారులు తప్పిపోయినన్ |

ముప్పాలు వేయివచ్చినను ముమ్మరమైన మనోవికారముల్
కప్పినగాని నాకు లయకాలము వచ్చిన నో సతీమణి ॥

శోహర.

ధర్మపాశముల - దశరథనృపతిని - తరుణిబద్ధునిగ జేసె ।
మర్మము దెలుపక-మనుజేశునినా-మానిని మోసము జేసె ॥శ్రీ॥

వ॥ అప్పుడు కైక దశరథ మహారాజుతో నిట్లనియె.

హిందూస్తాని రాగము-ఆట తాళము.

భూవర కోర్కెను-పొంకముగ దెల్పెద-పూజ్యుండ వీవుసుమా।
భావమునందున-బార్థింతునా కోర్కె-బాలించి నేర వేర్చుమా ॥భూ॥
పూర్వము శంబరు-పోరుకు మీవెంట-పొందుగ వస్తిసుమా । సర్వా
స్త్రముల బోరి - శంబరు కోడిమూ - ర్ఛను బొందినావు సుమా ॥భూ॥
అప్పుడు రథము నే-తప్పించుకొనిపోయి- మెప్పు జేసితిని సుమా।
గొప్ప మేలని మీరు-కోరి రెండు వరము-లప్పుడిచ్చితిరి సుమా ॥భూ॥
షదిలముగను రేపు-భరతునికి రాజ్య-పట్టముగట్టుత్వరా । పదు
నాలు గేడులు - బంపుము రాముని -వనభూములకు నరవరా ॥భూ॥
ఈ రెండు వరముల-నిప్పుడు కోరెద - నింపుగ దయ చేయుమా।
సారెకు వేంకట -చలవరదు శ్రీశుని - సంతోషమున పేషుమా ॥భూ॥

తోహరా

అంత దశరథుం - డామాటలు విని - నంత నెమూర్ఛనుగాంచె।
స్వాంతమునందిది-స్వప్నమొ నాజ-న్మాంతర కర్మమ నెంచె ॥శ్రీరా॥
చిత్తభ్రమయో - సిద్ధోన్మాదమొ - సెబ్బర కాలమొయనుచు।
ఉత్తరిమదిలో-ననుకొను కాదను-నమితదుఃఖమునుగనుచు ॥శ్రీరా॥

వ॥ దశరథుం డత్యంత దుఃఖంబున కైకతో నిట్లనియె.

ముఖారి- తేవారము.

హా నా కుమారు రాము- హా త్రిలోకాభిరాము ।
నే నెట్టు విడువగలనే- నీ కేల దయదప్పెనే ।

కానలకు బంపు మనగ- కారణం బేమి వినగ।
చానరో జెప్పు మికను- సదయ నాతో వేగను॥

" శ్లో॥ నృశంసేదుష్టచారిత్రే-కులస్యాస్యవినాశినీ।
కింకృతంతవరామేణ-పానంపాపేమయాపివా॥"

హిందూస్తానిముఖారిరాగము- ఆదితాళము.

(నాకునీకు ఋణముదీరెగదా) వలె.

కైకేక-నీకు-పగలు-లేవుగదా-నాకొడుకు-రామునిపై।పద్మాక్షి॥కైకే॥ప॥
కౌసల్యకంటెనీ-కాసక్తిశుశ్రూష-జేసుపగలేమిటికే।పద్మాక్షి॥కైకే॥
వందనములునీకు-వనితరో మరియొకవరమడుగుమిచ్చెదనేపద్మాక్షి॥కై
సర్వలోకప్రియుని - సఖియకాననమునకు!- చనుమనుటెట్లొప్పునే।
పద్మాక్షి॥కైకే॥
వేంకటాచలదాస-వినుతుడౌ రాముని।విడిచిబ్రతుకగలనా-
పద్మాక్షి॥కైకే॥

తోహర.

ఆమాటలువిని-యపుడుకైకయి-ట్లనియెనరవరునితోడ।
భూమీశ్వరభువి-బొంకుటన్యాయమే-పోలుపగునాచూడ॥శ్రీ॥

హిందూస్తాని జంఝూటి-ఆదితాళము.

(పరమపురుషహరి-హహిజనార్దన) వలె.

మాటనుదప్పుట - మగటిమిగాదుగ-సూటిగజేయుము-సూనృతము॥ నోటనుసరవర-నుడివినవాక్యము - లేటికిబొంకెద - వినకులజా॥మాటను॥

పురుహూతాగ్నులు-పూర్వముశైబ్యుని - నరయడేగపా-వురములుగ॥ పరుషముతో ౹జన-పావురమప్పుడు-శరణనిశైబ్యుని-మరుగుగనె॥మాటను॥

చలమున దేగయు-శైబ్యునిగనినా-కిలనాహారం -బిడియనగ॥ సలలితముగనా - శైబ్యుడు దేగకు - చయ్యనతనమాం - సముని యడే ॥మాటను॥

వినవెయలర్కుం-డను రాజర్షిని- మునుపోకవిప్రుడు - కనుల డుగ॥ మనమలరగనా- మనుజేశుడు బ్రా - హ్మణునికి వేదన-కనులి యడే ॥మాటను॥

నరవరసాగర-మరయగగట్టును - పరసనుమించియు- జనదు గదా ॥ వర వేంకటచల - వరదుడు శ్రీరఘు-వరునికబంపుము- వనములకు ॥మాటను॥

తోహర

కైకయిటులబ-ల్కగనుదశరథుండు-గడుదుఃఖంబునమునిగె।
ప్రకటముగనా-పణతినికడుకో - పముతోనిట్లనియడిగె ॥శ్రీరా॥

శ్యామకళ్యాణి-ఆటతాళం-(పాలించరా పాండురంగా) వలె.

ఎంతమాటాడితివయ్యో-కాంత వేడినగాని-కరుణలేదయ్యో ॥ఎంత॥
చింతనొందక నడుగ - సిగ్గైనలే దేసీ - వింత కఠినంబుగ - నెట్లుబ ల్కెదవే ॥ ఎంత ॥ పల్లవి.

నీతివిషిద్ధములేక - నిందితమగువరము - నేనివ్వగలనా ॥నీ॥ నాత్రిరో యేలనీ - నాలుకపడదేమే - భూతలమునసనింద - బొందవలేమే ॥ఎంత॥

అడవికి రాముడుచనిన - నకటా నాప్రాణము - లపుడె పోవటవే॥ అడ ॥ పుడమిని బాలింప-బూనినభరతుడు-కొడుకుగాడేనాకు- కోమలివాఁడు ॥ఎంత॥

భరతునిరాజుజేసినను-వనతిరా మునివనికి-బంపు టెందులకే॥ భూ
వరవేంకటాచల - వరదుఁడౌ(రాముఁడు - తరుణీపురములోనుండ॥
తగదేమదిజూడు ॥ఎంత॥

సీ॥ కళ్యాణి సంతోషకరవరమడుగవే - వసుధేశ నేనవ్వరముగోర
మోహనాకారి నే మ్రొక్కెదదయజూడు-బూటకంబులి దేలభూమి
పాల। ఆనందభరమున నాదరించవె కాంత-అనృతంబులాడకుమవని
నాథ। శ్రీకరి రాముని క్షేమంబుగోర- వేభూపాలభరతుడాపోంను వాడె
శంకరాభరణములిత్తు సఖియకోరు। మాయ మాటలుబల్కకుమానవేశ।
భైరవంబగునడ తేల బాలనీకు । పీల్వమునబోంక జెడు నీమ పేరు రాజ।

కం॥ ఈరీతిని కైకతోప్ప । ధీరవరుఁడు వాపులాడి వేసటపడుచుఁగా।
ఆరాత్రింతనచ్చట । ధీరత చెడియుండెమిగుల దీనతతోడఁ॥

తోహార,

అంతవసిష్ఠుం-డారాత్రిరిప-ట్టాభి షేక యత్నమును।
వింతగ జేసియు-వేకువనగరుకు-వేంచేసియుముదమునను ॥శ్రీరా॥
ఘనునిసుమంత్రిని-గనిబల్కెనునృపు-కడ కేగియు వేగమున ।
జనపతినిచ్చట-కనుబిల్చుకర-మ్మని బంపెను మోదమున ॥శ్రీరా॥

ఆ॥ మంత్రివరుడు వేగమానవేశునిబిల్వ। కైక మేడ కేగి కానకచట।
ద్వారపాలకులను తన కెఱుంగించిన । స్థలము కేగి కాంచె జనవరేణ్యు॥

వ॥ అప్పుడు సుమంత్రి దశరథుని నిద్రించునటుల తలంచియిట్లనియె॥

సురట ఆదితాళం. (గణాధిపతిమీఁదె) వలె.

నమామిమహారాజా-లెమ్మిక-నమామి మహారాజా।
ప్రమోదమునసీ-వు మేలుకొనుమిక ॥నమా॥
మనోజ్ఞమైనయరుణోద-యసమయ । మునిల్పుమిక ని-ద్రనింపుగ।
మనంబలరగ-మ్మనెన్వశిష్ఠుడు ॥నమా॥

ఇల న్వేంకటా-చలాఖ్యసుతు రా-ముల న్నెడు యు-వరాజుగ ।
సులక్ష్యముగ గన-గలుంగు మన మింక ॥నమా॥

తోహర.

ఆ మాటలు విని-యవనీపతియు పు-డమిత దుఃఖమున మునిగె ।
భూమి నాశుఁడు పడు-పరితాపముగని-పలుక క మంత్రియు దూలగె ॥శ్రీ॥

వ॥ అప్పుడు కైక రాముని నడవికి బంపుట దోషమనుకొని సుమం
త్రిని బిలచి యిట్లనియె ॥

హిం॥ తోడి॥ ఆదితాళం.

మంత్రివర్య నీతో నొక్క-మాట జెప్పుదానగా ।
తంత్రము గా దీమా-టవిమా-ధారుణీశు-పల్కుగా ॥మం॥
రాత్రియంత-భూవి-భుండు-రాము-జూడ-గోరెగా ।
పుత్రు-డిచ్చ-టికిని-రాగ-భూత-లేంద్రు-తలపుగా ॥మం॥
వేంకటాచ-లాఖ్య-దాస-విను-తు-రామ-చంద్రుని ।
పొంక-ముతో-తోడి-తెమ్ము-భూత-లేంద్రు-పిలుపని ॥మం॥

మత్తకోకిల.

అంత వేగ సుమంత్రి భూవిభు నాజ్ఞ యించుదలంచి బ ।
ల్సంతసంబున రాముబిల్వగ జయ్యనన్ జనె పట్టణం ।
దంతచారులు చేయు వేడుకలన్ని గాంచుచు భూసుతా ।
కాంతు మేడను జేరి రాముని గాంచి బల్కెను వేడుకన్ ॥

తరళ

జనవరేణ్యుడు కైకతోడను సంతసంబున నుండినన్ ।
ఘనముగా నిను బిల్వ బంపెను-కౌసలేయ శుభంబునీ ।
కనుగలుంగును రాజవర్యుడు కోరినట్లుగ వేడ్కనో ।
యనఘ వేదయ చేయుమా పరమాదరంబును జూపగన్ ॥

వ॥ ఇటుల సుమంత్రి విన్నవించిన శ్రీరామచంద్రుండు సీతాదేవితో నిట్లనియె.

అంబురుహాస్త్రము అదితాళం.

రాజవరేణ్యుఁడు వేగనఁ రమ్మనె-రంజిలంగ ధరాసుతా ।
తేజము మీరగ నెందుకు బిల్చెను-దెల్పుమయ్య రఘూద్వహా
ఓజను నన్ పృథివీపతిఁ జేయగ నొప్పనో విమలాంగినో ।
వేజను మచ్చటికింపుగనో రఘువీర రాజవుగ మ్మికన్ ॥

కళిక-ఆటతాళం.

జనవరేణ్యుం-డైనదశరథ - సార్వభౌముని జూడ రాముడు - ఘనరథ ముపై-నెక్కి-యునుల-క్ష్మణుడు చామర ఛత్రములగడు- ముదమునను బట్టుకొని రాదన-ముందుభటులుపరాకు దెల్పఁగ ।మృదుమధురగీతము లుగణికలు-మేళనంబున బాడుచుండగ ముదితలునునీ- రాజనంబుల-మోదముతో స-ర్పించుచుండగ। సదయనాశీ-ర్వాదములుబుధ-సంఘములు దగజేయుచుండగ । జనులుసంభ్రమమునను బల్కెడు-సన్నుతులువిను- చునుబ్రియంబున । జనకుడుండెడు- గృహముఁ జేరియు-సరగరథమును-దిగెబ్రియంబున ।

ఆ॥ తాటకాంతకుండుతండ్రివద్దకుజన । జనకుటట్టెచూచి జడునిభాతి।
భాతిలేకదుఃఖ-భారంబుమదిసోక।శోకమునను బల్కె ''హాకుమార''॥

వ॥ అప్పుడుశ్రీరాముండు దీనుండగుదశరథునింగాంచి॥

కం॥ దండమునరవర రాముడ ।దండమురఘువంశతిలక తాపమిదేలా।
దండము పల్కవిదేలా । దండముదయతోడజూడుతనయునినన్నున్॥

తోహర

అనియిటుపలుమా-రపనీశునిబిల-చినబల్కకయుండినను ।
ఘనుఁడస్స్పష్పై-కకువందనమిడి-కైకతోడనిట్లనెను ॥శ్రీ॥

కం॥ చెప్పుముతల్లీభూవిభు।డిప్పగిదనిదుఃఖపడగ నేమికతంబో।
తప్పులుకలవేనాయెడ। తప్పక నెటువంటిదైన దాచకనాతోన్॥

వ॥ అనిన కైకయిట్లనియె.

కం॥ తప్పులు లేవురఘూద్వహ। యిప్పుడుమీతండ్రిదుఃఖమొందు
చుపడునో। మెప్పగునొకపనికలదది। చెప్పెదనీకిపుడు వేగ జేసెదనవినన్॥

వ॥ అనిన రాముండిట్లనియె.

కం॥ తప్పనునామపతిజ్ఞను। ముప్పులనేకములు మొత్తముగవచ్చిననే।
మెప్పుగ జేసెద నాపని। నిప్పుడెదయతోడ దెల్పుమిభవరగమనా॥

కైక రాముల సంవాదము.

ఏకతాళం-బేగడ లేక హిందూస్తానిరాగం.

(పాహిశంభుశంకర-భక్తజనవశంకర) వలె.

కైక॥ రామచంద్రవినుమిది-రాజుశోకమునుమది। నేమికారణమున-
నిప్పుడుకాంచెనో-నేమమున జెప్పెదనీవుచేసెదనన్న ॥రామ॥

రాము॥ తల్లి వేగ జెప్పుమా-తామసించబోకుమా ॥కల్లలుగా వేయో॥
కాంతమణీ నేను। తెల్లముగ జేసెద-దెల్పుమేదైనను ॥తల్లి॥

కైక॥ నాకు రెండువరములు-నాధుడిచ్చెమునుబలు। శోకమునొందెడు।
చోద్యమయ్యెనుజూడ సాకల్యముగవరము-వేకోరనిప్పుడు॥ రా॥

రాము॥ సందియంబికేల నే- సత్యవాక్కుదప్పనే। పొందికతో నేను-
భూవరునాజ్ఞనా-నందముతో జేతు-నన్నేమియడిగినా ॥తల్లి॥

కైక॥ మానవేశునాజ్ఞను - మానితముగ జేయను। బూనుదువెనీవు-
భువినిపొంకముతోడభానువంశఖ్యాతి-భాధనొందకుండ ॥రా॥

రాము॥ ధరణివెంకటాచల-దాసపోషకుండల। నరహరికిబ్రీతిగ-నా
తండ్రియాజ్ఞను-జరుపుదువిషమైన-చయ్యనతివెదను ॥తల్లి॥

వ॥ మఱియు శ్రీరాముండు కైకతోనిట్లనియె.

క॥ జనకుని పనులను జేయక । జనకుని యనుమతిని-భక్తి సలుపక మనునా ।
తనయుడు తనయుడుగాడే । జనకుని పను లెట్టి వైన సలుపగవలయున్ ॥
కం॥ తనపుట్టువునకుఁ గారణ । మును తండ్రిఁ గ నెంచు సుతుఁడు ముదము
న నేల । జ్జనకుని ననువర్తింపను । తనకిల జనకుండుఁ ముఖ్య దైవతమగుటన్ ॥
ఆ॥ జననినీవు కోపమున నిప్పుడే మైన । బరుషవాక్యములవని పాలుతోడ ।
బల్కి నావొ చెప్పుమ చుల్కన జేసియు । బర్కఁ డేల నాతో భవ్యమునను ॥
తే॥ ఏమికతమున భూవిభుఁడిటుల నెన్న । డెఱుగ నట్టి వికారం
బు నిపుడు బొందె । బ్రేమ నెఱుంగింపవమ్మ సంప్రీతితోడ । జేసెదను
బను లేవైన సెలవొసంగు ॥

వ॥ అనిన కైకాదేవి శ్రీరామునితో నిట్లనియె ॥

హిందూస్థాని కాఫీ-ఆటతాళం.

(భండాన భీముండుకో-దండరాము) వలె.

రణరంగశూరుడవు శ్రీ-రామ మాయార్తరక్షకుడవు । అనఘ రఘువె
ప్పుడును నీ - వన్నృతంబులను బల్కవు ॥రణ॥ మును శంబరుని యు
ద్ధములో - నను మూర్ఛనొందెన్నృపుడు । ఘనరథమును నేదోలి-కావ
వరములిచ్చె రెండు ॥రణ॥ ౧

పట్టమిపుడు భరతునకు-గట్టిపదునాలుగేండ్లు । సట్టడవు-లకు ని-
న్నంప-నరవరేణ్యు నడిగితి ॥రణ॥ ౨

మానవేశుఁడు నీతో నీ-మాటలు చెప్పలేక । మానసంబున శోక-
మగ్నుఁడివుడో పుత్రికా ॥రణ॥ ౩

వేంకటాచలదాస వినుతుఁడౌ శ్రీరాము । పొంకముగ నిప్పుడే-
పొమ్ము వనములకు ప్రేమ ॥రణ॥ ౪

వ॥ అప్పుడు సర్వలోకాభిరాముండగు - శ్రీరాముండు కైక
తో నిట్లనియె ॥

ఏకతాళము. హిందూస్తానిరాగం (రామముద్రిక) వలె.

మాతరో సదా-ననుజూతువేకదా । ఖ్యాతిమీరతండ్రియాజ్ఞ జేతునేముదా ॥మాత॥ వారిజానసే - యడవి - జేరబోదునే- మీర సత్యవాక్కు- కోర్కె-దీర జేతునే ॥మాత॥ మానవేశుని- యాజ్ఞ-మానసేనని । పూనినేప్రతిజ్ఞ జేతు - మానినీమణి ॥మాత॥ వేంకటాచల-దాస - సంకటంబుల । పొంకమణచుశ్రీశుతోడు - బొంకనేనిల ॥మాత॥

వ॥ అపుడుకైక శ్రీరామచంద్రునితో నిట్లనియె.

తోహరా.

అనఘరామనీ - వడవికిజనుటకు - నాలస్యము జేసినను ।
జనపతిశోకము-చాలవృద్ధియగు-చయ్యన వెళ్లుమిక నను ॥శ్రీ॥
కైక చెప్పువా-క్యములనుదశరథు - డాకర్ణించియుదాను ।
శోకముసైచగ-లేక, శయ్యపై-వీకనుబడిమూర్ఛెలెను ॥శ్రీ॥

వ॥ శ్రీరాముఁడప్పుడు తండ్రిచేరువకుంజని లేవనైతైనపుడు కైక రామునింగని 'హేరామచంద్రా! అడవులకువెళ్లు వాడవనిచెప్పితివి. త్వరచేయు మాలస్యంబుజేయుట యనర్హంబనిన రాముండు కైకతోనిట్లనియె॥

సీసపద్యము- కైక రాముల సంవాదము.

రాజ్యంబునాసించరమ్యవస్తువులను-గోరనేపోయెదకీరవాణి।
పోయెదననిచాల- భూమీశుకడనేల- రావుజేసెదవింక రామచంద్ర।
ప్రాణంబులనుగూడ-బాయుదుగానినే - మాటనుదప్పనేమాతనేను।
అటులైననీకిక నాలస్యమేమిరా కాననమునకేగకొనలేయు।

తే॥ వనములకుబోవునట్టి యీవార్తలెల్ల।సీతకును జెప్పికౌసల్య
సెలవునొంది।పోవునాలస్యమును సైచుకోవే కైక।చేయు
మాలాగె శ్రీరామశీఘ్రముగను॥

తో హ రా.

ఆమాటలువిని-యవనీపతియును-హాయనిపడిమూర్ఛిలెను ।
రాముండదిగని-రయమునకానన-సీమకేగుతలపునను ॥శ్రీరా॥
మనమలరగనా-మనుజేశునకున-మస్కారము జేసియును ।
జనెకౌసల్యస-దనమునకునుల-క్ష్మణగూడుకమదమునను ॥శ్రీ॥

వ॥ శ్రీరాముండంత తల్లినింగని యిట్లనియె.

కీర్తన ఆదితాళం.

వందనమోనా-తల్లిబుధకల్పవల్లీ ।
సుందరచరణార-విందములకు బ్రణమిల్లి ॥వం॥

వ॥ అంతకౌసల్య యిట్లనియె ॥

ఆయువునారో-గ్యంబు సౌభాగ్యంబు ।
వేయెల్ల-పుడుగల్గి-వర్ధిల్లునిరతంబు ॥ఆ॥

తోహర

రాముడిటులరుచి-రంబుగదల్లికి బ్రేమతోడబ్రణమిల్లి ।
నేమముతోజన-నికివినుపించెను-నియతితోమదిరంజిల్లి ॥శ్రీరా॥

కళ్యాణిరాగం. ఆడితాళం (ఇటురమ్మాసరససుందరీ) వలె,

వినవమ్మా-జననీచెప్పెదా ॥విన॥ పల్లవి.
నెమ్మనమందున-నీకతిదుఃఖము-లిమ్మహిలోని- ప్పటుగల్గె ॥విన॥
భరతునకీభువి బట్టముగట్టగ నరవరుడాజ్ఞ నొసగెనిప్పుడు ॥విన॥
పదునాలుగేడులువనమునసుండగసదయునంపెనత్-జనవరుడు॥వి॥
ధరవేంకటచల-వరదుడునరహరి-కరుణనువెల్లెద-నడవులకు॥వి॥

తోహర

తనమునిమాటలు-వినికౌసల్యయు, ఘనమగుమూర్ఛనుగనెను।
మనమెరియగమూర్ఛనుబాసియురా- మునితోడుదనిట్లనెను॥శ్రీ॥

సీసము (రామ కౌసల్యసంవాదము)

రాముని నిన్నడవులకా మహీపాలుఁడు-బంపుట కెట్లొప్పె బాగు బాగు।
కైకకోరినయట్టికష్టమా రెండువ-రంబులిచ్చె నెమాత-రాజు నేడు।
మీతండ్రి కైకను మెచ్చి వరములేల-నిపుడిచ్చె వేవినుపింపు రామా।
శంబరుయుద్ధములో నంబ కైకకు నిచ్చె నావరముల నింపుమీర।

ఆ॥ రామయావరముల రంజిలగనుదెల్పు। తల్లివినుము భరతు నెల్లిభువికి। రాజు జేసినన్ను రంజిలగనుగాన। నముల కనుపుట బదునాలుగేండ్లు॥

తోహరా

వినియామాటల-కునుగౌసల్యయు-ఘనమగుమూర్ఛనుగనెను।
తనయునితోని-ట్లనియెనుదుఃఖము-ననుమూర్ఛను దెలసియును॥ శ్రీ॥

హిం॥ తోడి ఆటతాళం.

ఎక్కడిన్యాయము-విట్టుల జేషుని - కక్కసపడగను - గానలకంపుట ॥ ఎక్కడి ॥ పల్లవి

ఎక్కడికాంతులి- దెక్కడివరములు। మక్కువతో కైక-మాటలకొప్పుట ॥ ఎక్కడి ॥ ౧

కానలసీమల- కేనువచ్చెదనునా। ప్రాణములుండవు- పాయగజాలను ॥ఎక్కడి॥ ౨

వేంకటచలపతి - వినుతరామానను। సంకటపెట్టకు-చయ్యనవేగకు ॥ఎక్కడి॥ 3

కం॥ తనతల్లిపలుకుపలుకుల। వినిరాముడు మనమునందు పీనులకుహితం। బునుదోపజననితోని। ట్లనియెను దుఃఖంబిదేల ననుచునుబ్రీతిన్ ॥

హిం॥ భైరవి-ఆదితాళము.

అమ్మా విన వేలనమ్మా-నా వాక్యముల ॥నమ్మా॥ నిన వేల, అమ్మా విన వేలను - నెమ్మనంబున శోక - మునుమ్మరమును విడచి -నా వాక్యముల ॥నమ్మా॥ అనుపల్లవి.

జనకుని యాజ్ఞను - జవదాటజాలనే - వనముల కేగెదను-శై లవియ్యనమ్మ ॥అమ్మా॥

వేంకటాచలదాస - వినుతుడౌ హరికృప - సంకటములు రావుగా-శోకము దేల ॥అమ్మా॥

తే॥గీ॥ రాముడిట్టులబల్కఁగ బ్రేమతోడ। చాలదుఃఖించి కౌసల్యసంకటమున। బల్కె రామునితోడను ప్రార్థవేంద్రు। నాజ్ఞ రుపంగగూడదటంచు వేగ॥

ఫిల్ రాగము-ఆటతాళము,

శ్రీరామ నేనింక- జీవించగలనా - కారడవులకు నీవు - ధీరత జనినా ॥శ్రీరా॥ పల్లవి.

జనకునికంటెను- జనని హెచ్చుగదా - తనయా నాయాజ్ఞను- దప్పదగదుగదా ॥శ్రీరా॥

నావద్దనుండుము - నాణ్యంబుమీఱ - బోవద్దు వనములకు- భువనశృంగారా ॥శ్రీరా॥

వేంకటాచలదాస - వినుతా శ్రీరామా। సంకటపెట్టకు - సద్గుణసీమా ॥శ్రీరామ॥

తో హ ర

కడుదుఃఖంబున-గౌసల్యయుబల్కెడు పల్కులలక్ష్మణుడు।
తడయక వినిసీ-తా కాంతునితో-దుఃఖునపల్కె సుఘనుడు॥శ్రీ॥

వ॥ అప్పుడు లక్ష్మణుండు కనులెఱ్ఱజేసి భూమినిజూచుచు మహాకోపంబున రామునితోనిట్లనియె॥

హిందూస్తానిరాగం- ఆదితాళం॥

ఘోరాటవులకునీ- వీరీతిబోవగ- గారణములేదుగదా । ధీరతతోనిను భూరమణునిజేయు- గూరిమియత్నించెదా ॥ఘో॥ పల్లవి॥

వృద్ధుడౌతండ్రికి-పృథ్వీశునినుజేయ - బుద్ధియనుచుజెప్పెదా।
బుద్ధినివినకున్న-బోడిమిచెడచావు-సిద్ధించగనుజేసెదా ॥ఘో॥

దేవాసురులుజేరి- తివిరియెదిర్చిన-ధీరతఖండించెదా । భావించినామాట-భరతుడువినకున్న-బాణములగ్రాలించెదా ॥ఘో॥

వేంకటాచలదాస-వినుతునారాయణు-వేడిరిపులజంపెదా।
పొంకముగ శెలవిమ్ము-భూపాలునిగజేయు-భూమినేలనుజూచెద।ఘో॥

వ॥ ఈరీతిన లక్ష్మణుండు కఠినంబుగబల్కిన రాముండు శాంతవచనంబుల లక్ష్మణునకిట్లనియె॥

మత్తకోకిల. ఏలనీవుమహాచలంబున నెగ్గులాడెదవిట్టులన్।
జాలుచాలునెరుంగక న్వీరసంబుగామనతండ్రినిన్।
దూలనాడెదవౌర దేవునితోసమానము తండ్రిగా।
మేలుమేలిక తండ్రియాజ్ఞను మీరకూడదు లక్ష్మణా॥

వ॥ రాముండాలాగున వచించినలక్ష్మణుండిట్లనియె॥

మత్తకోకిల. చాలుభూమిసుతామనోహర సజ్జనుల్వినవవ్వరే।
శీలమెట్లగురాజుసేతలు జ్యేష్ఠపుత్రుని నిన్నుభూ।
పాలుజేయక జిన్నవానిని పార్థివేంద్రుని జేయుటన్।
దూలనాడగనిట్టి దుష్టులదోషమెట్లగు ధాత్రిలోన్॥

వ॥ శ్రీరాముండా వాక్యంబులాలకించి లక్ష్మణునకిట్లనియె॥

మత్తకోకిల. న్యాయమైనను గాక పోయిననందనుండు హితంబుగా।
జేయుగావలె తండ్రియాజ్ఞను శిలమిట్టిదెకీర్తిసం।
ధాయకంబగుగానబల్కకు ధారుణీశునకెగ్గులన్।
నీయు జేయుపరాక్రమంబుల నిల్పుమింకనులక్ష్మణా॥

తోహరా

కరముప్రీతిల-క్ష్మణునకుబుద్ధులు గరపి రాముడంతటను।
సరసముగనుగౌ-సల్యకిట్టులనె-సురసంఘము మెచ్చగను శ్రీ।

రామునికిని కౌసల్యకును సంవాదము.

హిందూస్తాని తోడి ఆదితాళం.

రామ॥ ఏలనేజననీమది - జాలదుఃఖముగనుటిది। శీలమునవడవులకు బోవగ- శెలవొసంగవెవేగమే ॥ఏల॥

కౌసల్య॥ రామనేమనజాలరా-వన- భూమికంపగనేలరా। నేమము ననామాటమీరుట-నీకుధర్మముగాదురా॥ఇది॥నీకు॥రామ॥

రామ॥ తండ్రియాజ్ఞనుమీరనేయో--తల్లిధర్మముదప్పనే।తండ్రియాజ్ఞనుభార్గవుడుమును- తల్లినిం దెగవేయడే ॥ మునుతల్లి ॥ ఏలనె॥

కౌ॥ వేంకటాచలరక్షకా-రామ-విమలగుణసంధాయకా।పొంకముగ నిన్విడచిభువినే-నింకబ్రతుకగజాలర ॥నేనిక॥ రామనే॥

వ॥ అంతతల్లివాక్యముల నాలకించిరాముండు కౌసల్యతోనిట్లనియె॥

సుగంధి వృత్తములు

స్త్రీలుభర్తకేర్పడంగ సేవజేయుటేసదా। మేలుదానికంటె లేదు మెప్పుదాత్రిలోననీ। వేలభర్తమాటమీరియెగ్గులిట్టులాడెదో।
దూలనాడధర్మమంచు దోచెదమ్మభూవరున్। ప్రీతిచేతదల్లినాదువెంటనీవువచ్చినన్। భూతలేంద్రుకైకరాపుభూని దూరసాగినన్।

మాతరోన రేంద్రుని ధర్మమార్గమందునిల్చిప్ర । ఖ్యాతిరక్షణంబుజేయు శాంతలేరు చెప్పుమా॥

వ ॥ ఈరీతి నా రామచంద్రుండు తల్లికి జెప్పిన పాతివ్రత్యస్త్రీ ధర్మంబులకు కౌసల్య దస్పజాలక ధర్మపాశబద్ధురాలై రాముం డడవికి బోవుటకు సమ్మతించి రామున కాశీర్వాద పూర్వక మంళముల జెప్పె నెటుల నినిన ॥

ఆటతాళం (మానినర్యానితో నొక్క) వలె

రామచంద్రనీకునాశీ-ర్వాదములను జేసెదా। వేమహాటవులకు వెల్లి ప్రేమరాగగోరెదా ॥రామ॥ ధాతయుసర్వదేవతలు - ధర్మసత్యములుముదా । శతికిరణుడుసూర్యుడుర-క్షింతురడవిలోసదా ॥రా॥

వృత్రవధకై దేవతలుశ-క్రునకుసమృతంబును దేను । ధాత్రివిన తాంగనగరుడునకు - దగనిచ్చినమంగళములను ॥రామ॥

అదితిదైత్యులనుగెల్వగ-నమరేంద్రునకిడుమంగళము । సదయబలినిగట్టవటున - కవితియిచ్చినమంగళము ॥రామ॥

వేంకటాచలవినుతనీకు- వెడ్కనగుగాకను బ్రేమా । శంకలేకవనముజూచి-సరగరమ్మురఘురామ ॥రామ॥

తోహరా

సరసముగనుగా - సల్యరామునకు - సన్మంగళముల జేసి ।
సరవినిమంత్రా - క్షతలిడిశిరమున - సకలదానముల జేసి ॥శ్రీ॥
సకలోషధులువి- శల్యకరణియును-చందనముతో గూర్చియును।
నొకగుళికగజే-సికరమునకుర - క్షకరముధృతిగట్టెయును ॥శ్రీ॥
ఘనమగుచుబుకం-బునుపుణికియుశిర - మునుమూర్కొనిచెక్కిలిని ।
మనమంగగము-ద్దునుగొనిబలికెలు - ఘనమగుశోకమునుగని ॥శ్రీ॥

సీ॥పద్య॥అనఘునడవులకును బోయియాయురా-రోగ్యములనుగల్గి రూ
ఢిమీరఁ-బదునాలుగేండ్లుండిముదముతో మరలనుబురమున కేతెంచి
పొందికకగను|యువనిజగూడి పట్టాభిషిక్తుండవై-యనఘమౌరత్నసిం
హాసనమున|నుదయాద్రిపైబోల్చునుడురాజు-మాడ్కి-నిజనులనురక్షిం
చుఘనునినిన్ను॥

తే॥ కన్నులారంగ జూచెదగాకవేడ్క | కాననంబుననిన్ను
శ్రీకాంతుడాడి | దేవతలునుమహర్షులుదినదినంబు| గాచిరక్షించుచుం
దురుగాక రామా॥

వ॥ ఇటుల దీవించి రక్షార్థంబురామునకు బ్రదక్షిణంబు జేసి
రామునింగౌగలించుకొని పోయిరమ్మనిన రాముండు తల్లికినమస్క-
రించి దీవనలంది తన స్వగృహంబునకుంజని తనరాక కెదురుచూచు
చుంటు సీతామణింగాంచి యిట్లనియె॥

సురట-ఆదితాళం (గణాధిపతిమీఁడె) వలె.

ధరాసుతావినవే - మాట - ధరానుతావినవే ।
కరంబుప్రీతిమ-దిరంజిలంగనుధరా ॥ పల్లవి.

నరేంద్రుమనకై - కరెండువరములు - నురంజిలంగగో- రని
చ్చెను । ధరాతలికిభర - తురాజుసేయగ ॥ధరా॥ ౧

ఘనంబుగనుబది - యునాలుగబ్దము - లుసన్నుదయుగా-ననం
బుల । మనంబలరగా - నునుండని నెమది ॥ ధరా ॥ ౨

సరోజముఖిని - కురాజుభరతుడు - భరించునిను సురుచిరం
బుగ । యరణ్యముకునే - బిరానబోయెద ॥ ధరా ॥ 3

కరంబుదయ వేం-కటాచలునినేలురంగనిదలచి-వరానసే |
బిరానసెలవి-మ్మురంజిలగమది ॥ధరా॥ ౪

తోహరా

ఆమాటలువిని-భూమిజదుఃఖము-లోమునిగియుశోకించు।
రామునితోరుచి-రంబుగబల్కెను దేమికారణంబనుచు ॥శ్రీ॥

యదుకులకాంబోధి-ఆటతాళం.

ప్రాణేశనినుబాయ-లేనువచ్చెదవెంట-గాననముకురఘువరా ॥ప్రా॥
నినుబాసినిముషము నేనిల్వజాలను-గాననములకొచ్చెద ॥ప్రా॥
కారడవులలో నేను-కష్టము లెంచక-కాంతానినుసేవించెదా ॥ప్రా॥
పెండ్లినాడునను-జేరొక్కనియెన్నడు-విడనాడనని జెప్పవే ॥ప్రా॥
వేంకటాచలదాస-వినుతునారాయణు-వెడిన న్నేలుకొమ్మా ॥ప్రా॥

తే॥ గీ॥ నామనోహరమును చిన్ననాడుశాస్త్ర । పారగులునా
దుహస్తమేపారజూచి। కాననంబులనేకొంతకాలముందు।
నంచుచెప్పిరియామాటలనృతమగునె॥

వ॥ అనిచెప్పినశితాదేవిమాటలువినిశ్రీరామచంద్రుండిట్లనియె॥

పంచ చామరము.

సరోజనేత్రి కానలోనజాల సంకటంబులే । కరంబుకష్టముల్గ
లుంగుగానరాగజాలవే।బిరానవత్తునింటనుండుపేర్మి ।బాణనాయకీ।
భరింపజాలగానలోన-బాలవల్లభీనినున్॥

వ॥ సీతాదేవి నడవులయందు గాపాడుటకష్టమని రాముడు
వచించినమాటలువిని కోపంబున సీతాదేవి శ్రీరామునితోనిట్లనియె॥
పంచచామరము॥సరోజనేత్రిభార్యనేల-జాలనట్టివానిని । న్నరాజపు
త్రిగానెఱుంగనుండు రూపుజూచియు।న్నరంబు స్త్రీస్వభావుగానుగాన
లేకనిచ్చెన।న్నరాధినాథుడైన నాదుతండ్రిమోసపోయెగా॥

తో హ రా

భూమిపల్కుల-కామహనీయుడు-ప్రేమతోడనిట్లనెను ।
భామామణినీ-భావము తెలియుట-కైమాట్లాడితిన నెను ॥శ్రీ॥

రమ్యముదంబున-రమ్యదండకా-రణ్యమునకు మోదముగ।
సమ్మతితోడను-సంయమివర్యుల-చానలజూడగ వేగ ॥శ్రీ॥

వ॥ అప్పుడు లక్ష్మణుండు

కం॥ రాముడుసీతనుగానన । సీమలకును వెంటరాగ సెలవిచ్చుటనా॥
సౌమిత్రిచూచిపలికెను । రామునితోతనదు మనమురంజిలనంతన్॥

హిందూస్తాని-తోడి-ఆట.

రామనీవెనువెంటను - రాగగోరెదశలనృప । శ్రీమనిమ్ము దయాకర-ప్రీతినేలుశుభాకర ॥రామ॥ పల్లవి.

నిన్నుజూడకనిముషము- నిల్వజాలనుసతతము । నన్నురావద్దనను-నాదుప్రాణములేగును ॥రామ॥ వేంకటాచలవినుతుడు - విష్ణునెదగలచియుగను। పొంకముగ సేవత్తును - బొందుగా సేవింతును॥రా॥

వ॥ అంత శ్రీరాముండు లక్ష్మణునకిట్లనియె.

తరళ

వనములన్ననీవు వెంటను - వచ్చినన్భువిమృదుడో । జనకు నెవ్వరు సేవ సేయగ-జాలువారిచటన్మనం। బునను-రంజిలనీవుతండ్రికి-బోషణన్దగజేనిన। న్జనులుమెచ్చగృతా-ర్థుడౌదువుగానిజంబుగలక్ష్మణా॥

వ॥ ఆమాటలువిని లక్ష్మణునితో శ్రీరాముండిట్లనియె॥

తరళ

విడువజాలను నిన్నునీవెనువెంట వచ్చియునీవునే।
గడుముదంబున సేవగల్గను-గాంక్షదీరగసత్కృతుల్।
యడవులన్దగ జేయుచున్దుమహానుభావనగంబులన్ ।
బుడమిపుత్రికగూడినిత్యము భోగముల్గనుచుందుమా॥

వ॥ అప్పుడు రాముండు లక్ష్మణునితో నిట్లనియె.

హిందూస్తానిరాగం-ఆదితాళం.

రమ్ములక్ష్మణా - వేగ - లెమ్ము లక్ష్మణా ॥ సమ్మతించినాడ రమ్మ-సరగలక్ష్మణా ॥రమ్మ॥

మనకుగల్గిన - సొమ్ము - లనుముదంబున । అనఘబ్రాహ్మ-ణులకొసంగు-మయ్యలక్ష్మణా ॥రమ్మ॥

ధనము నెల్లనూ- బ్రా- హ్మణుల కెల్లను । ఘనముదంబుదోపని మ్మ-కాంక్షదీరను ॥రమ్మ॥

వేంకటాచల- వినుతు - విష్ణుదయగల । దింకమనము కానన మున- కేగుదముముదా ॥రమ్మ॥

తోహరా

అనవినిలక్ష్మణు - డమితముదంబున - నఖిలబ్రాహ్మణులమునుల ।
ఘనముగబిల్చియు - ధనరాసులని - చ్చెనువారలుసంతసిల ॥శ్రీ॥
ఘనువసిష్ఠుని - తనయునిశక్తిని - మనమలరగబిల్చియును ।
వినయంబునరా - మునిశయ్యనుభూ-షణములిచ్చెముదమునను ॥శ్రీ॥

వ ॥ ఆ సమయంబున.

చం॥ మనమలరంగలక్ష్మణుడు మానుల కెల్లను ధాన్యరాసుల ।
ఘనముగనిచ్చు వార్తవిని కాంక్షను విప్రుడొకండు వేగవ ।
చ్చెనుద్రిజటాఖ్యుడచ్చటికి జేతుల నెత్తుక రాముగాంచియో ।
యినకులవర్యనాకొసగు మింపునద్రవ్యమొకింతయంచనెన్ ॥

కీర్తన-ఆదితాళం.

వందన మొనర్పవి - వర్యసద్గుణధుర్య-ముందాడిసీ వేల -నిందురావో ।
యార్య ॥పల్లవి॥ ద్రవ్యమునంతయు-దానంబు జేసితి। దివ్యంబుల।
మునట్టి- ధేనువులనీకిస్తి ॥వంద॥ కట్టవిసరి వేయ- గలదూరమునున్న ।
దిట్టమాగోవులను-దీసుకొమ్మికనన్న ॥వందన॥ వేంకటాచలదాస-విను
తుశ్రీహరిదలచి । యింకనీవటు జేయు మిపుడిత్తునిను మెచ్చి ॥వంద॥

తే-గీ॥ అంతనాత్రిజటుడు కట్టినమితివేగ । మునవిసరిపే
సెబహుశౌర్యమునను కట్టె సరయునది చెంతబడునట్లు సంభ్రమమున।
గోవులను వేలకొలది నిగొంచుచనియె॥

తో హ రా

జనకజయునుల-క్ష్మణుడును రాముడు - ధనమునుదమసొమ్ములను।
మనమలరగ బ్రా-హ్మణులకిచ్చియును-జనిరి రాజువద్దకును ॥శ్రీరా॥

మత్తకోకిల.

నేరచించునయోధ్యకాండను నేర్పుతోడను రాముడు।నూర్గమి
న్వనభూమి కేగనుగోరి తల్లియనుజ్ఞశ్రీ। మీరనొందియు రాజువద్దకు
మెప్పుతోజనుసత్కథ।శ్రీరమాధిపనీకునర్పణ జేసితి న్దయనేలుమా॥

తో హ రా

పలుమరు మన్నె - పల్లివేంకటా - చలపతిదాసుడు హరిని।
దలచిచెప్పెద-ప్పులుమన్నించుడు దయను బుధులుముదముగని ॥శ్రీ॥

గద్య.

ఇతిశ్రీమద్భగద్భాగవతాచార్యదాసానుదానుండగు మన్నెపల్లి
వేంకటాచలపతి దాసునివాక్కున భగవత్కృపవలన గలిగినశ్రీరా
మచంద్రలీలాతరంగిణియను హరికథయందుమందర కైకా
దేవికి దుర్బోధచేయుటయు, రాముని కాననమునకంపు
టయు, కైకరాజును ప్రార్థించుటయు, తండ్రియ
నుజ్ఞనుపొందిరాముం డడవులకు వెళ్లుటకై
కౌసల్యాదేవి యొక్కయనుమతిని
బొందితనధనమునంతయువిప్రు
లకిచ్చిసీతాలక్ష్మణసహితుం
డై రాజువద్దకువచ్చుటయును
గలది ద్వితీయస్తరంగము
సమాప్తము.

శ్రీ

శ్రీ యై నమః

శ్రీమతే నారాయణాయనమః.

శ్రీగురుభ్యోన్నమః

శుభమస్తు.

శ్రీరామచంద్రలీలాతరంగిణి.

తృతీయస్తరంగము.

కం॥ శ్రీమన్నారాయణశ్రిత। కామాప్రిణతార్తిహరణకంజదళాక్షా।
శ్రీమానినీమనోహర। రామా కేశవన మోస్తురాజలలామా॥

కీర్తన-ఆటతాళం-మంగళము (ఒకదివ్యపురుషుం)

రఘువీరమంగళం - రామామంగళం - అఘవినాశన మేఘ-
శ్యామామంగళం ॥ర॥ పల్లవి.

నిగమాంతసంచారా - నిత్యమంగళం - జగదాధారసారా-
చారామంగళం ॥ర॥ ౧

వేంకటాచలదాస - వినుతామంగళం - పంకజోదరగోప -
బాలామంగళం ॥ర॥ ౨

మంగళం-జంఝూటి-ఆట (మాటిమాటికి రాకుండె)

శృంగారాంగీ, పద్మాలయె। శ్రీమానినీ-మంగళం-
మంగళదాయకీయనవ-ద్యాంగీనీకు మంగళం॥ పల్లవి.

నారాయణ। ప్రియె,భువనా - ధారేలక్ష్మీమంగళం
వారిజాసనాదిదేవ - వందితేజయమంగళం ॥శృ॥ ౧

వేంకటాచల,పతి,దాస-వినుతేదేవి-మంగళం। పంక-జోద్భ-
వేయిం-దిరే-పద్మేనీకు మంగళం ॥శృ॥ ౨

తోహర

శ్రీరామాజయ-సీతారామా-శ్రీరఘురామాయనరే।
శ్రీరామునిశుభచారిత్రింబిడి-శ్రితజనులారావినరే ॥పల్లవి॥

జనకజయునాల-క్ష్మణుఁడును రాముం-డునుగూడుక దశరథుని
మనమలరఁగఁజూ-డనుసచ్చిరికా-ననసీమకుఁబోదుమని ‖శ్రీ‖

కం‖ సీతా లక్ష్మణయుతుఁడై । యేతెంచెను రాముఁడునున
రేంద్రునికడకుఁ । సూతునిగనితన రాకను। భూతలనాథునికి
జెప్పబొమ్మనియడిగెఁ‖

వ‖ అంత నా సుమంత్రి దశరథభూవిభు వద్దకుజనియిట్లనియె.

సురటరాగం, ఆటతాళం. (మాకులమునకిహ)

సుందరచరణార-వింద యుగములకు-వందనం-రాజా-వందనం‖పల్లవి‖

శ్రీరాము-డునుదల్లి - సెలవొందె - నడవికిఁ - బోవగ-సంతసం
బుగ ‖సుం‖ ౧

ద్రవ్యమునంతయు -ధరణీసురులకెల్ల - నిచ్చెను - యిచ్చట
కొచ్చెను ‖సుం‖ ౨

జనకజ - తోమిముఁ - గనవచ్చినానని - చెప్పను-నన్నుఁ ౩
బంపెను ‖సుం‖ ౪

వేంకటాచలదాస పినుతునా-రాయణు- వేడుమా-సుతుని।
జూడుమా ‖సుం‖ ౫

వ‖ అప్పుడు సుమంత్రితో దశరథుండిట్లనియె‖

చ‖ వినుముసుమంత్రి నాకుగల వేడుక లెల్లనుబోయెనాసుతు।
గనుటకు జాలనొంటరిగఁ గొంతలఁగూడుక చూడఁగోరెదఁ।
జనుమిక నాదుభార్యలను జయ్యనబిల్చుకరమ్ము వేగనా ।
తనయునిజూతునావలను దైవకృతంబిది యేమిసేయుదుఁ‖

తోహరా.

అవనీపతియిటు-లనుమతినొసగిన - నాసుమంత్రియునుజనెను
సవినయముగనా - జనపతియాజ్ఞను - సరగవిన్నవించగను ॥శ్రీ॥
జనపతిసత్నులు-ఘనమగుశోకము - ననుమూడున్నరవంద।
జనిరిగగొన - ల్యనుమున్నిడుకొని - జనపతిదుఃఖముబొంద ॥శ్రీ॥
అవనిజలక్ష్మణు - లానందంబున - ననువుగ వెంటనురాగ।
రవికులపతికడకు వినోదంబున-రాముడువెళ్లెను సరగ ॥శ్రీ॥

వ॥ ఇటుల నా సీతారామ లక్ష్మణు లచ్చటికి వెళ్లి॥

క౦॥ జననీజనకులకునుద।క్కినతల్లులకెల్లభక్తి-గేల్మోగిచియు మొ।క్కను రాముఁడు-సీతయుల। క్ష్మణుఁడును దండమిడిరల్లు గడుమోదమునన్॥

వ॥ ఇటుల సీతారామలక్ష్మణులు నమస్కరించినజూచి దశరథుం డమితశోకంబున మూర్ఛిలెనంత కొంతవడికి మూర్ఛదెలిసిన రాముండు దశరథునితో నిట్లనియె.

జంఝూటి-రూపకము (నేనుధన్య) వలె

నేనుగాన-నంబులకును।బోదును।మీయాజ్ఞదయనొసఁగుము॥ మానుమింక- శోక- మో।భూవరనీవింక। సంతోషము - తోఁజూడుము ॥నేను॥ సామి - త్రిసీ - తాంగనయును। రాగను। నావెంటవనములకును ॥ బ్రేమయాన తివ్వ-మో-భూవర- వేగంబె- వాఁరిద్దరు-రాగోరిరి ॥నేను॥ వేంకటాచ- లావనుఁడగు- శ్రీహరి। నేవేళ - మదిఁదలఁచుము॥ శంకలేక -పదియునాల్గబ్దము-లేనుండి- మీపాదముఁ-గనవచ్చెద ॥నేను॥ ౨

తోహరా

నేమముతోడనుఁ-రాముఁడుపల్కిన - యామాటల నన్నియును
భూమీశుఁడువిని-పుత్రునితోడను-వ్యామోహతనిట్లనెను ॥శ్రీరా॥

హిందు - తోడి - ఆదితాళం.

(మదగజగామినిపదరమ్మ వేగ) వలె.

ఇకనిన్నుజూడక-నేనుండగలనా - అకటాదిక్కెవరునీ - వడవులకుజనినా ॥ఇ॥ పల్లవి.

వీకనాయాజ్ఞని - రాకరించుము | పోకుమడవులకు భువింబాలించుము ॥యి॥ ౧

వాసిగనను గైక-మోసముజేసె | గాసిజెందితికాల - కర్మమిటువ్రాసె ॥ఇక॥ ౨

వేంకటచల డాస - వినుతురమేశు | పొంకముగనువేడు - భువినేలజేసు ॥ఇక॥ ౩

తోహరా

జనకుని వాక్యము-లనువిని రాముఁడు- సమ్మతింగన లేడాయె|
మనమలరఁగనా మనుజేశునితో మరలను దానిట్లనియె॥ శ్రీ॥

సీస॥ అవనీశ కైకతో- నడవులకునుబోదు-నంటినిదిరుగఁ బ్రశాంతమైన | బహుకాలమీభువి-బాలించితివి యనృతంబులాడుటనీకుఁదగదుతండ్రి | సిరిసంపదలగాని సీతనుగాని నేఁ - గోరనుసత్యంబె కోరుదెపుడు| సత్యసుకృతముల - సాక్షిగా శపథంబుఁ | జేసితినికదప్పనిష్ఠముగను |

తే-గీ॥ పృథివిపాలక నాచేత విడువబడిన | ధరణినెల్లనుముదమునభరతుఁడేలు | తప్పనీమాటసత్యంబు ధరణిపాల | సెలవొసంగుము కాననసీమకరుగ॥

వ॥ ఆ సమయంబున,

యదుకులకాంబోధి-ఆదితాళం (దేవదేవనిన్ను) వలె

రాజేంద్రుఁడంతటరాముఁగౌగలించి |నయమునమూర్ఛనొంద ॥శోకంబున ॥రా॥ పల్లవి॥

కైకాదేవితప్పఁ- గౌసల్య మొదలగు । కాంతలుమూర్ఛనొం
ద । శోకంబున ॥రా॥

మంత్రివరుండును-మంత్రియు మూర్ఛిలె । మంత్రులుమూ
ర్ఛిల్లిరి శోకంబున ॥రాజే॥ ౨

వేంకటాచలదాస - వినుతు నారాయణు ॥ బొంకముగను
వేడుడు శోకంబున ॥రాజేం॥ 3

వ॥ అంత దశరథుఁడు మొదలగువారు కొంత వడికి మూర్ఛను బాసిరి. సుమంత్రి మూర్ఛదేరి మహాకోపంబున,

కం॥ పటపటను బండ్లుకొఱుకుచు । చిటచిటనిట్టూర్పు లొప్ప
శిరమువియగసం । కటపడనఱచుచు । కైకనువలుతెర కఠినోక్తులపుడుబ
ల్కెనువేగన్॥

సీ॥ పాపాత్మురాలనీ - ప్రాణనాయకు మోస - పుచ్చివ
రంబులబొందితీవు । నీతినిషిద్ధము - నేరకబల్కెద-విదినీకు సరికాదు
ముదితనేడు । సుతులెందఱున్నను సుదతికిభర్తయే - దైవంబు- ప్రా
ణంబు-తథ్యమరయ । భర్తయిష్టమెఱింగి - పరముదంబున మెలగు
టయేస్త్రీకి-మెప్పుజగతి॥

ఆ॥ వె॥ వేరువరములింక-వేడుముముదమున-రాము నేలనిమ్మురం
జిలంగ।నీదుపేరుకీర్తినిలుపుకొనవె కైక।తల్లిచాలునీకుఁదగ దెయరయ

వ॥ తొల్లి మీ తండ్రియగు కేకయమహీనాథుం డొక యోగివలన పక్షులు మృగములు మొదలగు సకలభూతముల మాటలు దెలియునటుల వరంబు గాంచె, నాయోగి యా మాటల నితరులకు జెప్పిన నీకు మరణంబు సిద్ధించునని జెప్పె, నంత నొకనాడు నీ తలిదండ్రు లేకాంతమున శయనించి యుండుతఱి నొక పక్షి పలుకు విని మీ తండ్రి నవ్వె, నంత మీ తల్లి నవ్వుటకు గారణంబు చెప్పుమనిన మీ తండ్రి నేను నవ్వినకారణంబు చెప్పిన దొడలఁ నాకు మరణంబు సిద్ధించునని చెప్పినను మీ తల్లి మూర్ఖత

వహించి నీకు మరణము కలిగినను కలుగనిమ్ము నవ్వినకారణమును దెల్పు, మనిన మీ తండ్రి యట్లు జేయక మీ తల్లిని నిరసించి సుఖి యైయుండె నట్టి తల్లి గుణంబులే నీకు పట్టుపడె భూమియందు తండ్రిగుణంబులు పుత్రునికిని తల్లి గుణంబులు కూతుండ్రికును బట్టుపడును గాన నీవు తల్లిచాయను బోక భర్తను దైవముగా నెంచి భర్త మనోభీష్టము నెరింగి వర్తించుమని చెప్పినను కైక మాఱు మాట పలుకక నూరకుండిన దశరథుండు సుమంత్రితో నిట్లనియె ॥

హిందూస్తాని రాగం - ఆది (రామా రామా రామా రె) వలె

పోదము కానన - మునకంతా ! బల్ - మోదముతో రాముని చెంతా । కాదనక కైక - గర్వమణంగను ॥పో॥ పల్లవి

సేనల నెల్లను - శీఘ్రమే బంపు - మానులబౌరుల । మరిబంపు ॥ పోదము ॥ ౧

పట్టణమెల్లను - బాడుపడంగ । పాపియి - కెట్టులఁ - బాలించు ॥పో॥ ౨

వేంకటచలపతి - వినుతుఁడు రాము । వెంటనందరము - వేడుక గా ॥పోద॥ ౩

తో హ రా

జనపతిమాటలు విని కైక యుభయ - మునుబొందియును పురమును ।
జనులువిడచిచని - నను బాడగునని - జనపతితో నిట్లనెను ॥శ్రీరా॥

పున్నాగవరాళి. ఆది-(నలరాజచంద్రిమా)

రవివంశశేఖరా - భువిబొంక రాదుగా ॥ మెన్నటికి ॥ ర ॥ పల్లవి ॥
జనమెల్లబోయినా - మనభరతుఁడేలునా । సత్యమాడు ॥ రవి ॥ ౧
పురిపాడుబెట్టుటావరమిచ్చుటానుగా । యోచించుము ॥ రవి ॥ ౨
వర వేంకటాచల - వరదుండుశ్రీహరి - సాక్షిగాను ॥ రవి ॥ ౩

వ॥ కైక పలికిన పలుకులకు మిగులకోపించి కైకతో దశరథుం డిట్లనియె ॥

మత్తకోకిల.

పాపిభూమిని నెవ్వరైనను బార్థివేంద్రులు జ్యేష్ఠునిన్ | బాపమెంచక గూర్చి|
రతన్వన పాలు జేసియు మధ్యమున్ | భూపతిన్దగఁ జేసియుందు రెటోలఁ
జెప్పవె వేగమున్ | జూపవేసయ రామునైనను సుందరీ భువి మెచ్చగా|

వ॥ కైకె యిట్లనియె॥

మత్తకోకిల.

భూపతీనగరుండు జ్యేష్ఠుని భూమిపాలకు జేయకన్ | బాపమెం
చక గూర్చిరతన్వన పాలు జేసి కనిష్ఠునిన్ | భూపతిన్దగ జేసెనీతను బోలఁ
జెప్పితి వేగమే | భూపతీభరతు న్ఘనంబుగ భూమిపాలకు జేయుమా॥

త్రో హ రా

జనపతియామా-టనువిని మనమున - ఘనశోకంబునుగ నెను|
అనఘుఁడు జనపతి-కినిమంత్రియుసి ద్ధార్థుండపుడిట్లనెను ॥శ్రీ॥ ౧

హిందు-తోడి-రూకము.

(పోమ్మలక్ష్మణా)

కాంతపాపమె - నీ - కెంతకూర్చరమే | పంతమేలరాజుపైన-
బాపకార్యమే ॥కాం॥ పల్లవి॥

పోటిబెట్టకే - రాముఁబోలనాడకే | బోటిరోయన - మం
జునునకుఁబోంచ నేటికె ॥కాంత|| ౧

కోరిశిశువుల - జంప | దూరభూముల | కేరుపడగ బంపెదం
డ్రి|దూరియుమిగుల ॥కాం॥ ౨

వేంకటాచల - దాస - వినుతు రాముని | వంకదోషమున్న
జెప్పు-వరముదముగని ॥కాంత॥ 3

కం॥ ఘనుఁడగు సిద్ధార్థునిపలుకును విని మనమందుఁ గైకకోం
దలపడగన్ | గనిరాముడు దశరథుతో | మనమలరఁగఁబల్కెనపుడు
మన్కువదోషన్॥

హిందు ॥ భైరవి ॥ (యేలయిూలీలవగవ)

తగునాసత్యంబు విడువా । మనుజనాథా ॥తగునా॥ పల్లవి॥

తగునా మాటనుదప్ప।నగునాయనృతము చెప్ప । నెట్టివారికి
నైనను।మనుజనాథా ॥తగు॥ అనుపల్లవి॥

దండకాటవులకును- దప్పకపోయెదను । దండిసైన్యములేలను
వర్తకులేల ॥తగు॥ ౧

నారవస్త్రములను । నాకొసఁగుముదయను । కూరిమిఁగట్టిద
ను । అడవికేగా ॥తగు॥ ౨

వేంకటాచల దాస- వినుతునరహరినాస పొంకముగ వేడదో
ష-ములును బాయు ॥తగునా॥ ౩

తో హ రా

ఇనకుల తిలకుని-యింపగుపలుకుల - విని కైకేయి ముదమునను ।
ఘనవల్కలముల-సనఁబొందగ రా- మునకిచ్చియు నిట్లనెను ॥శ్రీ॥

త ర ళ

ఇనకులోత్తమ రామసేవిక నింపుతోడను వల్కలం-బునుధరిం
చుకలక్ష్మణున్నహుపొందు గానుధరాసుత । న్ననువుగానుధరింప జేసి
మహామొదంబున గానసం।బునకు వెళ్లుము వేగలక్ష్మణ భూసుతల్వెను
వెంటరాఁ॥

వ॥ అంత॥

త ర ళ

ఘనుఁడురాముడు నారచీరల కైకకోరినయట్లు వే।గనుధరించి
యు లక్ష్మణుంగని కైకకోరిక జేయుమ । న్ననుమొదంబున దాల్చెనం
తమనంబుగంద,ధరాసుత।జ్జనులుమెచ్చగఁదాల్చుమంచనె చాలదుః
ఖమొఁజెందగఁ॥

పీల్ రాగము - ఆది - (మదనమోహినివారు)

అకటా నారచీర - లాసీత వేగా - సుకరముగ ధరియించు-ట
భుజాలన నెగా ॥అక॥ పల్లవి॥

ఘనుఁడు రాముఁడు సీత - కును నారచీర, లను దాల్చఁబోయెనే
మని చెప్పనౌర ॥అ॥ ౧

వర వేంకటాచల - వరదు - రాఘవుని - కరుణ వసిష్ఠుఁడు -
గాంచి నిల్పుమని ॥అకటా॥ ౨

తోహరా

నారచీరెలను - నాతిధరించగ - నేరదు రామాయ నెను।
ధీరత్వ గైకను తీక్ష్ణపల్కుల-దూగుచున పుడిట్లనెను ॥శ్రీరా॥ ౧

మాయామాళవ రాగము-ఆది- (చదువంగవారు) వలె

వినుదుష్టురాల - మను జేంద్రుఁజాల । గను దూరశీల । మగు
నా యోచన సేయ వేల ॥విను॥ పల్లవి.

మునులెల్లరాగ-జనులెల్ల వేగ । మున వెంట నేగ । గను రాము
డును బోవు బాగ ॥విను॥ ౧

ఘన నారచీర । లను సీత ధీరతను గట్టగోరి।తివె మున్ను । మనసింపు
మీరి ॥విను॥ ౨

ఘన వేంకటాచ । లుని మేలు దోచఁ । గను నేలు రామ । జనపాలు । మా
న జూడు ప్రేమ ॥విను॥ ౩

తోహరా

నారచీరెలను - నాతికిఁ గట్టుట - న్యాయము గాదని పల్క ।
మారుమాటలను - మాటలాడకను- నూరకుండె గైక ॥శ్రీ॥

వ॥ అపుడు దశరథుండు సుమంత్రితో నిట్లనియె॥

హిందుస్తాని రాగం-ఏకతాళం-రామముద్రికా.

వినుము దంబునా । మన । జనకనందనా । తనువు కందనారచీ
ర । లనుధరించునా ॥విను॥ పల్లవి.

సౌమ్యములంబర - ములను - సొంపుగాద్వార | సమ్మతిగను-
దెచ్చిసీత-కిమ్మధీవరా ॥వి॥ ౧

మంచివస్త్రముల్ - దివిజు - లెంచుభూషణాల్
మించువేడ్కసీతకిమ్మ-మేలనగజనుల్ ॥విను॥ ౨

వేంకటాచలు-నేలు|పంకజాక్షుని|పొంకముగను వేడిచెప్ప |
నింకనిమ్మని ॥విను॥ ౩

కం॥ జనపతియాజ్ఞ సుమిత్రియు | జనిచీరెలు- భూషణము
లు సంతసమునదె| చ్చినచ్చెదశరథుఁడుసీ | తనుదాల్చ మటంచుసీ
తదానవిదాల్చెన్॥

వ॥ ఇటుల దశరథుం డిచ్చిన సౌమ్యులనుభూషణములను సీత
ధరించి-నారాయణుని వక్షస్థలంబున వెలుంగు లక్ష్మీదేవినిం బో
లి రాముఁపార్శ్వంబున వెలుంగుచుండె నంత నాసీతారామ లక్ష్మ
ణులు కాననంబున కరుగఁ బ్రియాణంబై దశరథునికి నమస్కరించి
రపుడు రాముండు దశరథునితో నిట్లనియె॥

మత్తకోకిల

మానవేశ్వర నా విరామము మానసంబును గాల్పగా|దీనభా
వము తోడఁజాలమ-దిన్నిరంతర దుఃఖము | న్బానియుండెదు నాదు
తల్లిని బుణ్యశీలనునీదయ| న్మానితంబుగఁగావుమీ బదునాలుగేడులు
బాగుగ॥

తోహరా.

ఈరీతినిదం - డ్రికిఁజెప్పియుబ -లూర్కరిమితో వీటొర్క నెను|
ధారుణిపతియుఁ- దసయులగౌగిట- జేర్చియుకబొమ్మనెను ॥శ్రీరా॥

వ॥ అంత నాముగ్వురును కౌసల్యకు నమస్కరించిన నాశీర్వ
దించి సుఖంబున వనంబులకు బోయిరమ్మని సెలవొసంగుచు సీతతో
నిట్లనియె॥

శ్యామకళ్యాణి-ఆటతాళం. (యెంతమాటడగితివమ్మా)

సీతనీపతిరాముజేరిమా । ఖ్యాతిగనేలుము । కళ్యాణసీమా।
సీత॥ ॥పల్ల॥

ప్రీతితోడననీదు - ప్రియవల్లభునినేలి - భూతలమునజా॥
పొగడికగనుమా ॥సీత॥ అను పల్లవి॥

దేవునిగాభర్తనెంచు । దివ్యయంశంబుచే।దివినుతిగాంచు। దే॥ సే
వించవమ్మవన - సీమలనీవిభుని । భావంబుననుగోప-భావమునుమా
ని ॥సీత॥ ౧

వేంకటాచలదాస వరదుఁబంకజోవరు వేడ బాధలురావు। వెం॥
పొంకముగనునీవు । భువితప్పులెల్లని । శ్శంకనుక్షమియించి - సవరిం
చుమతని ॥సీత॥ ౨

వ॥ ఇటులబుద్ధిజెప్పి సీతను కౌగలించుకొని-శిరంబును మూ
ర్కొ-నిబుజ్జగించి పంపిన నామువ్వురు సుమిత్రకు నమస్కరించి
యామెవలన దీవనలంది యామె యనుజ్ఞ వడసిరప్పుడు సుమిత్ర
లక్ష్మణుని కిట్లనియె॥

కీర్తన-ఏకతాళం. (తాటకొచ్చెగా)

పొమ్ము లక్షణా । ముదమార । బొమ్ము లక్ష్మణా ॥పల్లవి॥
పొమ్ము - రాముఁడెహరిసు-ఖమ్ము । గనుసీత లక్ష్మిసుమ్ము ।
అడవియెవైకుంఠమ్ము, గానమ్ము వేగమ్ముగారమ్ము।పొమ్ము॥అనుపల్లవి

వేగ-రామునిదశర - థునిగ । భూమిజనేనం-దముగ । నడవి
యయోధ్య-గాగ । ననురాగ-మునబాగ-ననుకోగ ॥పొమ్ము॥ ౧

చాల - వేంకటాచలు-నేల - బంతజాక్షా - శ్రీ-లోల-పొం
కముగ-రావ-దేల - నిదికాల-మికశీల - మెదబోల ॥పొమ్ము॥ ౨

తోహర

తనయునికీరీ - తినిబుద్ధినినే - ర్పెనుసుమిత్రమునమునను ।
మనమలరగదీ-వచనలనొసగియు-ముగు-రినినడవికిఁబొమ్మనెను॥శ్రీ॥ ౧

తే॥గీ॥ అనఘులాముగురును గైక - కమితవినయ । మునను మ్రొ
క్కియుదశరథు-ముదితలంద । అనుచుదండంబులిడి యనురంజిలంగ
వనభువికి బోవముగురును బయనమైన॥

ఆ॥వె॥ ఘనుఁడుదశరథుండు కరముప్రీతి సుమంత్రిఁ । గాంచిప
ల్కె-రథముఘనతమీర । దెమ్ము వేగనీవుధీరతగొనిపొమ్ము । రామలక్ష్మ
ణులధ-రాతనయను॥

తోహర

ఘనుఁడుసుమంత్రియుఁగనకరథంబును-మనమలరఁగదెచ్చినను।
గనిముదముగసీ-తనునెక్కించిరి-కార్ముకశస్త్రవరములను ॥శ్రీ॥ ౧
రథముపైనమది-రంజిలబెట్టియు-రామలక్ష్మణులుపరగ ।
బుధులకుదండం-బులనిడియెక్కియు-రథమునుఁబోనిమ్మనగ ॥శ్రీ॥ ౨
సకలజనంబులు-జననీజనకులు-చాలగదుఃఖించగను ।
అకలంకతదో-లెకనకరథమును-నడవుల-కుసుమంత్రియును ॥శ్రీ॥ ౩

సుగంధి వృత్తము.

రామలక్ష్మణుల్ - సంబరం - జిలన్ధరాసుతన్ ।
ప్రేమతో, రథంబుపైనబె - ట్టుకన్వ - నాళికిన్ ।
ధీమసంబుతోడబోవ దిక్కుగాన కేకరం ।
బామహీశుఁడుజ్జనంబు లార్తితోడ వెంటరాన్॥

చం॥ దశరథుఁడారథంబుచను దారినిజూచుచు వచ్చియార్తితో ।
భృశమనురక్తిఁబిల్చుచును బేర్కొనికొంచమునిల్వుమంచునా ।

ద్రిశలను జూచుచున్మిగుల దీనత నేడ్చి రథంబు వేగఁబ।
ల్కుశలత వెళ్లఁగానకను గొందలమందుచు దుఃఖమగ్నుఁడై॥

వ॥ దశరథుండు మిగుల దుఃఖముతో-రథంబుగానక నేలపై బడి దుఃఖించుచుండఁ గౌసల్యయునుఁ సుమిత్రయు లేవదీసిరంత దశరథుండు కైకను దూరుచు కైక ముఖంబుజూడ నొల్లనని కౌసల్యాదేవి గృహంబున కేగి యచట దుఃఖించుచుండెనంత గౌసల్య రాముని బేర్కొని యిట్టుల విలపించెననిన॥

కీర్తన-హిం- ముఖారి-ఆదితాళం.

(కైకనీకు పగలులేవుగదా) వలె.

గానకంబులకును-బోతివయో । నేనింక నేమి జేతు-శ్రీరామ ॥పల్లవి॥

నీ వెనాతోడని-నెరనమ్మియుంటిని-హా విధియిటుల వ్రాసే ।
శ్రీరామ ॥కాన॥ ౧

కాననసీమలఁ - గష్టములొందగ - నేనోమునోచితినో -
ఓసీత ॥కాన॥ ౨

వర వేంకటాచల-వరుదు నారాయణుఁ-గరుణ లేక పోయెగా ।
సౌమిత్రి ॥కాననంబు॥ ౩

వ॥ ఇటుల దుఃఖించు కౌసల్యతో సుమిత్రి యిట్లనియె.

అసావేరి-ఆటతాళం- [కొమ్మానుసాధించు]వలె.

శ్రీరాముసౌఖ్యమారూఢిగనలేక - నీరీతిదుఃఖించు - టిదినీ
కుతగునా ॥ ధారుణిలోనతని - ధర్మగుణంబులే- కూరిమిరక్షించు-
న్నారామచంద్రుని ॥శ్రీ॥ పల్లవి.

రవ్యగ్నులకుఁబ్రకా-శకమునుబ్రహ్మరు-ద్రామరులకునియం
తయుశ్రీకిసిరియు ॥ భవ్యకీర్తికికీర్తియునుక్షమ-కునుక్షమయు। ప్రజ్ఞ
ను దేవత-లలో దేవతయగు ॥శ్రీ॥ ౧

శ్రీరామ రాజ్యల-క్ష్మియుసీతారూపమున । శ్రీరాముని వెంట-జేరి
యుండగను- ॥ధారుణివేంకటా - చలదాసవరదుఁడౌ - నారాముని
కుబట్ట-ముడవియునొకటె ॥శ్రీ॥ ౨

తే॥గీ॥ మనమలరఁగను గౌసల్యకు సుమిత్ర । రామచంద్రునిదై
ర్యశౌర్యములుధర్మ। మార్గములు జెప్పిదుఃఖంబుమానుమ
నిన । శోకమును గొంతవిడచెనునా సుతువిగూర్చి॥

వ॥ అంత నక్కడ

జోహార

ఘనులు రామల - క్ష్మణులును సీతయుఁ గాననములకునుబోవ।
అగఘులుసాకే-తనివాసపురుషులును వెనుదగిలియుద్రోవ ॥శ్రీ॥ ౧
నిలునిలుడనివా - రలకును రాముఁడు - నేర్పుతోడఁజెప్పినను ।
నిలువకరథమును నిలుపుమనుచుఁబౌ-రులు వెనుదగిలిరపుడును ॥శ్రీ॥

కళ్యాణిరాగం- (నన్నువిడచి) (కళ్యాణ) వలె.

తమసానదీతీర-మునకులు మేలనగ । రమణీయముగసాయం
త్రముకుజేరగ । మినువిడువమని ప్రజమక్కువగ। తమసానదివరకు
విమలమనమున వెంబడినిరాగ। మారి-కోరి।తమనువిడువకజనులురా
త్రిము-దమున రాముడు నాదరించగ ॥తమసా॥ పల్లవి.
జనులతోనా రేయి - జాలదుఃఖముఖించ ఘనసీతారామలక్ష్మణులా
దరించ। మనమలర సుమంత్రి వర్ణముల- తోశయ్య జేయంగ। ఘనులు
ముగురు పరుండగనుజాల । మెంచి-మించి । జనులుశోకము నొం
దిధృత । మునను నిదురను బొందిరంత ॥త॥ ౧

సాకేతపురిజనులు । సరవినిద్రించుట । వేకువరాముండు వీక్షించియు
చుట॥ ప్రాకటముగను మంత్రివరుబిల్చి, రథముపైసందడి। లేకసీతను
లక్ష్మణునిజేర్చి । ఇంపు పెంపు సోక వేంకటాచల పతినుతుడు ।
శుభుడురాముడు వెళ్లెనప్పుడు ॥త॥

తే॥గీ॥ రాముడప్పుడురథమునురయముతోడ। నుత్తరముగన
యోధ్యకునోర్పుదోప।బోయినట్లుగ బోనిచ్చిభువినిరథము। జాడగను
పడకుండగ సరసముగను॥

అ॥వె॥ దక్షిణముగ గ్రొత్తదారికి రథమును।ద్రిప్పిరథముజా
డ తెలియకుండ । రాలక్ష్మణులుధ-రాసుతయునుగాన । నమునకరి
రంతనాణ్యముగను॥

తోహర

వారుచనిసత - ర్వాతనయోధ్యా - వాసులంతమేల్కాంచి ।
హారామామము-దారిలోవిడుచుట-న్యాయమేయనిదుఃఖించి ॥శ్రీ॥
రథముజాడలే-ర్పడనయోధ్య మార్గమున బోవుటనుజూచి ।
పధివాజాడను-బౌరులుబోయియు-రథముగనగ దుఃఖించి ॥శ్రీరా॥

కం॥ ఘనులాపురజనులీరీ । తినిస్యందన మరుగుజాడ దెలి
యక శోకం । బునసాకేతముకేగియు । మనమెరియగ జెప్పిరితమ
మగువలకెల్లన్ ॥

వ॥ అంతనయోధ్య యందుండు సుందరీమణులు తమభర్తల
కిట్లనిరి॥

హిందుస్తానితోడి-అది.

రామచంద్రువిడచిపెట్టి, రాగమీకున్యాయమా । నే ను
ననువెంటబోవ - నేర్పునీతిగాసుమా ॥రా॥

ఏలనిద్రి బోతిరకటా । యింపు సొంపు దోపగా । చాలదుః
ఖకాలమొచ్చె । జనవరేణ్యు సేతగా ॥రా॥ ౧

వేంకటాచలా ఖ్యదాస-వినుతుడైన రాముని-శంక లేక విడచి రాగ।
సమ్మతింపగాదని ॥రా॥ ౨

వ॥ ఇటుల నాపుర స్త్రీలు సీతా రామలక్ష్మణుల విడచివచ్చిన తమభర్తలనుగాంచి దుఃఖంబున। సకలవిధ సుఖంబులనువిడచి రెవగళ్లును రామచంద్రుని దివ్యమంగళ విగ్రహంబు నే దమమనసున నిలపి రామచంద్రుని మరలకనులతో నెపుడుజూతు మాయనుచు, బ్రిధమ పుత్రునిగాంచినతల్లి సంతసింపదయ్యె - భార్యభర్తనుగాంచి సంతోషమునొందదయ్యె, బీదకుధనము దొరకినను హర్షించడయ్యె। చాతుర్వర్ణంబులవారును దమతమకులాచారధర్మంబులనువ్యవహారముల నువిడచిసర్వలోకాభి రాముండగుశ్రీరామునితమ హృదయంబున నెడ తెగక దలంచుచు రాముని దివ్యమంగళవిగ్రహంబునుగనులతో మరల జూచుకాల మపేక్షించుచుండిరి ॥అంతనక్కడ రాముండు॥

చం॥ ఘనుడగు రాముడంత దనకాంతను లక్ష్మణు గూడివెళ్లుచు
న్మనమలరంగ దన్నుగన మార్గము నందున వచ్చునట్టిస।
జ్జనులకు వేగ వత్తునని సాదర మొప్పగ జెప్పిపంపుచు।
న్వనములుబట్టముల్గడచినాసిగగోమతి తీరమావల౯॥

తోహర

ఘనుడంతట దక్షిణకోసలభూ - మినిదాటియు ముదమునను
మనమలరంగన-మస్కారము జే - సెనయోధ్యకునప్పుడును ॥శ్రీ॥

ఘన వేదశృతి-యునుస్యందికనదు-లనుదాటియునావలను।
అనఘమైనగం-గను జేరిగిముగు-రును సాయంత్రము నకును ॥శ్రీ॥

జంఝూటి - ఆది - (ఇభరాజగమనా)

రఘురాముఁడంతట గంగదరిబహు | రమ్యముగ జేరి | బహు రమ్యముగ జేరి | రథముడిగి శ్రీమీరి ॥ర॥ పల్లవి.

ధరణీసుతాలక్ష్మణులు రథమును-దారతనుదిగిరి-ఉదారతను దిగిరి -ధరధన్యతనుగనిరి ॥రఘు॥ ౧

రమణీయమగు నొక స్థలముననువా | రలునిలచిరంత | వారలునిలచివింత | బ్రిముదమునుగనిరంత ॥ర॥ ౨

వర వేంకటాచలవినుతుడగు శ్రీ -కరుడురాముండు | శ్రీకరుడురాముండు-కరుణించుననఘుండు ॥రఘు॥

వ॥ ఇటుల రామలక్ష్మణులు సీతతోడ గంగాతీరంబున కేతెంచిన వార్తనువిని శృంగిబేరపురాధీశుండు -కానుకలనుదీసుకొని తన బంధువులతోడ జనుదెంచి శ్రీరామునకు నమస్కరించి యిట్లనియె॥

కీర్తన॥ ఏకతాళం -(జయమంగళమరిభీమ)

వనభూమికి శ్రీరామ | జననేలసుగుణధామ | వినునాపురిలో బ్రేమ | గననుండు పరంధామా॥ రామా | ప్రేమ | నిను. నాపు రికిని. రాజు. జేతుసుమా॥ వన ॥ పల్లవి

కరు-ణాకర పదునాలు | గగు. వత్సర ములుశ్రీలు | గన నాపురిసీ వేలు | ఘనయడ వుల కే గుటలు॥ చాలు |చాలు ॥ కరు. ణించు. జేతునీకు. నేమేలు ॥ వన ॥ ౧

వరవెంకట చల దాస, వర - దాశ్రితజనతోష | ధరణీశుం డు ఘనదోష | మర. యుకసతి - పైనాస | జేసి - బాసె | ధరణీ సుతాపతీసుజనతోష ॥ వ ॥ ౨

కం॥ గుహుని పలుకులను రాముడు । విహితముగా నెంచిమి
గుల వేడుకదోపన్ । మహిపతియాజ్ఞనుమీరుట । సుహితవుగాదనుచు
నిటులసొంపుగజెప్పెన్ ॥

హిందుస్తాని జంఝూటిరాగము . ఆదితాళం
(పరమ పురుషహరి) వలె.

వినుగుహనామన - వినినాజనకుడు - వనముల కనుబో - మ్మనిగాన
ఘనమగు పురముల - కనురా జాలను । మనము లరెడునీ . మాట
లకు ॥విను॥ పల్లవి ।

రాతిరికిచటను-రంజిలలక్ష్మణ - సీతలగూడిరు -చిరముగను।
ఖ్యాతిగనుండియు గంగను దాటెప్ర. భాతమునసుబో . వగవ
లయు ॥ వినుఁ ॥ ౧
వరవెంకటచల . వరదునినరహరి . కరుణనిచటనిను - గాంచిని ॥
సురుచిరముగనీ . చోటను నిలచియు। నరయుచు బోమెద. మడవ
లకు ॥విను॥ ౨

తోహర

పురకిరాననుచు . ధరణిజామనో . హరుడుజెప్ప గుహుడంత।
కరముప్రీతిభ . క్ష్యపలాన్నంబుల . గానుకనివ్వగవింత ॥శ్రీ॥ ౨

ఫలమూలాదుల-భక్షించెదమిక । భక్ష్యాన్నము లొల్లమని।
ఫలములుమాత్రము - భక్షించిరిముగు, రలమట లేకనుమదిని ॥శ్రీ॥

కం॥ అంతసుమంత్రియుగుహుడును । వింతగనోకబర్ణశయ్యవే
డ్కనమర్చన్ । సంతసపడియునుసీతా । కాంతుడుపవళించెదనదు
కాంతయుతాన్సన్ ॥

వ॥ ఇట్లుల సీతారాము లేకాంతంబున బర్ణశయ్యపై బవళించి యుండనారాత్రినంతయు గుహుండు ధనుర్ధరుండై లక్ష్మణసుమంత్రు లంగూడి కాచియుండె నపుడు గుహుండు లక్ష్మణున కిట్లనియె॥

నవరోజు. ఆదితాళం (లంబోదరగిరిజా)

శయ. నించుసు - మిత్రా. నందనా। శయనించు॥ వేదనుర్ధనుడ. నైదగ.గాచెద। నిద్ర నోంచుమిక. లక్ష్మణా॥ యిక లక్ష్మణా॥ శయ॥ ౧

రాజరాజునకు. రంజిలబుత్రుడ। వోజను సుఖోంచి, తుండవు॥వుచి తుండవు॥శ॥ ౨

రామునికంటెధ. రన్నిప్రియుడెక్కడ।నేమంబున లేడింపుగా। లేడింపుగా॥ శయ॥ ౩

వెంకటచలపతి. వినుతుని రాముని। పొంకము గనుగా। పాడెదా। గాపాడెదా॥శయ॥ ౪

తోహర

ఆపలుకులన. త్యాదరమునవిని. యపుడు బల్కెలక్ష్మణుడు। ఏపగిదినినేనిపుడు నిదురగన. నోపుదుననె నాఘనుడు॥శ్రీరా॥ ౧

పిల్ రాగము--ఆదితాళం.

(కరిరాజగమనామార)

ఎటునిద్ర - బోదునయ్యో। యింపుగ బర్ణశయ్య। నినవంశతిలకుడుండ। నెటులసహింతు గుహః॥ఎటు॥ పల్లవి.

వినుకైకదుష్టురాలు- వెతలుబెట్టెనుబలు। మను జేశుడేమగునో। మముబాసి మృతింబొందునో॥ఎటు॥ ౧

వనభూమికేగిమరల|వచ్చిచూతుమోలేదో |జనకాత్మజెటుల
గష్ట - మునుసహించునడవి ॥ఎటు॥ ౨

ధగ వేంకటాచ - లపతి | తారకు-డురాముడు | కరముక
ష్టముల పాలు| గావలసివచ్చెనహాహా ॥ఎటుల॥ ౩

వ॥ ఇటుల లక్ష్మణుండు జెప్పిన వాక్యంబుల కుగుహుండు చింతాక్రాంతుండై లక్ష్మణునింగూడి యారాత్రియంతయు గాచియుండె. నంతరాముండు ప్రభాతంబున మేల్కాంచి ప్రాతరాహ్నికంబులం దీర్చి ప్రయాణోన్ముఖుండై సుమంత్రికిట్లనియె॥

జంఝూటిరాగం-ఆదితాళం.

పొమ్మిక-కోసలపురికిని-మమ్మికవిడచిసు-మంత్రి వేగమే ॥పొమ్మి॥
అమ్మకుమా- యయ్యకును | నెమ్మనమున జింతనొంద | ని
యకమావా - ర్తలజెప్పుము ॥పొమ్మ॥ పల్లవి.

వేగంబె-బదునాల్గేండ్లును | వేడుక నడవుల - విసుకకదిరిగియు॥ వె॥
రాగలమా-రాజుకును | రంజిల్లగౌసల్యాసుమి-త్రిలకుఁజెప్పు
రమ్యముగను ॥పొ॥ ౧

వేడుకతో-వేంకటచలపతి - వినుతుండగు శ్రీ-విష్ణుని దల
చుచు ॥వె॥ చూడగను-సౌమిత్రిఁ -గూడిసీత - తోడనడవి - కేగి
నారటంచుజెప్పు ॥పొ॥

తోహర

అంతసుమంత్రియు - నారాముని బా-యగ నేరక దుఃఖమున|
సంతసమున నే - జనుదెంచెదనను - సదయను రానిమ్మనెను ॥శ్రీ॥ ౧
రాముడు బల్కెను - రాదగదీవును - రాజుపాలికిని వేగ |
[illegible]తోజను-నృపుఁడక్కడనిక - నేమానోగనుమనెను ॥శ్రీ॥ ౨

వ॥ అంతసుమంత్రి రామలక్ష్మణులను సీతను విడువజాలక దుఃఖమగ్నుండై యుండెనంత రాముండు గుహునితో నిట్లనియె॥

మత్తకోకిల॥ మేమికన్ననగంగఁదాటగ-మెప్పుదోవగ నోగుహా ।
పేర్మితో నొకనావ నేర్పడఁ-బ్రీతిజూపనమర్చుమా।
ధీమసంబున మఱ్ఱిపాలను దెమ్ము నేజడ దాల్చగా ।
నీమనంబున శంకలేకను నేర్పుతో మముఁబంపుమా॥

వ॥ అంత గుహుండు మఱ్ఱిపాలను దెచ్చిన ।

బేగడ రాగము. ఏకతాళము, (సొగసుగంటిరె)

జడలదాల్చెగా । చాలంగ - రాముండు ॥జ॥

కడకమ-ఱ్ఱిపాలు।గఱిపించి తలనిండ ॥జ॥ పల్లవి.

వినుతికెక్కగా వేగ లక్ష్మణునిఁకువిను । మనమలర జడలనఁ మర్చెను - రాముండు, ॥జడ॥ ౧

వేంకటాచల వినుతుండు రాముండు ॥వెం॥ జంకక సీతాల క్ష్మణులఁగూ - డివెడలె ॥ జడ ॥ ౨

వ॥ ఇటుల జడలఁదాల్చినమీఁదట గుహుండు గంగానదివద్ద నావనమర్చిన సీతా రామలక్ష్మణులు గంగకు నమస్కరించి రంత రామ లక్ష్మణులు గంగోదకంబుల నాచమనంబు జేసి జపంబొనర్చిరి. పిమ్మట నామువ్వురు సుమంత్రిని గుహునివీడ్కొని॥

కం॥ జడలనుదాల్చియుఁబిమ్మట। బుడమిసుతను నావమీఁదబొం దుగము - దే । గడువడి నెక్కించియురా । ముదులక్షణుడెక్కెరం త మోదముతోడన్॥

తోహర

ఇనకులులిటునా -వను నెక్కగనా - వనునడపిరి నావికులు ।
ఘనముదమునశ్రీ - కాంతుని దలచుచు - గానము జేయుచు ।
ఘన॥ లు ॥శ్రీ॥ ౧

వ॥ ఎటులనావ నడిపిరనిన|

ఏకతాళం. (తంగ మెట్టు)

మీనావతారా-మము నేలో-మించిసోమకుద్రుంచి | మము
నేలో | మము నేలో - మము నేలో - ఎలేలో-ఏలేలో ॥ ౧

కూర్మావతారా-మము నేలో | కొండను బైకెత్తిమము నే
లో ॥ మము ॥ ౨

వరహావతారా-మము నేలో | హిరణ్యాక్షుద్రుంచి - మము
నేలో ॥మము॥ ౩

నరసింహరూపా | మము నేలో | హిరణ్యక - శిపుద్రుంచి
మము నేలో ॥మము॥ ౪

వామనరూపా | మము నేలో | బలినినడగద్రొక్కి | మము
నేలో॥ ను ॥ ౫

భార్గవ రామా - మము నేలో | పాప నృపులద్రుంచి | మ
ము నేలో॥ ౬

రామావతారా - మము నేలో | రావణాసురుద్రుంచి | మ
మ్మేలో॥మ॥ ౭

కృష్ణావతారా- మమ్మేలో | కొండగొడుగుగనెత్తి | మము
నేలో ॥మ॥ ౮

బుద్ధావతారా-మము నేలో-పుణ్య పురుషుల నేలి | మమ్మే
లో ॥మ॥ ౯

కల్క్యవతారా | మము నేలో | కలుష నృపులజంపి|మము
నేలో ॥మ॥ ౧౦

వేంకటాచలా :- వనయేలో | పంకజాక్ష నృహరి - మను
నేలో ॥మ॥ ౧౧

తే॥ గీ॥ గంపైఁబోవుతరిగంగకప్రుడు | దండమిడి బల్కెనా
భర్తధారుణీశు|డైననీకునుభీతిగ నవనిసురుల|కిత్తుగోవులధనములనిం
పుమీర॥

వ॥ ఇటుల నావనడుప నాముప్పరును గంగనుదాటి నావనుది
గిపాదచారులై ముందు లక్ష్మణుండును మధ్యను సీతయు వెనుక
రాముండును నడఁగి సాయంత్రికి వనస్పతిం (నొకవృక్షము) జేరి
నమస్కరించి యాహ్నిక క్రియలందీర్చుకొని యారాత్రి నక్కడ
నుండి మరునాడు భరద్వాజాశ్రమమునకు జేరనరిగిరి॥

తోహర

అంతభరద్వా జాశ్రమముకుముగు. రమితముదంబునమీరి|
వింతగనచ్చటి - వివిధవృక్షముల - వేడుకగాంచుచుఁజేరి॥శ్రీరా॥ ౧
రాముండంతభ - రద్వాజునకున -రంజిలగను మొక్కియును|
ఓమహాత్మనే-రాముఁడదశరథ- భూమీసునిపుత్రుఁడను ॥శ్రీరా॥ ౨
అనుజుఁడితడులక్ష్మణుఁడుజనకనృపు-తనయసీతయిదియగును|
జనకునియాజ్ఞను వనములకునువ-చ్చినవాడన వీరలతోను ॥శ్రీ॥ 3

కం॥ జనకసుతయులక్ష్మణుఁడును | మనమలరఁగ రాముడును
నమస్కారముల|మ్మునికిని జేయగదీవన | లను జేసియుఁబల్కెమనము-
లర రామునితోఁ॥

హిం॥ భైరవి | ఆటతాళం-(నమిళాఁశ్రీగణ).

ఇనవంశోత్తమ-యింపుగమీతండ్రి వనభూములకుఁబంపుట|
వినియుంటిని ॥వనభూములకుఁబంపుట ॥పల్లవి॥

మిము నేజూచితి | మిగులధన్యుఁడ నైతి | మేలగుమీాకింకను॥ రా ౧
మారామ ॥ మేలగు॥ఇన॥

పదునాల్గేండ్లును - బాగుగనిచ్చట - భద్రముగా నుండుదు॥ ౨
ముగ్గురుమీారు ॥భద్ర॥ఇన॥

ధర వేంకటాచల- దాసనుతుండైన | పగమ పురుషుఁడనీవే॥ ౩
దుష్టులద్రుంచ ధరను బుట్టితివే ॥ఇన॥

వ॥ భరద్వాజ మునీంద్రుని వాక్యంబులను విని సంతసించి రామచంద్రుండా మునీంద్రచంద్రునితో నిట్లనియె.

కళ్యాణి రాగము, ఆదితాళము (పరమమూర్ఖుడె) వలె

పల్లవి॥
వినుము నీశ్వరా | బహు - వేడ్కనుండఁ జాల | నీ స్థల
మున ॥వి॥

ననుగ,నుంగొనంగ - సీత | వనుసయించ - భూజనులఁ | ది
నము,వచ్చు - చుందురింక | దేవయిదిస-మీాప - మైనందున ॥వి॥

అనుపల్లవి॥
సీతతోడఁ - గూడిమేము | క్షేమ,మునవ,సింపబ్రి | ఖ్యాతి
మైన-చోటు-మెప్పుగాగ-జెప్పుమయ్యా-సురుచిరముగ ॥విను॥ ౧

వేంక,టాచ,లాఖ్యదాస | వినుతు,డైన, శ్రీహరిణి | బాంక
ముగను, వేడి, మేము,బోదు,మచ్చటికిని | వేగంబున ॥విను॥ ౨

తో హ రా.

రామునిపలుకుల-రామునిమదిలో - రంజిలి మోదముగనియె|
క్షేమకరంబగు-చిత్రకూటగిరి-సీతకునింపగుననియె ॥శ్రీ॥ ౧

జననుతపదిక్రో-శంబులదూరం-బునగలదాగిరివరము | ఘను
లగు-కాంతుల నెలవులు-గలవడిబుధ సేవితము ॥శ్రీ॥ ౨

శా॥ భారద్వాజమునీంద్రు చంద్రుఁడిటుల న్భాషించి సంప్రీతితో।
నారాజన్యకుమారులిద్దరికి లోకారాధ్యయాసీతకున్। సారంబైన ఫ
లాదులివ్వముగురు సంతోషమునొ్పంద శ్రీ। మీరన్భక్షణఁ జేసిరంతట స
పుడా మేలౌ పదార్థంబులన్॥

వ॥ ఇటుల సీతారామలక్ష్మణులు భారద్వాజమునీంద్రుండొ
సంగినఫలాదులను భుజించి యాసచట నిద్రించిరంత ప్రభా
తంబున మేల్కాంచి రామలక్ష్మణులు ప్రాతరాహ్నికక్రియలు దీర్చిభా
రద్వాజ మునీంద్రునకు, నమస్కరించిన నా మునీంద్రుండు రాము
నితో నిట్లనియె॥

అరభిరాగము-రూపకము (పూజ జేసెరా కాళీ)

చిత్రకూట, పర్వతంబు - జేరబోవుము సీతనులక్ష్మణుగూడుక॥
చిత్ర॥ మైత్రిమీరనుండుఁడింక। మాన్యతగా - రఘువరరణశూరనృ
పల్లవి॥
పవర ॥చిత్ర॥

అందముగనుదక్షిణముగ - నమునబోవఁజూతువుకా। ళిందిన
దినిదెప్పగట్టి। పొందికగాఁ-దాటగబోవలె సూటిగ ॥చి॥ ౧

ఆవలమహానీయమైన - యట్టిమర్రిచెట్టుగలదు। నావృక్షము
సేవించియు। నీరాత్రినచ్చట నుండుఁడుముచ్చట ॥చిత్ర॥ ౨

వేంకటచలవినుతరామ, వేగదక్షిణముగఁబోగ-పేర్కఁజిత్ర
కూటగిరిని। పొంకముగా-జూతురు మోదముగాంతురు ॥చిత్ర॥ ౩

తోహరా.

ఈరీతినినా - భారద్వాజుఁడు - దారిజెప్పిముదమునను।
ధీరతముగురిని, దీవించియుబహు। కూరిమితో బొమ్మనెను ॥శ్రీరా॥

ఆ॥వె॥ ఇటుల ముగురినిముని యింపుతోడుతబంపం। దపసిఁ
బంపినట్టి। దారినిజని। ఘన ముదంబుతోడ - గాళిందినదిఁగని।
మనములలరఁగనున - మస్కరించి॥

వ॥ అంత లక్ష్మణుండు కట్టెలతో నొక తెప్పను కట్టిన దాని నెక్కి నదిదాటి యావలజని న్యగ్రోధంబును (మఱ్ఱిచెట్టు) గాంచి।

మయూరధ్వని-(స్వాతసుఖని)

సీతతోడఁ గూడివారు- శీఘ్రకరముగ । సంప్రీతి జేరినంత మఱ్ఱి వృక్షమునుదగ ॥సీత॥ పల్లవి.

భూతనూజ వృక్షమునకుఁ-బూజ జేసెను । బ్రి-ఖ్యాతిమీర వేడెదమను-గావగదయను ॥సీత॥ ౧

వృక్షరాజ వర మొసంగు! వేడ్కమఱలను । బహు । దీక్షఁ గౌసల్యా సుమిత్రల । వీక్షించగను ॥సీ॥ ౨

ప్రేమ వేంకటాచలాఖ్య-వినుతులనఁదగు। శ్రీ - రామలక్ష్మణులకుసుఖము-రంజిలనొసఁగు ॥సీత॥ ౩

తోహర

వన మందునగలి-గిన ఫలములల -క్ష్మణుఁడు-తీసుకొనిరాగ। మనమలరఁగదిని-యునునిద్రించిరి - ఘనులాముగ్గురుబాగ ॥శ్రీ॥ ౧

వేకువ మేల్కని-వేడ్క నాహ్నికము- లాకాంక్షను జేసియును। ప్రాకటముగ ముగు రేకమనంబునఁ-బయన మైరిముదముననను ॥శ్రీ॥ ౨

ఉ॥ రాముఁడు లక్ష్మణుండును ధ-రాసుతయున్బహు వేడ్క తోడనా
రామములందుగన్పడురమ్యకరాద్భుతవృక్షసుందరం బ్రేమరుపాటు
లేకమది కింపుగ, జూచుచుఁజిత్రకూటముఁ । క్షేమముగాను జేర ముని
శేఖరు లెల్లను జోద్యమందఁ॥

వ॥ ఇటులఁ జిత్రకూటమును జేరియచ్చట నుండు వాల్మీకిమహర్షి చంద్రునింగాంచి-సీతారామలక్ష్మణులు నమస్కరించి, రంత రామచంద్రుండు వాల్మీకముని-చంద్రునితోనిట్లనియె॥

దేవగాంధారి-ఆటతాళం- (రాజాపుత్రులు)

మౌని-వర్యరా ముఁడ| మానవేశుడౌదశరథ ॥మౌ॥
సూనుఁడ వచ్చితివేగఁ-గాన-నంబులనుండ ॥మౌ॥ పల్లవి॥

నాదుసవతితల్లి - నన్నుపమనాలుగేండ్లు | నా॥ వేదగడకాట
వికిఁబంప-వేడగాఁబంపెదండ్రి ॥మౌ॥ ౧

తమ్ముఁ - డితఁడు లక్ష్మణుఁ - డిమ్ముదితనాకుభార్య ॥త॥
సమ్మతి వెంటవచ్చిరి-చాల-సంతసమున ॥మౌ॥ ౨

వేంక-టాచలపతి | వినుతునారా - యణు వేడి ॥పొంకము
గగొన్నియేండ్లు-పుచ్చి-పోయెదనిచట ॥మౌ॥ ౩

తోహర

రాముఁడిటులమది - రంజిలజెప్పిన-యామాటలనువినియును|
యామునివరుడమి-తానందంబున-రామునితోనిట్లనెను ॥శ్రీ॥ ౧

జంఝూటిరాగం-ఆదితాళం.

ఆనంద మానందము - మీరాక|బ్ర-హ్మానంద మానందము|
భూనంగనయు మీరు-పొందుగ ముచ్చట-గానిందు లక్ష్మణు - తో
నఁగూడియుండు ॥ఆ॥ పల్లవి.

మానికాంతలఁగూడి - భూనంద నయుజాల | నానందమున
నుండ | ననువగుచోటిది ॥ఆనంద॥ ౧

మీరాకనీచోటు-మెప్పునుగాంచెను | గోరికదీరగ| మీరుం
డుఁడిచ్చట ॥నానం॥ ౨

వేంకటాచలదాస-వినుతునారాయణుఁ బొంకము - గమిను
మా-పుణ్యమున గాంచితి ॥మా॥ ౩

వ॥ అపుడు రాముండు॥

క॥ రాముఁడు పరమ ముదంబున । సౌమిత్రినిగాంచిపర్ణ శాలనొకటినీ । వేమరకను రచియింపుము। యీ మునిపల్లెకు సమీపమింపుగ ననినఁ ॥

తోహర

రామునియానతి - నామహ నీయుడు । రయమున శాల నొకటిని । ప్రేమనఁగట్టెనుపృథ్వీ సుతకును । రామునకింపుగవడిని శ్రీరా॥ ౧

వ॥ అంత రామచంద్రుఁడు లక్ష్మణునిచే నిర్మింపబడిన పర్ణశాలను జూచి చాలసంతసించి॥

కమాజురాగం- రూపకము. (నిన్నునమ్మియున్నవాడరా) వలె.

కోరిపర్ణశాలఁజేరెను । రఘురాముడు-మదిఁగోరి ॥ ధీరతలక్ష్మణుఁడునుపృ - థ్వీసుతయును వెంటరాగ ॥కోరి॥ ॥ప॥

శాలనంతశుద్ధపరచియు - స్నానంబుజేసి-శీలమున జపంబొనర్చియుఁ॥ జాలభూత-సంగమునకు- శ్రద్ధనుబలిసరగనిచ్చి ॥ కోరిపర్ణశాలజేరెను॥ ౨

వేంకటాచలనుతుఁడు రాముడు । పృథ్వీతనయను । పొంకముగను గూడియున్నడు । శంకరమగు-సౌఖ్యంబుల - జాలగగనె సంతసమున ॥కోరి॥ ౨

తోహర

ఘనులగు రాముఁడు-జనకజయునుల- క్ష్మణుఁడు నుసౌఖ్యకరముగ । మనమున బురమును - మఱచియుఁగాలం - బునుగడిపిరి మోదముగ॥శ్రీరా॥

తృతీయ తరంగము.

మదన దర్పణ వృత్తము.

కూరిమినిన, యోధ్యకాండ - లో - గుణాధికంబుగా । ధీరతనుర
ఘూద్వహుండు మే దినీశునాజ్ఞచే । ఘోరమగునరణ్య భూమికే
గునట్టియీకథ । నేరుపున, రచించినాడదీని నేలుమాధవా ॥

తోహార

కరముప్రీతివేం - కటచలపతిహరి - కథనురచించెనుదీని ।
సరసముగనుబుధ-వరులుతప్పులను - జాలక్షమింపుడుమదిని శ్రీ॥౧

గద్య.

ఇతిశ్రీ మద్భగవ ద్భాగ వతాచార్య దాసాను దాసుండగు మ
న్నెపల్లి వేంకటాచల పతిదాస విరచితంబగు శ్రీమద్రామా
యణ హరికథయందు సాకేతకాండలో శ్రీరాముండు
సీతాలక్ష్మణ సహితుండై యడవుల కేగుటకు దశ
రథుని యాజ్ఞనుబొంది యడవుల కరుగుటయుఁ
దమసానదీతీర వాసంబును గంగా తీరంబు
నగుహుని గాంచుటయు గంగావతరణం
బును - భారద్వాజాశ్రమ ప్రవేశం
బును - చిత్రకూట పర్వతంబుఁ
జేరుటయు వాల్మీకి మహర్షిని
సేవించుటయుఁ బర్ణశాల
ప్రవేశంబును గలది
తృతీయ స్తరంగము
సంపూర్ణము
శ్రీ

శ్రీరామాయనమః

శ్రీమతే నారాయణాయనమః

శ్రీగురుభ్యోన్నమః

శ్రీరామచంద్ర లీలాతరంగిణి-సాకేతకాండ

చతుర్థస్తరంగము

ఉ॥ శ్రీరమణీమనోరమణ - సేవకసేవిత పాదపద్మ శృం
గారవిలాస సజ్జనసుఖప్రద నీరజనేత్ర వామనా।
సూరిజనావనాన్నహరిసూనృతసద్వ్రత శీలకేశవా।
నీరజనాభ భూరమణ నీరద దేహ నమోస్తుమాధవా।

మంగళం-హంసధ్వని - ఆదితాళం. (సదామొక్రేదర శ్రీహరి)

సదామంగళం శ్రీహరి । యేలుమునను గరుణను॥సదా॥

నీదయఁగోరినా - నోదయాంబోనిధే॥ వాదులేలనాతో ।వే
గమెశుభముఁలొసఁగు॥సదా॥ పల్లవి

నీపదకమలము - ప్రాపని వేడెద । నాపదలను బాపి । కావు
మునను ముదమున॥సదా॥ ౧

మాధవమాంపాహి - మదనజనకకృష్ణ । సాధుజనాధార వా-
రణభయవారణ ॥ సదా॥

వేంకటాచలదాస । వినుత నారాయణ । పంకజాక్ష శ్రీధరా।
నేనినుమదిఁదలతును ॥ సదా ॥ ౩

మంగళం. ఆదితాళం.

మంగళ మోహపర్మ - మాలేశ్రీహరి మహిళే | శృంగార చ
రణముల - సేవింతు వరశీలే ॥ మం ॥ |ప||

నీపద సేవయే - నెమ్మనంబునఁ జేతుఁ | బ్రోవుగ నను వేగఁ
బాలింపు వినుతింతు|మం|| ౧

వేంకటాచల దాస- వినుతే శ్రీయిందిరే | పొంకముగ సిరు
లిచ్చి-బ్రోవు కరుణాకరే | ॥ మం ॥ ౨

తోహార

శ్రీరామా జయ సీతారామా-శ్రీరఘు రామా యనరే|
శ్రీరాముని శుభ - చారిత్రంబిది-శ్రితజనులారా వినరే||శ్రీ||
రామ లక్ష్మణధ-రాసుత లప్పుడ - రణ్యములకుఁ బోయినను !
ప్రేమసుమంత్రియు నాముఖ్యరుజన-ధీమసమునుగాంచుచును ॥శ్రీ॥

సీసము.

చిత్రకూటమునకు-సీతయు రామలక్ష్మణు లేగువరకు -
సుమంత్రియచట | నిలచియుగుహునిచా- రులచేత రామలక్ష్మణులు
సీతయువన స్థలిని మీరి | రమ్యకరముగభా - రద్వాజమునివరు-
నాశ్రమమున నుండి యవలచిత్ర | కూటముఁ జేరుట గురుతరమగు
పర్ణ - శాలను జేరుట సరసవినియు ॥

గుహుని సెలవంది - రథమెక్కి -ఘోరదుఃఖముననను సాకే
తమును జేరి జనవరేణ్యు కడకుఁజని భక్తితోఁ జెప్పెగడ సుఖమున
జిత్ర కూటంబు ముగురును జేరిరనుచు ॥

తోహార

ఘనుఁడాదశరథుఁ - డునుసుమంత్రిచె - ప్పినయావార్తనువి నెను|
మనమెరియగమూర్ఛను బొందియు దెలి - వినిగనియతడిట్లనెను ॥శ్రీ॥

అయోధ్యా కాండము.

తనయులు - సీతయు - వనముల కేగిన - ఘనవార్తల
వివరముగ ; వినిపింపు మనగ -వివరముగనుజె - ప్పెను సుమంత్రి
మదిగలఁగ ॥ శ్రీ॥ ౨

అదివినికౌస-ల్యాదికాంతలును-జనపతియునుదుఃఖించ|సదయు
సుమంత్రియు - చాలగఁజెప్పెను - మదిశోకము విడిపింప ॥శ్రీ॥

వ॥ మఱియు దశరథుండును గౌసల్యాది కాంతలును విశేష
ముగా దుఃఖించు చుండ వారలతో సుమంత్రి యిట్లనియె॥

హిందూస్తానితోడి రా-ఆది (రక్షించవె రాజేశ్వరి).

మీరేలనీ - లాగు - దుఃఖించెదరు నేఁడు చాలగా| వారు-
చిత్ర - కూట - మందు | ధీరత నున్నారుగా ॥ మీరే ॥ పల్లవి॥
సంత,సమున, బ్రాహ్మ,పర్ణ |శాల - గట్టి - నారుగా | చింత - లేక -
భర్త-తోడ | సీత - యున్న - దింపుగా ॥మీరే॥ ౧

కూరి-మిసౌ - మిత్రిసేవ - కోరి జేయు చుండగా | మీరి
వేడ్క-సాకే-తమున-వారు మరచి నారుగా ॥మీరే॥ ౨

వేఁక - ట్రాచ - లపతి - దాస - పినుతు- డైన-రాముడు
పంక,జాక్షి-సీత-గూడి-పర్ణము-వేడ్క-నుండెడు ॥మీరే॥ 3

కం॥ ఘనుఁడును - మంత్రియు దశరథ | జనపతికినిముడతల
కుసు సమ్మతితోఁడా | ముని వృత్తాంతముఁ జెప్పియు | దన నెలవున
కరిగె రాముఁదలచుచు మదిలోఁ॥

వ॥ ఇటుల సుమంత్రి వెళ్లినమీఁదటఁ గౌసల్యాదేవి దుఃఖం
బును బట్టజాలక దశరథునితో నిట్లనియె॥

హిందూస్తానితోడి-ఆటతాళం-(ప్రాణనాథు నెట్లు బాయు)

కైకమీఁద నీకుఁ గల్గు | కాంక్ష లిట్లు చేసెగా | నాకుమా
రుడడవులందు వీకదిరుగ నయ్యెగా ॥కైక॥
పల్లవి॥

దుష్టురాలు కైక చెప్ప - జ్యేష్ఠ పుత్రు నింపుగా । కష్ట పెట్టి యడవికంప । గరుణలేక బోయెగా ॥కై॥ ౧

ధర్మ మార్గ మిట్లుమీరు - దప్పి సీత నంపగా । పేర్మిఁగైక మాటమీరఁ-బ్రీతిఁజేయ నయ్యెగా ॥కైక॥ ౨

వేంకటాచ - లపతిదాస । వేడ్క శ్రీశు డేలగా । పొంకము గను నాసుతుండు।పోఁగా, నడవి పాలుగా ॥కైక॥ ౩

తోహర

మన మెరియగ నా-మాటలు వినియా - జనపతి మూర్ఛను గనెను । ఘన మూర్ఛయుఁదెల - సిననాకౌస - ల్యనుగని రాజిట్లనెను ॥శ్రీరా॥

హిందు-ముఖారి-ఆది- (కరిరాజగమనా)

నను దూర - నాడజాలా । న్యాయమే - నాకౌ - సల్యా। మనసాక-రినమైన।మాటలా-డద-గునా ॥నను॥ పల్లవి॥

ననుమోస - పుచ్చెఁ - గైక - నాకర్మ - మింతే- గాక । ననుఁగష్ట-పెట్టఁబోకు।నమస్క-రింతు-నీకు ॥నను॥ ౧

ధరస్త్రీల - కెల్లభర్త - దైవంబు గాన నింత । పరుషంబు లాడఁగైక - పాటియౌ - దువె - గాక ॥నను॥

వేంక - టాచల - దాస । వినుతుడౌ - శ్రీనివాస।శంకరం బగుపాద-పంకజమే-దిక్కు-గాక ॥నను॥ ౩

మత్తె॥ ఘన దుఃఖంబున రాజు పల్కు విని యాకౌసల్య సద్భక్తితో । జననాథాగ్రణిఁ జేరబోయియు నమస్కారంబు తాఁ జేసియో । యనఘా శోకము చేత దూరితి వృధా యాసంబు గల్గించితిక్ । ననుఁ గారుణ్యము చే.క్ష.మింపుమని భూ-నాథున్దగ న్వేడినన్॥

వ॥ అంత దశరథుండు ప్రసన్నుండై-కౌసల్యతో నిట్లనియె॥ నోకాంతా నాదేహమెల్ల పరితపించుచున్నది. నీవు రామునికి తల్లి విగాన నీహస్తముచే నాదేహమును నెరిమిన నాదేహతాపము శమించు ననిన నాదేవి యటులొనర్చెనంత దశరథుండు కౌసల్య తో నిట్లనియె॥

ముఖారి - ఆట - (కలికీయిది)

తరుణీ వినుపూర్వ - కర్మముమీర-తరమాయజూకైన ॥ప॥
తరుణి నేనిను - బెండ్లియాడిన | తొరినినే యువ - రాజు గనుబా |
లనమొనర్చుచు - వేడ్కనోకనిశి-మునుసడవి కేగితిని వేటకు ॥త॥అ

వినవే-యొకమౌని - పుత్రుండుదక - మునకై నానిశిన॥వి॥
మనమలర జనుదెంచి - కొలనిలోఁదనదు కుంభము ముంచ బుడ
బుడ | యనుచు మ్రోగగ - మృగము నీటిని | ఘనముగాఁదాగు
టని యెంచి ॥తరుణీ॥ ౧

ఘనవతా - యొక బాణ - మును వేసితి-మునిపుత్రుని పైన |
ముని సుతునిశా - బాణమును దగిలినను హాయని యరచిభువి
బడె | ఘనత వేంకట - చలపతిసిక | క్షణయొనర్చెదు - హరిని
తలచుచు ॥త॥ ౨

తోనూర

ముని సుతు పలుకును - వినసే భయపడి | ముని సుతు కడ
కేగగను | ముని సుతుఁడును నను - గని రాజాయే - లను ననుఁ
జంపితి వనెను ॥శ్రీ॥

వ॥ అంత నేఁడెటయాక చేసితినని యామునిని తసయు న్సాబ్రి
ర్థింప - నామునిపుత్రుండు నన్ను వీక్షించి - రాజా నాప్రాణముల

పోకకు దుఃఖింపను. కన్నులు లేని నాతలిదండ్రులకు చింతించెద, నైన భయపడకుము - నేను శూద్రస్త్రీకి వైశ్యుని వలన జనించిన వాఁడనగుటచే, నీకు బ్రహ్మహత్యా పాతకంబు లేదు. నాతలి దండ్రులు దప్పిగొని యుదకమును దెమ్మనిపంప వచ్చితి, నీ వీయుదక కుంభముఁగొనిచని, వార లుదకమును ద్రాగినమీఁదట, నీవృత్తాంతమును జెప్పుకొని క్షమింపుమని వేడుకొనుము. బాణ వేదనను సహింపజాల, బాణమును దీయుమన, నేనట్లొనర్ప నామునిపుత్రుండు దేహంబు విడచి దివ్య రూపమును ధరించి, స్వర్గంబున కరిగె నంత నేనా యుదక కుంభమునుగొని యంధులగు నాదంపతులకడ కేగి యుదకమునిచ్చిన వా రుదకము ద్రాగి, తనయా! యాలస్యంబేమియనిన॥

తోహర

మునివరు పల్కులు-విని చెప్పితనే - ఘనమైనభయముతోడ।
దనయుఁడగానో-తాపసవరనే - దశరథ రాజును జూడ ॥శ్రీరా॥

సీసము॥ మునివర వినుమునే - వనభూమిలోనను । వేటాడ
వచ్చియు వేడ్క-మీర।మాకొమారుడుకుంభ-మాకొలనులోముంచ
వినబడె బుడబుడ మనెడుశబ్ద। మదివిని మృగమొక-టని బాణమేసి
తి-మీతనయుఁడు దాని-చేత జచ్చె । దెలియక జేసితి - దీనినిక్షమి
యించి-కాచి రక్షింపుము కరుణతోడ॥

తే॥ గీ॥ అనుచు నేఁజెప్పగను వార లమితదుఃఖ। పడియునను
దయచేఁ జూచి పార్థివేంద్ర । పుత్రశోకంబు చేఁజావు పొమ్మటంచు
ధాత్రి దేహంబు విడచి రాదంపతులును॥

అయోధ్యాకాండము.

హిందోళి-ఆట. (దేహి కేశవదర్శనం)

సఖియ నాకాశాపకాలము సంభవించినదక్కటా। సుఖము లేదిక రామచంద్రుని జూడలేనిక నిచ్చటా॥స॥ పల్లవి.

ముదితనే నెటు జూచినను రాముండె కనుపడు నక్కటా। సుదతి భ్రమ గప్పెడును నేనిను జూడలేనిక నక్కటా॥స॥ ౧

వేంకటాచల దాసు నేలెడి - విష్ణుదయ లేదక్కటా। పొంకముగ నాసుతుని గోడలి - నిక జూతు నె యక్కటా॥స॥ ౨

" శ్లో॥ హా రాఘవ మహాబాహో - హా మమాయాసనాశన
హా పితృప్రియ మే నాథ। హాద్య క్వాసి గతస్సుత ॥ "

వ॥ హే రామా - మిగులబలపరాక్రమశాలివే - నాయొక్క యాయాసమును పోగొట్టువాడవే - నాకుబ్రియమును జేయుచుండువాడవే - నన్ను నాథునుగా విడిచి యెక్కడకుబోతివి॥

శ్లో॥ హా కౌసల్యే నశిష్యామి - హా సుమిత్రే తపస్విని - హా నృశంసే మమామిత్రే - కైకేయి కులపాంసని॥

వ॥ హే కౌసల్యా, తపస్సంపన్నురాలగు హే సుమిత్రా! నాకు శత్రురాలవును కులమును చెడబుట్టిన దానవునగు హే కైకా నేను చచ్చిపోవుచున్నానని చెప్పుచు సీతా రామ లక్ష్మణులడవికి వెళ్లిన యారవ రోజు రాత్రి నర్థ రాత్రింబున దశరథుండు మృతినొందె నంత ప్రభాతంబున కౌసల్యాసుమిత్రప్రముఖకాంతలు రాజు మృతి బొందినది దెలసి దుఃఖించుచుండిరి. మంత్రులేతెంచి రాజుయొక్క దేహమును తైలకటాహమునందుంచిరి. మార్కండేయ, మౌద్గల్య వామదేవ- కాశ్యప, గౌతమ-జాబాలిప్రముఖ మహర్షులేతెంచి వసిష్ఠునితో నిట్లనిరి॥

సీసము॥ పుత్రశోకంబున బుడమి రేడీ రాత్రి - స్వర్గస్థుఁ | డయ్యెనో సన్మునీంద్ర | రాజు లేకున్న నరాచకమగు భూమి - యందు గష్టంబులు బొంద నొప్పు | రామ సౌమిత్రుల - రణ్యంబునకు బోయి - నారు పురలబిల్వ - వారు రారు | భరతుని బిలిపించి - పార్థివేంద్రుని జేయు - మాలస్యమిక గూడదంచుఁ జెప్ప ॥

తే॥గీ॥ నంతటను వసిష్ఠుండు-సీ - ద్ధార ప్రముఖ | మంత్రులను నల్గురిని బిల్చి మానవేంద్రు | చావుఁ జెప్పగ శత్రుఘ్ను - సరగ భరతుఁ | బిల్చుకొనిరండు పొమ్మన వేగ వారు ॥

సురట. ఆటతాళం. (మాతులమునకిహ)

భరత శత్రుఘ్నుల - సరగ బిల్వ రథము, లెక్కిరి - దూత లేగిరి ॥భ॥ పల్లవి॥

పట్టు వస్త్రముల - భవ్య వస్త్రములను - కానుక - వేగ దీసుక ॥ భ ॥ ౧

కూరిమి వేఁబోయి - వారు కేకయ పురిని - జేరిరి - భరతుఁ బిల్చిరి ॥భర॥ ౧

కేకయ నృపునకు - శ్రీకర వస్తువుల - నిచ్చిరి - ముదము - హెచ్చిరి ॥భ॥ ౩

వేంకటాచల దాస - వినుతు నారాయణుఁ గొల్చిరి | సంత - సించిరి ॥ భ ॥ ౪

సీసము॥ భరతుఁ - డారాతిరిఁ - బవళించి నిద్రలోఁ - తన తండ్రిమీదను - దలఁపుఁ గాంచి | దశరథ నృపుడుమూ - రజముల విరియఁబో - సుకనద్రిపైనుండి సొరగిపడగఁ | దైలము ద్రాగుచు జాలగ నవ్వగఁ, దైలము దేహమంతయును బూయ | సాగర మెండగ, జంద్రుడు పడిపోవ | గడుతీక్ష్ణంబైన - కలను గాంచి॥

అ॥ వె॥ తండ్రి కేదో చెపుపు - తెథ్యంబు గాఁగల్గు । ననుచు జిగులు పడుచు నమిత దీనుఁ । డైనభరతు గాంచియతివేగమునఁబిల్వ బంచె మము వసిష్ఠు డంచుఁదెల్ప ॥

తోహర

భరతుఁడంతసురు-చిరముగఁగేకయ-నరవరు నానతి బొంది సరగన
యోధ్యకుఁజనుదెంచియుబుర-వరముజూచిమదిగుంది ॥శ్రీ॥ ౧
మన మెరియుగబుర-మునవిశ్శబ్దం - బును శూన్యకళలఁగాంచి । జనులు
శోకమునఁ-దననుజూడఁగా-రణము నడుగగను వెఱచి ॥శ్రీ॥ ౨
బలమగు నాపద - గలదెట్టిదోయని - జాలగ మదిదుఃఖించి ।
తలనువంచికొని తండ్రిగృహంబును-త్వరితముగ బ్రవేశించి ॥శ్రీ॥ ౩

కమాజురాగం-రూపకం- (వేటాడఁదముమనము)

భూవిభు నచటఁ-గానక - భూవిభు నచట ॥ భూవిభుఁగానక భరతుఁడు- పోయె దల్లిగృహమునకును ! భావమునం దే మాటల నేవిననగునను కొనుచును ॥భూ॥ పల్లవి.

తల్లినిగని దండంబిడి - తండ్రి వార్తలెల్ల వేగ । నుల్లమునను దాచికొనక । తెల్లముగాఁ దెల్పుమనగ ॥భూ॥ ౧

వేంకటచలపతిదాసుని- వినుతుండగు హరి కరుణను । పొంకముగను దండ్రినినే - వంకగాంతునని యడిగెను ॥భూ॥ ౨

వ॥ అప్పుడు కైక సంతసంబున భరతుని దగ్గిరకుతీసుకొని బుజ్జగించి యిట్లనియె॥

మత్తకోకిల॥ క్షేమమే మనవారికచ్చటఁ జెప్పువేగమె పుత్రికా।
మేమిలోపము లచ్చటన్గను నింపుగాఁ జననీమదిన్ ।

బ్రేమతో వివరింపు। తండ్రిని వేగ నెచ్చటఁజూతునో।
నీమనంబున జింత నొందకు నీకు మేలగు బుత్రికా॥

వ॥ మఱియు కైకేయి భరతున కిట్లనియె॥

హిందూస్తాని రాగము - ఆటతాళం - (రామా రామా రే)

చెప్పెద - నోసుత - మదికింపు - బల్ - మెప్పుగనీభువి - బాలింపు॥ చె॥ ఇప్పుడు నీకొక - మేలును జేసితి ॥ చె॥ ॥ పల్లవి॥

రాముని గానన - భూములకంపగ ॥ రాజ్యము నీకీయ - రాజును వేడితి ॥ చెప్పెద॥ ౧

భూమిజతోడను - రామలక్ష్మణుల - భూమీశుడు వన - సీమలకంపెను ॥ చెప్పె॥ ౨

సుతులను బాసిన - శోకము చేతను - మృతిబొందెను భూ - పతి భరతా - విను ॥ చెప్పె॥ ౩

వేంకటచలపతి - వినుతుని శ్రీశుని - బొంకము గను మదిఁ - భోగడి ముగముగని ॥ చెప్పె॥ ౩

తోహర

ఆమాటలు విని - హా రామా హా - యనవని సుతాయని యఱచె।
భూమీశా మది - బుత్రి శోకమున - బొతి వెనుక నిదుఃఖించె ॥ శ్రీరా॥ ౧

పీల్ రాగము, ఆది - (మదన మోహిని మీరు)

సుతుల బాసియు దండ్రి, మృతిబొంది నావా। పితలొందఁ జేసిన - న్వెడచి వెళ్లితివా ॥ సుతు॥ పల్లవి.

రామల - క్ష్మణులు ధ - రా సుతయు - వేగ। నీమాట - విని వనసీమ కేగిరిగా ॥ సుతు॥ ౧

వేంకటాచలదాసఁవినుతునిరాము-నింకనువిడచిమే-మిచటుం
డబోము ॥సుతు॥

వ॥ అప్పుడు భరతుండు మిగుల దుఃఖంబున గైకతో
నిట్లనియె.

సీ॥ పాపాత్ముఁరాలభూ, పాలునిజంపితి-వేనీముఖముజూడ-లెఱతునేను।
రాజ్యంబు నాకేల-రాముని విడచినే-ధారుణి నేలఁగదగుమనటవె
నీకొడుకనుపేరు - నేగాంచి యపకీర్తి పాలైతి నేభువిపాపివినవె।
కేకయనృపువంశ - మోకైక చెడబుట్టి నావెనిస్గనిభువినగరెజనులు॥

తే॥ గీ॥ మాటలాడఁగఁజాల నేమాతనీతో। యిప్పుడే బోదు
గౌసల్యయింటికేను। దల్లివనిసనుఁజెప్పంగదగదెనోట । నిన్నుఁజూచినఁ
జెందుదునిరయగతిని॥

తోహర

కరముదుఃఖమునఁ-గౌసల్యాగృహ-వరమునకుభరతుఁడువచ్చె।
కరము భక్తితో గౌసల్యాపద - కమలము బట్టుకనేడ్చె ॥శ్రీగా॥

ఘనదుఃఖంబున-గౌసల్యయుభర - తుని లేవగనెత్తియును।
తనయాశోకం - బున నీవిచ్చటి- కిటివచ్చుటలేలనెను ॥శ్రీరా॥

సురటరాగం - ఆటతాళం - (ఏలావల-చితిపీవు-నీలవేణి).

ఈలాగున-దుఃఖమేల-చాలులేనీ-తోడి మైత్రి ॥ ఈ॥
మేలాయను-బాలింపుము। చాలాదయ - సాకేతము ॥ఈ॥ పల్లవి॥

ఈరీతిని-నీదుతల్లి । ధారుణీశు-మోసపుచ్చి। ఈ॥ ఈరాజ్య
ము-కైరాముని । ఘోరాటవిఁ-జెర్చవేడె॥ ॥ఈ॥ ౧

నారీమణి-భూపుత్రిక- శ్రీరాముని - వెంటఁ బోయె ॥నా॥
శ్రీరాముని-తోసౌమిత్రి। ఘోరాటవిఁ-జేరెనహా ॥ఈ॥ ౨

కోరి వేంక-టాచలాఖ్యుఁ । కారుణ్యము-తోడ నేలు। నారా
యణుఁ-డే రాముని। ఘోరాటవిఁ-లో రక్షించి ॥ఈ॥ ౩

కం॥ అని కౌసల్యయుఁ గఠినము। గను బల్కిన విని భరతుడు
ఘనమగు దుఃఖం।బును మనము కాల్పఁగాన । ల్యనుభక్తిని వినయ వా
క్కు - లను బ్రార్థించెన్॥

జంఝూటి-అటతాళం- (యిదిమాయనితాప)

ననుఁదూరుట నీకు-న్యాయమా తల్లి ॥నను॥ మనమునం దేల
యో - చన సేయవమ్మా ॥నను॥ పల్లవి.

మదిఁ గోపముఁ జాల - మాను మో తల్లి ॥మ॥ ఇది సత్య మొకటి నే
నెఱుఁగ నోయమ్మా ॥నన॥

భువిని బాలించను-బోను నే వేగ । భు । సభనయంబుగ రామ
చంద్రు బిల్వంగ ॥నను॥ ౨

ధర వేంకటాచల- దాసను తుండా ॥ధ॥ హరిసాక్షిగ నెఱుఁగ
నమ్మ నేనొకటి ॥నను॥ ౩

వ॥ మఱియు భరతుండు కౌసల్యతో నిట్లనియె॥

సీసము॥ రాజ్యంబుగోరియు-రాముని యడవుల-కనుపను కైక
నే నడగియున్న । గైక జేసెను పని - గరము బ్రీతి నివిని యొప్పియుండిన
ను నే-నుగ్రమైన। బ్రహ్మహత్యను జేయు-పాతకమునఁ బోదు। బతితులు
బొందెడు - గతికి బోదు । గురుభార్యఁ గూడిన - నరకమునకుఁ బోదు
ముదితలఁ జంపిన మొప్పెనగుదు॥

తే॥గీ॥ అనృతమాడెడు వానికి-నరయఁ గల్గు। వావి లేకను వర్తిం
చు వాడు జెందు । కనకమును దొంగిలెడు పాపకర్మి పొందు । గతికి బో
దును తల్లి ననరుణజూడు॥

తోహర

ఘనుడగుభరతుని కఠినోక్తులువిని - కౌసల్యయు నిట్లనెను।
తనయాయిటువలె- ఘనమగుశపథము_లను చేయగ -వద్దనెను॥శ్రీ॥

హిందుస్థానికాపి - ఆదితాళం

ఆ, హా - హా, పుత్రిక - సాహసోక్తులను - శపథము లేలర ॥ఆ॥ ॥పల్లవి॥

దే, హం, బునుగా- ల్పగనౌ - రానాటంబుగను -బల్కుట దగదుర ॥ఆ॥ అనుపల్లవి॥

నే-రం - బెన్నండును - ధీరనీవు చేయవు దెలియంగను ॥నె॥
శ్రీ-రా-మునిసౌ-మిత్రిని।సీతను బాయుట - చేనినుదూరితి॥ఆ॥ ౧

శ్రీ-వేంకటచలదాస-సేవితుడౌనా-రాయణుకృపచే॥ శ్రీ॥
నీ-విం-కనునా-పల్కుల-భావమునందుం-చకు మికభరతా ॥ఆ॥ ౨

తోహర

ఘనుడగు భరతుడు - గౌసల్యయుదుః - ఖమున నేడ్చుచుండగను।
జనపతి భార్యా మణులేతెంగిరి మనమెజీయుచు నందఱును॥ శ్రీ॥

అమితదుఃఖమున - నందఱునేడ్వగ - నఖిలజనులు దుఃఖించ
తమతండ్రినిగని - తనయులిద్దరును - దలచితలచి శోకించ ॥శ్రీ॥

హిందుస్తాని కాఫిరాగం, రూపకతాళం.

(మానినీమణి యెందుజనెనో కాననసీమ) వలె

భూమిపాలక మమ్మువిడచి - పోతివె వేగ। భూ ॥ప॥ ప్రేమ మముపీ - క్షించ వేలను। నేమమొప్పగా ॥భూ॥ అనుపల్లవి॥

రామలక్ష్మణు-లామహిజయ - రణ్యభూముల। రా॥ ధీమస ముచేటిరుగనయ్యె। ధీవరచాలా ॥భూ॥ ౧

మించివేడ్కను - మత్కుబ్జ - గించుచుందువే । మిం॥
అంచితముగ, మత్కుంబిల్వాక । ననఘుబోతివే ॥భూ॥ ౨

వేంకటాచల వినుతురాము-వేవనసీమ। వేం॥ శంకగనక-తిరు
గుజేసితె । చాలదైవమా ॥భూ॥ ౩

వ॥ ఇటుల భరత శత్రుఘ్నులును కౌసల్యాది కాంతలును దుఃఖించుచుండు సమయమున॥

సీ॥ భరతుడు శత్రుఘ్ను-డరుగుదెంచినవార్త। విని వసిష్ఠుడువచ్చి వేగముననను । భరతశత్రుఘ్నుల-గరుణచేనూరార్చి । దశరథుతనువును దైలభాండ । మునునుండితీయించి-తనయులచేనగ్ని - సంస్కారముల నెల్లశాస్త్రవిధిని । జరిపించిదశరథ-ధరణీశుపత్నుల । కందఱకునుదగ నంటుబాపి॥

తె॥గీ॥ దశరథునికిని ప్రేతత్వదశను బాపి। శాస్త్రవిధిని దశాహం బుజరిపియవల।ద్వాదశాహంబు నవలద్రియోదశాహ।కర్మలెల్లనుజరి పించె ప్రేమ్మితోడ॥

తోహార

కరముప్రీతితో - భరతశత్రుఘ్నులు - కర్మలెల్లజరిపియును ।
ధరణిసుతనురఘు-వరుని లక్ష్మణుని-దలచియు శోకించుచును ॥శ్రీ॥౧

మ॥ భరతుండప్పుడు లక్ష్మణానుజునతో భాషింపుచుండంగమం। దరసద్భూషణముల్సువర్ణమయువ - స్త్రంబింపుగాదాల్చివే । గిర ద్వారంబును జేరరాగ ముదితన్గేల్పటి యాద్వారహ । లురుశత్రు ఘ్నున కొప్పగించిరిన్నృపా - లుజ్జంపెనంచున్వడిన్॥

వ॥ ఇటుల నొప్పగించి యోరాజకుమారా దీనియొక్క- దుర్బోధనలవల్లనే-గైక శ్రీరాముని గాననంబుల కంపగోరె. పుత్రి

శోకంబున నృపాలుండు మృతిబొందెనని చెప్పిన శతృఘ్నుండు కోపంబున॥

కీర్తన-ఆదితాళం- (శకటముదన్నిన శ్రీకృష్ణుని)

కనులనుజూచియు శతృఘ్నుడుదా - నినిగోపంబున బెదరించె
ఘనకష్టంబులు గల్గుటకిలనిది । కారణమా యనిదుఃఖించె ॥క॥

మనమెరియగ మొత్తెనుభువిపైనను । మదినిగైక భయమున
నొప్పె ॥క॥ ౧

చంపెదననిచేయెత్తగ నడిగని - చాలగై గడిగులునుబొందె।
ఇంపుగభరతునివద్దకుజనిర - క్షింపుమనుచు దుఃఖముజెందె ॥క॥ ౨

దారుణివేంకటచలపతి నేణేడు - దామోధరుమదిసేవించె।
కారుణ్యముచేగావుమనుచుసుతు । జేరిమిగులమదిశోకించె ॥క॥ ౩

వ॥ అప్పుడుభరతుండు శతృఘ్నునితో నిట్లనియె॥

ఉ॥ పూనికమందరన్నవల బోడిమిగైకను జంపబుణ్యమా।
గానిరఘూద్వహుండువిన గాంతలజంపుట బాపమంచనర్ । మాన
సమందు గోపమును మానుము స్త్రీవధనింకతమ్ముడా । కాననసీమ
కేగుదము గాక రఘూద్వహు బిల్వనింపుగర్॥

తోహర

అనిభరతుడుచె - ప్పినశతృఘ్నుం-డును విడచెను మందరను।
ఘనదుఃఖంబున-గైకయుజనెగృహ-మునకునుమన మెరియగను ॥శ్రీ॥

భరతశతృఘ్నులు - పరమప్రీతిరఘు- వరునిబిల్చు తలపునను।
కరము వేగమునగాననముసకరు-గనుమది నిశ్చయపడను ॥శ్రీ॥ ౨

శా॥ శ్రీసాకేత పురాఖ్యకాండను బుధుల్సేవింపగారామునిర్
వ్యాసంగంబున బాసియు న్దశరథుండంతంబు నొందంగబల్।

గాసిన్భృత్యులు రాజవర్యునకు సంస్కారం బొనర్చిన కథన।
భాసిల్లంగను జెప్పినాడ దయతో బాలింపు నారాయణా॥

తోహర

వేంకటచలపతి - వేడుకనిదిభువి- వినుతికెక్క- రచియించె ।
బొంకముగనుద।ప్పులు మన్నించగ। బుధులను జాలనుతించె ॥శ్రీ॥

ఇట్లు శ్రీమ ద్భగవద్భాగ వతాచార్య దాసాను దాసుండగు
మన్నేపల్లి వేంకటాచలపతి దాస విరచితంబగు శ్రీరామ
చంద్రలీలాతరంగిణియనుహరికథయందు సాకేతకాం
డను బుత్రశోకంబున దశరథుండు మృతినొందు
టయు భరత శత్రుఘ్నులు తండ్రికి నగ్ని సం
స్కారంబు లొనర్చుటయు శత్రుఘ్నుడు
మందరను బరిభవింకచుటయును గలది

చతుర్థస్తరంగము
సమాప్తము.

శ్రీ

శ్రీగ్నైనమః

శ్రీమతే నారాయణాయనమః

శ్రీగురుభ్యోన్నమః

శ్రీ రామచంద్ర లీలాతరంగిణి

అయోధ్యాకాండము

పంచమ తరంగము.

కం॥ శ్రీ రుక్మిణీ మనోహర।
కారుణ్యాదయా సముద్ర కలుష విదూరా।
నారాయణ నగవరధర।
నీరజ నయనా నమోస్తు నిగమవిహారా॥

మంగళహారతి-ఆదితాళం (మౌనివర్యుదెచ్చిరి)

శ్రీరమేశమంగళం - శిష్టపోషమంగళం। పల్లవి.
సారసాక్షమంగళం - సాధురక్షమంగళం। సూరిజనావనసుంద
రాంగ నారాయణాంబుధమా - నసవిహంగ॥శ్రీ॥ అను॥

పూనికనను - బ్రోవుమా। పొంకముగన - న్నేలుమా।
గానలోలకావుమా। కరుణనుర - క్షింపుమా॥
జానకినాథన-జ్జనపోషణా। మౌనిజనావన - మఖరక్షణా॥శ్రీ॥ ౧

పంకజాక్ష శ్రీధరా - పాహిమాంగుణాకరా | శంకరార్చితా
హారీ - సాధువినుత నరహారీ | వేంకటాచల దాస- వినుతరామా|
వేడ్కనన్నేలురఘు - వీరప్రేమా ॥శ్రీ॥ ౨

మంగళ హారతి - ఆటతాళం.

జయమంగళందాస - జనులకుసంపదలు|దయతోడనిచ్చుమా
తల్లిశ్రీదేవికి - జయమంగళం - మహోత్సవమంగళం ॥ పల్లవి

అందెలుపాదార - విందములుమ్రోయగ |
నందముగదిరుగుశ్రీ - యిందిరకును నేడు ॥ జ ॥ ౧

మణిమయతాటంక - మహనీయమగుదీప్తి |
లనయంబుదోపనరు - లను బ్రోచులక్ష్మికి ॥ జ ॥ ౨

ధర వేంకటాచల-దాసునినిరతంబు |
నిరవధికదయనేలు - పురుషోత్తమునిసతికి ॥ జ ॥ 3

తోహరా.

శ్రీరామాజయ - సీతారామా - శ్రీరఘురామాయనగే |
శ్రీరామునిశుభ - చారిత్రింబిది - శ్రితజనులారావినరే ॥శ్రీ
జనపతిమృతిబొం- దినపదునాల్గవ - దినమునమంత్రులువేగ|
అనఘునిభరతుని-గనియారాజ్యం - బును వేగైకొనుమనగ ॥శ్రీ॥ ౧

వ॥ అప్పుడు భరతుండు వారలతో నిట్లనియె.

ఉ॥ రాజునుగాగనొల్లరఘు - రామునిబిల్వనరణ్యసీమకుం|
వేజనువాడనింక బహువేడ్కను శిల్పులబంపికాననం|
బోజనుసేనలెల్ల జన నొప్పుగదారి నమర్పజేయుడం|
చాజనపాలసూను డపుడందఱితోడను జెప్పెనింపుగ॥

వ॥ మఱియు భరతుండిట్లనియె |

హిందుస్తాని తోరా - ఆదితాళం.

జ్యేష్ఠుండడవి - లోనజాల - గష్టపడుచునుండగా ।
ఇష్ఠమగునా - నేనురాజ్య - మింపుతోడ జేయగా ॥జ్యే॥ పల్లవి
ఏనుదశరథు - పుత్త్రుడనై-యెటులగైకకోరిక।
నాదరంబుతోడ జేతు । నవనినిందగానక ॥జ్యే॥ ౧
వేంకటాచ - లాఖ్యదాస । వినుతురాము బిల్వగ ।
పొంకముగనుబోవయత్న - మింక జేయుడింపుగ ॥జ్యే॥ ౨

వ॥ ఇటుల భరతుండు చెప్పిన జనులును మంత్రులును బరమానందంబు నొంద యా దశరథ రాజనందనుని సుగుణంబులనభినందించి రంత మంత్రులు భరతునయాజ్ఞ మేరకు శ్రీరాముని వద్దకు వెళ్లను దారినేర్పరుప శిల్పులు మొదలగువారి నంపిరి. భరతుండా రాత్రి రామవియోగంబును సహింపలేక జింతాక్రాంతుండై యుండ వేకువవందిమాగధు లేగుదెంచి మేలుకొలిపి రెటులనిన.

సురటరాగం - ఆదితాళం (గణాధిపతిమీాడె.)

నమామిమహారాజా । లెమ్మిక । నమా ॥ ప.
ప్రమోదముననీ - వుమేలుకొనుమిక ॥ నమా ॥ అను.
మనోజ్ఞమైనయా । రుణోదయసమయ । మునిల్పమికని । ద్ర
నింపుగ ॥ మనంబలరబ్ర - ద్వానేలవలెనిక ॥న॥ ౧
ఇలన్వేంకటాచలాఖ్యునేలుక । మలామనోహరు। డునింపుగ ।
సులక్ష్యముగశుభ - ములిచ్చునీకిక ॥న॥ ౨

తోహర.

ఆమాటలువిని _ నంతనెభరతుం - డమిత దుఃఖమునమునిగె।
ఈమాటలకే - నిష్టపడనుమీా - దికనిల్పుండని యడిగె ॥శ్రీ॥ ౧

మరునాఁడునముని - వరుడువసిష్ఠుఁడు - నరపతిసభ కేతెంచె।
భరతశత్రుఘ్నుల-బౌరులసన్మని-వరులన్నృపుల బిలుపించె ॥శ్రీ॥ ౨
సకలజనంబుల । సమ్మతిని వసిష్ఠమునీంద్రుండు భరతుని ।
అకలంకతనీ - యవనినేలుమనె । నభిషేకము జేసుకొని ॥శ్రీ॥ 3

శ్యామకళ్యాణి-ఆటతాళం (పాలించరా పాండురంగా.)

భూపాలనంబేనుకోర । గోపము సేయకు - నాపైమునివీర ॥భూ॥ప॥
ఏపట్లనిచటుండనేర - పాపాత్మురాలునా - పాలిమృత్యువునైకైక - బా
పురెయపకీర్తి - పాలాయెగాక ॥భూ॥ అనుప
రాముడరణ్యములో-నుండ । నేమముతోనిచట-నేనింకనుండ ॥రా॥
నామానసమునిల్పగలనే। భూమిజలక్ష్మణులు। బాగిలియడవులనుండ
ధీమసముననుస - హించగగలనే । సహించగగలనే ॥భూ॥
వేంకటాచలదాసవరదు । విష్ణునివేడిరా - ముని వెంటబోదు। ॥వేం॥
నింకనిచ్చటనుండరాదు । పొంకముగ రామల-క్ష్మణుల సీతను వేగ।
బురికిబిల్వగను రే-పేబోదుననగ ॥రే॥ ॥భూ॥

తే॥గీ॥ భరతు వాక్యంబులను వినిపౌరులెల్ల ।
బరమ హర్షంబునను బొంగి భవ్యముగను ।
భరతుగుణములు శ్లాఘించి భ్రాతృవత్స ।
లతను మెచ్చిరి మును లెల్ల నతులితముగ ॥

వ॥ అంత భరతుండు॥

సూరి కాంభోధిరాగము - ఆటతాళం.

(రామచంద్రి - రాజకులచంద్రి) వలె

రామచంద్రుని బిల్వ - బోయెనుగా । రయమునభరతుండును
రామచం ॥పల్లవి॥

ప్రేమ - మానసులు - రాగ - సేనలు - ధీమసంబున-ముం
దుబోవగ-నేమమునగౌసల్య ప్రముఖులు-రామచంద్రుజూడ వేడ్క-
రాగబ్రియంబున ॥రామ॥ అనుపల్లవి॥

శ్రీరఘూద్వహు-డాదరంబున। సీతయును సౌ-మిత్రితోడను।
గోరియడవి కేగిన వార్తలబల్ । కూర్మితోడ బెవ్వాకొంచు-బౌరులు
రాగను ॥రామ॥ ౧

వేంకటాచలదాసునేలెడు-పంకజాక్షుని వేడివేడుక । బొంక
ముగను హయగజ రథములుని శ్శంక వెంటరాగబహు। సంభ్రమప
డుచును ॥రామ॥ ౨

వ॥ ఇటుల భరతుం డరువదివేల హయంబులును దొమ్మిది
వేల గజంబులును నూరువేల గుఱ్ఱంబులు నన్ని పదాతులునుగల,
చతురంగ బలంబులు వెంటరాగ గంగాతీరంబుజేరి సైన్యంబులను
సకల జనుల నచట నిలువ నానతిచ్చి నంత నావృత్తాంతం బెరింగి
గుహుండు చనుదెంచి భరతునకు నమస్కరించి యిట్లనియె॥

కళ్యాణిరాగము - ఆదితాళం - (అంతవాడవా)

రాజశేఖరా - రఘువీర - నీకువంద - నము జేతును । రా
జశేఖరా ॥పల్లవి॥

రాజు,పంప, వేగ,బోను, । రామచంద్రు-డడవికిన్ । దేజ,
మలర, మీరువెంట । వేజసంగ - గార - ణము దెల్పుము । రాజ॥

ఈము,శంబ-లంబు-లేల । నీర-ధాశ్వ-సంఘమున్ । యేమి
కార-ణంబు - చేత । నిట్లు-వెంట - దీసు - కొనివ స్తిరి ॥రా॥ ౧

వేంక-టాచ - లాఖ్య - దాసు । వేడ్క-నేలు-రామునిన్ ।
బొంక - ముగను - గెల్వ-నడవి । కింక - బోదు - వేమొ-యేలు
గింపుము ॥రా॥ ౨

తోహరా

ఆమాటలు - వినినంతనె భరతుం - డమితదుఃఖమున నొప్పె ।
నామన సెరుగక - నన్నిటుబల్కుట - న్యాయముగాదనిచెప్పె ॥శ్రీ॥ ౧
రామునిబిల్వన - రణ్యభూములకు - నేమముతో వెళ్ళెదను ।
ఈమహాజనుల - నింపుగ దెచ్చితి - రాముని బ్రార్థించగను ॥శ్రీ॥ ౨
ఈ రాత్రిరినే - నిచ్చటనిల్చియు - నింపుగ నుదయంబునను ।
చేరబోదుభా - గీరథిదాటియు । మారామునివద్దకును ॥శ్రీ॥ 3

చం॥ భరతునిమాటలన్నివినియు - భావమునన్గుహుడింపుదోపఁగన్ ।
ధరణినినిన్నుబోలదగు ధార్మికుగానను జేటిరాజ్యముల్
గరమనురక్తి గైకొనక గానలనుండెడి యన్నబిల్వ వే ।
గిరమునబోవువాడ విది కేవల ధర్మమటంచు జెప్పెన్ ॥

వ॥ అంత భరతుండారాత్రి నచ్చట నివసించి - మొదట నరణ్యమునకు బోవునపుడు సీతయును రాముండును బవళించిన పర్ణశయ్యను గుహుండు చూపింప వీక్షించి, సీతారాములచ్చట శయనించి నకాలములో సీతాదేవి ధరించియుండిన బంగారునగ లాకుల నొరుచుకొని బంగారు రజము రాలియుండి నందున నది గని భరతుండుదుఃఖించె నెటులనిన॥

కమాజు రాగము - రూపకము.

హా పాపదైవమా । నాపైన - గోపమా ॥హా॥ - పల్లవి.

ఈపగిదినిబ - ర్ణములశయ్యపై । భూపుత్రినిశయ - నింప
జేసితివి ॥హా॥ అనుపల్లవి.

హంసతూలికా - శయ్యను విడచియు । పాంసుపర్ణముల -
పైపరుండిరహా ॥హా॥ ౧

వేంకటచలపతి- వినుతుడు రాముడు । సంకటపడియి - చ్చట పరుండెనే ॥హా॥ ౨

వ॥ అప్పుడు భరతుండు మిగుల దుఃఖంబున దల్లులతో నిట్లనియె.

కమాజు రాగం-యేకతాళం.

రాముడిట్లు బర్ణశయ్య-పై మహీసుతన్ ।
బ్రేమగూడి-యున్నరుండె । నేమిచెప్పుదున్ ॥రా॥ పల్లవి.

నేను కారణంబు రాజు । జానకీపతిన్ ।
బూనిపంపు బెల్ల - ఘోర - కాననంబుకున్ ॥రా॥ ౧

వేంకటాచలావనుండు । విష్ణువే డెదన్ ।
యింక - భూమిపైబ - రుండు । దింఘ్రమీరగన్ ॥రా॥ ౨

తే-గీ॥ భరతశత్రుఘ్నులిట్టుల గరముదుఃఖ । పడుచు నారాత్రి గడిపి ప్ర - భాతముననను । సైనికులతోడ నందఱు - సరగగంగ నమర దాటియు గుహుగూడి-యరిగిరంత॥

వ॥ ఇటులజని భరద్వాజాశ్రమంబు జేరి భరత శత్రుఘ్నులాముని చంద్రునకు నమస్కరించి రంత నా భరత శత్రుఘ్నులను గుశల ప్రశ్నలడిగి వసిష్ఠాదిమునీంద్రుల నెదుర్కొని యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి వారినందఱిని దన యాశ్రమంబున నిల్పి.

శంకరాభరణం. ఆదితాళం. (నిన్నుబొగడ తరమా)

మానివరుడు మిగులా । ప్రేమ । మాని ॥ పల్లవి.
పూనికతో - డనంతభర - తునిల్వమని ॥మా॥ అనుపల్లవి.

అందఱు - కానందమొప్ప - విందొనర్ప ॥మా॥ ౧

కోరికాను- దుఘనుసుధృతి - మీరబిల్చి వేడె । సారతరమగు నన్నము । కూరలు భక్ష్యములునుదధి । మైరేయము-ఘృతమధుగోక్షీరంబుల సృజియించగ ॥మా॥ ౨

వారలుసృజి - యింపగన - పౌరలబిల్చిసకల జనులు ।
కోరినట్లువస్తువులను - గూరిమినియమనగా ॥నారీమణుల - మరచ్చ
వార-లందఱుభక్షించిరి భృతి । మీార వేంక-టాచలాఖ్యు । మెచ్చి
బ్రోవుశ్రీశువేడి ॥మాని॥ ౩

తోహార

మునివరుడీర్ - తినిభరతునిపెం - టనువచ్చిన వారలను ।
మనమలరగ దృప్తినిగనజేసెను । ఘనులచ్చెరువందగను ॥శ్రీ॥ ౧

కం॥ భరతుండుదయంబునముని - వరుభారద్వాజుగాంచి-
వందనమిడియా।దర మొప్పగ వీడ్కొనిసురు । చిరముగనాచిత్రకూ
ట - శిఖరముకరుగఁ ॥

వ॥ అంత నక్కడ రాముండు.

మయూరధ్వని-ఆదితాళం. (స్వాంతసుఖనిరంతరము)

రాముడుధ-రాసుతయును । రమ్యకరముగా ॥ప॥

వన - సీమలందు విరుగుచుబల్-శీలమొప్పగా ॥రా॥ అను॥

దివ్యమైన మందాకిని- తీరభూముల । చాల । భవ్యముగసు-
ఖించిరంత । బహువిధంబుల ॥రాము॥ ౧

పట్టణంబుమరచి మదినిబరమప్రీతిగా । జనక- పట్టికింపుసొంపు
జూపి । భద్రకరముగ ॥రా॥ ౨

ధరను వేంకటాచలాఖ్య । దాసవినుతుడు । నర।హరియెరా
ము - డతనితమ్ము - డరయ శేషుడు ॥రా॥ ౩

వ॥ ఇటుల శ్రీసీతా రామ లక్ష్మణులు చిత్రకూటంబున
వసింపుచుండ భరతుండు సేనా సమూహంబులతోడ వచ్చుటగని,

యావనమునసుండు మృగంబులు బెదరి నలుదెసలకు న్బరుగిడసాగిన గాంచి లక్ష్మణుం డొక్క సాల వృక్షంబెక్కి చూచి రామునితో నిట్లనియె॥

జంఝూటి రాగము-ఆదితాళం.

(చెలియా యీమధుమాసము రంజిల.) వలె

వినురామాబహు-వింతలుదోఁచగ ¦ ఘనమాయాపదగా ॥వి ॥పల్లవి
మానమిట్టులగా-ననమునగష్టము । లనఁగనన య్యెనుగా ॥విను ॥అను
ఘనుఁడాభరతుడు - మనలజయించెద । ననుకోరికనిపుడు ॥ఘ॥
మనమెరియంగను-మాన్యతనొచ్చెడు । ఘనః సైన్యముగూడి ॥వి॥ ౧
జనకతనూజను । సరగనొక్కగుహా।కనుదీసుక పొమ్ము।జన॥
క్షణమున నీభరతుని సైనికులను । జంపెద సెలవిమ్ము ॥విను॥ ౨
ధర వేంకటచల-దాసనుతుండగు హరినే - వినుతింతు । ధర॥
నిరుపమప్రీతిని - ధరణినెల్లనిక - నినునేలగ జేతు । విను । ౩

తోహరా.

ఆమాటలువిని-యమితదుఃఖమున-ననియె రాముడంతటను।
సౌమిత్రియీ - సంభాషణలిక - చాలుననుచు నిట్లనెను ॥శ్రీ॥

పూరికల్యాణిరాగము-అటతాళం

(మన్నింపవె-మానినీ,) వలె

చాలింపుము - సౌమిత్రి - చాలింపుము ॥ ప ॥ చాలఁగ-
నీలాగున - నేలభర - తున్దూరగ ॥ చా ॥ అను ॥
నాకతఁడీభువి-లోఁగడుమిత్రుఁడు । లోకము- లోమెచ్చగ-
నీకన్నవి-వేకుండగు ॥చా॥ ౧
ప్రేమతోనన్నాతండు-పిల్వంగను సైన్యము। తోమనసింపారగ
నేమంబున-రాఁబోలును ॥చాలిం॥ ౨
చాలగశ్రీవేంకట-చలదాససుతుండగు । శ్రీలల-నానాధుని-
సేవించెడు సద్దాసుఁడు ॥చాలిం॥ ౩

మత్తకోకిల॥ రాముఁడిట్టులబల్కి తమ్ముని - రాకగోరుచునుండగా।
బ్రేమనాభరతుండు రాముని బిల్వవచ్చియుబ్రీతితో।
రామచంద్రుని దివ్యపాద పరాగము న్శిర సంటగా।
నేమమొప్ప నమస్కరించెను నీవెదిక్కనుచున్మదిన్ ।

హిందు-భైరవి-ఆదితాళం (హేవరదేశారదె)

మన్నింపు- మో-రాఘవా। తప్పులుగలిఁగిన నాయెడ। మ
న్నింపు ॥పల్లవి॥

ధర్మముఁదెలియక-తప్పుజేసెనా-తల్లియితర। దుర్బోధనచే।
కూర్మితోడఁ గైకొనుమిక రాజ్యము ॥మన్నింపు॥ ౧

సన్నుతాంగనా-విన్నపమంతయుఁ- జాలగదయనా।కర్ణింపు।
నిన్ననయోధ్యకు నిజముగఁబిలచెద ॥మ॥

వేంకటచలపతి-వినుతరఘూద్వహా- యింకధరాతల - మేలగ
ను।బొంకముగనునినుఁ-బొగడెదనిప్పుడు ॥మన్నింపు॥

వ॥ భరతుండు మిగుల దుఃఖంబున శ్రీరాముని పాదంబుల
పైఁబడిలేవకున్న రాముండు భరతుని లేవదీసి తనతొడపై గూర్చుండ
బెట్టుకొని పరమానందంబున జేతితో భరతుని దేహమును నివురుచు
నిట్లనియె॥

బేహాగు-ఏకతాళం. (కుసుమాశరునీమదికోర్కెలీడేరగా)

అనుజాయి-దేమీపురి-నాసక్తితో నేలక॥ అనుపల్లవి.
కానన-సీమల। వైరాగతంబేమి ॥అను॥
మనతండ్రి క్షేమముగ - మనయింటనుండగ
జనులెల్లసౌఖ్యము-లనుజెందువారె దెల్పుము అనుజా। ౧
వరదానధర్మ-ములు-నిరతిస్దపంబులు ॥వర॥
నరులెల్లజేతురె। పురమెల్లబాగానున్నదె। ఏపఏప ॥అనుజా॥

వర వేంకటాచలుని-గరుణించుశ్రీశుని । నిరవొందఁగొల్తువే
సిరిసంపదల్గలుంగునే ॥ఏఏఏఏ ॥అనుజా॥ ౩

కం॥ భరతుండా వాక్యంబుల ।
సురుచిరముగ వినియుమిగులశోకముదోఁపన్ ।
నరవరు మదిలోఁదలఁచుక ।
గర మనురాగమున రాముఁగనియిట్లనియెన్ ।

తో హ రా

ఎక్కడిసౌఖ్యము-లెక్కడిధర్మము-లెక్కడితపములు రామా।
మిక్కిలిశోకం-బుక్కణంచ దివి-కెక్కెఁదఁడ్రి శ్రితకామా ॥శ్రీ॥ ౧
ఆమాటలువిని-నంతనెరాముండతిదుఃఖముగననాయె ।
వేమరుఁదండ్రిని-విడువకతలఁచుచు-వెతలువచ్చెనంచనియె ॥శ్రీ॥ ౨

తే॥ గీ॥ సీతయును లక్ష్మణుండును భ్రాతలెందు ।
చావువిని దుఃఖమును బొంది భావమందు ।
దశరథుని సుగుణములను దలఁచి దలఁచి॥
స్వాంతమున నెమ్మదిని బొందఁ జాలరైరి॥

వ॥ అంతనచ్చటికి కౌసల్య మొదలగు తల్లులును - వసిష్ఠాది మునీంద్రులును వచ్చిన-వారలకు రామలక్ష్మణులును-సీతయును నమస్కరించి దశరథుని వియోగంబునకు మిగుల దుఃఖించిరి. రాముండు తమ్ములతోడ మందాకినీనదికి వెళ్ళితండ్రికి నుత్తరక్రియ లొనర్చి యడవియందు చెట్లనుండి రాలినటువంటి తాపసులు భక్షించు ధాన్యపుపిండితో రేగుబండ్లను గలిపి దశరథునకి బిండప్రదానంబు జేసి పర్ణశాలకేతెంచె.

కం॥ భరతుఁడుమరుదివసమునముని । వరులును దల్లులును
మంత్రి వరులు గుహుండున్ । నరుల సమక్షముననురఘు।
వరుతో నిట్లనియె వినయవాక్కుల నంతన్॥

కళ్యాణి-రూపకము (వనముజేరా మృగములన్ని వచ్చియున్నవి)

రఘువరసా - కేతపురికి - రమ్మురమ్మికా ॥ర॥ పల్లవి॥

అఘనాశన నాప్రార్థన-నతిప్రీతిగ నెరవేర్చుము ॥రఘు॥ అను

రాజునాకొసంగిన యీ-రాజ్యమునుముదమున। ఏజనులెన్న

గనీ-కిపు-డిచ్చితి దయచేగైకొను ॥ర॥ ౧

వేంకటచలదాస-నుతు-విష్ణుని మదినాసం-బొంకముగను గొ

ల్తుపరమ-పురుష పురికిదయంజేయుము ॥ర॥

తోహర.

అనఘుడురాముం- డనుభరతునిదీ - నాలాపంబుల వినెను।

మనములరగభర-తునితోడుతని-ట్లనెను సుకుచిరంబుగను ॥శ్రీ॥ ౧

యదుకుల కాంబోదిరాగం- ఆటతాళం (దేవదేవనిను)

నాతండ్రిపనుపేను-జేతుజవదాటంగ।ఖ్యాతిగాదుతెమ్ముడా ॥నా॥

భూతలింబితాజ్ఞ - నేతీరునైనావిడ - నీతగాదు తమ్ముడా ॥నా॥ప॥

పదునాలుగేండ్లడవిం బాలించిమిముంజూడ-సదయనొచ్చెదం

దమ్ముండా। ఇదితప్ప బ్రాణాంత-మికగల్గినను బురికేగు మింపుగం

దమ్ముడా ॥నాతం॥ ౧

వేంకటాచలవరదు-విష్ణునిసాక్షిగం-బొంకజాలను తమ్ముండా।

పొంకముగను తండ్రిపొమ్మనినవచ్చితి-నింకందప్పనుతమ్ముండా॥నా॥ ౨

వ॥ అప్పుడు జాబాలియను మునివరుండు రామునితోనిట్లనియె॥

ఉ॥ ఎక్కడి తండ్రిపుత్రునకు నేగతిందండ్రి నియంతభూమియం

దొక్కడుపుట్టుచుండమఱియొక్కడుచచ్చుచునుండుగావునన్

మిక్కిలి తల్లి దండ్రియని బల్కెడి వాడు జ్ఞానిగా।

డెక్కడిధర్మమార్గమిక నెవ్వనికెవ్వండు లేడుచూడగన్॥

వ॥ మఱియు.

శ్లో॥ యథాగ్రామాంతరంగచ్ఛన్నరఃకశ్చిత్క్వచిత్వసేత్ ।
ఉత్సృజ్య చతమావాసం ప్రతిష్ఠే తాపగేహాని ।
ఏవమేవ మనుష్యాణాం పితామాతా గృహం వసు ।
ఆవాస మాత్రం కాకుత్స్థ సజ్జంతే నాత్రసజ్జనాః॥

వ॥ గ్రామాంతరము వెళ్లినపురుషుఁ డొక్క రాత్రి నొక చోటనుండి మఱుదినము మఱియొక స్థలమునకు వెళ్లినరీతిని తల్లి దండ్రులును గృహమును ధనమును కొంతకాల మనుభవనీయము లేగాని స్థిరములుగావు. మనకుఁగనుపడు పదార్థములన్నియు నశించు నవియేగానఁ దండ్రియాజ్ఞను జరుపవలెననుట పెద్ద లంగీకరించు మాటకాదు. వనంబు విడచి యయోధ్యకేతెంచి సుఖంబుగఁ బాలింపుమనిన రాముండు జాబాలితో నిట్లనియె.

శ్లో॥ సత్యమేవేశ్వరోలోకే-సత్యంపద్మాశ్రితాసదా ।
సత్యమూలాని సర్వాణి, సత్యాన్నాస్తి పరంపదం ।
సత్యమేవానృశంచ రాజవృత్తం సనాతనం ।
తస్మాత్సర్వాత్మకం రాజ్యంసత్యలోకః ప్రతిష్ఠితః॥

వ॥ ప్రపంచమందన్ని ధర్మములకంటె సత్యము శ్రేష్ఠమైనది. అన్ని శుభములును సత్యమువల్లనే కలుగును. సత్యమునకంటె పరమ పదము వేరొకటిలేదు. నేను తండ్రిసన్నిధిని పదునాలుగు వత్సరం బులడవినుందునని చెప్పితి. నావాక్యంబుదప్పఁజాల. సుతుని పుట్టుకకు గారణమైనతండ్రి పుత్రునకు దేవునితో సమానముగాన ధర్మ మార్గమునవలంబించక తన యిష్టమైన తెరంగున నడచుజనుఁడు చెడిపోవుననిన వసిష్ఠుఁడు రామునితో నిట్లనియె.

తోహరా.

ఇక్ష్వాకుఁడుమొద - లింపుగనీభువి-నేలిరి జ్యేష్ఠ తనయులు।
దక్షతనీభూ-తలము నేలఁగ పా త్రులుకనిష్ఠసుతులు ॥శ్రీ॥

తలిదండ్రులకును-దగనధికుఁడుగురు-విల నామాటలవినుము।
సలలితవనవా-సంబువిడచిభువి-సరగనేలి ధృతిఁగనుము ॥శ్రీ॥ ౭

వ॥ అప్పుడు వసిష్ఠునితో రాముం డిట్లనియె.

బేహాగు - ఆదితాళం.

వినుమౌనివర్య-ఘనగుణోదార్య । మునుభూమిసూర్య । వం
శోత్తములు బొంతరార్య ॥వి॥ పల్లవి

వినుఁడేనుముందు - వనసీమలందు । ఘనబీతినుందు । ననిచె
ప్పి-తినిదప్పనెందు ॥వి॥ ౧

భరతండిగ్రి మూల-మగయుంగఁజాల । నిరసించశీల । మునుగా
చు-గరుణించవేల ॥వి॥ ౨

ఘనవేంకటాచ-లుని మేలుదోచఁ।గనునేలుశ్రీశు। డునువేగ-
మునమేలుజేసు ॥వి॥ ౩

తోహర.

మునివరుఁడావ-ల్కాను నూరకు-న్నునుగనిభరతుఁడు మదిని
ఘనుఁడగుమంత్రివ-రునిసుమంత్రిగనియునియెను దుఃఖంబువిని ॥శ్రీ॥

ఇకనుబర్ణశా - లకు నెదురుగనే - నకలంకత శయనింతు ।
ప్రకటితముగనా - ప్రార్థనపుర - ముకురా రాము నుతింతు ॥శ్రీ॥

వ॥ ఇటులచెప్పి పర్ణశాలకెదురుగ సుమంత్రిచే దర్భనుపరి
చించుకొని॥

తోహర.

దర్భశయ్యపై-దాఁబరుండె బహు-నిర్బంధము జేతునవె ।
దుర్భరశోకము - తోడతేవనా - తోఁబుటికిక రమ్మనెను ॥శ్రీ॥

వ॥ అప్పుడు రాముండు భరతునిజూచి యిట్లనియె॥

సురటి-ఆట- (మాకులమున కిహ)

ఈలాగుమూర్ఖము-లిస్సుఁడు చేయగ-దగదుభరతా-తగదు॥

ఏలదుఃఖము భువి- నేలగ వేగంబే - పొమ్ము-పురికి బొమ్ము ॥ఈ॥ప॥

దారాపుత్రాదులు-ధనధాన్య రాజ్యములు-స్థిరము కాదు-వినుము।
ధారుణిసత్యము - దప్పిననపకీర్తి - ధృవము ధ్వతిగనుము ॥ఈ॥ ౧

చాలగ బిత్రాజ్ఞ - జరిపి వేగంచె నేసతు-గీర్తి-దెత్తు । చాలు
నిర్బంధంబు-చయ్యనసీవింక-లెమ్ము-మేలు-సుమ్ము ॥ఈ॥ ౨

వేంకటాచలదాస - వినుతునారాయణు-వేడు-నీకు-తోడు ।
సంకటములుమాన్పి-చాలనిన్నేలును-సరగఁకీర్తిగనగ ॥ఈ॥ ౩

వ॥ ఇటుల రాముండు చెప్పినను భరతుండు వినక దర్భపై
శయనించియుండ వీక్షించి, సిద్ధసాధ్య రాజర్షి దేవర్షి గణంబు
లేతెంచి రావణవధను మనస్సునఁదలంచి భరతుతో సిట్లనిరి.

జంఝూటిరాగం-ఆటతాళం- (ఇదిమారుని తాపమిందుని భాస్య)

ఇదియేమిటివాదులింపుగాఁబోదు మదిని యోచించగ మర్యాద
గాదు ॥ఇది॥పల్లవి॥

విను జ్యేష్ఠునిమాట-వేడుకమీర ॥వి॥ గను జేయ సౌఖ్యంబు-గల్గు
నింపార ॥ఇది॥ ౧

వేంకటాచలదాస-వినుతుడౌహరిని॥వెం॥ పొంకముగ వేడిమీ
పుర మేలు ధృతిని ॥ఇ॥

తోహర.

భరతునితోనిటు - బల్కివారుచన- భరతుడు వేగమెలేచె।
సరసవసిష్ఠుని-సమ్మతిశ్రీరఘు-వరునిపాదుకలజూచె ॥శ్రీ॥ ౧

కమాజు రాగం-రూపకము (వేటాడుదము)

పాదుకలొసగు-రామా ॥పాదుకలొసగు ॥ప॥

పాదుకలదయనొసగిన,నీదు పేరుతోడనునీ- మేదిని బాలించెద
మీ-రాదరమున వచ్చుదనక ॥పాదుక॥అను:ప॥

మీరవహింపదగురాజ్య - భారమును వహింపనాకుఁధీరతఁ
జాలదురఘువర - కూరిమినామీదఁగలిఁగి ॥పాదు॥ ౧

వేంకటచలనుత నీపద-పంకజములమారుగఁ నేభువి-నింకను
బాదుకలనునే-నింపుగ సేవించుచుందు ॥పాదు॥ ౨

ఆ॥వె॥ భరతుఁడిటులవేడ పరమ ముదంబునఁ।
బాదుకలనురాముఁడాదరమున।
భరతునకు నొసంగ-బాదుకలను జేత।
నందిశిరనుపైన నమరనుంచె॥

వ॥ భరతుం డా పాదుకలను శిరసున నుంచుకొని యిట్లను
చున్నాడు.

హిందుస్తానిరాగం - ఏకతాళం- (రామచరితము)

రామపాదుకా- బహు - రమ్యపాదుకా । కామి తార్థముల
నొసంగ - గల్గుపాదుకా ॥రా॥ప॥

భవ్యపాదుకా-బహు - దివ్యపాదుకా । అవ్యయ సుఖంబు
లిచ్చు నట్టిపాదుకా ॥రా॥

కనకపాదుకా - రత్న - ఖచిత పాదుకా । దినకర శతకోటి
దీప్తి - దీరుపాదుకా ॥రా॥

పరమ పాదుకా - మోక్ష - కరను పాదుకా । కరుణ వేంక
టాచలాఖ్యు - గాచుపాదుకా ॥రా॥ ౩

వ॥ భరతుండీరీతిని బాదుకనువర్ణించుచు రామునకును సీత
కును నమస్కరించి లక్ష్మణుని కౌగలించుకొని వారల ముగ్గురిని
వీడ్కొని శత్రుఘ్నసహితుండై తల్లులతోడను సకలపరిజనులతోడను
మునులతోడను సాకేతమునకు బ్రయాణమై పోవుచు॥

హిందుస్తాని కాపిరాగం - ఆదితాళం.

సరోరుహాప్తవంశ సంభావానమో ॥స॥ప॥ నిరంజనా సుధీర
రామ-నిన్ను వేడెదన్ | మారా-కారా- మంగళప్రదా ॥ ప ॥ అ ॥

రమేశనీరదాభదేహా-రంగనాయకా | నమో | శమాదిషట్క
సంపదివ్వ-సన్నుతించెదన్ | ప్రేమ-తోమీ-నామమెప్పుడున్ ॥స॥ ౧

ధరిత్రి వేంకటాచలాఖ్య-దాసు నెప్పుడున్ | హరికటాక్షమొ
ప్పబ్రోవ-నన్యులిచ్చుటన్ |ధీరు-లేరు-లేరు చూడగన్ ॥స॥ ౨

తో హ రా

రామునిగుణముల-రంజిలజెప్పుచు - రమ్యముగనుభరతుండు|
ప్రేమపాదుకల-బ్రీతింగొనిజనె - నామహానీయుండపుడు ॥శ్రీ॥ ౧

వ॥ ఇటుల భరతుం డయోధ్య జేరి॥

సీ॥ తల్లుల నెల్లను దాపసోత్తములను-జనులనయోధ్యలో-సరగవిడిచి|
తనమంత్రివరులతో రామనందిగ్రామ|మును జేరియచ్చటదీనుఁడగుచు|
రామపాదుకలను | రత్నసింహాసన - మందుంచి సేవలనమర జేసి |
ఘననారవస్త్రంబు-లనుధరించియు| జడలనుదాల్చియుసరసముగను|

తే॥ గీ॥ మంత్రుల సహాయమున భువి - మనుజులెల్ల |
సౌఖ్యములుగాంచ జేయుచుజాలజనులు | భరతరాజ్యంబు మేలనిబర
మప్రీతి | జెప్పఁబాలించుచుండెను శ్రీకరముగ |

వ॥ అంత నక్కడ రాముండు.

తో హ రా

భరతుఁడు వెళ్ళిన-తరువాతనునా - గిరినివసించెడుమునులు |
ఖరునికి భయపడి-మరియొకదిక్కున-కరిగిరఁద రాఘనులు ॥శ్రీ॥ ౧

మునులువెళ్ళినం-తనురాముఁడుల | క్ష్మణసీతలగూడుకొని |
అనఘుండత్రిమ - హోముసయాశ్రిమ - మునకు వెళ్లెముద
ముగని ॥శ్రీ॥

సురటరాగం-ఆదితాళం (గణాధిపతి మీఁదె)

నమామిమునిరాజా-అత్రి ॥నమామిమునిరాజా॥
ప్రమోదముసశుభ-దమాపదములకు ॥న॥ పల్లవి.
నరేంద్రదశర-థరాజపుత్రుం-డరాముఁడందురు |
థగన్నను ॥ ధరాతనయ భార్యరమ్యముగనిది ॥నమా॥ ౧
మునీంద్రవరల-క్ష్మణుండితడునా-కనుంగుతమ్ముం |
డనంబడు॥ జనేశుఁడంపగ-వనంబుకొస్తిమి ॥ నమా॥ ౨
ఇలవ్వేంకటా - చలాఖ్యనేలుక - మలామనోహరు - దలం
చుచు ॥ సులక్ష్యముగమి - మ్ములంగనఁగలిఁగె ॥నమా॥ ౩

వ॥ రామలక్ష్మణులును సీతాదేవియును నమస్కరింప వార లనా దీవించి ఆ యత్రి మునీంద్రుడు రామునితో నిట్లనియె.

హిందు-కాఫీ (పోరా పోరా)

రామా రామా-రవికులసోమా - దానవభీమా-తారకనామా ॥ప॥
రామనిన్నునే-త్రిమ్ములఁజూచుట-చేమనోజ్ఞముగ |
నామదిరంజిలె ॥రామా॥ అనుప॥
ఈయరణ్యమున-కీవువచ్చుటను-మాకందఱకును |
మాన్యతకలిగెను ॥రామా॥ ౧
వేంకటచలపతి-వినుతరామమీ | ఇంకను రాత్రిక్షి |
నిచ్చటనిల్వుడు ॥రామా॥ ౨

తోహార.

మునియిటుదెల్పిన-వినిరాముఁడుసీ-తనుబంపెనుముదమునను|
అనసూయనుగని-యువనిజవందన-మును జేసియు నిట్లనెను ॥శ్రీ॥ ౧

వ॥ మఱియు నా మునీంద్రుండా రామ లక్ష్మణులకు తనయాశ్రమంబునంగల ఫలంబులను గందమూలంబుల నొసంగి యాతిథ్యం బిడి-రాముసింగాంచి, శ్రీరామా! నా భార్యయైన యనసూయాదేవివద్దకీసీతనంపుమీ,మీకు విశేష మేలు జేయగల దా యింతియొక్క మాహాత్మ్యమును జెప్పెదవినుము.

కళ్యాణిరాగము - ఆటతాళం (నన్నువిడచిసీవా)

అనసూయచారిత్ర - మఖిలదోషహరము |

మనమలరవినుమయ్యా - మునికులవర్యా ॥అన॥ ప॥

ఘనశమాద్యులచేత ధృతిమించె - బదివేలయబ్దము - లునుత
పంబొనరించి శ్రమించె | యెంచి - మంచి - మా - హాత్మ్యమున
నతిగని యిందిర్జగము - లనుస్థిరంబగు కీర్తిఁగాంచె ॥ అ ॥ అనుప.

వానలు పదియేండ్లు - వర్షించకనుభువి మానవులుగొప్పక్షా
మము చేఁదపింప | పుణికను ఫలమూలకందముల - సృజియించిగం
గను బొంకముగఁబ్రవహింపఁ జేసియును | మీరి - కోరి - స -
మ్మాని తముగను జనుల నెల్లను | మంజులముగను గాచె పూర్వ
ము ॥ అను ॥ ౧

దేవకార్యముకా - దేవిపదిరాత్రులు-తివిరియొక్క రాత్రిగ-
దేజరిలఁజేసె | భావమున శ్రీ వేంకటాచలుని - రక్షించు శ్రీశుని-
భవ్యముగ సేవించి ముదముగని-పంపు - మింపు- గా - సీవికసీతనా
తరు - ణీలలామ వద్దకిప్పుడు ॥శ్రీ॥ ౨

హిం-కాఫీరాగము-రూపకము (ఇంతిరోషిన వెసంతతిలేదా యెనీకు)

వందనమమ్మా | అంచంబగు - పాదములకు ॥ వం ॥ ప ॥

సుందరినే - భువిసీతను - బొందుగనుధ - రాతనయను ॥వం॥ ॥అ॥

కాంతునితోడ - ఘనకానన - ములనుజూడ ॥కాం॥
సంతసమున వచ్చితిని - చ్చటికొచ్చితి మిమ్ము వేడ ॥పం॥ ౧
సరసిజనేత్రి-శరణనివే - డెదను మైత్రి ॥ ప ॥
వర వేంకటచల దాసుని - వరదుఁడు రాముని భార్యను ॥వం॥

తోహర

అనసూయయునీ - తనుగౌగిలినిడు-కొని శిరమును మూర్కొనెను।
జనకసుతాభర్తనుగూడుకొకవన-మునకొచ్చితివా యనెను ॥శ్రీ॥ ౧

వ॥ మఱియు ననసూయ సీతతో నిట్లనియె.

"శ్లో॥ నగరస్థోవనస్థోవా - పాపోవాయదివాశుభః।
యాసాంస్త్రీణాంప్రియోభర్తా - తాసాంలోకామహోదయః।
దుశ్శీలః కామవృత్తోవా - ధనైర్వాపరివర్జితః।"
స్త్రీణామార్యస్వభావానాం - పరమం దైవతంపతిః ॥

వ॥ భర్త పట్టణమందున్నను నడవియందున్నను పాపుడైనను శుభుండు కాకపోయినను యే స్త్రీకి భర్త ప్రియుఁడుగానుండునో వారల కిహపర లోకములయందు శ్రేయస్సు కలుగును మఱియు భర్త దుర్మార్గుడైనను బీదవాడైనను కామవృత్తిని వర్తించు వాడైనను పతివ్రతలగు స్త్రీలు భర్తను దేవునిగా భావింపవలెను. నీవు బంధుఫులను విడిచి భర్తతోడ నరణ్యములకు వచ్చితివి. సుగుణంబు నేమని వర్ణింప గలనని సీతాదేవియొక్క పతివ్రతా ధర్మంబున కాశ్చర్యపడుచు,

కమాజురాగం-రూపకం (ధాత్రిసిపా) (పుత్రోదయ)

దివ్యభూషణంబులిచ్చెను। అనసూయాదేవి॥ దివ్య ॥ ప ॥
నవ్యపుష్పధామములను - భవ్యవస్త్రముల సీతకు ॥ ది ॥ అను ॥

భాతిగలుగు కుంకుమయును- పసుపును హరిచందనమును ।
ఖ్యాతినిగర్పూరాగరు । కస్తూరి కలపటముగు- ఘనమైపూ -
తనొసంగెను ॥దివ్య॥ ౧

కుంకుమాదులను దాల్చియు - వేంకటాచల వినుతుండగు ।
పంక జాక్షుఁబోలురాము । వంకకునిక వసియింపగ ।
పొంకముగను - బొమ్మనెదగ ॥దివ్య॥ ౨

వ॥ ఇటుల వస్త్రాభరణాదులొసంగి సీతాదేవికి ధరింపఁ జేసి రామునివద్దకు బొమ్మనిన.

కం॥ ఆలాపసితుల బంపగ ।
సీతయు ననుసూయసమర - సేవించియుదా ।
బాతివ్రత్య మహిమతోఁ ।
బ్రీతిగ శ్రీరాముకడకు - వేగనుబోవెన్ ॥

తే॥ గీ॥ రాముఁడును లక్ష్మణుండుధ - రాసుతయును ।
నేమమున రాత్రి నచ్చటనిదురఁబోయి ।
యుదయమున లేచి మౌనిని మదినిరంజి ।
లఁగవీడ్కొని జనిరివా - రంగుమీర ॥

కం॥ శ్రీమ దయోధ్యా కాండను ।
నేమముతో హరికథగను నేజెప్పియునీ ।
కేమరక యొప్పగించితి ।
సోమాధవకరుణనేలు నొప్పగ దీనిన్ ॥

కం॥ పలికించె దీని నరహరి ।
పలికితి నే నమితభక్తి భవహరమగు నీ ।
పలుకు రమేశుని దగుటను ।
పలుసౌఖ్యములిచ్చు దీని బ్రజలు చదివినన్ ॥

తోహర.

పలుమరు మన్నె-పల్లివేంకటా-చలపతిదాసుఁడుహరిని।
దలచిచెప్పెద-పుఁలుమన్నించుఁడు-దయనుబుధులునెమ్మదిని ॥శ్రీ॥

గద్య.

ఇది శ్రీమద్భగవద్భాగవతాచార్య దాసానుదాసుండగు మన్నెపల్లి వేంకటాచలపతిదాస విరచితంబగు శ్రీరామచంద్రలీలాతరంగిణిఅను హరికథయందు భరతుండు శ్రీరాముని బిలువ నరణ్యంబున కరుగుటయు, జిత్రకూటంబు జేరుటయు, రాము సేవించుటయు, రామరామానుజ సంభాషణయు, రాముని సాకేతంబునకు రమ్మని బిలుచుటయు, రాముడు భరతుని పార్థన నంగీకరించక పోవుటయు, పాదుకా ప్రదానంబును, భరతుండు సాకేతపురి కేగుటయు, రాముండు చిత్రకూటంబును విడచి యత్రిమునియాశ్రమంబున కరుగుటయు, నత్రిమునిని సేవించుటయు, సీతకు ననసూయాదేవి యంగరాదు లిచ్చుటయు, గలది పంచమతరంగము సంపూర్ణము.

అయోధ్యాకాండము సమాప్తము.

శ్రియై నమః

గాయత్రీ రామాయణము.

తపస్స్వాధ్యాయనిరతం - తపస్వీవాగ్విదాంవరం
నారదంపరిపప్రచ్ఛ - వాల్మీకిర్మునిపుంగవం.

౨. స తేన పరమాస్త్రేణ - మానవేనసమాహితః
సంపూర్ణయోజనశతం - క్షిప్తస్సాగరసంప్లవే.

౩. విశ్వామిత్రోమహాతేజాః - భూయస్తేపేమహత్తపః
తతఃకాలేనమహతా - మేనకాపరమాప్సరాః.

౪. చతురశ్రోగ్రథశ్శీర్ష - న్నిస్త్రింశోధనురుత్తమః
వాహనంనరసంయుక్తం - ఛత్రంచశశిసన్నిభం.

౫. వర్తతేచోత్తమాంవృత్తిం - లక్ష్మణోస్మిసదానఘః
దయావాన్సర్వభూతేషు - లాభస్తస్యమహాత్మనః.

౬. ద్వారేణవైజయంతేన - ప్రావిశచ్ఛాంతవాహనః
ద్వాస్థేరుద్ధాయవిజయం - పృష్టస్తైస్సహితోయయౌ.

౭. నిరీక్ష్యసముహూర్తంతు - దదర్శభరతోగురుం
ఉటజేరామమాసీనం - జటామండలధారిణం.

౮. తేవయంవనమత్యుగ్రం - ప్రవిష్టాఃపితృశాసనాత్
ద్రష్టుమిచ్ఛామహేసర్వే - భగవంతంనివేద్యతాం

౯. మమభర్తామహాతేజా - వయసాపంచవింశకః
అష్టాదశహివర్షాణి - మమజన్మనిగణ్యతే.

౧౦. తతఃపరమసంహృష్టో - హనుమాన్ప్లవగర్షభః
ప్రత్యువాచతతోవాక్యం - రామంవాక్యవిశారదః

౧౧. సకామినందీనమదీనత్వం - శోకాభిపన్నంసముదీర్ణకోపం
నరేంద్రసూనుర్నరదేవపుత్రం - రామానుజఃపూర్వజమిత్యువాచ.

౧౨. తతోరావణనీతాయా - స్సీతాయాశ్శత్రుకర్శనః
ఇయేషపదమన్వేష్టుం - చారణాచరితేపథి.

౧౩. తతస్తస్యనగస్యాగ్రే - హ్యాకాశస్థస్యదంతినః
భర్త్రాపరిగృహీతస్య - జానకీస్కంధమాశ్రితా.

౧౪. నావమానోభవద్భిశ్చ - హరీణ్రపరాక్రమః
దృష్టాహిహరయఃపూర్వం - మయావిపులవిక్రమః.

౧౫. శ్రుత్వాహనుమతోవాక్యం - యథావదభిభాషితం
రామఃప్రీతిసమాయుక్తో - వాక్యముత్తరమబ్రవీత్.

౧౬. యస్తుసవ్యమసౌపక్షం - రామస్యాశ్రిత్యతిష్ఠతి
రక్షోగణపరిక్షిప్తో - రాజాహ్యేషవిభీషణః.

౧౭. ప్రదర్శనంచబుద్ధిశ్చ - స్మృతిశ్చద్వ్యగుణాంతయోః
తావుద్ధాస్యమహావీర్యా - గరుడోవాసవోపమా.

౧౮. కుంభకర్ణంహతందృష్ట్వా - రాఘవేణమహాత్మనా
రాక్షసారాక్షసేంద్రాయ - రావణాయన్యవేదయన్.

౧౯. విజ్ఞాయతుమనస్తస్య - రాఘవస్యమహాత్మనః
సన్నివృత్యాహవాత్తస్మా - త్సంవివేశపురంతతః.

౨౦. మరణాంతానివైరాణి - నివృత్తంనః ప్రయోజనం
క్రియతామస్యసంస్కారో - మమాప్యేషయథాతవ.

౨౧. హిమవంతంసమాశ్రిత్య - మేరుమందరమేవహి
మహేశ్వరగృహప్రఖ్యం-గృహంనః క్రియతాంమహత్

యాదాశి - మధుద్రి ష్ణయ్య
నెం-63రు కరిగాలవీధి
నెల్లూరు

3౫౬

౨౨. దృష్ట్వాత్రస్తానిభూతాని - స్థావరాణిచరాణిచ
వరదానాత్తురుద్రస్య - తపసాధిగతంమహత్.

౨౩. లాజైశ్చైవతథాపుష్పై-ర్ధూపైశ్చైవసుగంధిభిః
పూజయిత్వామహాబాహూ-రాఘవఃపుష్పకంతథా.

౨౪. తంబ్రహ్మలోకపాలానాం-సహాంశైస్సమయోజయత్
తత్రోదదౌన్నృపంతాసాం-ప్రజానామీశ్వరంత్రుపం.

మంగళహారతి.

మంగళం, బ్రహ్మకుమారి, మాంగళ్య, శ్రీవిహారి, శృంగార, రత్నహారీ,
శ్రితపాపవిదారీ, దీరో, ద్ధరి, కరుణాకరి, శీకరి, మోదకరి ॥మం॥
నీరాజ, నంబుకమలే, నేనిత్తు, నేడువిమలే, వారీజ, నాభ, మహిళే,
ననుగావవదేలే, నారా, యణీనిను వేడెద, నాయడ,లోనసదా ॥మం॥
నేనెప్పుడుగా, సుభక్తిగా, మానసంబందునినుగా, ధ్యానింతు, బ్రోవు
మంచుగా, దయనేలవే వేగగా, శ్రీమా, నిని, సుజనావని,
పావనిమారరమణి ॥మం॥
శ్రీవేంకటాచలావ, నేవందనంబే, బ్రోవ, భావించినన్ను, గావ,పద్మ
ప్రియేనీవ, పద్మో, ద్భవిప్రమదోత్తమె, వేగమె, హహిరమె ॥మం॥

3282

శ్రీ

శ్రీ సీతారామ స్తోత్రం

హనుమానువాచ—

అయోధ్యాపుర నేతారం, మిథిలాపుర నాయికామ్।
రాఘవాణామలంకారం, వైదేహానామలంక్రియాం॥
రఘూణాం కులదీపంచ, నిమీనాం కులదీపికాం।
సూర్యవంశ సముద్భూతం. సోమవంశ సముద్భవాం॥
పుత్రం దశరథస్యాపి, పుత్రీం జనక భూపతేః।
వసిష్ఠాను మతాచారం, శతానంద మతానుగాం॥
కౌసల్యాగర్భ సంభూతం, వేదిగర్భో దితింస్వయం।
పుండరీక విశాలాక్షం, స్ఫురదిందీ వరేక్షణాం॥
మత్తమాతంగ గమనం, మత్త హంస వధూగతాం।
చందనార్ద్ర భుజామధ్యం, కుంకుమార్ద్ర భుజాంతరాం॥
చాపాలంకృత హస్తాబ్జం, పద్మాలంకృత పాణికాం।
సర్వలోక విధాతారం, సర్వలోక విధాయినీం॥
లోకాభిరామం శ్రీరామ, మభిరామంచ మైథిలీం।
దివ్యసింహాస నారూఢం, దివ్యస్రగ్వస్త్ర భూషణాం॥
అనుక్షణ కటాక్షాభ్యా, మన్యోన్యేక్షణ కాంక్షిణౌ।
అన్యోన్య సదృశాకారౌ, త్రైలోక్య గృహ దంపతీ॥
ఇమాయువాం ప్రణమ్యాహం, భజామ్యతి కృతార్థతః।
అనయాస్తౌతి యస్స్తుత్యా, రామంసీతాంచ భక్తితః॥
తస్యతౌ తనుతాంప్రీతౌ, సంపదస్సకలాఅపి।
ఇతీదంరామ చంద్రస్య, జానక్యాశ్చ విశేషతః॥
కృతంహనుమతా పుణ్యం, స్తోత్రంసద్యో విముక్తిదం।
యఃపఠేత్ ప్రాతరుద్థాయ, సర్వాన్ కామానవాప్నుయాత్॥
యఇదంపఠతి స్తోత్రం, మైథిలీరామ చంద్రయోః।
శ్రీవైకుంఠ మవాప్నోతి, సనరోహత కిల్బిషః॥

ఇతిశ్రీహనుమ ద్విరచితం సీతా రామ స్తోత్రం, సంపూర్ణం.